ఫిబ్రవరి 1989

జ్యోతి

ఇంటింటి మాసపత్రిక

సంపుటి 27, సంచిక 1

వ్యవస్థాపకులు:
వి.వి.రాఘవయ్య

లోపలకు వెళ్తే..

సెంటర్ స్ప్రెడ్ ఫొటో: సునీతా రావులపల్లి

గెస్ట్ ఎడిటోరియల్



జ్యోతి మానపత్రిక గంగోత్రి దగ్గర గంగానది వలె వాలా చిన్నగా కన్పించినా, అది తెలుగులో 1960–70 మధ్యకాలంలో మాస పత్రికలకు ఒరవడి తీర్చి దిద్దింది. సినిమా రంగానికి, చక్కని ప్రాతినిధ్యం వహిస్తూ, మంచి కార్టూన్లు, కథలు, సీరియల్ నవలల్తో పాఠక లోకాన్ని విశేషంగా ఆకర్షించింది. జ్యోతిలో 'నా కథ వచ్చిందని' రచయితలు పొంగపోయేవారు. తమ రచన వచ్చిందనే ఉత్సాహం కంటే, ఆ రచనలకు శ్రీ బాపు బొమ్మలు వచ్చాయని, అదొక విశేష సన్మానంగా రచయితలు, రచయిత్రులు భావించేవారు. పాఠకుల ఆనందం వర్ణనాతీతం. 'స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్' అన్నట్లు అంత చిన్న 'జ్యోతి' ఎన్నో దీపాల్ని వెలిగించింది. బీనాదేవి, ఆ పుటల్లోంచే పైకి లేచారు. ముద్దనపూడి సులోచనారాణి గారు 'సెక్రటరీ' విజేత నవలల్తో పాఠకుల్ని నెల్లాళ్ళాపి చదవించి, సర్క్యులేషన్ను విశేషంగా పెంచారు. కొడవటిగంటిగారు, రావి శాస్త్రిగారు, రంగనాయకమ్మగారు, చా.సో గారు, శ్రీశ్రీ గారు, ఆరుద్రగారు, పఠాభిగారు, ఇలా ఎందరో తమ కలాల్ని 'జ్యోతి' ఖ్యాతికి జోడించి ఆ సంచికలను చిరస్మరణీయం చేశారు. ఆనాటి వలెనే ఈ నాటికీ 'జ్యోతి' సమకాలీన రచయిత(త్రు)లను, రచనా ధోరణులను ప్రతిబింబిస్తూ తనదైన, అరుదైన, అపురూపమైన వ్యక్తిత్వాన్ని, శైలిని నిలబెట్టుకుంటూ వస్తున్నది.

'జ్యోతి' శైలి 'జ్యోతి'దే. జ్యోతి బాణి వరవీణా మృదు'పాణి.'

— పురాణం సుబ్రహ్మణ్యశర్మ

శ్రీ పురాణం కలర్ ఫొటో: భరత్ భూషణ్

COVER PRINTING & PROCEED BY SAMATA TRADING CORPORATION. HYDERABAD

రచయిత ("త్రి")లకు కవులకు, విమర్శకులకు కార్టూనిస్టులకో కబురు

- జ్యోతి (ఇంటింటి మాసపత్రిక)

- ఏప్రిల్‌నెల సంచిక 'ఉగాది ప్రత్యేక సాహిత్యసంచిక'గా మీ ముందుకు వస్తుందని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం.
- పాతతరం, కొత్తతరం రచయిత(త్రు)ల విలువైన కధలతో, కవుల సిసలైన కవితలతో, విమర్శకుల అరుదైన వ్యాసాలతో మీ ముందుండే ఈ సంచికలో
- కధకుల నుంచి మీ 'జ్యోతి' కధలను ఆహ్వానిస్తోంది.
- కధలకు విషయం ఏదైనా ఫర్వాలేదు. ఆరు అరఠావు పేజీలు (ఒక ప్రక్క) దాటరాదు.

జ్యోతి ఉగాది ప్రత్యేక సంచిక!!

మీ కధలు, కవితలు, విమర్శక వ్యాసాలు, కార్టూన్లు 'మార్చి 5'వ తేదీనాటికి మాకు అందాలి.
మా చిరునామా :
ఉగాది ప్రత్యేకసంచికకు :
ఎడిటర్ 'జ్యోతి' (ఇంటింటి మాసపత్రిక)
చిక్కడపల్లి, హైదరాబాదు-20.


- మీ 'జ్యోతి' కవులనుంచి కవితలను ఆహ్వానిస్తోంది.
- కవితలు రెండు అరఠావు పేజీలు మించరాదు.
- విమర్శకులకో మనవి:
- సమకాలీన సాహితీ ప్రక్రియలు దేని గురించైనా, మంచి, చెడులను విశ్లేషించే విమర్శలను మీ 'జ్యోతి' ఆహ్వానిస్తోంది. మీ విమర్శక వ్యాసాలు నాలుగు అరఠావు పేజీలు (ఒక ప్రక్క) మించరాదు.
- కార్టూనిస్టులకో గమనిక :
- పసందైన కార్టూన్లకు మీ 'జ్యోతి' ఆది నుంచీ ప్రసిద్ధి. వ్యంగ్య వైభవం తొణికిసలాడి, ఇంటిల్లిపాదీ మొహమాటానికి కాకుండా నిజంగా నవ్వుకునే కార్టూన్లు, ఈర్ష్యపడేటట్టుగా ఉండే కార్టూన్లు పంపండి.

"ధైర్యంగా ఉండు. మిగిలినవన్నీ
వాటంతటవే వస్తాయి"

జవహర్‌లాల్ నెహ్రూ

1930 అక్టోబరు 26వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ తమ కుమార్తె ఇందిరా ప్రియదర్శినికి వ్రాసిన లేఖలోని మాటలివి

జవహర్‌లాల్ నెహ్రూ శతాబ్దిని జరుపుకుంటూన్న ఈ సంవత్సరపు రిపబ్లిక్ దినమైన ఈ రోజున. వారి మాటలతో బాటుగా తమ క్షేమాన్ని ఏమాత్రం లెక్క చెయ్యకుండా సేవా దర్శాన్నే లక్ష్యంగా పెట్టుకొని. దానికి తగ్గట్టుగా జీవిస్తూ అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించిన ఆ సాహస బాలలందరినీ మనం గుర్తుకు తెచ్చుకుందాం



davp 88/619 TEL



'డిటెక్టివ్' కథలకు ఆహ్వానం

నేరాలు, ఘోరాలు, ఆ ఘోరాల్ని వెతికి పట్టుకునే వాళ్లు.. కొంత సస్పెన్సూ... క్లూలు... మధ్యలో అల్లప్పుడు లాంటి లవ్వూ... ఆ వెనక టకటకలు.. కటకటాలు... వెరసి 'డిటెక్టివ్'' కథ కదా!
ఇలాంటి డిటెక్టివ్ కథల్ని మీ 'జ్యోతి' ఆహ్వానిస్తోంది.
కథ ఆరు పేజీలకు దాటకుండా ఉంటే బాగుంటుంది.

మీ కథల్ని పంపాల్సిన చిరునామా.
ఎడిటర్ (డిటెక్టివ్ కథ)
జ్యోతి (ఇంటింటి మాసపత్రిక)
చిక్కడపల్లి, హైదరాబాద్—20

రాత్రి పదకొండుగంటలు కావచ్చింది. చిమ్మచీకటి. రైల్వేస్టేషన్ తప్పించి బాపట్ల ఊరు చాలామట్టుకు సగం నిద్రావస్థలో వుంది. ప్లాట్‌ఫారం మీద మెయిల్‌బండి కోసం ప్రయాణీకులు కాచుకొని ఉన్నారు. 43 అప్‌కి పైదుగంట కొట్టారు. పదకొండు గంటల పన్నెండు నిమిషాలకి సరిగ్గా మెయిల్‌బండి వచ్చింది. దానికోసం ప్లాట్‌ఫారంమీద కాచుకొని ఉన్నవాళ్ళలో ఇన్‌స్పెక్టర్ వేణు ఒకడు.

బండి అక్కడికి వచ్చినదే తడవుగా ఇన్‌స్పెక్టర్ వేణు ఖాళీ ఫస్టుక్లాస్



కోసంవెదికాడు. అతని బావమరిది సోమేశంకూడా ఒకపక్క నుంచి వెదుకుతున్నాడు. ఒకచిన్న కూపేపెట్టె ఖాళీగా ఉందని సోమేశం చూశాడు. వేణుని కేకవేసి పిలిచాడు. వేణు ఆ పెట్టెలో ఎక్కాడు.

'రెండు సీట్లూ ఖాళీగానే ఉన్నాయి. హాయిగా నిద్రపోవచ్చు' అన్నాడు వేణు.

నిజమే గానీ, వెన్నపట్నం వెళ్ళేలోగా నువ్వే హత్య కేసూ పరిశోధించడం మొదలెట్టకపోతే పడుకోవచ్చు' అని బావమరిది పరాసికం ఆడాడు.

'సరె లే' అన్నాడు వేణు. బండి కదిలింది. పెట్టెలోనికి పోయి వేణు తలుపు మూశాడు. సావ్‌వేశాడు. ఏదో వింతవాసన వేసింది. అపరాధపరిశోధనలో ఆరితేరిన అతడు 'ఇదేం వాసనా?' అని ఆలోచించ సాగాడు. రెండుపక్కలా వేసిఉన్న కిటికీ తలుపులు పైకెత్తాడు. శరవేగంతో పోతున్న బండి గాలిని చీల్చుకొని పరుగెత్తుతూ ఉండడంవల్ల చల్లటి గాలి పెట్టెలోకివచ్చింది. అయినా ఆ వింతవాసన పోలేదు. అది క్లోరోఫారం వాసనని వేణుకి స్ఫురించింది. అతడు బాత్‌రూమ్ తలుపు తెరిచాడు. అందులోంచి ఒక ఆడశవం బయటపడింది.

ఆమె పాతికేళ్ళ జవ్వని. చాలా అందంగాఉంది. ఇంద్రధనస్సు రంగుల వాయిల్‌చీర కట్టుకుంది.

వేణు బాత్‌రూమ్ లోనికి తొంగిచూశాడు. నీళ్ళ బేసిన్ మీద ఒకచిన్న తోలుపెట్టె ఉంది. దానిమీద రక్తపుమరకలు ఉన్నాయి. శవం వంటిమీద ఏమేమి గాయాలు ఉన్నాయో చూద్దామని వేణు కుతూహలపడ్డాడు కాని ఇది తాను పరిశోధించవలసిన కేసు కాదనీ, దీనిని దర్యాప్తు చేయవలసిన వాళ్ళు వేరే ఉన్నారని వేణు గుర్తుకు తెచ్చుకున్నాడు.

అతడు గొలుసు లాగాడు. స్టూవర్టుపురానికి, చీరాలకి మధ్య రైలు ఆగింది. గార్డు, రైల్వే పోలీసులు వేణు ఉన్న కూపె పెట్టెలోకి వచ్చారు. శవాన్ని చూశారు.

అదే రైలుబండిలో డియస్‌పి ప్రయాణం చేస్తున్నాడు. రైల్వే పోలీస్ జమాను డియస్‌పికి ఈ వార్త చెప్పాడు. అతడు హత్య జరిగిన పెట్టె దగ్గరకు వచ్చాడు. బండి కదిలింది. చీరాల స్టేషన్ చేరుకుంది.

ఇన్‌స్పెక్టర్ వేణు, డీయస్‌పి ఇద్దరూ కూడా చెన్నపట్నంలో జరుగబోయే ఒక పోలీస్ ఉద్యోగుల అధికార సమావేశానికి వెడుతున్నారు. కానీ మెయిల్‌బండిలో ఘోరమైన హత్యజరగడంవల్ల దానిని దర్యాప్తు చెయ్యడం కోసం డియస్‌పి మటుకు చీరాలలో ఉండిపోయి. అదే మెయిల్ బండిలో వేణుని చెన్నపట్నం వెళ్ళమన్నాడు.

మెయిల్ బండిలో హత్య జరిగితే అది చాలా ప్రముఖమైన కేసుగా పత్రికలు ప్రకటించుతాయి. ప్రజలు దానిగురించే చెప్పుకుంటారు. అదే మెయిల్ బండిలో డియస్‌పి కూడా ప్రయాణం చేస్తున్నాడు అంటే, అతని కళ్ళముందుగానే హత్యజరిగిందని అందరు పరిగణిస్తారు. కాబట్టి ఈ కేసు తాను స్వయంగా దర్యాప్తు చేసి పరిష్కరిస్తే, ఆ ఘనతంతా తనకే వస్తుందని డియస్‌పి చీరాలలో ఉండిపోయాడు. హత్యజరిగిన పెట్టెను చీరాల స్టేషన్‌లోనే వేరుచేశారు. వేణు మరొక పెట్టెలోకి మారాడు. మెయిల్ బండి వెళ్ళిపోయింది. అందులో వేణు ప్రయాణం చేస్తున్నాడే కానీ, అతని మనస్సంతా వేరు చేసిన రైలుపెట్టెలోనే ఉండిపోయింది.

అతనికి నిద్రపట్టలేదు. బావమరిది సోమేశం ఆడిన పరాసికం నిజమయింది. మూడురోజులు పోయాక వేణు చెన్నపట్నం నుంచి తిరిగి వచ్చాడు. డియస్‌పి దివాకర్ రావుని కలుసుకున్నాడు. హత్యకేసుని చాలా మట్టుకు పరిష్కరించామన్న సంతోషం దివాకర్ రావు ముఖంలో వేణు చూశాడు.

'చూశావటోయ్ వేణు, నేనుచీరాలో ఉండి ఉండటంవల్ల ఎంత లాభమయిందో! నేనే స్వయంగా పరిశోధించాను కాబట్టి, కేసు మంచు విడిపోయినట్టు విడిపోతున్నది. ఎలా పరిష్కరించానో వింటావా?' అన్నాడు ఉత్సాహంగా.

'చెప్పండన్నట్టు' వేణు అతనివంక చూశాడు.

'హత్య చేయబడ్డ అమ్మాయి గుంటూరులో పెద్ద వ్యాపారస్థుడైన గురునాధరావుగారి కుమార్తె. పేరు సుగుణ. ఈమెను నగలకోసం ఎవరో హంతకుడు తెనాలికీ, నిడుబ్రోలుకీ మధ్య హత్యచేశాడు. తెనాలిలో ఆమె సజీవంగా ఉన్నట్టు పేపర్లమ్మే కుర్రాడు చెప్పాడు. తెనాలికీ, నిడుబ్రోలుకీ మధ్యఉన్న మోదుకూరు స్టేషన్ సమీపంలో హత్యచేయటానికి ఉపయోగించిన ఆయుధాన్ని హంతకుడు పారేశాడు. నిడుబ్రోలులో లూప్‌లైన్ వేపు దిగిపారిపోయి, హంతకుడు చీకటిలో కలిసిపోయాడు. అయినా వాడ్ని అవలీలగా పట్టుకోవచ్చునులే,' అన్నాడు దివాకర్‌రావు.

'ఊహూ!' అని వేణు తల పంకించాడు.

'ఆవిడ తెనాలిలో రైలు ఎక్కిందా?' అని వేణు అడిగాడు.

'లేదోయ్. ఆమె తెనాలిలో దిగవలసింది. దిగలేదు,' అన్నాడు దివాకర్ రావు.

'ఆమె ఏ స్టేషన్ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నది?'

'రాజమండ్రి నుండి గుంటూరుకి. రాజమండ్రి అత్తవారిల్లు. గుంటూరు పుట్టిల్లు. ఆమె తెనాలిలో రైలు మారి, గుంటూరు వెళ్ళవలసి వుంది. అయితే ఆమె మనస్సు మార్చుకుంది. బెజవాడలో టిటిఐని పిలిచి, నెల్లూరు వరకు టిక్కెట్టు మార్చుకుంది.'

'నెల్లూరుకా? ఎందుకు ?' అన్నాడు వేణు.

'ఆ కారణం కూడా పరిశోధించాను. నెల్లూరులో రంగారెడ్డి అని ఒక వ్యక్తి ఉన్నాడు. అతడు సుగుణ ప్రియుడు. అతడు కూడా అదే బండికి ఏలూరు నుంచి బయల్దేరాడు. నిడదవోలు స్టేషన్‌లో అతడు సుగుణను కలుసుకున్నాడు. తాను నెల్లూరు వెడుతున్నట్టు చెప్పాడు. అతనితో పాటు సుగుణ నెల్లూరు వెడదామనుకుంది. కానీ టిక్కెట్టు మార్పించడానికి నిడదవోలులో వీలుపడలేదు. అందువల్ల బెజవాడలో టిక్కెటు మార్పించింది,' అన్నాడు దివాకర్‌రావు.

'తెనాలిలో ఆమె సజీవంగానే ఉందని ఒక్క పేపరువాడే కాక పువ్వులమ్మిన కుర్రాడు కూడా చూశాడు,' అని మరో వివరంకూడా చెప్పాడు దివాకర్‌రావు.

'పేపర్‌వాడు, పువ్వుల వాడు ఆమెని ఏ విధంగా గుర్తుపట్టారు? ఎలా జ్ఞాపకం పెట్టుకున్నారు?' అన్నాడు వేణు.

'పేపరువాడు ఖచ్చితంగా జ్ఞాపకం పెట్టుకోగలడు. ఎందుకంటే ఆమె ఒక వారపత్రిక కొంది. దాని త్రివర్ణ ముఖచిత్రంమీద ఉన్న సినిమా తార కూడా ఇంద్ర ధనస్సు రంగుల చీర కట్టుకుందిట. అది చూసి, 'సరిగ్గా నేను కట్టుకున్న చీరలాంటిదే ఈ బొమ్మదికూడా,' అందిట ఆమె. అందుచేత ఆమె చీరను పేపర్లవాడు బాగా జ్ఞాపకం పెట్టుకున్నాట్ట.'

'ఊహూ,' అని వేణు తలపంకించాడు.

'ఏం అన్నట్టు దివాకర్ రావు వేణువంక చూశాడు. వేణు ఈవిధంగా తలపంకించింతే ఏదో నిగూఢార్థం గానీ, మడత పేచీ గానీ ఉంటుందని దివాకర్‌రావుకి తెలుసు.

'అన్నీ బాగానే ఉన్నాయి. ఆమె రాజమండ్రి నుండి దూర ప్రయాణం చేస్తున్నది. అయితే రైలుపెట్టెలో ఒక చిన్న తోలుసూటు కేసు తప్ప ట్రంకు పెట్టెగానీ, హోల్డాలుగానీ కనపడలేదు. అవి ఏమయినట్టు?' అని అడిగాడు వేణు.

'ఈ సందేహం నాకూ వచ్చిందోయ్. దానికి సబబైన కారణమూ వుంది. అందుకు తగిన సాక్ష్యమూ ఉంది. రాజమండ్రి నుంచి సుగుణతో పాటు ఆమె దాసిది కూడా ప్రయాణం చేస్తోంది. గుంటూరు స్టేషన్ వరకే దాసీదాని టిక్కెట్టు ఉంది. దాన్ని కూడా నెల్లూరు వరకూ తనతో తీసుకువెళ్ళటం ఎందుకని, తెనాలిలో తన నగలపెట్టె తప్ప తక్కిన సామానుతో పాటు దాన్ని దిగి పొమ్మందిట. మర్నాడు ఎక్స్‌ప్రెస్‌లో తాను వచ్చేస్తానని, అంతవరకూ తెనాలి వెయిటింగ్ రూమ్‌లో ఉండమని దాసీతో చెప్పిందట. అది ఆ రాత్రల్లా వెయిటింగ్ రూమ్‌లో ఉన్నట్టు సాక్ష్యం కూడా ఉంది.' ఈ విధంగా సంజాయిషీ అంతా చెప్పి దివాకర్ రావు సంతృప్తి పడ్డాడు.

అంతలోనే ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ రంగారెడ్డిని తీసుకొని దివాకర్‌రావు వద్దకు వచ్చాడు. అతణ్ణి డియస్‌పి ప్రశ్నించాడు. రంగారెడ్డి తాను

ఏలూరులో రైలు ఎక్కడం నిజమే గాని సుగుణను చూడలేదని, కలుసుకోలేదని నెల్లూరువరకూ ఆమె టిక్కెట్టు మార్పించిందనే సంగతి గాని తెలియదన్నాడు.

డియస్‌పి ఎన్ని రకాలుగా ప్రశ్నించినా రంగారెడ్డి ఇదే సమాధానం చెప్పాడు. ఇదంతా నిశ్శబ్దంగా వేణు విన్నాడు. కొంతసేపు పోయాక 'నేను వస్తానండి,' అని వేణు కదిలాడు.

పై అధికారి దర్యాప్తుచేస్తున్న కేసులో జోక్యం కలిగించుకొనటం మంచిది కాదు. అయినా వేణు ఉండబట్టలేక పోయాడు. అతడు తనమోటారు సైకిలు ఎగ్రగుర్రాన్ని ఎక్కి వెళ్లాడు.

తెనాలి ప్లాట్‌ఫారం మీద పువ్వులూ, పేపర్లూ అమ్మేకుర్రాళ్ళని వేణు కల్సుకున్నాడు. ఇంక బండి కదలడానికి గంట కొడుతూ ఉండగా సుగుణ తన వద్ద పేపరు కొనిందని కుర్రాడు చెప్పాడు. బండి కదలబోతుండగా పువ్వులు కొనిందని రెండో కుర్రాడు చెప్పాడు. ఆ పెట్టెలోకి ఇంకెవ్వరూ ఎక్కడం తాముచూడలేదని పువ్వులమ్మే కుర్రాడు చెప్పాడు.

వేణు వెయిటింగ్ రూమ్ వాచ్‌మన్‌ని కలుసుకున్నాడు. దాసీది బండి వచ్చిన ఒక నిమిషానికి సామాన్లు తెచ్చి అక్కడ పెట్టిందని చెప్పాడు. అమ్మగార్ని పంపించి వస్తానని వెళ్ళిందని కూడా చెప్పాడు. మెయిల్ బండిలో హత్య జరిగిందని చీరాలస్టేషన్ నించి టెలిగ్రామ్ వచ్చాక, స్టేషన్ మాస్టర్ తన్ను పిలిచాడని, సుగుణ దాసీదాన్ని గురించి తాను స్టేషన్ మాస్టర్‌కు చెప్పాననీ అప్పుడే వెయిటింగ్‌రూమ్‌లో నిద్రపోతున్న ఆమెను లేపాననీ చెప్పాడు.

'ఊహూ,' అని తలపంకించి వేణు కదిలాడు.

వేణు గుంటూరు వెళ్ళి, సుగుణ తండ్రి గురునాధరావుని కలుసుకున్నాడు. కూతురు హత్యచెయ్యబడిందని అతడెంతో కుమిలి పోతున్నాడు. అయినా అతడు వేణుని చూడగానే ఉత్సాహంగా ప్రత్యుత్థానం చేశాడు.

'ఓహో, వేణుగారా. ఈ కేసు మీరు దర్యాప్తు చేస్తున్నారా?' అని గురునాధరావు అడిగాడు.

'లేదండి. నేను దర్యాప్తు చెయ్యటం లేదు. కాని, కుతూహలం పట్టలేక వచ్చాను. కొన్ని వివరాలు చెప్తారా?' అన్నాడు వేణు.

'అడగండి,' అన్నాడు గురునాధరావు.

'ఆ రోజుమెయిల్‌బండిలో మీ అమ్మాయి వస్తున్నదని మీకు తెలుసు కదా? తెనాలి స్టేషన్‌కు మీరు ఎందుకు వెళ్ళలేదు. కారైనా ఎందుకు పంపించలేదు?' అని వేణు అడిగాడు.

గురునాధరావు పెద్ద వ్యాపారస్థుడు. అమిత ధనవంతుడు. అతడికి రెండు కార్లు ఉన్నాయి. ఒక్కతే కుమార్తె. అత్తారింటి నుంచి వస్తున్నదని తెలిశాక రైలుకు కారు పంపించలేదంటే ఏదో కారణం ఉండాలని వేణు ఊహించాడు. అందుకే ఇలా ప్రశ్నించాడు.

'ఆ రోజు రైల్లో వస్తున్నదని నేను అనుకోలేదండి. ఆ మర్నాడు వస్తున్నట్టు జాబు రాసింది. కాని అనుకోకుండా ఆమె భర్త ఏదో క్యాంపు కెళ్లాల్సిన అవసరం వచ్చిందట అందుచేత మర్నాడు బయల్దేరవలసింది— ఒక్కరోజు ముందుగానే అమ్మాయి బయల్దేరిందట. మర్నాడు బయల్దేరితే బాగుండును. నా చిట్టితల్లి నాకు దక్కి ఉండును,' అన్నాడు గురునాధరావు కంటతడి పెట్టుకుంటూ.

'మీ అల్లుడికేం పని?' అని అడిగాడు వేణు.

'ఇంజినీరు.'

'క్యాంపు ఎక్కడికి వెళ్ళాడు?'

'ఏలూరుకి.'

'అయితే భార్యాభర్తలిద్దరూ ఒకే రైలులో ప్రయాణం చేశారా?'

'అవునండి. అతడు ఏలూరులో దిగిపోయాడు.'

'ఊహూ,' అని వేణు తల పంకించాడు. 'ఏలూరులో ఈయన దిగితే ఆయన...' అని వేణు ఆగిపోయాడు.


ఒకసారి ఇలా అన్నారు



ఆదికవులు భగవంతుణ్ణిగురించీ, అలనాటి కవులు రుషుల గురించి, ఆ తర్వాత వారు రాజ వంశాల గురించీ, మధ్య యుగాల్లో మహాపురుషులను గురించీ, నిన్న, మొన్నటి వారు సంపన్న కుటుంబాల గురించీ, నేడూ, రేపటి వారు మధ్య తరగతి మంచి వాళ్ళ గురించీ రాయడంలో ఉన్న వెసులుబాటు ఏ దివ్య శక్తులూ వీరత్వాలూ మైదుకొలిపే అందాలూ గొప్ప గొప్ప ఆదర్శాలూ, లోతైన సంస్కారాలూ లేని 'నేల బారు జనం' బతుకులు చిత్రించడంలో లభించదు.

వీళ్ళ బతుకుల్లో సహితం, సాహసం, ధార్మికతా, కరుణా, అక్కడక్కడ క్రౌర్యం, కపటం, కార్పణ్యం, వంచనా వంటి రస వస్తువులు లేవా? అంటే ఉన్నాయి. కానీ నిజాయితీతో చిత్రించబోతే అవి బొట్లుగానే తప్ప కప్పుల్లోనీ, కంచుచెంబుల నిండానూ లభించవు.

—కాళీపట్నం రామారావు



ఒక దేశపు అభ్యున్నతికి గాని, దాని వినాశానికి గాని, ఆదేశపు రచయితలు కారణమనే విషయం, కొన్ని మొండిరకాల రాజకీయవాదులు అంగీకరించక పోయినా— పరమసత్యం. జర్మనీ వినాశానికి కారణభూతుడైన 'హిట్లర్' అనే తుంటరి ఆ దేశంలో పుట్టుకరావటానికి, 'నాజీజం' అనే వెకిలిరకం సైనికత్వం ఒకటి విషవృక్షంలా ఆ గడ్డమీద పెరగటానికి, జర్మన్ చరిత్రకారుల వికృత రచనలు, ముఖ్యంగా మంగోల్ చరిత్రకు సంబంధించిన అంధ రచనలు ఏకైక కారణమంటే ఇందుకు పాఠకులు నన్ను మన్నించగలరని ఆశించుతున్నాను. జర్మనీ చరిత్రకారులు, మంగోల్ సైనిక శాసనాలను, సైనిక నిర్మాణ వివరాలను అర్థం చేసుకున్నంతగా వాటి అవతరణకు మూలశక్తి అయిన 'మానవుణ్ణి' అవగతం చేసుకోలేక పోయారు.

—తెన్నేటి సూరి

'వేణుగారు పుణ్యముంటుంది. నా కూతురు హత్య చెయ్యబడి అర్ధాన్నపు చావువచ్చింది అన్న బెంగలేదు కానీ ఇంకో అప్రతిష్ట రాకుండా మటుకు చూడండి. రంగారెడ్డితో నాకూతురు స్నేహంగా ఉండేదన్న సంగతి నేనూ ఒప్పుకుంటాను. కానీ, పెళ్ళయిన దగ్గర్నుంచి అతడ్ని కలుసుకోలేదు. ఉత్తరాలు రాయలేదు. పూర్తిగా అతణ్ణి మరిచిపోయింది. రంగారెడ్డితో సంబంధం ఉన్నందుకు ఆమె నెల్లూరు వెళుతున్నదని గానీ, అందువల్ల హత్యచేయబడిందని గానీ బయటకి రాకుండా చూడలేరా?' అని గురునాధరావు దీనంగా అడిగాడు.

వేణు జవాబు చెప్పలేదు.

'మీ దాసీది ఎక్కడుంది?' అని ఒక్కక్షణం పోయాక వేణు అడిగాడు.

గురునాధరావు దాసీని పిలిపించాడు. ఈ దాసీయే సుగుణతో పాటు రాజమండ్రి నుంచి ప్రయాణం చేసింది. డియస్పి దివాకర్ రావుతో ఏ వివరాలు చెప్పిందో అవే వేణుకి చెప్పింది. అయితే దివాకర్ రావు అడగని ప్రశ్నల్ని వేణువేశాడు. మరికొన్ని విషయాలను తెలుసుకున్నాడు.

'నువ్వెన్నాళ్ళయింది ఈ పనిలో చేరి?'

'నాలుగునెలలు.'

'సుగుణమ్మగారి భర్త ఏలూరులో దిగిపోవడం నువ్వు చూశావా?'

'చూశానండి. నేను మూడోక్లాస్ పెట్టెనుండి పరువుల పెట్టె వద్దకు వెళ్ళి, బాబుగారి సామాన్లు కూడా దింపానండి.'

'తెనాలి స్టేషన్లో మీ అమ్మగారి దగ్గర బండి కదిలేదాకా ఉన్నావా?'

'లేదండి అంతసేపు శ్రీండలేదండి. సామన్లన్నీ దింపించి, ముందే వెయిటింగ్ రూములో పెట్టించానండి. ఐతే బండి కదులుతున్నప్పుడు అమ్మగార్ని వెళ్ళి చూశానండి.'

'ఆవిడతో పాటు పెట్టెలో మరెవరైనా ఉన్నారా?' అని వేణు అడిగాడు.

'ఎవరో మగాయన కూర్చున్నాడండి. ఇంక బండి కదలబోతుందనగా ఎక్కాడు.'

'ఆ మనిషెవరో నీకు తెలుసా?'

తెలియదండి. ఆకుపచ్చ కోటుమట్టుకు వేసుకున్నాడు.'

'ఊహూ,' అని వేణు తలపంకించాడు. ఇందాక డియస్పి దివాకర్ రావుతో మాట్లాడటానికి వచ్చిన రంగారెడ్డి ఆకుపచ్చ కోటువేసుకున్నాడు.

'మీ అమ్మగారు తెనాలిలో దిగడం లేదని నీకు ఎప్పుడు తెలుసు?' అని వేణు అడిగాడు.

'బెజవాడలోనే తెలుసండి. అక్కడే ఆమె టిక్కెట్టు మార్పించుకున్నారండి. ప్రక్కస్టేషన్లో దిగబోతారు గదా, చీర మార్చుకుంటారా అని అడగటానికి వెళ్ళానండి. ప్రక్కస్టేషన్లో దిగడం లేదుగాని, చీర మార్చుకుంటానన్నారండి. పెట్లోంచి వన్నె చీర తియ్యమన్నారు. ఏ చీర అని అడిగానండి. ఇంద్రధనస్సు రంగుల చీర అని చెప్పారండి.'

వేణు సరేనని ఆమెను పంపించాడు. గురునాధరావువద్ద సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

* * *

డియస్పి దివాకర్‌రావు చాలా చికాకుగా ఉన్నాడు. సుగుణ నగలలో ఒకటి జగ్గప్పఅనే దొంగ దగ్గర దొరికింది. వాణ్ణి పోలీసులు పట్టుకొని, దివాకర్‌రావు దగ్గరకి తీసుకొచ్చారు. ఈ జగ్గప్పే నగలకోసం హత్య చేసినట్టు రుజువు చేయవచ్చునని డియస్పి ముందు ఊహించాడు గానీ కొద్దిసేపు పోయాక అది అసాధ్యమని తేలింది.

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్నాడని జగ్గప్పని రైల్వే పోలీసులు బెజవాడలో హత్య జరిగిన నాటి రాత్రే పట్టుకొన్నారట. ఆ తెల్లవార్లూ వాడు బెజవాడ రైల్వే పోలీస్ స్టేషన్‌లోనే ఉన్నాడు.

హత్య తెనాలికీ, నిడుబ్రోలుకీ మధ్య జరిగింది. హత్య చేయడానికి ఉపయోగించిన ఆయుధం ఆ రెండు స్టేషన్ల మధ్యే దొరికింది. అదీగాక తెనాలిలో సుగుణ సజీవంగా ఉందని తేలింది. బెజవాడ రైల్వే పోలీస్ స్టేషనులో ఉన్న జగ్గప్ప హత్య చేయడానికి వీల్లేదు. అందుచేత దొంగతనం కోసం హత్య జరిగిందన్న సిద్ధాంతానికి ఆస్కారం లేదు.

ఈ కారణాల వల్ల దివాకర్ రావు చాలా చిరాకుగా వున్నాడు. వేణువచ్చి అతడిని కలుసుకున్నాడు. అన్ని విషయాలూ దివాకర్ రావు వేణుకి చెప్పాడు.

'ఊహూ,' అని వేణు తల పంకించి, 'హత్యకి ప్రోద్బలం మరొకటి కావచ్చు. ప్రేమచేత జనించిన ఈర్ష్య కారణం అవడానికి వీలుంది. తెనాలి స్టేషన్‌లో ఇంక బండి కదలబోతూ ఉండగా, ఆకుపచ్చ కోటు తొడుక్కొన్న వ్యక్తి సుగుణ పెట్టె ఎక్కాడని దాసీది చెప్పింది. రంగారెడ్డి ... అని వేణు చెప్తూ ఉండగా దివాకర్‌రావు ముఖం వికసించింది. కాని అంతలోనే ముడుచుకుపోయింది.

'ఏలూరులో రైలెక్కిన రంగారెడ్డి నెల్లూరు వచ్చేదాకా కంపార్టుమెంట్ దిగలేదు. అందుకు అతడితోపాటు ప్రయాణంచేసిన పెద్ద మనుష్యుల సాక్ష్యం ఉంది,' అన్నాడు దివాకర్ రావు.

నేను రంగారెడ్డి చేశాడని అనటం లేదు. రంగారెడ్డి ఆకుపచ్చ కోటు వేసుకున్నాడు. కాబట్టి హత్యానేరం అతనిమీదకి తొయ్యడానికి ఎవరైనా అలాంటి కోటు వేసుకొని ఎక్కారేమో?'

'ఎవరెక్కుతారు?'

'సుగుణ భర్తకావచ్చు.'

'ఆయన ఏలూరులో రైలు దిగిపోయాడుగా!'

'అవును. అదే బండిలో తన భార్య ప్రియుడు ఎక్కడం అతడు చూశాడు కాబట్టి, తాను రైలు దిగిపోయినట్టు నటించి, ఇంకో పెట్టెలో ఎక్కకూడదా? ప్రయాణం కొనసాగించ కూడదా? బెజవాడలో సుగుణ నెల్లూరుదాకా టిక్కెట్టు మార్పించడం చూడకూడదా? తెనాలిలో బండి కదులుతున్నప్పుడు సుగుణ పెట్టెలోకి ఎక్కకూడదా? తెనాలి దాటాక హత్య చేసి, నిడుబ్రోలులో దిగి పోకూడదా?' అన్నాడు వేణు.

'నువ్వు చెప్పిన దేటికీ ఆస్కారం లేదు. సుగుణ భర్త ఆ రాత్రంతా ఏలూరు ప్రావిన్సు బంగాళాలోనే ఉన్నాడు. అతని పక్కగదిలో పి.డబ్ల్యుడి. చీఫ్ ఇంజనీరు కూడా ఉన్నాడు. ఆయనా, ఈయనా రాత్రి పన్నెండు దాకా బాతాఖానీ కొట్టారట,' అన్నాడు దివాకర్‌రావు.

'అయితే ఇకనేం, ఈ హత్య కేసుని సులభంగా పరిష్కరించ వచ్చు. పదండి.' అన్నాడు వేణు.

'ఎక్కడికి?' అన్నాడు దివాకర్ రావు.

'జగ్గప్ప పాతదొంగ. వాడు దొంగతనం చేసేపద్ధతి నాకు తెలుసు. వాడెప్పుడూ ఒంటరిగా దొంగతనం చెయ్యడు. పదేళ్ళ కిందట నేను రైల్వే పోలీసుగాపని చేసేటప్పుడు వీణ్ణి నేనుపట్టుకున్నాను. ఈ కేసులో కూడా వాడు ఇంకొకరి సహాయం పొంది ఉంటాడు,' అని వేణు చెప్తూ ఉంటే దివాకర్‌రావు అడ్డొచ్చాడు.

'అదీ శోధించానోయ్. జగ్గప్ప, మల్లప్ప ఇద్దరూ కలిసి దొంగతనం చేస్తూ ఉంటారు. ఆ రాత్రి మల్లప్ప తెనాలిలో ఉన్నాడు. చెక్ చేశాను. మెయిల్‌బండిలో వాడు ప్రయాణంచేయలేదు. నీ సిద్ధాంతం లాభం లేదు,' అన్నాడు దివాకర్‌రావు.

'అయినా పదండి.' అన్నాడు వేణు.

ఇద్దరూ కదిలారు. వేణు ఎర్రగుర్రం ఎక్కాడు. డియస్పి ఇంకొక మోటారు సైకిల్ తొట్టెలో కూర్చున్నాడు. ఒక హెడ్డు ఆ సైకిల్ తోలుతున్నాడు.

అనగనగా నాటి విశ్వామిత్రుడు

ఇప్పుడు ఎక్కడ విన్నా, 'విశ్వామిత్ర' సినిమా గురించి చర్చ సాగుతోంది. మన ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు 'విశ్వామిత్ర' సినిమాను తెలుగులో, హిందీలో తీయడానికి చేసే సన్నాహాలు రాజకీయ వర్గాల్లో తీవ్రమైన సంచలనం సృష్టిస్తున్నాయి. కాగా ఈ 'విశ్వామిత్ర' సినిమా 1931–32 ప్రాంతంలో మొదట వచ్చిందని తెలిస్తే మనం ఆశ్చర్యపోతాం. ఆ సినిమాను అప్పట్లో ఎ.నారాయణ్ అనే ఆయన స్వీయ దర్శకత్వంలో స్వంతంగా నిర్మించాడు.

ఆ 'విశ్వామిత్ర' సినిమాలో కథ ఇది. అనగనగా గౌతముడనే రాజు. ఓ రోజు ఆయన సైన్యంతో సహా వశిష్ఠుని ఆశ్రమ ప్రాంతానికి వేటకెళ్తాడు. అక్కడ వశిష్ఠుని దర్శనం చేసుకొంటే, ఆ వశిష్ఠుడు కామధేనువు మహిమతో గౌతముడికి ఘనంగా ఆతిథ్యమిస్తాడు. ఆ కామధేనువు మహాత్మ్యానికి ఆశ్చర్యపడిన గౌతముడు తనకా కామధేనువుని ఇమ్మని కోరతాడు. వశిష్ఠుడు ఇవ్వడానికి నిరాకరిస్తాడు. కామధేనువును బలవంతంగా తీసుకుపోవడానికి గౌతముడు ప్రయత్నిస్తాడు. కానీ వీలు పడదు. కామధేనువు ప్రభావం వల్ల సైన్యం పుట్టి, గౌతముడి సైన్యాన్ని హతమారుస్తుంది. రాజు ఆగ్రహంతో వశిష్ఠుడిని చంపడానికి బాణ ప్రయోగం చేస్తే, ఆ బాణాలు వశిష్ఠుడి యోగ దండంపై పడి భస్మమౌతాయి. తపోబలంముందు రణబలం పనికిరాదని తెలుసుకొన్న గౌతముడు తపస్సుచేసి రుషి అవుతాడు. వరసగా త్రిశంకుస్వర్గ సృష్టి, హరిశ్చంద్రోపాఖ్యానం, సీతా కళ్యాణం మొదలైన భాగాలన్నీ అందులో ఉన్నాయి.

మరి ఎన్టీఆర్ సినిమా ఎలా వుంటుందో, మనకు పురాణ విశ్వామిత్రుడు చూపుతాడో, రాజకీయ విశ్వామిత్రుడు చూపుతాడో వేచి చూద్దాం.

—డాక్టర్ ఎస్.జైసింగ్

అబద్ధాల పోస్ట్







మొదటి బహుమతి

జనవరి 1 నాటికి మీ చేతుల్లో...

(జ్యోతి (మంత్లీ) ప్రకటన ఉదయం ఆదివార పత్రికలో 25– 12–88)

డా.ఎల్.సుశీలా చెన్నయ్య

రెండవ బహుమతి

ఎవరైనా వచ్చి నన్ను పెళ్ళాడతానంటే ఈ క్షణంలో చేసుకుంటాను

—సినీనటి రజని

(స్వాతి 13–20–1989)

డి.వి.ఎస్.రాజు తూరంగి.

మూడవ బహుమతి

అన్న ఆశయసాధనకే హోంమంత్రి నయ్యాను

కళా వెంకట్రావు

(ఆంధ్రజ్యోతి 8–1–89

ఎన్.హేమగిరిబాబు తిరుపతి

అవినీతికి కాంగీ చోటివ్వదు

ప్రధాని రాజీవ్

(17–1–1987 ఈనాడు)

ఆర్.పురుషోత్తమరావు కె.సన్ని, అనకాపల్లి

తె.దే పాలనలో లక్ష్యానికి మించి అభివృద్ధి

మంత్రి డి.సత్యనారాయణ (ఆంధ్రభూమి డైలీ 16.1.89

వి.వి.పార్వతీశం, వరంగల్

జరిగిన కథ

ఝాన్సీరాణి తన భర్త ప్రకాశరావుని హత్యచేసి అరెస్టు అవుతుంది. కోర్టులో కేసు నడుస్తుండగా తన కొడుక్కి ఈ విషయాలన్నీ తెలియనీయకుండా తన పినతండ్రి దగ్గరకు పంపిస్తుంది. భర్త బలాత్కారిస్తుంటే తనని తాను రక్షించుకోడానికి భర్తని చంపిందన్న డిఫెన్స్ వాదనతో ఏకీభవించి కోర్టు ఆమెను విడుదల చేస్తుంది.

ఆమె కూడా పినతండ్రి వద్దకు చేరుకుంటుంది. పిన తండ్రికి మరొకరితో జరిగిన దెబ్బలాటలో ఆమె కలుగజేసుకుని పినతండ్రిని రక్షిస్తుంది.

అక్కడే పొలం కొనుక్కుని స్థిరనివాసం ఏర్పరచుకుంటుంది. కొన్నాళ్ళకు పినతండ్రి చనిపోతాడు. అతని పేరుమీద ఒక వయోజన విద్యాకేంద్రం, ఆసుపత్రి స్థాపించి అక్కడి వెనుకబడిన ప్రజలకి సేవచేస్తూంటుంది. ఆమెకు వ్యవసాయంలోను, సాంఘిక కార్యక్రమాల్లోను దయానంద అనే అతను సహాయం చేస్తుంటాడు.

ఝాన్సీకి ఆ ప్రాంతంలో పేరు ప్రఖ్యాతులు పెరుగుతున్నాయని ఆ ఊరి ప్రెసిడెంట్‌కి భయం పట్టుకుంది.

ఇక చదవండి!!



సీరియల్



జటాయువు

వీరభద్రరావు పమ్మి

‘‘కేశవరావు విషయంలో నీ పట్టుదల బాగాలేదు’’.

దయానంద అన్నాడు.

ఝాన్సీ రెండు క్షణాలపాటు అతనికేసి కన్నార్పకుండా చూసింది.



"అతను మీ దగ్గరికి వచ్చి ఏడ్చాడా?" మాటిగా అడిగింది.

"అవును— అతను నీకు డబ్బు ఇవ్వాలి నిజమే నోటు రాసిచ్చాడు. అది కాలదోషం పడుతోంది కాబట్టి తిరిగి రాసిస్తానంటున్నాడు. వెంటనే డబ్బు కట్టమని లేకపోతే కోర్టుకి వెడతానని కబురు పెట్టావుట!"

"ఇది మరీ బావుంది. నాకివ్వాల్సిన డబ్బు నేనడగడం తప్పా? ఇవ్వకపోతే కోర్టుకి వెడతాననడం తప్పా? నేనేమీ అన్యాయంగా ప్రవర్తించలేదే!?"

దయానంద గట్టిగా ఊపిరిపీల్చుకున్నాడు.

ఆమెతోవాదించి గెలవడం కష్టమని అతనికి తెలుసు.

"చూడు ఝాన్సీ— న్యాయం వేరు. ధర్మం వేరు. చట్టాలకి లోబడి ప్రవర్తించడం న్యాయం. మానవతా విలువలకి లోబడి ప్రవర్తించటం ధర్మం! కేశవరావు నీకు డబ్బు ఇవ్వాల్సిన మాట నిజమే. ప్రస్తుతం అతను ఇబ్బందుల్లో ఉన్నాడు. అతనికి వ్యవసాయం కలిసిరాలేదు. దానికి తగ్గట్టుగా భార్య పోవడం, పిల్లకి పెళ్ళి చేయడం అసలు పొలం అమ్మేసి ఇక్కణ్ణుంచి గుంటూరు మకాం వెళ్ళిపోదామనుకుంటున్నాడు. కొంచెం గడువు ఇమ్మని అడుగుతున్నాడు.

ఝాన్సీ కొంచెం సేపు ఏమీ మాట్లాడలేదు.

ఆమె పునరాలోచించుకుంటోందని అతను ఆశపడ్డాడు.

చాలారోజుల క్రితం నేను రాజేష్ స్కూలుకి వెడతానని ఓ మధ్యాహ్నం బయల్దేరాను గుర్తుందా?"

దయానంద కొంచెం గుర్తు తెచ్చుకోడానికి ప్రయత్నించాడు.

"ఆ— అవును. రాజేష్‌ని ఎవరో ఏదో అన్నారని..."

"లేదు. అనలేదు. మీ అమ్మ, మీనాన్నని చంపిందటకదా—అన్నాడో కుర్రాడు. ఆ కుర్రాడెవరో తెలుసా?"

"ఎవరు?"

"కేశవరావు కొడుకు". ఆమె కోపంగా అంది.

దయానంద ఆశ్చర్యపోయాడు. ఆ రోజతను వెళ్ళి వాకబు చేస్తానన్నాడు. కాని చిన్న విషయమేకదాని పట్టించుకోలేదు. ఆమె ఆ విషయం మర్చిపోయిందనుకున్నాడు.

కాని మర్చిపోలేదు.

ఆ విషయం గురించి వాకబు చేసి పూర్తి వి[illegible] సేకరించింది. అంతేకాదు. అది మనసులో పెట్టుకుని కేశవరావు మీద పగ తీర్చుకోడానికి ప్రయత్నిస్తోంది.

" ఈ మనిషికి ఎంత పగ. ఆ ఒక్క బలహీనత లేకపోతే ఆమె దేవత అయ్యేది." అనుకున్నాడు దయానంద

"పోనీ ఒక పని చేస్తే?"

"ఏమిటది?"ఝాన్సీ అడిగింది.

"కేశవరావు పొలం నువ్వేకొను. ఎలాగూ నీకు సరిహద్దు కదా. నీ బాకీ చెల్లగొట్టుకుని మిగిలిన సొమ్ము ఇచ్చెయ్యొచ్చు".

"ఉన్న భూమి చూసుకోవడమే కష్టంగా ఉంది. ఇంకా కొని నేను పడలేను" అంది.

"ఆలోచించుకో. కాని కేశవరావుని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చెయ్యకు. ఇది నా విజ్ఞాపన" అని రెండు చేతులు జోడించాడు దయానంద.

చటుక్కున ఆమె మనసులో ఏదో బాధ కదిలింది.

దయానంద అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు. వెళ్ళి పోతున్నప్పుడు కేశవరావు అన్నమాటలు అతనికి జ్ఞాపకం వచ్చాయి.

"మొండిది. ఓ పట్టాన వినదు. అయినా చెప్పి చూడండి."

దయానంద వెళ్ళిపోయాక ఝాన్సీకి అతను చేతులు జోడించిన దృశ్యం కళ్ళముందు కదిలింది.

ఆమెకి దయానంద పరిచయమైన రోజు జ్ఞాపకం వచ్చింది. భీముడుతో దెబ్బలాడి సోమయ్యను రక్షించిన రోజు.

"దయానంద! ఝాన్సీ చాలా ధైర్యవంతురాలు. ఆమెకున్న ధైర్యం నేను మగాళ్ళలో కూడా చూడలేదు." అన్నాడు సోమయ్య.

ఝాన్సీ గదిలోకి వెళ్ళి అద్దంలో ముఖం చూసుకుంది. తనని తానే గుర్తు పట్టలేనట్టుగా ఉంది మొహం.

తనుభర్తని చంపినవెంటనే అద్దంలో మొహం చూసుకుంది. సరిగ్గ ఇదే మొహం.

చాలామంది ఆమెను అందగత్తె అంటారు. ఆఖరికి అంత మోటు మనిషి భర్త కూడా "సీయమ్మ— నీ అందం జూస్తే ఒదిలి పెట్టబుద్ధికాదే". అనే వాడు.

'కాని నా మనసెందుకు ఇంత కర్కశంగా తయారైంది.' అనుకుంది.

అయినా సరిగ్గా సమయానికి పినతండ్రిని ఆదుకున్నానన్నతృప్తిలేకపోలేదు.

వంటింట్లోంచి వెనకాల పెరట్లోకి వెళ్ళింది.

దయానంద గోలెంలో నీళ్ళలో మొహం కడుక్కుంటున్నాడు.

"బాబయ్యకి ఫరవాలేదంటారా?" అనడిగింది.

"ఫరవాలేదు— నువు కాసేపు విశ్రాంతి తీసుకో" అన్నాడు దయానంద.

అతను ఝాన్సీకి విచిత్రంగా కనిపించాడు.

తెల్లటి లాల్చీ, పైజమా, ముఖంలో ఏదో వింత తేజస్సు. మెళ్ళో రుద్రాక్ష మాల...

ఆమె ఏదో ఆలోచిస్తూ బాదం చెట్టుకింద కూర్చుంది. అతనూ ఎదురుగా కూర్చున్నాడు.

"నువ్వీ ప్రాంతానికి రాగానే ఇలా జరిగింది. భయపడ్డట్టున్నావు?" అతను అడిగాడు.

"లేదు ప్రొద్దున్న హాయిగా ఉంది. ఎన్నో ఆలోచించి మనసులో ఏవేవో నిర్ణయాలు తీసుకున్నాను. అనుకోకుండా ఇలా జరిగింది."

ప్రతి జీవితంలో ఇలాంటివి జరుగుతాయి. బోలెడు ఆనందం, బోలెడు దుఃఖం, బోలెడు అందం, అంతకుమించిన వికృతం... అదే జీవితం.

అతని కంఠంలో మెత్తదనం ఉంది. అతని మాటలో ఏదో ఆకర్షణ ఉంది. అదేమిటో ఆమెకు వెంటనే తెలియలేదు.

అతను సాలోచనగా చెట్టు ఆకుల పచ్చదనం కేసి చూస్తున్నాడు.

ఆమె అతని కళ్ళలోని విద్యుత్ వెలుగుని చూస్తోంది.

అతను చెప్పినవన్నీ అతని కళ్ళలో కనిపిస్తున్నాయి.

ఆనందం, దుఃఖం, అందం, ఆందోళన, శాంతి...

అతను ప్రపంచాన్ని చదివి, జీవితాన్ని శోధించి అంతా కలిపి రెండు లైన్లలో నుదుటి మీద రాసుకున్న మేధావిలా ఉన్నాడు.

"నేను మీ బాబయ్య, పిన్నిల మీద బోలెడు ఇష్టాన్ని పెంచుకున్నాను. ఆ మధ్య మీ బాబయ్యకి బోలెడు జబ్బు చేసింది. నేను చాలా కంగారుపడ్డాను. ఇప్పుడు మళ్ళీ దెబ్బ తిన్నాడు. అతను మళ్ళీ లేచి తిరిగేదాకా ఇక్కడే ఉంటే మంచిదేమో అనిపిస్తోంది.

"తప్పకుండా ఉండండి. మీకూ ధైర్యంగా ఉంటుంది" అంది ఝాన్సీ.

కాసేపు ఇద్దరూ మాట్లాడలేదు.

ఒకరకంగా నేను మంచి సమయానికే వచ్చాననిపిస్తోంది. బాబయ్యకి, పిన్నికి ఎంతో సహాయం చెయ్యాలని ఉంది కాని ఇక్కడి మోటు జీవితం చూస్తే నేను తట్టుకోలేననిపిస్తోంది."

దయానంద తన గురించి అంతా తెలుసునేమో అన్న భావం ఆమెకు కలిగింది. ఆమెకు ఇబ్బందిగా అనిపించింది.

"అలా అనుకోడానికి వీల్లేదు. రేపు ఎవరెలా ఉంటారో ఎవరికి తెలుసు. నేటి బలహీనులే రేపటి బలవంతులు అవుతారు. నేటి బలవంతులు రేపు

నాశనమైపోతారు— అన్నారు అరవింద.

అతని మాటలు వింటుంటే తనకి లేని మనోబలం కలుగుతున్నట్టు బలహీనతను పోగొట్టుకుంటున్నట్టు అనిపించింది ఝాన్సీకి.

"ఆ మనోబలమే లేకపోతే ఆ కష్టాలన్నీ ఎలా ఎదుర్కొని ఉంటావ్? ఎంత

మనోనిబ్బరం చూపించావ్? అలాంటి పరిస్థితి ఎదుర్కోడం మగాళ్ళకే కష్టం.

"నేనా?" ఆమె ఆశ్చర్యంగా అడిగింది.

మరోలా అనుకోకు. నీ విషయమంతా మీ బాబయ్య నాకు చెప్పాడు. ఈ విషయం ఇక్కడ నేనెవ్వరికీ చెప్పలేదు. చెప్పను కూడా!"

ఝాన్సీ ఏమీ మాట్లాడలేదు.

"ఇక్కడ బతకడానికి కావల్సిన గుండెబలం, ఇక్కడ నువ్వు కోరుకునే ఆనందం నీకు తప్పక లభిస్తాయి.

గురువుమంచి ఉపదేశం పొందుతున్న శిష్యుడిలా ఆమె కనురెప్పలు వెయ్యకుండా అతనికేసే చూస్తోంది.

ఓగంట క్రితంవరకు అతనెవరో ఆమెకు తెలియదు. కాని పరిచయమయ్యాక మాట్లాడి అయిదునిమిషాల్లో తన మీద ఎంత ప్రభావం చూపించాడో అనిపించింది.

"నాకు కావాల్సిన ధైర్యం, ఆత్మస్థైర్యం మీ మాటల్లో దొరికింది." అంది.

కొన్నేళ్ళక్రితం జీవితంమీద నిరాశ, విరాసక్తత పెంచుకుని ఇక్కడికి వచ్చాను. ఆరోజుల్లో చచ్చిపోదామని గాఢంగా అనిపించేది. ప్రపంచం మీద కొత్త ప్రేమ, దైవంమీద కొత్తనమ్మకం ఈ ప్రాంతం కలిగించింది. నాదో వింత జీవితం. మరోసారి ఎప్పుడైనా దాన్ని గురించి విపులంగా చెప్తాను."

ఝాన్సీ చిరునవ్వు నవ్వింది.

అతనెవరో, ఎక్కణ్ణుంచి వచ్చాడు. ఎందుకొచ్చాడుఅసలీ కొండ ప్రాంతంలో ఎందుకుంటున్నాడో ఆమెకు చాలా ఆశ్చర్యంగా ఉంది.

ఆ విషయం ఆ ప్రాంతంలో ఎవరికీ తెలియదు. అక్కడ కొంతమందికి అతను తిరిగే సన్యాసి, మరికొంతమందికి అతను తెలివైన మంచి మనిషి అతని మాటలు అక్కడే ప్రజలు ఎంతో గౌరవంతో, భక్తితో వింటారు. కాని ఎవరికీ ఒక్కముక్క అర్ధంకాదు.

అందరూ కొండలకి దిగువగా ఇళ్ళు కట్టుకుంటారు. కాని దయానంద మాత్రం ఓ చిన్న కొండపైన చిన్న ఇల్లు కట్టుకున్నాడు. రెండు చిన్నచిన్న గదులున్న ఇల్లు. అక్కణ్ణుంచి చూస్తే అతనికి చెట్లు, కొండలు, పచ్చదనం, సూర్యోదయం, సూర్యాస్తమయం స్పష్టంగా కనిపిస్తాయి.

ఓ గదిలో అతని మంచం, టేబుల్, కుర్చీ ఉంటాయి. ఎదురుగా బెంచీ మీద పాతకాలంనాటి వీణకృతి వెయ్యబడి ఉంటుంది. గోడకున్న గూళ్ళ నిండా పుస్తకాలు చక్కగా అమర్చబడి ఉంటాయి.

అతని ఖర్చులో ఎక్కువభాగం పోస్టులో వచ్చే పేపర్లకి, పుస్తకాలకే అవుతుంది.

అడవిలో ప్రశాంతంగా బతకడం అతనికే తెలుసు. సోమయ్య చనిపోయినప్పట్నుంచీ అతను ఝాన్సీకి మరింత దగ్గరయ్యాడు. ఆమె ప్రారంభించిన వయోజనవిద్యాకేంద్రం, ఆసుపత్రి నడపడం పూర్తిగా అతను చూసుకుంటాడు. ఝాన్సీకి అతని మాట మీద, సలహామీద గురి ఎక్కువ.

*** *** ***

ఝాన్సీరాణి ఆలోచనల్నుంచి బైటపడింది. కేశవరావు విషయంలో తను ఎక్కువ మొండిగా ప్రవర్తిస్తున్నానా అన్న అనుమానం కలిగింది.

దయానంద చెప్పిన విషయాలు జ్ఞాపకం వచ్చాయి. వెంటనే ఓ కాగితం మీద "కేశవరావు విషయంలో ఏది మంచిదో మీరే నిర్ణయించండి. దానికి నేను కట్టుబడి ఉంటాను." అని రాసి జీతగాడికిచ్చి దయానందకి పంపింది.

అది చూసిన దయానంద నవ్వుకున్నాడు.

ఆరోజు సాయంత్రం కలుసుకున్నప్పుడు కేశవరావు పొలం కొనడం విషయం ఆమె చేత ఒప్పించడానికి దయానంద ప్రయత్నించాడు. ఆమె ససేమిరా ఒప్పుకోలేదు.

దయానందకి ఆమె ఆలోచనలో అర్థం కనిపించింది. ఆమె కొన్న భూమి చూసుకోవాలి. సోమయ్య భూమి చూడాలి. అంతేగాక వయోజన విద్య కేంద్రం, ఆసుపత్రి చూసుకోవాలి. అన్నిటికీ మించి ఆమెకున్నది ఒక్క కొడుకు!

అతను చదువుకుంటున్నాడు. చదువు పూర్తయ్యాక వ్యవసాయం చెయ్యడానికి అతను ఇష్టపడతాడో లేదో తెలియదు. ఇన్ని కారణాలుగా కేశవరావు పొలం కొనకూడదని ఆమె నిర్ణయించుకుంది.

దయానందకి కూడా ఆమె వాదన నచ్చింది.

ఆ విషయం మళ్ళీ ప్రస్తావించకుండా వదిలేశాడు.

——కాని

కేశవరావు పొలం విషయంలో ఆమె తీసుకున్న నిర్ణయం తర్వాతర్వాత ఆమెకు సమస్యలు సృష్టించి పెడుతుందని ఆమెకి తెలియదు. దయానంద కూడా ఊహించలేదు.

ఆ విషయం తెలియడానికి చాలాకాలం పట్టింది.

*** *** ***

రాజేష్ రాజమండ్రిలో ఇంటర్ చదువుకుంటున్నాడు. అతన్ని లాయర్ చదివించాలని ఝాన్సీ ఆశ.

మొగుణ్ణి చంపినందుకు కోర్టులో కేసు ఎదుర్కొంటున్నప్పుడు ఆమెకో వింత ఆలోచన కలిగింది. అది— తనకొడుకుని లాయర్ చెయ్యాలని!

రాజేష్ టెంత్ క్లాస్ పాసయ్యాక అతన్ని కాలేజీలో ఎక్కడ చేర్చాలా అనే విషయం ఆమె ఆలోచించింది. దగ్గర్లో పోలవరంలో చేరిస్తే రోజూ సైకిల్ మీద వెళ్ళిరావొచ్చు.

కాని— కాస్త నలుగురిలో తిరగడం, నాలుగు విషయాలు తెలుసుకోవడం, నాగరికత, ప్రవర్తన నేర్చుకోడం పోలవరంలో చేరి రోజూ వెళ్ళివస్తే ఇవన్నీ సాధ్యపడవని ఆమె ఉద్దేశ్యం.

రాజమండ్రి పెద్ద పట్టణం కాబట్టి రాజేష్‌కి స్వతంత్రంగా బతకడం, ధైర్యంగా బతకడం అలవాటవుతుందని ఝాన్సీ అభిప్రాయపడింది. దయానంద కూడా ఆమె ఆలోచనని సమర్థించాడు. కొడుకు దూరంగా ఉంటాడన్న బాధ మనసులో ఉన్నా తీసుకెళ్ళి రాజమండ్రిలో చేర్పించింది. అతను నెలకి రెండు మూడు సార్లు ఇంటికి వచ్చి వెళ్తుంటాడు.

మధ్యలో ఒక్కోసారి ఝాన్సీ వెళ్ళి కొడుకుని చూసి వస్తూంటుంది. కొడుకు రాజమండ్రి వెళ్ళిన కొత్తలో ఆమె బాగా ఒంటరితనంతో బాధపడేది.

దానికి తగ్గట్టుగా నాలుగు నెలలతర్వాత ఆమె పినతల్లి మాలక్ష్మి చనిపోయింది.

మాలక్ష్మి భర్త చనిపోయాక మళ్ళీ కోలుకోలేదు. జీవచ్ఛవంలా తిరగడం తప్ప ఆమెకు జీవితం పట్ల అనురక్తి, అనుబంధంలేవు. ఏ విషయాలు పట్టించుకునేదికాదు.

ఒక నెలరోజులకి చనిపోతుందనగా ప్లీడర్‌ని పిలిపించి తమ ఆస్తంతా రాజేష్‌కి చెందేటట్లు వీలునామా రాయించింది. ఆమె రోజురోజూ క్రుంగి కృశించి పోతుంటే ఝాన్సీ నిస్సహాయంగా చూస్తూ ఊరుకోడం తప్ప ఏమీ చేయలేకపోయేది.

ఎంతమంది డాక్టర్లు, ఎన్ని మందులూ ఆమెను మామూలు స్థితికి తీసుకురాలేకపోయాయి.

ఆమెది మానసికమైన జబ్బు.

సీరియల్

ఎవరూ ఏం చెయ్యలేరు. ఆమె జీవితం మీద ఆశ పెంచుకోవాలి. మందులు ఏవీ చెయ్యలేవు. అని డాక్టర్లు ఖండితంగా చెప్పారు.

"అమ్మా ఝాన్సీ నా ఆఖరి రోజుల్లో నువ్వున్నావు కాబట్టి సరిపోయింది. లేకపోతే ఈ బాధతో, ఈ అనారోగ్యంతో ఎంత ఇబ్బంది పడేదాన్నో, దిక్కులేని దాన్నయిపోదును" అంది మాలక్ష్మి ఓ రాత్రి ఝాన్సీతో.

"అదేవిటి పిన్నీ నన్ను కష్టకాలంలో తల్లిలా ఆదరించేవు. ఆ మాత్రం ఋణం నేను తీర్చుకోవద్దూ"! అంది.

"ఒక్క విషయం – నేను వెళ్ళి పోతున్నాను. రాజేష్‌కి చదువుకి వెళ్ళి పోయాడు. ఆ తర్వాత ఉద్యోగానికి వెళ్ళిపోతాడు. పెళ్ళి చేసుకుంటాడు. వాడి సంసారం, వాడి పిల్లలు...ఆ గొడవల్లో పడిపోతాడు. ఇప్పటికైనా మించి పోయింది లేదు. పెద్ద వయసూలేదు. మళ్ళీ పెళ్ళి చేసుకుంటే మంచిదేమో ఆలోచించు".

"లేదు పిన్నీ..."

"ఇప్పుడలాగే అనిపిస్తుంది. కానీ ఏదో ఒకరోజు భయంకరమైన ఒంటరితనం నిన్ను బాధపెడుతుంది. నీకు సహాయంగా దయానంద ఉంటాడు. నీకే సమస్య వచ్చినా అతన్ని సలహా అడుగు." ఆ తర్వాత ఆమెకి మాట రాలేదు.

మర్నాడు ఉదయమే మాలక్ష్మి చనిపోయింది.

ఝాన్సీ నిజంగానే ఒంటరితనం ఫీలయింది.

జీవితం నిర్జీవంగా, నిస్సారంగా అనిపించింది.

మాలక్ష్మిని సోమయ్య సమాధి పక్కనే దహనం చేసి ఆమెకు సమాధి కట్టారు.

మాలక్ష్మి అంత్యక్రియలు, కర్మకాండలు దయానంద స్వయంగా చేశాడు. అమ్మమ్మ పోయిందని తెలిసి రాజమండ్రి నుంచి రాజేష్ వచ్చాడు. ఎక్కడెక్కణ్ణుంచో చుట్టాలు వచ్చారు.

పదో రోజు ఝాన్సీ చాలా పెద్ద ఎత్తున జరిపించింది.

చుట్టుపక్కల పల్లె వాళ్ళని పిలిచి అన్నదానం చేసింది. జీతగాళ్ళకి కూలీలకి కొత్తబట్టలు పెట్టింది.

ఆ రెండు రోజులు చాలా హడావుడిగా గడిచింది.

సోమయ్య తాలూకు చుట్టాలు కొంతమంది వచ్చారు వాళ్ళంతాఝాన్సీని చూసి అసూయపడ్డారు. ఆమె సోమయ్య దంపతుల్ని మచ్చిక చేసుకుని ఆస్తంతా కొడుకుపేరుమీద రాయించేసుకుందని వాళ్ళలో వాళ్ళు చెవులు కొరుక్కున్నారు.

ఆ మాటలు కొన్ని ఝాన్సీ చెవిన పడకపోలేదు. సోమయ్య కష్టాల్లో ఉన్నప్పుడు వాళ్ళెవరూ అతన్ని ఆదుకోలేదని, పైగా అతన్ని ఈసడించి అవమానించారని ఆమెకు తెలుసు.

మాలక్ష్మి మరణం ఝాన్సీని చాలా కంపరపెట్టింది. మానసికంగా ఆ నిజాన్ని తట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది.

సముద్రంలో ఓచోట నీళ్ళు పెరిగాయంటే మరో చోట నీళ్ళు తగ్గాయన్నమాట— అన్నారు వివేకానంద. జీవితమూ అంతే. ఓసారి ఆనందం,

సంతోషం పెరుగుతాయి. మరోసారి తగ్గుతాయి. నిబ్బరంగా సుఖాన్ని, దుఃఖాన్ని ఆహ్వానించడం తెలివైన వాళ్ళు చేసేపని." అన్నాడు దయానంద.

పదకొండోరోజు కార్యక్రమం పూర్తయి బంధువులంతా వెళ్ళిపోయారు.

ఓ రెండు రోజులతర్వాత ఝాన్సీకి ఓ కొత్త సమస్య వచ్చి పడింది.

రాజేష్ అక్కడే ఉన్నాడు.

ఝాన్సీ దగ్గర గౌరి అనే అమ్మాయి పనిచేస్తోంది. ఆమెది పేద కుటుంబం. ఆమె తల్లిదండ్రులు ఏలూరులో ఉంటారు. ఆ కుటుంబం చాలా కాలంగా ఝాన్సీకి తెలుసు. గౌరి తండ్రి ఏదో మిల్లులో పనిచేస్తాడు. అపరిమిత సంతానం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాడు.

గౌరి తెలివైంది. పనిపాట వచ్చు.

తనకి సహాయంగా చేదోడువాదోడుగా ఉంటుందికదాని ఝాన్సీ గౌరిని తన ఇంట్లో పెట్టుకుంది. ఇంటి పనులు, వంట పనులు ఆమె చూసుకుంటుంది.

అమ్మమ్మ పోయిందని తెలిసి రాజమండ్రినుంచి వచ్చిన రోజునే రాజేష్ మొదటిసారి గౌరిని చూశాడు.

గౌరి పద్దెనిమిదేళ్ళ వయసులో నిండు యవ్వనంతో, అవయవ సౌష్టవంతో ఆకర్షణీయంగా, అందంగా ఉంటుంది. ఆమెను ఇంట్లో మనిషిలా చూస్తుంది కాబట్టి ఝాన్సీ ఆమెకు మంచి మంచి బట్టలు కొనిచ్చింది.

ఆమె హుషారుగా అటుఇటూ తిరుగుతూ పనులు చేసుకుంటూ తిరుగుతుంటే అది చూసిన రాజేష్‌కి గుండె లయతప్పుతోంది.

గౌరి ఎక్కడుంటే రాజేష్ అక్కడే ఉండేవాడు. పనున్నా లేకపోయినా ఆమెతో మాటకలిపి, వేళాకోళం చేస్తూ ఆనందిస్తుండేవాడు.

గౌరికి కూడా రాజేష్‌తో పరిచయం, అతనితో మాట్లాడ్డం నచ్చింది. యవ్వనం ఆమెను నిలువనియ్యడంలేదు. ఇంట్లో ఆమెకు బోలెడు స్వతంత్రం ఉంది. ఆమెకూడా ఎక్కువసేపు రాజేష్‌తో గడపడానికి ప్రయత్నిస్తోంది.

రాజేష్, గౌరి గమనించని విషయం ఒకటుంది. ఝాన్సీ వాళ్ళ మీద కన్ను వేసి ఉంచింది. వాళ్ళ ప్రవర్తనను, నడవడికను గమనిస్తూనే ఉంది.

చుట్టాలంతా వెళ్ళిపోయాక తగిన సమయంలో వాళ్ళని హెచ్చరించాలని అనుకుంది. వాళ్ళు హద్దులు మీరి ప్రవర్తించకుండా గమనిస్తోంది.

రాజేష్ గౌరితో గడపడానికి ఏకాంతం కోసం వేచి చూస్తున్నాడు.

అతనికి పూర్వం ఒకసారి ఆడదాని అనుభవం అయింది. అదెలా జరిగిందంటే— —

రాజమండ్రిలో అతనితో కలిసి చదువుకుంటున్న గురుమూర్తి అనే కుర్రాడికి వేశ్యాగృహాలకి వెళ్ళే అలవాటుంది. తన అనుభవాల గురించి గురుమూర్తి చెప్తుంటే రాజేష్ ఉత్సాహంగా వినేవాడు. కొన్నాళ్ళకి రాజేష్‌కి కూడా ఆ అనుభవం పొందాలని కోరిక ప్రారంభమైంది.

కాని ఏదో భయం అతన్ని వెనక్కి లాగేది.

అదేమాట గురుమూర్తితో అంటే "భయపడేవాడు మగాడు కాడు. లైఫ్‌లో అన్ని అనుభవాలు రుచిచూడాలి. నాతోరా నీ భయం పోగొడతాను." అన్నాడు.

అప్పటికే రాజేష్ ధైర్యం చెయ్యలేకపోయాడు. గురుమూర్తి అతన్ని వేళాకోళం చెయ్యడం, ఏడిపించడం మొదలెట్టాడు.

"నువ్వేం మగాడివి" అన్నాడు.

"అసలు నువ్వు మగాడివేనా?" అన్నాడు.

"నాకు అవమానంగా ఉంది" అన్నాడు.

రాజేష్‌ని రెచ్చగొట్టాడు.

రాజేష్ బాగా ఆలోచించాడు. ఈ విషయం తల్లికి తెలిసే అవకాశం లేదు. తను భయపడ్డం అనవసరమనిపించింది. ఒక్కసారి ఆ అనుభవం జరిగితే ఇహ అన్ని భయాలు ఫటాఫట్‌మని పోతాయనిపించింది.

ఓరోజు బాగా చీకటి పడ్డాక మంచి బట్టలు వేసుకుని జేబులో వంద రూపాయలు వేసుకుని గురుమూర్తితో కలిసి రిక్షా ఎక్కాడు.

అతనికి ఆత్రంగా వుంది.

అతనికి భయంగా ఉంది.

అతనికి ఆనందంగా ఉంది.

అతనికి ఆత్రంగా, భయంగా, ఆనందంగా ఉంది.

రిక్షా ఓ పెంకుటింటిముందు ఆగింది.


——ఇంకావుంది


'యామిని' పద వ్యూహం-24

పదవ్యూహం_23 విజేతలు

1. పుల్లాపంతుల వేంకట సుబ్బారావు.పాలకొల్లు 2. కొత్త లక్ష్మితులసి. కంర్లపాలెం. తెనాలి. 3. పి.రమణ. హనన్మకొండ.

" పదవ్యూహం" మాకందడానికి ఆఖరుతేది: ఫిబ్రవరి 20.





నిలువు

1)ఈరోజుల్లో స్నేహం (3)

2)దీని లాభం చిల్లుకూడదీసింది (2)

3)క్షీరసాగరమదనంలో వెనుకముందు వచ్చినవి (9)

4)పటికపురాయి (3)

5)శరీరంబూడిదయినా కాశీయాత్రకు నోచుకున్నది (2)

7)వికృతమైనకధ (2)

11)కపాలం (3)

12)స్వయంగావెలిగే సంవత్సరం (3)

14)గంధపుచెక్కసాధనకోసం వెదుకుతుంది (2)

15)భజనపాట (3)

17)చండికబండగా ఉన్న అరణ్యం (3)

18)ఇదిగో అంటే అదిగోతోక (2)

20)నలుగురూకూడటంతో ఏరాడేది

అ

1)వృత్తపరిధిదాటని పెద్ద సరళరేఖ (2)

5)దక్షిణదిక్కు (3)

6)శూద్రకుడినాటకం (5)

8)బ్రహ్మదేవుడు (2)

10)పతకంలో దారంగుచ్చడానికి ఉంది (2)

13)త్యాగరాజు వందనములు చేసినవారు (9)

14)పాటలోపల్లవిముందు ఆలాపన (2)

16)మిద్దెటిల్లు (2)

17)రోలురోకలినికలిపేది (2)

19)డాన్సుహాలు (5)

20)కూలిడబ్బుల్లో రోడ్లుకలుస్తాయి (3)

21)నాణెము (2)

ఒకసారి వీరిలా అన్నారు



వార్తకి వాతావరణాన్ని జతపరుస్తే వస్తువు తయారౌతుంది. వాతావరణ మంటేవార్తలోని సంఘటనకు పూర్వాపరాలు. కథకు కావలిసిన మొట్టమొదటి ది వస్తువు. వస్తువు లేకపోతే కథేలేదు. సరిగమపదనిసలు లేకపోతే సంగీతమే లేనట్టు. రచయిత శిల్పి అయితే వస్తువు బండరాయి. లోకంలో బండరాళ్ళకి ఎలా కొరత లేదో వస్తువుకి కూడా కొరతలేదు. మనిషి జీవితం నిండా అవే. మనిషి జీవిత మే ఒక చైను. సంఘటనలచైను. ఒకదాన్నొకటి కలుపుకుంటు అలా అలా బ్రతుకంత కుప్పతెప్పలుగా ఎన్నో ఎన్నెన్నో. అయితే ప్రతిరాయీ శిల్పానికి పనికిరాదు. అలాగే ప్రతి సంఘటనకూడా కొండా కోనా తిరిగి, ఉలిపెట్టి తట్టిచూసి పరీక్షచేసి తగిన రాయినిఎన్నుకున్నట్టే రచయిత కూడా అనువైన వస్తువునెన్నుకోవాలి. పైకి డంబగావున్నా లోపల ఏమీలేని గుల్లయితే శ్రమతప్ప ఫలితంసున్న.

● శీలా వీర్రాజు.

మీరెవరికైనా వశమై

ఆశనాటి సాంప్రదాయ వైద్యానికి భిన్నంగా ఉన్న నూతన వైద్యప్రక్రియలలో హిప్నాథెరపీ కూడా ఒకటి. విదేశాలలో వైద్యవిధానంగా మంచి గుర్తింపు ఉన్నప్పటికీ మనదేశంలో హిప్నాథెరపీకి తగిన ఆదరణ ఉండటంలేదు. దీనికి ముఖ్యమైన కారణం చాలా మందికి హిప్నాటిజం పట్ల సరియైన అవగాహన లేకపోవటమేనని చెప్పొచ్చు. హిప్నాసిస్‌లోకి వెళ్ళితే హిప్నాటిస్టుకు బానిస అవుతామేమోనని భయపడేవారు కొందరయితే, మరికొందరు స్పృహ తప్పి పోతామేమోనని, మళ్ళీ స్పృహలోకి రాలేమోనని అపోహపడుతున్నారు. వాస్తవానికి హిప్నాసిస్ అంటేస్పృహ లేకపోవడం కాదు. నిదురలోకి పోవటమూ కాదు. హిప్నాసిస్ అంటే మానసిక అంతశ్చేతనాస్థితి. దీనినే సబ్‌కాన్షియస్ స్టేట్ ఆఫ్ మైండ్ అని అంటారు. ఇది చేతనావస్థ (కాన్షియస్‌నెస్) కన్నా ఎన్నో రెట్లు శక్తివంతమైంది. ఇది చేతనావస్థకు అచేతనావస్థకు మధ్య నుండే మానసిక స్థితి. ఈ స్థితిలో ఉన్నవారు నిద్రలో ఉండరు కాబట్టి వారికి తమ చుట్టూ జరిగేవన్నీ తెలుస్తూనే ఉంటాయి. అయితే వారి మస్తిష్కం హిప్నాటిస్టు ఆదేశాలపైనే నిమగ్నమై ఉన్నందున వారు అత్యవసరమైన వాటికి తప్ప మిగతా శబ్దాలకు స్పందించరు. ఈ విషయం సబ్జెక్ట్‌కి అంటే హిప్నటైజ్ అయ్యే




వ్యక్తికి ముందుగానే చెప్పటం మంచిది. లేనట్టయితే అతడు హిప్నటైజ్ అయినా కూడా కాలేదని భ్రమించడానికి ఆస్కారం ఉంటుంది.

హిప్నాసిస్‌లోకి వెళ్ళడం చాలా కష్టతరమైనదేమో అని చాలామంది భావిస్తూ ఉంటారు. నిజానికి మనం అందరం ప్రతిరోజూ ఎన్నోసార్లు అంతశ్చేతనావస్థను అనుభవిస్తూనే ఉంటామంటే ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. చక్కటి సంగీతం వింటూ, లేక మంచి పుస్తకం చదువుతూ అందులో లీనమైపోయి పరిసరాలను మరచిపోవటం మీకు అనుభవమేనా? ఒంటరిగా కూర్చుని కలలు కనటం, రైలులో కిటికీ ప్రక్కన కూర్చుని ప్రకృతి సౌంద



ర్యాన్ని ఆస్వాదిస్తూ ఊహాలోకంలోకి జారిపోవడం మీకు జరిగిందా? ఈ ప్రశ్నలకు మీ సమాధానం అవును అయినట్లయితే మీరూ హిప్నటైజ్ కాగలరు. హిప్నాసిస్ వల్ల సత్ఫలితాలను పొందగలరు. మీరే కాదు ప్రతి ఒక్కరూ హిప్నటైజ్ కాగలరు. ఎందుకంటే ప్రతి ఒక్కరూ నిజ జీవితంలో ప్రతిరోజూ అలాంటి అనుభవాన్ని పొం



దుతూనే ఉంటారు. అయితే హిప్నాసిస్‌లోకి వెళ్ళటానికి సబ్జెక్టు హిప్నాటిస్టుతో సంపూర్ణంగా సహకరించవలసి ఉంటుంది. హిప్నాటిస్టు ఇచ్చే ఆదేశాలను చక్కగా విని వాటికి అనుగుణంగా ఊహించుకోవాల్సి ఉంటుంది. హిప్నాసిస్‌లోకి వెళ్ళటానికి విల్‌పవర్‌కి ఏమాత్రం సంబంధం లేదు. అయితే చాలామంది విల్‌పవర్ లేనివాళ్ళే హిప్నటైజ్ అవుతారని, విల్‌పవర్ ఎక్కువగా ఉండేవారు హిప్నటైజ్ కారని భావిస్తూ ఉంటారు. హిప్నాటిస్టు సహాకారంతో హిప్నటైజ్ అయినా, లేక స్వయంగా హిప్నాసిస్‌లోకి వెళ్ళినా (సెల్ఫ్ హిప్నాసిస్ లేక ఆటో హిప్నాసిస్) ఆ స్థితి తమలో తాను



కల్పించుకునేదే. హిప్నాటిస్టు ఇచ్చే ఆదేశాలను సబ్జెక్టు వింటూ, వాటికి అనుగుణంగా సరియైన రీతిలో తన ఆలోచనలను కేంద్రీకరిస్తూ హిప్నాసిస్‌లోకి వెళ్తాడు. సెల్ఫ్ హిప్నాసిస్‌లో కూడా తనకు తాను ఆదేశాలను ఇచ్చుకుంటూ, ఇమేజిన్ చేసుకుంటూ హిప్నాసిస్‌లోకి వెళ్తాడు. అందువల్లే హిప్నాటిస్టు హిప్నటైజ్ చేసినా, తనకు తానే హిప్నాసిస్‌లోకి వెళ్లినా నిశితంగా పరిశీలిస్తే అది సెల్ఫ్ హిప్నాసిస్సే అవుతుంది. ఈ కారణానికే హిప్నాటిజం పట్ల సరియైన అవగాహన లేనివారు హిప్నాటిస్టుతో 'నన్ను మీరు హిప్నటైజ్ చేయలేరు' అని ఛాలెంజ్ చేస్తే అనుభవం కల హిప్నాటిస్టు నవ్వి ఊరుకుంటాడు. హిప్నాసిస్ హిప్నాటిస్టు, సబ్జెక్టు సంయుక్తంగా నిర్వర్తించవలసిన కార్యం(టీమ్‌వర్క్). ఇందులో హిప్నాటిస్టుపాత్ర దారినివెదికే బాటసారికి దారిచూపటం వరకే. హిప్నాటిస్టు అసలు పాత్ర సబ్జెక్ట్ హిప్నాసిస్‌లోకి వెళ్లిన తర్వాతే ప్రారంభం అవుతుంది.

హిప్నాసిస్‌లోకి వెళ్లటం చాలా

పోతున్నారా?


● ఎ.ఎస్.జవహర్

సులువు అని చెబితే, అప్పటిదాకా హిప్నాసిస్‌లోకి వెళ్ళడం కొద్దిమంది అదృష్టవంతులకే సాధ్యమని భావించిన వారు, అంత సులువైనది మానసిక సమస్యలను ఎలా దూరం చేస్తుందని అనుమానాన్ని ప్రకటిస్తూ ఉంటారు. కష్టతరమైనవే సత్ఫలితాలను ఇస్తాయని, సులభ సాధ్యమైనవి మంచి ఫలితాలను ఇవ్వవేమోనని చాలామంది అపోహపడుతూ ఉంటారు. సర్వరోగాలకు ఎయిర్ కండిషన్ చేయబడిన పలు అంతస్తులు



కల పెద్ద పెద్ద హాస్పిటల్స్‌లోనే నివారణ లభిస్తుందని అనుకుంటూ ఉంటారు. హిప్నాసిస్ గురించి వారికి చెప్పినా వారు దానికి ఎలాంటి ప్రాముఖ్యతనూ ఇవ్వరు. ఏది ఏమైనా కొన్ని రకాల మానసిక సమస్యలకు హిప్నాసిస్ చక్కగా పనిచేసి నివారణ కల్పిస్తుందనటం నిర్వివాదాంశం. హిప్నాథెరపీలో ఎలాంటి మందులు వాడరు కాబట్టి కొన్ని కొన్ని మందులవల్ల కలిగే సైడ్‌ఎఫెక్ట్స్ ఇందులో ఉండవు. హిప్నాథెరపీలో రోగి తనను తానే బాగుచేసుకుంటాడు. దీనివల్ల అతనికి తన మానసిక సమస్యకు పరిష్కారం లభించిన ఆనందమే కాకుండా, తన సమస్యను తానే దూరం చేసుకున్నందువల్ల అతనికి కలిగే తృప్తి అపారం. తనను తానే బాగు చేసుకున్నప్పుడు అతని ఆత్మవిశ్వాసం కూడా ద్విగుణీకృతమవుతుంది అనటంలో ఎలాంటి సందేహమూ లేదు.

హిప్నాసిస్ ఎలా పనిచేస్తుందని చాలా మంది వ్యక్తులు ప్రశ్నిస్తూ ఉంటారు. మెదడులో రెండు భాగాలు ఉన్నాయి. ఈ రెండు భాగాలకు మధ్యలో ఉన్నది 'కార్పస్ కాల్లోజమ్'. మెదడులోని ఎడమవైపు భాగం చేతనావస్థకు సంబంధించిన కార్యాలను నిర్వహిస్తుంది. లెక్కలు చేయటం, చదవటం, రాయటం, భాష, క్రిటిసిజమ్, ఈగో చేతనావస్థకు సంబంధించినవి. కుడివైపు భాగం అంతశ్చేతనకు సంబంధించిన కార్యాలను నిర్వహిస్తుంది. గుర్తుచేసుకోవడం (రికగ్నిషన్) మాపు, ఇమేజినేషన్, కలలు, ఎమోష




న్స్, క్రియేటివిటీకి సంబంధించిన కవిత్వం, చిత్రలేఖనం, ఈగో.. ఇవన్నీ అంతశ్చేతనకు సంబంధించినవి. పుట్టుకతో ఈ రెండుభాగాలు సమాన శక్తితోనే ఉంటాయి. పెరిగేకొద్దీ చాలామంది మెదడు ఎడమ వైపు భాగం పైనే ఆధారపడుతూ దాని శక్తిని ఉపయోగిస్తూ ఉండడంవల్ల, కుడివైపు మెదడు శక్తి తగ్గిపోతూ ఉంటుంది.



క్రమేణా దానిలో స్పందించే గుణం కూడా నశిస్తుంది. మెదడు పరిమాణం అందరిలోనూ సమానమే. అయితే తెలివితేటలు, క్రియేటివిటీ విషయం వచ్చేసరికి ఎంతో వ్యత్యాసం ఉంటుంది. దీనికి కారణం మెదడులోని కుడివైపు భాగాన్ని సరియైన రీతిలో ఉపయోగించుకోలేకపోవటం తప్ప మరేదీ కాదు. హిప్నాసిస్‌లో ఉన్నప్పుడు మస్తిష్కం చక్కటి విశ్రాంతిని పొంది కోల్పోయిన సుగుణాలను మళ్ళీ పెంపొందించుకుంటుంది. తనకు ఇచ్చిన ఆదేశాలను చక్కగా గ్రహించి తదనుగుణంగా పనిచేస్తుంది.

మేధాశక్తి శారీరక శక్తి కన్నా అపారమైందని, మనం చేసే పనికి, శరీరంలోని అన్ని భాగాలు సక్రమమైన పద్ధతిలో పనిచేయటానికి మెదడు ఆదేశాలను ఇవ్వవలసి ఉంటుందని మనకు తెలిసినదే. శరీరం తన శక్తిని ప్రకటించే విధంగానే మస్తిష్కం కూడా ఎలక్ట్రో మాగ్నెటిక్ తరంగాలను విడుదలచేయగలదు. ఎలక్ట్రో ఎన్ సిఫాలోగ్రాఫ్ అనే పరికరంతో సైకిల్స్ పర్ సెకండ్ అన్న కొలతలో మేధాతరంగాలను కొలవవచ్చు. సైకిల్స్ పర్ సెకండ్ అనే దాన్ని క్లుప్తంగా సిపిఎస్ అని అంటారు. పద్నాలుగు సి.పి.ఎస్ కన్నా మేధా తరంగాలు ఎక్కువైతే వాటిని బీటా తరంగాలని, లేక బీటాస్థితి అని అంటారు. ఏడునుండి పధ్నాలుగు వరకు ఆల్ఫా, నాలుగు నుండి ఏడు వరకు తీటా, నాలుగు కన్నా తక్కువైతే డెల్టా స్థితి అని అంటారు.

మెదడు ఎంతో సునిశితంగా ఉంటుందని, ఆదేశాలను గ్రహించి



ద్విగుణీకృతమైన శక్తితో ఆదేశాలను అమలు పరుస్తుందని పరిశోధనల ద్వారా వెల్లడయ్యింది. హిప్నాసిస్‌లో ఉన్నప్పుడు ఇచ్చిన ఆదేశాలు చక్కగా పని చేయటానికి కారణం ఇదే.

ఒకసారి వీరిలా అన్నారు



అనన్య సామాన్యమైన ప్రజాదరణకు పాత్రమైన సాహిత్యప్రక్రియగా కథానిక తెలుగువారి జీవితంలోకి చొచ్చుకుపోయింది. కావ్యం, నాటకం, నవల మొదలైన వి అడుగుమోపని మారుమూల చీకటికోణాలను సైతం స్పృశించింది. తెలుగి జీవితంలోని నిమ్నోన్నతాలను ప్రస్ఫుటీకరించింది. వారి రాగద్వేషాలను చిత్రించింది. దేశంలో ఎలాంటి రాజకీయ, సాంఘిక పరిణామాలు పొటసూపినా, వాటి ప్రతిధ్వని కథానికలో వినిపిస్తూవచ్చింది. కథకులు సూటిగా తమచుట్టూరా నెలకొన్న సమాజం నుంచి కథావస్తువును తీసుకున్నంతకాలం తెలుగు కథలోని తెలుగుదనానికి సేగి వాటిల్లదు. అందుకు భిన్నంగా ఇతివృత్తం కోసం ఇతర పుస్తకాలపైన, ఇతరభాషల సాహిత్యం పైన ఆధారపడినంత మేరకు తెలుగుదనం లుప్తంగాక తప్పదు.

మధురాంతకం రాజారాం.

ఆ మధ్యాహ్నం


ఆర్థర్ భార్య జబ్బు పడిన ఓ స్నేహితురాలిని చూడటానికి వెళ్ళింది. దాంతో సాయంత్రం 4.30కి ఉన్న రైలులో లండన్ చేరుకుని థియేటర్‌కి వెళ్ళాలనుకున్నాడు ఆర్థర్.

రైలు రాగానే ఎవరూ లేని పెట్టె తలుపు తెరిచి లోనికెళ్ళాడు. లోపల వేడిగా ఉండటంతో తలుపు మూయగానే కిటికీ తెరిచాడు. రైలు పోతుండగా వచ్చే గాలి కొంచెం తగలటానికి వీలుగా ఒక మూల కూర్చున్నాడు. మబ్బులు ఏమాత్రంలేని ఆకాశంలో సూర్యుడు వెలిగి పోతున్నాడు. ఆర్థర్ నీటిలో తడిపిన చేతి రుమాలును నుదుటిపై కప్పుకున్నాడు.

రైలు కదులుతుండగా ప్లాట్‌ఫామ్ మీదకు పరుగెత్తుకొచ్చిన ఓ వ్యక్తి ఆర్థర్ ఎక్కిన పెట్టె తలుపు తెరిచి లోపలికి గెంతాడు.

అతను లావుగా, ఎర్రగా వున్నాడు. ఏళ్ళ తరబడి వందలాది సీసాల బీరు తాగినట్టుగా అతని కడుపు పెరిగి వుంది. అతని పెదాల మధ్య సిగరెట్ వుంది.

అతను కూర్చున్నాక "ఈ ఎండలో నాలాంటివాడికి నడవడమే అవస్థ. అలాంటిది పరుగెత్తాల్సి వచ్చింది. అంతకు మించిన కష్టం వుండదేమో" అన్నాడు ఎదుటి సీటుపై





వున్న ఆర్థర్‌కేసి చూసి.

"గత ఇరవై ఏళ్ళలో ఇంత వేడిగా ఎప్పుడూ లేదనుకుంటున్నారు" బదులుగా అన్నాడు ఆర్థర్.

"వారితో నేనూ ఏకీభవిస్తాను" అన్నాడా లావు మనిషి.

అతను పర్సు తీసి రైలు టికెట్టును అందులో వుంచి పర్సును జేబులో పెట్టాక తన కోటును విప్పి సీటుపై పడేశాడు.

నోట్లోని సిగరెట్‌ని తీయకుండానే తన ముఖాన్ని ఎర్రటి చేతి రుమాలుతో తుడుచుకున్నాడు. అతను బరువుగా శ్వాసిస్తుంటే అతని కడుపు కొద్దిగా పెరుగుతూ, తరుగుతోంది.

ఆర్థర్ కిటికీలోంచి బైట కనబడే పొలాలు, అక్కడి ఇళ్ళను గమనించసాగాడు.

లావు మనిషి ఉన్నట్టుండి "నిజానికి తప్పు నాదే. పరుగెత్తే అవస్థను కొని తెచ్చుకున్నాను. కాస్త ముందు బైలుదేరితే రైలు సరిగ్గా అందేది ' అంటూ చిన్నగా నవ్వాడు. "ఓ ఆడదానితో హోటల్ గదిలో గడపడం ఎలా వుంటుందో మీకు తెలిసే ఉంటుంది. ఆ గదిని వదిలి రావటం ఒక పట్టాన జరగదు కదా" అంటూ ఆర్థర్ వైపు చూస్తూ కన్నుకొట్టాడు.

ఆర్థర్ మర్యాదకోసం తలవూపి చిరునవ్వు నవ్వాడు.

"ముఖ్యంగా నేనిప్పుడు గడిపిన ఆడదైతే—' అంటూ చెప్పడం కొనసాగించాడు లావు మనిషి. "ఆమెది అదో ప్రత్యేకత. మీరు ఆమెను చూస్తే బావుండేది. ఆమె అవయవ సౌష్టవం చూస్తేనే వెర్రెక్కుతుంది. అన్నీ పెద్దపెద్దగా—నాకు నచ్చేలా"

"ఆమె అందంగా వుంటుందన్న మాట" అన్నాడు ఆర్థర్.

"పట్టి అందమా! ఆమెను వర్ణించాలంటే ఇంకా మంచి పదాలు ఉపయోగించాలి" అన్నాడు లావు మనిషి. అలాగే ఆమెను మరింతగా వర్ణించి ఆర్థర్‌కి విసుగెత్తించాడు.

లావు మనిషి మొదటి సిగరెట్ పీకతో మరో సిగరెట్ ముట్టించి పీకను బైట పడేసేందుకు కిటికీవైపు విసిరాడు. అది కిటికీ ఫ్రేముకి తగిలి ఆ పెట్టెలోనే పడింది. దాని

గురించి అతను పట్టించుకోలేదు.

ఆర్థర్ తన బూటు కాలును దానిపై ఉంచాడు.

"నేను ఉద్యోగరీత్యా తిరుగుతూ ఆడవారిని కలుస్తుంటాను. నేను ఇంటింటికీ వెళ్ళే సేల్స్‌మాన్‌ని. అమ్మేదేమిటో చెబితే మీరు నమ్మరేమో! స్త్రీలు ధరించే లోపలి దుస్తులు" అంటూ ఆగాడతను.

అతను నిజమే చెబుతున్నట్టు ఆర్థర్‌కి నమ్మకం కలిగింది.

అతను మళ్ళీ "అలా అమ్మటంతోనే నా పని ముగిసి పోదు" అంటూ కన్ను కొట్టాడు, "కొందరు ఆడవాళ్ళు మోహాన్ని అదుపు చేసుకోలేరు. ఇక మిగతా వ్యవహారంలోకి వెళ్ళటం ఎంతసేపు! వారిని ఎలా అలరించాలో నాకు బాగా తెలుసు!"

ఆర్థర్ శ్రద్ధగా వినటం చూసి అతను రెచ్చిపోయాడు. ఈ మధ్యాహ్నం నాతో గడిపిన ఆడది పెళ్ళయినదే. అయినా భర్తంటే పడదు. నేను ఆమె జీవితంలో ప్రవేశించే వరకూ ఆమెకు సుఖమంటే ఏమిటో తెలియదు. ఆమెపై ఓ రైమ్ అల్లాను. డొరోతీ వెస్ట్, యూనో అయామ్ ది బెస్ట్ (Dorothy west, you Know I'm the best) అని ఆమెతో చెబుతుంటాను. అందులో అతిశయోక్తి ఏమీ లేదు నేనింకా..."

ఆర్థర్ ముఖంలో భావాన్ని చూసి లావు మనిషి మాటలు ఆపేశాడు.

ఆర్థర్ ముందుకు వంగాడు. అతని కళ్ళు తీక్షణంగా చూశాయి. నోరు వికృతంగా వంకర తిరిగింది.

"ఏమైంది?" అన్నాడు లావు మనిషి కళ్ళు పెద్దవి చేసి.

"డొరోతీ వేస్ట్ అన్నావు కదూ!" అరిచాడు ఆర్థర్.

"ఆమె నా భార్య!" అంటూనే గభాల్న లేచి నిలబడి జేబులోంచి పెన్ నైఫ్ తీసి పదునైన కత్తిని చటుక్కున బైటకు తీశాడు.

లావు మనిషి పెదాల మధ్య నుంచి సిగరెట్ పడిపోయింది. "వద్దొద్దు!" అనరిచాడు భయంగా

అతను మీదిమీదికొస్తున్న ఆర్థర్ కత్తి పట్టుకున్న చేతిని బలంగా పట్టి ఆపేశాడు.

నోట్లు

పొడిచే ప్రయత్నంలో ఆర్థర్, తప్పించుకునేందుకు లావు మనిషి అలా కాసేపు పెనుగులాడారు. ఆర్థర్ కోపంగా తిడుతుంటే, అతను భయంతో నోటి కొచ్చిందేదో అంటున్నాడు.

"నిన్ను చంపుతాను. నిన్ను చంపేస్తాను" అంటూ మరింత రెచ్చిపోయాడు ఆర్థర్.

లావు మనిషి హఠాత్తుగా శక్తిని కూడగట్టుకుని ఎదుటి సీటు మీద పడేలా ఆర్థర్‌ని తోసి వెంటనే కిందకు దొర్లించాడు. తర్వాత వేగంగా తలుపు దగ్గరకి వెళ్ళి తెరిచి బైటకు దూకేశాడు. అదృష్టవశాత్తూ రైలు అట్టే వేగంగా వెళ్ళకపోవటంతో అతని కేమీ ప్రమాదం జరగలేదు.

ఆర్థర్ లేచి తలుపు దగ్గరికొచ్చి వెనక్కి చూసేసరికి అతను వణుకుతూనే నిలబడేందుకు ప్రయత్నిస్తున్నాడు.

ఆర్థర్ గోపలికొచ్చి సీటుపై నున్న అతని కోటు వంక చూసి జేబులోని పర్సు తీసుకున్నాడు. పర్సులో అన్నీ అయిదు, పది పౌండ్ల నోట్లే! లావు మనిషి రైలు టికెట్టును పర్సులో పెడుతుండగా గమనించాడు ఆర్థర్. అందులో చాలా నోట్లుండటం!

ఆర్థర్ నవ్వుకున్నాడు. తమ భార్య 'గ్లాడిస్'తో ఓ 'హాలీడే'ని ఆనందంగా గడపడానికి ఆ డబ్బు సరిపోతుంది!

'సరిపోదూ మరి' అతని మనసులో ఎన్నో అనుభూతులు.



అనువాద కథ

ఆంగ్ల కథ: డొగ్ బేకర్

అనువాదం

జొన్నలగడ్డ శ్రీకృష్ణవరప్రసాద్




'అనువాద' కథలకు ఆహ్వానం


మీ 'జ్యోతి' ప్రతినెలా అనువాదకథల్ని తప్పని సరిగా ప్రచురించ డానికి నిర్ణయించింది. మీనుంచి మంచి పాత/కొత్త రచయిత (త్రు)ల అనువాద కథల్ని ఆహ్వానిస్తోంది. మూల రచయిత (త్రి) ఆమోదం ఉంటే బావుంటుంది. లేని పక్షంలో ఆ రచయిత (త్రి) అనుమతి మేమే పొందుతాం.


ఎడిటర్


మీ అనువాదకథల్ని పంపాల్సిన చిరునామా:
ఎడిటర్
జ్యోతి (ఇంటింటి మాసపత్రిక)
చిక్కడపల్లి
హైదరాబాద్–20




కార్టూన్ స్పెషల్









గమనిక:

జనవరి

ముఖచిత్రం సినిమా కథ:

ఊహించని రీతిలో పాఠకులు ఈ పోటీలో పాల్గొనినందున, ఈ పోటీ వివరాలు మార్చి సంచికలో అందజేయడం జరుగుతుంది.

_ఎడిటర్



కార్టూనిస్టులకో గమనిక:

ఈనెల ప్రత్యేకంగా 'చంద్ర' వేసిన కార్టూన్లను అందిస్తున్నాం. వచ్చేనెల 'చంద్ర' ఎడిటర్‌గా కార్టూన్‌స్పెషల్ ఉంటుంది. అలాగే కార్టూనిస్టులకు 'మోహన్' ఇచ్చే ఐడియా కూడా వచ్చేనెల ఇస్తాం.

_ ఎడిటర్

ఇది పాఠకుల హర్షం

'జ్యోతి' రూపురేఖలు చూసి ముచ్చటపడి, ఆనందించి తమ సందేశాలు, అభినందనలు, సూచనలు పంపిన పాఠక మిత్రులందరికీ కృతజ్ఞతలు. రచయిత(త్రి), మిత్రులు, ఏజెంటు సోదరులు, పత్రికా సంపాదకులు, 'జ్యోతి' సైజు శీర్షికల విషయమై ఆనందాన్నీ, ఆమోదాన్నీ వ్యక్తం చేస్తూ ఆశీర్వదించారు. వారికందరికీ కృతజ్ఞతలు.

1. గంటి శ్రీరామమూర్తి—అనకాపల్లి
2. మధురాంతకం రాజారాం—దామల చెరువు
3. మునిపల్లెరాజు— హైదరాబాద్
4. కె.ఎల్.డి.జి గురుప్రకాష్
5. అంగర సూర్యారావు విశాఖ
6. గంటి వెంకటరమణ హైదరాబాద్
7. కాటూరి రవీంద్ర త్రివిక్రమ్ హైదరాబాద్
8. వాలి హిరణ్మయి దేవి
9. ప్రతాపురం రంగాచారి రామరాజులంక
10. మేర్లపాక మురళి తిరుపతి
11. అలపత్తి రామకృష్ణ హైదరాబాద్
12. భమిడిపాటి రామగోపాలం విశాఖ
13. కె.వి.ఎస్.వర్మ విశాఖ
14. శాయి విశాఖ
15. జ్వాలాముఖి హైదరాబాద్
16. శ్రీధర్ (కార్టూనిస్ట్) హైదరాబాద్
17. నగ్నముని హైదరాబాద్
18. పి.రంగనాథ్ విజయవాడ
19. వి.మధుసూదనరావు విజయవాడ
20. రాగతి పండరి, రమ విశాఖ
21. వేదాల వేణు మురళి హైదరాబాద్
22. రాయపూడి పురుషోత్తమరావు ఖమ్మం
23. యామిజాల పద్మనాభస్వామి మద్రాసు
24. తులసీ వేణుగోపాల్ కాకినాడ
25. ప్రఫుల్ల చంద్ర రాజోలు
26. రమేష్ చంద్ర ఛటర్జీ హైదరాబాద్
27. కె.లక్ష్మి బొంబాయి
28. కువ్వారి తేజశ్రీ తెనాలి
29. మేడిచర్ల సూర్యప్రకాశరావు
30. ఎస్.వి.ఎస్.డి.ప్రసాద్ హైదరాబాద్
31. వీరేన్ సికింద్రాబాద్
32. ఎ.ఎస్.నాగేశ్వరరావు అదిలాబాద్
33. సి.ఎమ్.మోహనరావు విజయనగరం
34. శివల జగన్నాధరావు విశాఖ
35. అడపా చిరంజీవి పెద్దాపురం
36. ఎమ్.వి.లక్ష్మి సికింద్రాబాద్
37. కె.ఎస్.చక్రవర్తి విశాఖ
38. కె.ఉషారాణి హైదరాబాద్
39. ఆవంత్స సోమసుందర్ పిఠాపురం
40. రామస్వామి పిఠాపురం
41. బొమ్మ హేమాదేవి హైదరాబాద్
42. శ్రీమతి 'జ్యోతిర్మయి జనగాం
43. కె.నాగేశ్వరావు తిరుపతి
44. ఎస్.హెచ్.ఎస్.సాగర్ తెనాలి
45. నాగేశ్వరరావు, రమాదేవి సికింద్రాబాద్
46. ఫోలోజు వెంకటాచారి చౌటుప్పల్
47. ఎ.సురేష్ కుమార్ హైదరాబాద్
48. చలపాక రమేష్ విజయవాడ
49. వి.ఎమ్.రావు కనకాల కాకినాడ
50. కాజ హనిత ఏలూరు
51. జ్యోత్స్న రాయగడ
52. విహారి కడప
53. సుద్దాల అశోక్ మెట్‌పల్లి
54. ఇల్లిందల సరస్వతీ దేవి హైదరాబాద్
55. రవి కిరణ్ కొత్తగూడెం
56. సారె రామమోహనరావు విశాఖ
57. అప్పాజీ విశాఖ
58. శశాంకధర్ అనంతపురం
59. ఇచ్ఛాపురపు రామచంద్రం అనకాపల్లి
60. మానేపల్లి సత్యనారాయణ నర్సీపట్నం.

61. మంజులవాణి గుంటూరు. 62. హేమలతా చౌదరి. గుంటూరు. 63. సౌజన్య గుంటూరు. 64. లావణ్య గుంటూరు. 65. సుధారాణి గుంటూరు. 66. కె.వి.వాసంతి గుంటూరు. 67. పి.లక్ష్మి గుంటూరు. 68. సి.హెచ్.మధురవాణి గుంటూరు. 69. ఎల్.మురళీకృష్ణకుమారి గుంటూరు. 70. కె.రమణబాబు గుంటూరు. 71. టి. లలిత గుంటూరు. 72. జి.గౌతమ్ గుంటూరు. 73. టి.రమాదేవి గుంటూరు. 74. మల్లిక గుంటూరు. 75. కనకమహలక్ష్మి గుంటూరు. 76. ఎస్.అరుణ గుంటూరు

77 జి.ప్రదీప్ రాజు మాధవరం. 78. రాజ్యలక్ష్మి హైదరాబాద్. 79. ఖాజామిస్‌న్ ఆదోని . 80. కె.ఎన్నార్‌నమ్మి పెనుగొండ. 81. జి.ఆదినారాయణ అనంతపురం. 82. జి.రాధాకృష్ణ పూరి. 83. ఆదూరి సావిత్రి మార్కాపురం. 84. ఎమ్.వి.వి. సత్యనారాయణ విశాఖ. 85. పి. లక్ష్మి తుని. 86. పి. సుశీల విశాఖ. 87. మోతిలక్ష్మి బరంపురం. 88. పి.కమల కాకినాడ. 89. ఎ.చంప శృంగవృక్షం. 90. కె. నరసింహరావు రాజమండ్రి. 91. సి.యోగరెడ్డి కరీంనగర్. 92. యు.సుశీల మహబూబాబాద్. 93. కె.కిరణ్ జనగామ. 94. సి.లవకుశరావు తిరుపతి. 95. కె.హనుమతి పుల్లంపేట. 96. డి.కె.వర్మ గజపతినగరం. 97.ఎమ్.నీరజ రణస్థలం. 98. జి.ఆర్.అంబిక అన్నవరం. 99. ఆర్.పరమహంస హైదరాబాదు. 100. ఎస్.సుగుణమణి రాజమండ్రి.

అలాగే పత్రిక బాగోగుల పట్ల, ఏ మాత్రం మొహమాటం లేకుండా విమర్శించమని కోరిన మీదట వచ్చిన విమర్శల్లో కాకినాడ నుంచి శ్రీ గోదావరి శర్మగారు రాసిన విమర్శ మాకు వచ్చింది. వారికి ప్రత్యేకంగా అభినందనలందజేస్తూ వారి సూచనలు తప్పక అమలు చేస్తామని హామీ ఇస్తున్నాం. కొన్ని వేల ఉత్తరాలను కానీ, అభినందనలను కానీ ఈ సంచికలో ప్రచురించడం స్థలాభావం వల్ల సాధ్యం కావడంలేదు. కొన్ని పేర్లను మాత్రమే ప్రచురించగలుగుతున్నాం. మరొక్కసారి అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ 'జ్యోతి' మార్పుల్ని ఎప్పటికప్పుడు సమీక్షించమని కోరుతున్నాం.

—ఎడిటర్

రచయిత(త్రి)మిత్రుల ప్రశంసల వర్షం

మదన్‌లాల్, ఈ అమ్మాయిని పదిహేనేళ్ళ నుంచీ చూస్తున్నా, ఆమె పేరు మాత్రం ఈ నాటికీ తెలియదు. అతను హైస్కూలు వదిలిన తర్వాత, తండ్రి యెవరినో బతిమాలి వేయించిన గుమాస్తా ఉద్యోగంలో చేరిన కొత్త రోజుల్లో తొలిసారి ఈ పిల్లను చూశాడు.

న్యూఢిల్లీలో పూసారోడ్డు మీద బస్సు స్టాపు. ఆఫీసుకు పోడానికి ఉదయం బస్సు కోసం నిల్చున్నాడు. ఫిబ్రవరి నెలాఖరురోజులు. ఇంకా చలి యెండను యెదిరిస్తోనే ఉంది. చిలకముక్కుల్లాంటి చిగురాకులతో చిగురించిన చెట్లు, రోడ్డు కిరువైపులా ఉన్నాయి. మృదుత్వంతో మురిపిస్తున్న ఈ మూతుల్లాంటి లేత ఆకులను, పిట్టలు ముద్దుపెట్టుకొని, ఇంకా నిదురనించి లేవని వంటిపిల్లలకు మేలుకొలుపు పాడుతున్నాయి.

అలాంటి సమయంలో ఒక పాప. తేటంగా ఉన్నా, అర్భకంగా ఉంది. మెడలో పుస్తకాల సంచి, చేతిలో పిలవరు కేరియరు. లేత నీలిరంగు కమీజు, చిరిగిన నీలి స్వెట్టర్. అక్కడక్కడ చిరిగిన చుడీదార్. చిరిగిన బూట్లు. ఏడేళ్ళునిండని పిల్ల. రాజేంద్రనగర్ స్కూలుకు పోడానికి కరోల్‌బాగు నుంచి వస్తూ పూసారోడ్డు దాటాలి. ఈ రోడ్డు ఉదయం తొమ్మిది దాటాక దాటడం అంత సులువుకాదు. ఈ రోడ్డుమీదే క్లాసులో ఫస్టు వచ్చానని గెంతుతూ రిపోర్టు పట్టుకుని ఇంటికి పోతున్న ఒక పిల్లను ఒక మోటరు సైకిలు మీద మోటుమనిషి తొక్కించేశాడు. ఆ తల్లీదండ్రికి ఒకే సంతానం. చేతిలో రిపోర్టు పట్టుకునే అక్కడే చచ్చిపోయింది. కొత్తగా పెళ్ళిచేసుకుని హనీమూన్‌కి ఢిల్లీ వచ్చిన ఒక పంజాబీ జంట ఒకరి చెయ్యి ఇంకొకరు పట్టుకుని రోడ్డు దాటుతుంటె ఒక టాక్సీ డ్రైవరు ఆ చక్కని చుక్కని చొట్టచేసి జీవితకాలం దుఃఖంలో ముంచేశాడు.

ఇంత తొందరపడుతున్న మనుషులు. తోటి జీవితాలతో చెలగాటం ఆడటానికి రంగస్థలమైన ఈ రోడ్డు దాటడానికి ఆ పాప చేస్తున్న ప్రయత్నం రోజూ మదన్‌లాల్ చూస్తున్నాడు. ఆ పిల్ల చెదరిన కళ్ళ ఇటు అటూ చూస్తూంటే.. మానవ సమూహంలో చిక్కిన లేడిపిల్ల కళ్ళలా... రెండు అడుగులు ముందుకువేసి మళ్ళీ వెనుక్కు పేవుమెంటు మీదకు పరుగెతిన ప్పుడు పిల్లిని చూసి తిరిగి పరుగెత్తే యెలుకపిల్లలా అలా నిముషాలకొద్దీ చూస్తూంటే...

ఆ రోడ్డు మీద నుంచి మోటూరు సైకిలు మీద ఇంకా నైట్‌డ్రెస్ విప్పకుండానే పెళ్లాన్ని వెనక్కూర్చోబెట్టు



ఈ కథకు బొమ్మ

ఇది
బలివాడ
కాంతారావు
కథ






కుని ఆఫీసుకు చేర్చే బద్ధకస్తుడు.. ఆమె వీపు మీద కండలను మూడొంతులు వదిలి రెండు చేతుల్తో మొగుడు పొట్టను చుట్టివేసినా సర్దార్జైనా సడన్ బ్రేక్ వేయని ఆ మగాడు.

పిల్లల స్కూలుకు చేర్చడానికి, లేచిన వెంటనే బెడ్ కాఫీ, ముఖం కడుక్కోకుండానే మూతికి ముఖానికి రంగు పలుముకుని, కారు స్టీరింగు పట్టుకున్న సర్దారిణీ ఇంటింటికీ పాచి పనులు చెయ్యడానికి చిక్కిన పెళ్ళాన్ని సైకిలు మీద చేరవేస్తున్న త్రాగుబోతు..

ఒక మూడు చక్రాల స్కూటర్లో ఒక

జంట సరసాలాడుకుంటూంటె అప్పుడప్పుడు వెనుతిరిగి చూస్తున్న డ్రైవరు, ప్రేలాడుతున్న మనషులతో ఉయ్యాల లూగిస్తూ వీరావేశం యెత్తుకుంటూ పోతున్న పబ్లిక్ బస్సులూ, అంత ఎత్తు సామాన్లు వేసినా చేతికి విష్ణుచక్రం వచ్చినట్లు ఇచ్చవచ్చినట్లు తిప్పుతున్న లారీ డ్రైవర్లు— ఇలా...

వక్రించిన వ్యూహాలవలన వానరులైన వరులు కుప్పిగంతులనించి, తమాషాగా తప్పించుకొని ఒక్కసారి తొండలా అటువేపు చేరిపోయే ఈ పాపవేపు చూచి రోజూ అనందించటం మదన్‌లాల్‌కు అలవాటైపోయింది. అలా చూస్తూనే ఆ పిల్ల గురించి యెన్నెన్నో



అనుకునేవాడు.

ఆ పిల్ల పేదపిల్ల. బహుశ తల్లీదండ్రీ లేకపోయి ఉంటారు. ఏ ఒక్కరున్నా ఈ రోడ్డు దాటించడానికి వచ్చి ఉండురు. ఏ మేనమామ దగ్గరో ఉండి ఉంటుంది. మేనత్త నానాచాకిరీ చేయిస్తుంటుంది. అందుకే అంత అర్భకంగా ఉంది. అయినా మా చక్కగా ఉంది.

అలా ఇంచుమించు ప్రతి రోజూ ఆ పిల్లను చూస్తూండటం వలన యెదుగుతున్నట్లే కనపడలేదు. పదేళ్ళ పిల్లయినా మదన్‌లాల్ కంటికి ఇంకా ఆ బెదురు చూపులే కనిపిస్తున్నాయ్. పుట్టుకతో వచ్చిన చిన్న కళ్ళు టపటప కొట్టుకుంటూ కాలాన్ని లెక్కించుకు పెరుగుతాయి. ఆ కళ్ళు ఒక వయసులో ఒకో విధమైన వెలుగుతో ప్రకాశిస్తుంటాయి. ఒకోరకమైన ఆశలతో అర్థాలతో, ప్రశ్నలతో కదలాడుతుంటాయి. ఒకనాడు బెదరిన లేడిపిల్ల కళ్ళైనా ఈ వేళ తను బస్సులో తన ప్రక్కన కూర్చున్న ఇరవై రెండేళ్ళ సుందరివి? ఆ కళ్ళ కదలికలో కమనీయమైన కవిత్వం ఉంది. అసలు అవి బాసలు చేస్తున్నాయ్. దిగువనున్న రంగులద్దిన పెదాల నవ్వును, ఆ కళ్ళు చూడలేక పోయినా వాటికి ప్రభావం వలనే ఆ చిరునగవు వచ్చిందని ఆ కళ్ళకు తెలుసు. భావాన్ని మనోహర భంగిమలతో మౌనంగా పెదాలమీద నృత్యం చెయ్యించేసిన ఆ కళ్ళు! ఒకనాడు బెదిరిన ఆ కళ్లలో ఇంత తేజస్సు ఉంటుందని, మగవాడ్ని ముగ్ధుడ్ని చేసి వలపు తాళ్ళతో బంధించి ఆమె పాదాల చెంత చేర్చే ప్రభావం, ఆ కళ్ళకుంటుందనీ మదన్‌లాల్ ఏనాడూ అనుకోలేదు.

ఈ ఏప్రిల్ నెలాఖరులో సోమవారం నాడు అసలు జరిగిన సంగతిది. పదిహేనేళ్ళ క్రిందట గుమాస్తాగా చేరిన మదన్‌లాల్.. మామ్మూలుగా ఆఫీసుకెళ్ళే బస్సు ఎక్కాడు. పరుగెత్తుతూవచ్చి తన వెనకాలే ఇంకో అమ్మాయి ఎక్కింది. తను కూర్చున్నాక ఆ అమ్మాయి వచ్చి తన ప్రక్కనే సీటులో కూర్చుంది. ఎక్కడో చూసిన ముఖం. తనవేపు పరిచయం ఉన్నట్లు చూస్తున్న ముఖం. పూయదలుకున్న మొక్క చివరలో మొలిచిన ఒకే గులాబి పూవు. సొగసును దశదిశలు విరజల్లుతోంది.

ఊరికే మదన్‌లాల్ మనసు చలించలేదు ప్రక్కన కూర్చున్న ఆమె తనకు తగిలే కూర్చుంది. పమిటను గాలి ప్రక్కకు లాగగా, క్రీగంట చూసిన చూపుతో అతని మనసులో మల్లెల గుత్తులు మొలిచాయి. హృదయంలో మంగళ వాద్యాలు మ్రోగాయి. ఆమె పెదిమలపై నవ్వు అతని మనసులో శిథిలం కాకుండా పాతుకుంది. తాకిన ఆమె బంగారు శరీరం అతనిలో విద్యుత్తును ఉత్పత్తిచేసి శరీరమంతా వ్యాపింప చేసింది.

ఆమె చెంతనున్నది పాతిక నిముషాలే అయినా అతని ముప్పైయేడేళ్ళ జీవితంలో మధురాతి మధురమైన క్షణాలు, ఆ క్షణంలో ఉత్పత్తి అయిన విద్యుత్తు జీవితాంతం వరకు తనలో దీపం వెలిగిస్తుందనుకున్నాడు.

ఆఫీసుకు వెళ్లినా అతను ఏ కాగితం ముట్టుకోలేదు. అసలు తను ఆఫీసులో కూర్చున్నట్లే అనుకోలేదు. ఇంకా బస్సులో ఆ సుందరి ప్రక్కనే ఉన్నాడు, కిటికీనించి కనిపించే ఆకాశమైనా తనవేపు చూసి ఆమె నవ్విన నవ్వంత విశాలంగా లేదు. రోజూ తను కూర్చుంటున్న కుర్చీ ఈవేళ తన పెళ్ళంలా మోటుగా తగుల్తోంది. చుట్టూ రోజూ తనతో సరదాగా కాలక్షేపం చేస్తుండే గుమాస్తాల మాటలు, జుగుప్స కలిగిస్తున్నాయ్. లంచ్ టైము లో పేకాట ఆడేవాడు మరో ముగ్గురితో. ఈ వేళ యెవరికీ చెప్పకుండా దూర దూరంగా వెళ్ళిపోయాడు. రాజ్‌పథ్‌లో దక్షిణవేపు జనంలేని గడ్డి బీడు వేపు నడిచాడు. నీటి ఒడ్డున చెట్టు క్రింద ఒంటరిగా కూర్చున్నాడు. చెదురు చెదురుగా యేవో పిట్టలు నీటిలో కదులుతున్నాయ్. ఎండలింకా మండిపోలేదు. అతనికి చల్లగానే ఉంది. అక్కడ నించొని చూస్తుంటే వాయుభవనం యెదరగా నేరెడిపండు, యెరుపు కలిసిన పూలు, పచ్చని టోపీ మీద రంగు రంగు తురాయిల్లా ఉన్నాయ్. ఫిబ్రవరిలో మొలచిన చిగుళ్లు. మార్చికే కనిపించకుండా మాయమై చెట్టునిండుగా నీలి నీలి పూలగుత్తులు... అంతా ఇంద్రజాలంలా ఉంది..

ఈ ప్రకృతి నిత్యం చేసే మనోహర నృత్యంలో, యెగురుతున్న పూల వర్షాన్ని ఇదివరకు చూసినా వీటి అందాన్ని ఈ వేళనే అర్థం చేసుకున్నాడు. తను చెయ్యవలసిందేమీ లేదనీ, అంతా జరగవలసింది జరుగుతుందనీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వైపు రైటింగు పెట్టయినా పాసవటానికి ప్రయత్నించకుండా ఇంకా ఈ నాటికీ గుమాస్తాగానే చెలామణీ అవుతున్నాడు. తన తండ్రి తనకేమీ ఆస్తినివ్వలేదని అక్కసు. తన భార్య అందంగా ఉండదని దానికి కారకుడు తండ్రేనని. తన పిల్లలు చదువుకుంటే కట్నాలు హెచ్చుపోయ్యాలనీ..

పెళ్ళం పొద్దుపోయిన కొత్తలో పొరుగావిడ బలవంతం మీద లిప్‌స్టిక్ రాసుకుందని మదన్‌లాల్ పెళ్ళాన్ని కొట్టినంత పని చేశాడు. తన భార్యకే ఆ తొలిరోజుల్లో మెరుగులు దిద్దుకోడానికి అనుమతిచ్చి ఉంటే, ఈ మహాపట్నంలో ఇన్ని అవకాశాలుండగా నైట్ కాలేజీలో చదివి ఒక బి.ఎ అనిపించుకుని ఉంటే పోని టైపింగు టెస్టు పాసయ్యి ఉంటే.. పదేళ్ళ తరువాతనయినా పుట్టి ఉంటే..

ఓ లిప్తలో ఇలాంటి ఆలోచనలు అందమైన ఆలోచన మీదకు, పంట పొలంపై మిడతలదండు పడ్డట్లు ఉరకబోయాయ్. కానీ కామపు మంటలు రేపింది ఆ దండును వాలకుండా అదిరేశాడు.

ఆ అమ్మాయి యెంచక్కాగా తయారయింది! ఆడపిల్లకు వయసు రాగానే దాగున్న వంపులన్నీ పువ్వుల్లా మొలిచి పోతాయి కామోసు. రాత్రిళ్ళు డాబా మీద వెన్నెల్లో ఆమే— నిద్రపట్టకుండా వుంది. ఆ రూపే— ప్రక్కన మంచం మీద పడుకున్నది తన భార్య కాదు. తన వూహలో ఆమె. మూడుసార్లు ఆ రోడ్డు వేపు వెళ్లాడు. ఆమె కనపడలేదు. ఇది ఒక కలకాదు. నిజంగా ఆమె తనవేపు చూసి నవ్వింది. కావాలని, గాలికి ఎగిరిన పమిటను సర్దుకోలేదు. తను అద్దంలో ఈ మధ్య హెచ్చుసార్లు చూసుకుంటున్నాడు. నీటుగా తయారవుతున్నాడు. జుత్తును వంకీలు చేసి సర్దుతున్నాడు. బస్సు స్టాపుకు ముందుగా వెళ్ళి యెదురు చూస్తున్నాడు.

ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు సరిగ్గా వారం అయ్యింది. ఆమె కనపడటం లేదు కానీ అతని సర్వస్వం అయిపోయింది. ఆమె తనని పెళ్లాడటానికి ఒప్పుకుంటే తన జీవితం చిగురిస్తుంది. నలుగురుపిల్లలతో ఉన్న పెళ్ళానికి విడాకులు ఇవ్వడానికి అతనికి యెట్టి అభ్యంతరమూ లేదు. బస్సు స్టాపులో ఈ ఆలోచనలిలా ఉండగా దవ్వున ఒక స్కూటరు ప్రక్క సందునుంచి పరుగెత్తుక వచ్చి కొద్దిగా ఆగి పూసా రోడ్డు పైకి వచ్చింది. ముందు అందమైన యువకుడు. మగతనం వెల్లివిరుస్తోంది. ఆ వెనుకనున్నది మరెవరో కాదు. ఆ యువతి పకపకా నవ్వుతోంది. గట్టిగా రెండు చేతుల్తో వాడిపొట్టను పట్టుకుంది. వాడు సడన్ బ్రేకు వేస్తున్నాడు. ఆమె ఫకాలుమని వాడి వీపుతో కుస్తీ పట్టోంది. యౌవ్వనం యెగురుతూ ఉరకలు వేస్తోంది. వయ్యారం వెంట వెంటపడి వదలటంలేదు. వలపు మలుపులు తిరిగి కులుకుతూ ఆ జంటకు గిలిగింతలు పెట్టోంది.

ఆ క్షణంలో మదన్‌లాల్‌లో వారం రోజులై వెలుగుతున్న మంట ఆరిపోయింది. చాలాసేపటి వరకు అక్కడే కూర్చుండి పోయాడు. ఏ ఆలోచనా లేదు. విద్యుత్తును ప్రసరించే బేటరీ ఫ్లాటైపోయింది. ఆమెనేదో చేసేద్దామని కసి ఒక్కక్షణం కలిగాక.. యెదురుగా ఉన్న రోడ్డు మీద తారు కరుగుతూ తన కళ్లల్లోనికి నల్లత్రాచులా చూసింది. ప్రక్కనే ఉన్న రోడ్డు మీద త్రోవ చూపించే పాతి పెట్టిన చలనం లేని ప్లేటు మీద "గంగా మందిర్ మార్గ్" బదులు "మదన్‌లాల్" అన్న అక్షరాలున్నట్లు భ్రమపడ్డాడు. వెనుకనే కాంపౌండ్లలో పారవేసిన విరిగిన గాజు బుడ్డీలు. కుళ్ళిన బంగాళా దుంపలు, పాడిపోయిన కోడిగుడ్లు... అవన్నీ తన గుండెల్లోనికి పరుగెత్తాయి. మనోహరంగా యెర్రని పూల గుత్తులతోనున్న తురాయి చెట్టు ఒక్కసారి ఫక్కుమంది. "ఎండకూ గాలికి నేను నిల్చుని కాలంతోపాటు కదిలాను నివ్వో" గతం వద్దనుకున్నా తలుపుకు వచ్చింది. అదే బస్సుస్టాపు... చెట్లు చిగురుస్తున్న కాలంలో ఒక యేడేళ్ళపాప! పేదరికంతో పెనుగులాడుతున్న పాప.. ఈ భీకరమైన రోడ్డు దాటడానికి పడ్డ ప్రయాస.. ఈ రోడ్డు... మామూల్రోడ్డు కాదు.. కాంగోనదిలాంటిది. అందులో మొసళ్ళులాంటివే ఈ బస్సులూ, స్కూటర్లు వగైరా... జాగ్రత్తగా దాటకపోతే మనిషినే మింగేస్తాయి. ఇన్ని సంవత్సరాలు ఆ పిల్ల యెలా దాటగలిగింది? ఎలా ఇంతది కాగలిగింది! అందరికీ అందని పువ్వయినా అందం చూసి ఆనందించమని వికసించింది. ఇంత మంచి ఉద్యోగం చేస్తూ చక్కని మొగుణ్ణి సంపాదించుకుంది. దీనికి యెంత సాహసం, దీక్ష, ధైర్యంకావాలి? అలాంటి పిల్ల ఆ రోజుల్లో రోడ్డు దాటడానికిపడ్డ భయం, బెదురుచూసి తను ఆనందించాడు కానీ ఓనాడైనా అవతలికి చేరవేసాడా? అలాంటివాడు ఆమె శీలాన్ని కాంక్షిస్తున్నాడు. ఎదుటివాళ్ళ కష్టంమీద బతకాలనీ తోటి వాళ్ళను కించపరిచి దోచుకోవాలనీ తనే చూశాడు— టక్కరి నక్కలా పొగరుపోతులా...

ఓ క్షణం తను మదన్‌లాల్‌నని మరచిపోయాడు. ఈసారి తనలో నిజంగా విద్యుత్తు ప్రవహించింది. ఇది కామపు మంటలను రగుల్కొలపలేదు. వెలుగును ప్రసాదించే దీపాన్ని వెలిగించింది.

పాత నవ్వులు





గజ, అశ్వ గమనాలు:

కృష్ణాపత్రిక సంపాదకులు ముట్నూరు కృష్ణారావు గారు కొంచెం స్థూలకాయులు. ఆయన నెమ్మదిగా నడిచేవారు. సీతారామయ్య గారు పొడగరి. నిటారుగా నడిచేవారు. ఈ రెండింటికీ తేడా ఆయనొకసారి ఇలా చెప్పారు. ఇద్దరూ కృష్ణాపత్రిక ఆఫీసు నుంచి బైటికి వచ్చారు. ఇళ్ళకు వెళ్ళడానికి వాకిట్లోకి రాగానే పట్టాభిగారు వెనక్కు తిరిగి 'కృష్ణారావ్..నే వెళ్లి వస్తా... మనిద్దరికీ నడకెక్కడ సాగుతుంది... నీది గజగమనం... నాది అశ్వగమనం..' అని ముందు కెళ్లిపోయార్ట.

డాబామీద వాన:

అవి కాంగ్రెసు సత్యాగ్రహం రోజులు. పట్టాభిగారు తరుచుగా సభల్లో ఉపన్యసిస్తూ ఉండేవారు. జైలుకి వెళ్లడానికి ప్రతినిత్యం సిద్ధంగానే ఉండాలని చెప్పేవారు. 'డాబా మీద పడుకున్న వ్యక్తి అర్ధరాత్రి వేళ, వానవస్తే ఆ పరుపూ, దిండూ పరుపను పెట్టుకుని ఎంత త్వరగా లేచి, కిందకు పోతాడో, కాంగ్రెస్ వాదులు అంత త్వరగా బెడ్డింగు తీసుకొని జైలు ప్రయాణానికి సిద్ధపడాలి..' అని చెప్పేవారట...

* * *

(కీ.శే భమిడిపాటి కామేశ్వరరావుగారి గురించి పాతతరం వారందరికీ తెల్సు. కొత్తతరానికి వారి గురించి తెలీదు... వారి 'హాస్యోక్తుల' గురించి తెలీదు. వారి హాస్యం ఇది!)

విడాకుల గోల:

లక్ష్మిపల్లి నగరంలో చాలామంది చేరి, భార్యాభర్తల విడాకుల చట్టం ఉంటేనే చాలా బాగుంటుందని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ అభిప్రాయానికి వ్యతిరేకుల్ని వారు లోపలికి రానివ్వలేదు. దూసుకుని వచ్చిన వాళ్లని వాళ్లు నోరెత్తనివ్వలేదు. ఈ తీర్మానం పాస్ చేసిన వారిలో చాలామంది 'భార్యలూ' కారు. ఆఖరికి 'భర్తలైనా' కారు... అదీ కథ.

* * *

(డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య



మార్కెట్లో విడుదలయ్యే సరికొత్త వీడియో ఫిల్ముల వివరాలు ప్రతినెలా... మీకోసం

'ది స్టెప్ ఫాదర్'

ఇది హారర్— సస్పెన్స్ చిత్రం. ఇందులో జెర్రీ (టెరీ) ఓ క్విన్ అనే వ్యక్తి పట్టణాలు తిరుగుతూ తండ్రి లేని కుటుంబాలను వెతికి ఆ తల్లుల్ని పెళ్ళిచేసుకుంటూ వుంటాడు.

కానీ వున్న రహస్యమల్లా పెళ్ళి చేసుకోడం వెనక అతని ఉద్దేశ్యమే (వాళ్ళందరినీ చంపటం) వేరు.

చివరకు ఓ కూతురు ఈ విషయాన్ని పసి గట్టేస్తుంది.

బిగ్

చిత్రం ఓ పదమూడేళ్ళ కుర్రోడి చుట్టూ తిరుగుతుంది. తల్లి దండ్రులతో కలిసి అమ్యూజ్‌మెంట్ పార్కుకు వెళ్ళిన ఆ కుర్రాడికి వయసు తక్కువ కారణంగా 'స్వారీ'లో పాల్గొనే అవకాశం పోతుంది. అతను జోల్టార్ విషింగ్ యంత్రంలో నాణెం వేసి 'నేను పెద్దవ్వాలని కోరుకుంటున్నావ''ని అంటాడు. అప్పటికి ఏమీ అవదు గాని మరునాటి ఉదయం జాషువా బాస్కిన్ తాను ముప్ఫైఏళ్ళ వాడిగా మారినట్టు తెలుసుకుంటాడు. ఛాతీమీద వెంట్రుకలొచ్చేస్తాయి. తన ప్యాంట్లు ఏ ఒక్కటీ పట్టదు. చివరికి అతని తల్లి తన యింట్లో ఈ కొత్త శాల్తీని చూసి కత్తి తీసుకుని వెంట పడుతుంది.

ఆ కుర్రాడు మళ్ళీ పదమూడేళ్ళ వయసుకు మారేదీ లేందీ సినిమా చూస్తే గాని తెలియదు.

'సెప్టెంబర్'

ఈ మధ్య తను తీసిన 'హన్నా అండ్ హర్ సిస్టర్స్' 'రేడియో డేస్' చిత్రాల ఒరవడిలోనే తన నూతన చిత్రం 'సెప్టెంబర్'ను రచయిత —దర్శకుడు శ్రీ ఉడీ ఆలెన్ నిర్మించాడు. కుటుంబ బాంధవ్యాలు, స్నేహాలు, ప్రేమ, ద్వేషం ఈ చిత్రం నిండా కనిపిస్తాయి.

కుంటి అమ్మాయి లేన్ (మియా ఫారో)తన తల్లి డయానా (ఇలెయిన్ స్ట్రిచ్)తో గొడవ పడుతుంది. బహుశా లేన్‌కు తన గతం మనశ్శాంతి లేకుండా చేస్తుంది.

లాయడ్ ప్రస్తుతం డయానా భర్త. ఇంటికి తరచుగా వచ్చే లేన్ స్నేహితురాలితో మరియిద్దరు పొరుగు వాళ్ళతో ఆయన కామకలాపాలు సాగుతుంటాయి.

మొత్తంమీద సెప్టెంబర్ చాలా అందంగా మలచిన చిత్రం

'ది హౌస్ ఆన్ కరోల్ స్ట్రీట్'

సెనేట్ కమిటీతో సహకరించేందుకు నిరాకరించటంతో ఫోటోఎడిటర్ ఎమిలీ క్రేన్ (కెల్లీ మెక్ గిల్లిస్) ఉద్యోగం పోవటమే కాక అధికారుల నిఘాలో కూడా వుండాల్సి వస్తుంది. ఆ తర్వాత కొద్ది రోజులకు అనుకోకుండా నాజీ నేరస్తులను అమెరికాకు దొంగచాటుగా చేరవేసే విషయాన్ని గురించి ఆమె తెలుసుకుంటుంది.

ఈ లోపు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ ఏజెంటు కోచ్ రాన్ (జెఫ్ డేనియల్స్) ప్రవేశంతో కథ మంచిపట్టులో పడుతుంది.

ఇక వారిద్దరూ కలిసి ప్రభుత్వ పై స్థాయిల్లోకి పాకుతున్న కుట్రను ఛేదించేస్తారు.

క్రై ఫ్రీడం

'గాంధీ' చిత్రాన్ని నిర్మించిన ప్రఖ్యాత బ్రిటిష్ దర్శకుడు రిచర్డ్ ఆటెన్‌బరో నూతనంగా రూపొందించిన చిత్రం 'క్రైం ఫ్రీడం' జర్నలిస్టు డోనాల్డ్ ఉడ్స్ (కెవ్విన్‌క్లైన్)నల్లజాతి నాయకుడు స్టీవ్ బికో (డెన్ జిల్ వాషింగ్టన్)తో ఆయనకు గల సహవాసం చుట్టూ కథనడుస్తుంది. జాతి వివక్ష సృష్టించిన అనేక సమస్యల్ని దర్శకుడు వీరిద్దరి మధ్యా జరిగే సంభాషణల్లో ఎలుగెత్తి చాటుతాడు.

వైస్ వర్సా

చికాగో డిపార్ట్‌మెంట్ స్టోర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసే వయసులో వున్న మార్షల్ సీమూర్ (జడ్జ్ రీన్ హోల్డ్) ను గురించి కథాంశంతో నిర్మించిన చిత్రమిది.

తీరికలేకపోవడంతో తన పదకొండేళ్ళకొడుకు చార్లీ (ఫ్రెడ్ సావేజ్)ని మాజీ భార్య దగ్గిర వుంచిన సీమూర్ దూరప్రాచ్యం నుంచి స్టోరుకు తాను ఆర్డర్ చేసిన సరుకులకు బదులు ఓ మాంత్రిక పుర్రె అందటంతో అనుకోకుండా ప్రమాదకరమైన స్మగ్లర్లతో అతను కలిసిపోవాల్సి వస్తుంది. జరిగిన దాంతో విసిగిపోయి తండ్రీ కొడుకు లిద్దరూ తమ తమ స్థానాల్ని మార్చుకుంటారు. ఇదో కామెడీ సినిమా.

ఇది కావిలి పాటి విజయలక్ష్మి కథ

పాము

ఆ వీధి గుడెసలోకి చిన్న చేతి సంచిపట్టుకుని బంతి పువ్వులాటి అమ్మాయి వచ్చింది.

నారాయణ ముఖం చిట్లించింది

ఈరిగాడాపిల్లవైపు ఎగాదిగా మాశాడు.

లమ్మమ్మ సచ్చిపోయింది. రుద్ద స్వరంతో చెప్పిందా పిల్ల.

మావయ్యకాడ ఉండనే పోనావా? లంది నారాయణ.

లత్త యిల్లోదుదానిమ్మకాడికి తగిలెయ్యి' లంది. బొటబొట కన్నీరు కారుస్తు చెప్పిందాపిల్ల.

ఉండినియ్యి. మనతోపాటు బుక్కెడు గంజి. రాయేపిల్ల కూకో నీ పేరేటి? అడిగాడు ఈరిగాడు

సీతారత్నం, అందాపిల్ల పరికిణీ కుచ్చెళ్ల తోకళ్ళు తుడుచుకుంటూ

ఇదేటి? ఆడకేపోనీదాన్ని తగిలించుకుంటావేటి ఎల్లెల్లు, ఏడకో ఎల్లు పెళ్లదీ సేత్తారు పోయే సీతారత్నం అంది నారాయాణ కసిరినట్టు

నీ కూతురేగదటే! ఉండనీ అని నవ్వి మీయమ్మతోనేటి ఉండేపిల్ల అన్నాడు ఈరిగాడు.

ఈరిగాడు ఆహ్వానం అందుకోకుండా నారాయణ మాటమీద ఏ బంధువు ఇంటికోపోయివుంటె సీతారత్నం బతుకు కెలావుండేదో!

ఇంటి పనులు 'కూలి పనులు ఈరిగాడికి తనకు పుట్టిన వంటోణ్ణెత్తుకు మొయ్యటం. నిర్దాక్షిణ్యంగా సీతారత్నం చేత చేయించేది నారాయణ. కారణం ఈరిగాడు ఆ పిల్లవైపు మోజుచూపటమే. ఆమెలో ఈర్ష్యా అసూయాల్లాటివి చోటుకుని తాను ఆ పిల్లకు తల్లిననేమాటే మరిచిపోయింది. ఈరిగాడింట్లోలేనప్పుడు కొట్టడం, తిట్టడం చేసి సీతారత్నాన్ని కసిదీరా గాయపరిచి తృప్తిపడేది.

ఒకరోజు కనులు ఎర్రవారి, కనురెప్పలుబ్బి ఏడ్చినట్లున్న సీతారత్నాన్ని ఏటె ఏటయ్యింది? అడిగాడు ఈరిగాడు.

అమ్మకొడతాది తిడతాది నాన్న! చెప్పేసింది

ఎంతకాలమయ్యో ఓర్చుకుంటూన్న సీతారత్నం.

నారాయణ జుట్టుపట్టి ముందుకు వంచి వీపుమీద శక్తికొద్దీ నాలుగు గుద్దులు పిడికిలితో వేశాడు ఈరిగాడు. నీ కడుపుని పుట్టినకూతురు మీద కనికరం నేదునంజా తంతానన్నావటే అన్నాడు ఈరిగాడు తన పని అయిపోయినట్టు నారాయణని వదిలి వెనక్కితోసి.

సచ్చినాన్రో ఎదవ ఎంతదెబ్బగొట్టి

నావు ఎన్నిరిగిపోయింది. ఓలిముండా నా కొంపకి ఆగ్గెటడానికి వచ్చినావంటె అని సీతారత్నం మీద వురకబోతున్న నారాయణ మీదికి వెయ్యత్తాడు ఈరిగాడు.

పిల్లిలా వొదిగి ముడుచుకు పోయింది భయంగా నారాయణ.

బుట్టలా దుబ్బుజుట్టుగా గండు ముఖం ఎర్రని జీరయి తేరిన గుండ్రని కనులు, జబ్బలు కండలు తిరిగి వస్తాదులా వుంటాడు ఈరిగాడు. వాడికి చుట్టాలున్నారా ఉళ్ళో. నారాయణ మొ

గుడుపోయిన కొత్తలో ఆ ఊరు బంధువులింటికి అమ్మతల్లి పండుక్కి వెళ్లినా మొగుడుపోయిన నారాయణని మాశాడు. బొద్దుగా దరుగా బాగుందనుకున్నాడు.

మాటా మాటా కలిపి విచారం వ్యక్తం చేశాడు. పోయినోడురాడు ఏటీ సేత్తం. మారుమనువులోళ్ళం మనకేటి

నాతోటి ఒచ్చియ్ అన్నాడు.

గుంటొకర్తుంది. వసిగింది నారాయణ మీ అమ్మ కాడొగ్గెయ్. ఒక్కున పరిష్కారం చెప్పేశాడు ఈరిగాడు.

మువ్వేటి సేస్తుంటావు? అడిగింది నారాయణ

కొండే పొరంకూటికి గుడ్డకి లోటు రానీను పె, నేను నాదారోణ్ణను కున్నావేటి? అన్నాడు ఈరిగాడు

పిల్ల ఉన్నదేటి? అడిగింది నారాయణ.

నేదు. ఒగ్గేసేను అన్నాడు ఈరిగాడు.

పిల్లలున్నారేటి? నారాయణ ప్రశ్న.

నేదు, అది మరోడితో నెగిసి పోయింది. కొని వత్తావా? రావా? సెప్పు అన్నాడు ఈరిగాడు ఖచ్చితంగా.


ఒచ్చిత్తాన్లె లంది నారాయణ.

నాలగేళ్ళకాపురం తర్వాత నారాయణ కి కొడుకుపుట్టాడు సాఫీగా సాగిపోతున్న ఆ ఇంట్లోకి అన్నం పెట్టేవాళ్ళు లేక. లందరూ నీ అమ్మ కెడికి పోయే లంటే నారాయణ దగ్గర కొచ్చేసింది సేతారత్నం.

* * * *

'మా బొట్టే పెద్దల్ని బోలింది అచ్చింతా లెయ్యండి' అని పరిచయస్తులందర్నీ పిలిపించిందోరోజు నారాయణ. సంబరపడిపోయి సంబరాన్నీ తెచ్చి వేడుక ఘనంగా చేయించాడు ఈరిగాడు.

కొన్నిరోజులు గడిచాక ఈరిగాడి



బుద్దెరిగిన నారాయణ మనువు సూడు ఎవడికో ఇచ్చేద్దారి అని ఊరిగాణ్ణే తొందర చేసేది. నీకేటి బరువు నాను కదా పోసిత్తన్ను అని గసిరేవాడు ఊరిగాడు. ఓనాటి అర్ధరాత్రి సీతారత్నం పక్కన చోటుచేసుకున్నాడు.

'నాన్న న న్నొగ్గియి. తప్పు' సీతారత్నం గొంతు.

'ఏటి తప్పు నాకు పుట్టినావేటి నోరు ముయ్యి సంపీగల్ను' ఊరిగాడు.



ఈ మాటలు విన్న నారాయణ వాడి దగ్గర కెళ్ళి ఏ్రటా ఎదవవని అని నోరు వెయ్యిపోయింది.

పతివ్రతా కబుర్లు సెప్పక ఒల్లకో ఎల్లు తలుపెయ్యి అన్నాడు. వాడేమిటో వాడి కోపమెలాటిదో తెలిసిన నారాయణ వాడు చెప్పినట్టే తలుపేసింది.

సీతారత్నాన్ని తిట్టి మెటికలు విరిచింది.

బంతిపువ్వులాటి సీతారత్నం తెల్లారే సరికి వడలి వంకాయిలా అయిపోయింది.

సీతారత్నానికి మంచి లంగాలూ వోణీలూ కొంటున్నాడు ఊరిగాడు. సీతారత్నం రామకోవెల దగ్గర పంతులుగారుచెప్పే హరికథలు వింటుంది. కార్తీక స్నానాలు చేస్తుంది. నన్నెందుకిలా పుట్టించావు దేవుడా? అని ఏడుస్తుంది ఏకాంతంలో. పేరుంటది దానికి పెల్లి సెయ్యి అని నారాయణ పణిగేది. నారాయణ నస భరించలేక సీతారత్నానికి వెయ్యి రూపాయల ఖర్చుతో మనువు కుదిర్చి మైకు బ్యాండు మేళం పెట్టి పెళ్ళి చేశాడు ఊరిగాడు.

వాచీ, రేడియో, ఉంగరం, మంచం అన్నీ ఓటోటి. ఇత్తాను కాని అమ్మిని పంపించి నా్రలోజులుంచుతూ ఉండాలి' అని చెప్పాడు ఊరిగాడు అల్లుడు అప్పారావుకి.

అలాగెలే మావా? అన్నాడు అప్పారావు. ముచ్చటగా మూడు నెలలు గడిచాయి.

* * * *

ఉదయం పట్టపగలు ఊరిగాడి ఇంటి సుట్టూ జనం గుసగుసలు. ఎంత పనిచేశావే నాయాల్ల. నా సవితి గుండెల బాదుకుంటూ నారాయణ ఏడుపు. బుట్టలాటి జుట్టు పీక్కుంటూ ఊరిగాడు ఏడుపు. నాకు పేరు నిలనేదు అంటూ.

ఏడవ లేక దూలానికి వేలాడే సీతారత్నాన్ని సూసిన అప్పారావు బిక్కచచ్చిపోయాడు పోలీసులు పట్టుకుంటారని.

పక్షపాతం లేకుండా ముగ్గురికీ వడ్డించారు పోలీసులు. ముడుపులు ముట్టాక వదిలేశారు.

కాని సీతారత్నం తానే ఉరేసుకుందా లేక ఎవరన్నా ఉరేసి చంపేరా? అన్న నిజం సందిగ్దంలోనే ఉండి పోయింది. ఆ వీధి వారికి మిగిలింది అయ్యో పాపం అనుకోవడమే. ●



సీరియల్

చాంపియన్లు

(గత సంచిక తరువాయి)

"సార్!" రత్నం తల ఎత్తకనే పలికాడు.

"ఏడీ మీ తిలక్? ఉన్నాడా ఇక్కడే... ఇలా రమ్మను" సుధాంశ నవ్వుతూ అన్నాడు.

* * *

14

"ఏమిటీ! హీరో తిలక్... అంటే ఆ లైట్‌బాయేనా?"



వాహిని ముఖం కందగడ్డలా మారింది. "సుధా! నువ్వు నన్ను అవమానించ దల్చుకుంటే ఇంతకన్నా మరో దారి లేదా?"

"అవమానమా?"

"కాకపోతే... వాహిని ఏమిటి, అతడి ప్రక్క నాయికగా నటించడం ఏమిటి? ఆర్యూ గోయింగ్ టు మ్యాడ్?"

"అతడు లైట్ బాయ్ అన్న విషయం మర్చిపో వాహినీ! తిలక్‌లో టాలెంట్ చూస్తే.."

"గోటూ హెల్ బ్లడీ టాలెంట్.." వాహిని విసురుగా లేచి నిలబడింది. "ఏం! ఇప్పుడు ఫీల్డులో ఉన్న వాళ్ళెవ్వరూ నీ కథకు పనికి రాలేదని అతడ్ని సెలక్ట్ చేసుకున్నావ్?"

"కాస్త ఆలోచించు. ఎవ్వరూ ఏకంగా హీరోలైపోలేదు. అందరూ ఇలా.."

"అందరి సంగతీ నా కనవసరం. నేను మాత్రం స్ట్రెయిట్‌గా హీరోయిన్ గానే వచ్చాను. ఇప్పటిదాకా అలా ఉన్నాను. ఇప్పుడు నీ కోసం నా ఇమేజ్ పాడుచేసుకో లేను. సుధాంశా!" వాహిని వంగి బ్యాగ్ అందుకుంది. "హీరోని మార్చే అభిప్రాయం ఉంటే పిలువ్. కథ వింటాను. అంతవరకూ కథా, గిథా.. నథింగ్ డూయింగ్."

వాహిని వెళ్లిపోయింది.

రత్నం, తిలక్, మిశ్రా, కేశవరావు కళ్లు పెద్దవి చేసి చూస్తూన్న వాళ్లు సుధాంశ వైపు చూపులు తిప్పారు.

సుధాంశ జరిగిన అవమానం జీర్ణించుకుంటున్న వాడిలా మౌనంగా చూస్తున్నాడు.

తిలక్ ధైర్యం చేసి పెదవి విప్పాడు.

"డైరెక్టర్‌గారు! నాకు హీరో వేషం వద్దు. మరో చిన్న రోల్ ఏదైనా.."

"షటప్." సుధాంశ తీవ్రంగా చూశాడు. "ఎవరు ఏ పాత్రకి సరిపోతారో, ఎవరికి ఏపాత్రం ఇవ్వాలో.. నాకు తెలుసు. ఇంకెప్పుడూ ఇలాంటి వెర్రిమొర్రి సలహాలు ఇచ్చే

ప్రయత్నం వెయ్యకు. మిశ్రా! మనం వెళ్దాం రండి."

సుధాంశ మిశ్రాను వెంటబెట్టుకుని వెళ్లిపోయాడు.

"ప్చ్! కథ మరీ చప్పగా ఉంది సుధాంశా! పిక్చర్‌గా హిట్ కాదు."

"మనం ఫిల్మ్ తీసేది నాలుగు రాళ్లు సంపాదిద్దామని డైరెక్టరూ! ఇలాంటి సిన్మా తీస్తే.. ఉన్నది కాస్తా ఊడ్చుకుపోతుంది."

"అబ్బా! మరీ ఇంత నేచురల్‌గా సినిమా ఉంటే మన తెలుగోళ్ళు చూడరయ్యా! ఏ బెంగాలీ వాడో, మరో మళయాళీ వాడో ఐతే.."

"కమర్షియల్‌గా మంచి ఫాంలో ఉన్న వాడివి. నీ కిదేం పిచ్చి సుధాంశ! మనం రెండ్నెల్ల క్రింద అనుకున్న కథ తీద్దాం... అదైతే మంచి మసాలా ఉంది."

"మీరంతగా ఈ కథే సిన్మా తియ్యాలనుకుంటే.. కాదనను, కానీ... ఓ రెండు పాటలూ, రెండు ఫైట్సూ ఇరికించే ఛాన్సుంటే.."

నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు... ఎవరు చెప్పినా ఒకటే మాట.

"కమర్షియల్ డైరెక్టర్‌గా మిగిలిపో, కళాత్మక చిత్రాల గోల నీకెందుకు?"

సుధాంశకు వినీవినీ...నిరాశ కలగలేదు. ఒక్కో వ్యక్తీ ఒక్కో వ్యక్తీ ఆ కథ సినిమాగా పనికిరాదంటూ తీసిపారేస్తున్న కొద్దీ అదే సినిమాగా తియ్యాలన్న కోరిక అంతకంతకూ పెరిగిపోతోంది.

"డైరెక్టరుగారూ! అందరూ ఒద్దంటే ఒద్దంటున్నారు. పోనీ మీ ప్రయత్నం మాని....."

సుధాంశ మిశ్రా వైపు చురుగ్గా చూశాడు.

"మిస్టర్ మిశ్రా! రెండు కలలూ, మరో రెండు ముష్టి యుద్ధాలూ ఇరికించి ఇదే కథ వ్రాయగలరా?"

మిశ్రా తల అడ్డంగా ఆడించాడు.

"మసాలా కథలు కావాలంటే మనం రాసుకోవచ్చు. కానీ మంచి కథకు...."

"అదే, అదే నేనూ అంటున్నది.." సుధాంశ నవ్వాడు.

"మనసులో స్థిరంగా ఏర్పడ్డ అభిప్రాయం ఒకరు అవునంటే, మరొకరు కాదంటే మారిపోదు రచయిత గారూ! ఒక మంచి చిత్రాన్ని తియ్యాలనుకున్న నా సంకల్పాన్ని నాశనం చెయ్యగల శక్తి ఎవ్వరికీ లేదు."

సుధాంశ నిర్ణయంలోని దృఢత్వం మిశ్రాకు సంతోషం కలిగించ లేదు. భయం పుట్టించింది.

"రెండు చేతులా సంపాదించుకుంటున్న వ్యక్తి తన కథ కారణంగా వీధిన పడడుగా"

మిశ్రా తన స్వార్థం కాక ప్రక్కవాళ్ల ఉన్నతిని వాంఛించే మనస్తత్వం ఉన్నవాడు. అందుకే ఆ ఫీలింగ్..

వాహిని తన కథకు నాయికగా ఉండలేదన్న నిస్పృహ లేదు అతడికి.

తిలక్ లాంటి అనామకుడు కథకు హీరో అవుతున్నాడన్న అసంతృప్తి లేదు..

అతడి ధ్యాసంతా తన కథను సజీవంగా ఉంచుకోగలిగితే చాలన్న విషయంపైనే...

ఒద్దు అన్న మాటే వస్తే... వెనక్కి వెళ్లిపోగలడేమో కానీ.. మనసు చంపుకుని కళను అమ్ముకోలేడు.

"ఇది ఆఖరు ప్రయత్నం. ఇక్కడా చుక్కెదురవుతే అప్పుడు చూద్దాం. రండి"

సుధాంశ కారు చంద్రబాబు ప్రొడక్షన్ ఆఫీసు దగ్గర ఆగింది.

* * *

15

'అమ్మగారూ? షాట్ రెడీ!"

అసిస్టెంట్ చెప్పడంతో చదువుతున్న ఇంగ్లీష్ నవల మూసింది వాహిని.

"ఓ.కె. నేనూ రెడీ!" వాహిని లేచి నిలబడింది.

"హలో వాహినీ! ఫైన్ మార్నింగ్!" ఆరోజు పిక్చర్‌లో హీరో లలిత్.

"మార్నింగ్!"

"ఏమిటీ! తాజా రోజాలా మెరిసిపోతున్నారు."

"అంతా మేకప్ మహత్యం." ఇద్దరూ నవ్వుకుంటూ ఫ్లోర్‌లోకి అడుగు పెట్టారు.

లలిత్ ఫీల్డులో చాలా రోజుల్నుంచీ ఉన్నా అప్పుడప్పుడే గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. ఎప్పుడూ సందడిగా, సరదాగా ఉంటాడు. ఇచ్చిన ప్రతి పాత్రలోనూ అత్యంత సహజంగా ఇమిడి పోతాడు.

"ఏమిటండీ! అసిస్టెంట్ డైరెక్టర్‌గారూ ఇవ్వాళ సీను? బరువుగా ఉంటుందా, బాగుడుగా ఉందా? హీరోయిన్ గారున్నారంటే.. ఏ లవ్ సీనో ఉండాలి. యామైకరెక్ట్? ఏదీ.. ఒక్కసారి స్క్రిప్టు ఇవ్వండీ.."

లలిత్ అసిస్టెంట్ డైరెక్టర్ అందించిన డైలాగ్ షీట్ అందుకున్నాడు.

"రాధా! నన్ను నువ్వు అపార్థం చేసుకుంటున్నావ్! ఈ రోజు నీ తొందరపాటుకి నువ్వు పశ్చాత్తాప పడేరోజు రాకపోదు."

లలిత్ ముఖం చిట్లించాడు.

"అబ్బ! మళ్లీ రాధేనా! ఏమిటండీ ఇంతకు మించిన పేరే దొరకదా ఏం? రాధ, జానకి, లక్ష్మి, గౌరి— తెలుగు కథానాయికలు ఈ నాలుగు పేర్లు తప్ప మరో పేరుకు నోచుకోరా?"

"నేనూ అదే అన్నాను హీరోగారూ! రాధ పేరు మరీ బోరండీ, మరేదైనా పెడదాం
అంటే ప్రొడ్యూసరు గారుససేమిరా ఒద్దన్నారు. రాధ హీరోయిన్ పేరయితే పిక్చర్ బంపర్ హిట్ అదే ఉంచండి అంటున్నారు."

"బావుంది. కథలో పట్టూ, డైరెక్షన్‌లో బిగువూ ఉండాలి గానీ పేర్లమీద నడుస్తాయా సినిమాల జాతకాలు." 'లలిత్ పెదవి విరిచాడు," ఐనా ఎవరి నమ్మకాలు వాళ్లవి."

'రాధా! నువ్వు నన్ను అపార్థం చేసుకుంటున్నావ్! ఈ రోజు నీ తొందర పాటుకి నువ్వు పశ్చాత్తాపం పడే..'

లలిత్ డైలాగు నెమరేసుకుంటున్నాడు.

"సారీ సర్! పశ్చాత్తాపం కాదు.. పశ్చాత్తాప.." అసిస్టెంట్ సవరించాడు.

"ఓ... సారీ!" మళ్లీ సరిగ్గా అనుకున్నాడు.

"ఎస్, హీరోగారూ, హీరోయిన్ రెడీ యేనా?" డైరెక్టర్ కరుణాకరం కెమెరా అడ్జస్ట్‌మెంట్స్ చూస్తున్నాడు.

"చూడు బాషా! డైలాగ్ మొదట్లో హీరోగారు డైరెక్ట్‌గా కవర్ కావాలి. మధ్యలో ఉండగా.. హీరోయిన్ ఫ్రేం లోకి వస్తుంది. అండర్ స్టాండ్!"

"ఓ.కె సర్."

"ఎస్, స్టార్ట్."

క్లాప్‌బోయ్ ఫ్రేం పట్టుకుని ముందుకి వచ్చాడు.

సీన్ నెంబర్ 3, షాట్ నెంబర్ 1, టేక్ 1, స్టార్ట్ కెమెరా, యాక్షన్, లైట్సాఫ్..

చీకట్లో మొదలవుతుంది సన్నివేశం. క్రమక్రమంగా హీరో మూవ్‌మెంట్ మీద సన్నగా మొదలైన వెలుగు కిరణం, హీరోయిన్ గది మూలగా ఉండగా హీరో చీకటి గదిలోకి తలుపు తీసుకుని వస్తాడు.

కెమెరా రీలు తిరుగుతున్న చప్పుడు తప్ప మరో శబ్దం లేదు.

"రాధా! నువ్వు నన్ను అపార్థం చేసుకున్నావ్!..."

"కట్!" కరుణాకరం లలిత్‌ను పూర్తిగా చెప్పనివ్వలేదు.. "అపార్థం చేసుకున్నావ్ కాదండీ, చేసుకుంటున్నావ్.."

"ఓ, సారీ!"

రెండో టేకు, మూడో టేకు అయింది చిన్న డైలాగ్. ఈ లోగా మళ్లీ అడ్జస్ట్‌మెంట్స్, మళ్లీ మేకప్ టచెస్..

మళ్లీ లైట్సాఫ్, సైలెన్స్.. యాక్షన్..

"రాధా! నువ్వు నన్ను అపార్థం చేసుకుంటున్నావ్! ఈ రోజు నీ తొందరపాటుకి నువ్వు పశ్చాత్తాపపడే రోజు రాకపోదు."

ఓ.కె. అయింది సీను.

లలిత్ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

"లలిత్! ఇఫ్‌యూ డోంట్ మైండ్! మళ్లీ చేద్దామా?" కరుణాకరంకు ఎందుకో పెర్‌ఫెక్షన్ రాలేదనిపించింది.

"అలాగే!" తలాడించాడు.

"రాధా! నువ్వు నన్ను అపార్థం చేసుకుని..." లలిత్ తనకుతనే చేతులెత్తేశాడు.

"అబ్బా! పోయిందండీ గురువుగారూ!"

సెట్లో అందరూ గొల్లున నవ్వారు.

"ఇట్సాల్‌రైట్. ఈసారి కానిచ్చేద్దాం."

లలిత్ వాహిని వైపు చూశాడు.

"మీరెంచక్కా... ఊరికే నిలబడ్డమే. మీకు డైలాగులేం లేవుగా?"

"ఎందుకు లేవూ? మీ డైలాగ్ తర్వాతి డైలాగ్స్ నావి, అబ్బో చాలా లెంగ్తీగా ఉన్నాయ్ లెండి.."

"రెడీయా సార్?" కెమెరామెన్ కేక...

"ఎస్, రెడీ!"

మరో ఐదు నిమిషాల్లో సీను ముగిసింది.

"అమ్మయ్య.. బయటపడ్డట్టే గదండీ డైరెక్టరుగారూ?"

లలిత్ ప్రశ్నకి నవ్వుతూ తలాడించాడు కరుణాకరం.

లలిత్ సెట్స్ బయటకు వచ్చి సిగరెట్ వెలిగించాడు.

అప్పుడే పక్క ఫ్లోరులోంచి బయటకు వస్తున్నాడు సుధాంశ.

లలిత్ నవ్వుతూ గ్రీట్ చేశాడు.

"నమస్తే సార్! ఎవరిదీ పిక్చరు?" సుధాంశ లలిత్‌ను చూసి సంతోషంగా నవ్వాడు.

"హలో లలిత్! ఏమిటి ఈ మధ్య చాలా బిజీ అయ్యావు?" సుధాంశకి లలిత్ అంటే చాలా అభిమానం. ఒక్కో మెట్టే.. ఎక్కుతూ శిఖరాలను అందుకుంటున్నా అతడిలో అహంకారం లేదు. లలిత్ పేరిట అభిమాన సంఘాలు లేవు కానీ అభిమానులున్నారు. అతడి నటనంటే ఇష్టపడే వాళ్లే తప్ప అసహ్యించుకోరు ఎవ్వరూ. అతడు నటించిన చిత్రాలు బాక్సాఫీసు రికార్డులు బద్దలు కొట్టకపోవచ్చు గానీ రిలీజయిన రెండోరోజుకే డబ్బాలు తిరుగుముఖం పట్టవు.

పైగా ఒక్క సినిమాలో నేను హీరోగా వేశాను కాబట్టి ఇక ముందు ముందు హీరో పాత్రలే వేస్తాను అంటూ స్టేట్‌మెంట్స్ ఇవ్వడు. పాత్రకున్న విలువని బట్టి అది నిమిషన్నర పాటు తెరమీద కనిపించేదే అయినా కాదనడు.

అందుకే లలిత్ అంటే సుధాంశకు అభిమానం.

"ఏమిట్సార్! ఏదో సెన్సేషనల్ న్యూస్ క్రియేట్ చేస్తున్నారు." సుధాంశ పిక్చరు గురించి లలిత్ చెవిన కూడా పడింది. "విష్ యూ బెస్టాఫ్ లక్"

"థాంక్యూ!"

మనస్ఫూర్తిగా నవ్వాడు సుధాంశ.

* * *

16

"రావోయ్ సుధాంశా! చాలా రోజులకి గుర్తుకొచ్చాను నేను. నువ్వు ఫోన్ చేసి వస్తున్నావని అనగానే అనుకున్నాను ఊరికే రావు అని. ఏమిటీ విశేషాలు? ఏదైనా పిక్చర్‌లో వెయ్యమని మాత్రం అడక్కు. ఇప్పట్లో వీలుకాదు."

పరిశ్రమలో ముప్పై ఏళ్లు పైగా ఉంటున్నా ఇంకా హీరోగానే పిలవబడే నటుడాయన. ఒకప్పుడు ఆయన నటించిన చిత్రాలు ఇప్పటికీ వసూళ్ల దగ్గర రికార్డులు సృష్టిస్తాయి. కళ, నటన ఈ రెంటినీ ఔపోసన పట్టి ప్రతి పాత్రలోనూ జీవించి.. తెరపై కల్పిత పాత్రలకు అజరామరత్వం ఆపాదించిన మహోన్నత అభినయం ఆయన స్వంతం. ఇప్పుడు ఇంతకు ముందులా విస్తృతంగా చిత్రాలు ఒప్పుకోడం లేదు. ఏడాదికి ఒకటీ, అరా.. ఇంకా దాహం చల్లారని వాడు కాబట్టి నటనకు ఉద్వాసన చెప్పడంలేదు.

సుధాంశకు మధుసూదన్ అంటే చాలా గౌరవం. ఒక విధంగా సుధాంశకు స్ఫూర్తి, ప్రేరణా ఆయనే అని చెప్పవచ్చు. పసితనంలో మధుసూదన్ నటనవల్ల ఆకర్షితుడైన సుధాంశ తనూ అంతటి నటుడవ్వాలన్న ఉద్దేశ్యంతో సినీరంగ ప్రవేశం చేసి.. అనుకోకుండా సహాయ దర్శకుడుగా, తర్వాత దర్శకుడిగా మారిపోయాడు.

పరిశ్రమ మొత్తం తన ప్రయత్నం సఫలం కాదు అంటున్న వేళ... ఒక్క వ్యక్తి సూచన ఐనా తన కనుకూలంగా ఉంటుదేమోనన్న ఆశ.

సుధాంశ మధుసూదన్ సలహా కోసం రాలేదు. అతడి దృష్టిలో తను వేస్తున్న అడుగు తప్పా? అన్నది అడిగేందుకే వచ్చాడు.

సుధాంశ ఎదుర్కొంటున్న సమస్య పూర్తిగా విన్న మధుసూదన్ నోరంతా విప్పి హాయిగా నవ్వాడు.

"చరిత్ర పునరావృతమవుతుంది." అంటూండటం ఎప్పుడూ వినే నేను 'ఏదీ అది నిజం కాదేం' అనుకునే వాడ్ని సుధాంశా! మా రోజుల్లో పరిశ్రమకది బంగారు కాలం. ఎంత కాసుల కమ్ముదుపోయిన వాళ్లమయినా కళను గౌరవించే వాళ్లం, కళామ తల్లిని పూజించేవాళ్లం. ఇప్పుడా సిన్సియారిటీ లేదని నేననను. ఇప్పుడూ మంచి నటులున్నారు, మంచి దర్శకులున్నారు. ముఖ్యంగా సాంకేతికంగా అప్పటికంటే ఎంతో పరిణతి సాధించారు. కానీ.. వేగం. ఈ వేగం మిమ్మల్ని నిలకడగా నిలబడనివ్వడం లేదు. ఈ ప్రవాహంలో పడి ఎటు కొట్టుకుపోతున్నారో మీకే తెలియడం లేదు. కాస్త నిలదొక్కుకుని, కాస్త ఆలోచించి... సినిమా తీసే ఓపికా, కోరికా ఇప్పుడెవరికున్నాయ్? తారల ఎన్నిక ముందు ముఖ్యం. డిస్ట్రిబ్యూటర్ల రాక తర్వాతి అంశం. మూడోవాడు దర్శకుడు— ఇదంతా అయ్యాక కథ ఆలోచిస్తారు ఈ తరం వాళ్లు. ఇలాంటి రోజుల్లో, ఈ పరుగులు పెట్టే పరిశ్రమలో ఫస్టు రాంక్‌లో నిలబడ్డ నువ్వు కథను ఎన్నుకొని సినిమా తీస్తున్నానూ అంటున్నావంటే.. ఇట్స్ రియల్లీ ఎ గుడ్ ఛేంజ్... అండ్ ఇట్స్ ఎ గుడ్ స్టార్ట్.. టు ద ఇండస్ట్రీ.."

మధుసూదన్ ప్రోత్సాహం సుధాంశకు చెప్పుకోదగినంత సంతోషం ఇవ్వలేదు.

"మీలా నన్ను ఎంకరేజ్ చేసిన వాళ్లు ఇప్పటిదాకా ఒకరో, ఇద్దరో మాత్రమే సార్! ప్రొడ్యూసర్స్ ముందుకు రావడంలేదు. ఆఖరుకు హీరోయిన్ వాహిని కూడా వీల్లేదంది."

"ఏం, వాహిని కాక మరెవ్వరూ ఫీల్డులో లేరా? అసలంతెందుకు? హీరోగా ఓ అన్ పాపులర్ పర్సన్‌ను బుక్ చేసిన నువ్వు హీరోయిన్‌గా.. మరో కొత్త ముఖం చూపించలేవా? పోనీ కొత్త ముఖం కాకపోయినా.. మన చుట్టూ నిత్యమూ తిరిగే ఎక్స్‌ట్రాల్లో ఎంత చక్కటి నటీనటులున్నారో.. ఒక్కసారి కళ్లు తెరిచి చూడు సుధాంశా! పుట్టుకతోటే ఎవ్వరూ ఆర్టిస్టు కారు. మీ చేతిలో రూపం దిద్దుకుని, మీ మేధస్సుతో ప్రాణం పోసుకునేదే పాత్ర. కాదంటావా?"

సుధాంశకు దర్శకుడంటే మధుసూదన్ మనసులో ఎంత ఉన్నతమయిన అభిప్రాయం ఉందో అర్థమయ్యింది. అంత చక్కగా దర్శకుని విలువ అర్థం చేసుకున్న వ్యక్తి కాబట్టే దర్శకుల ఊహలకి ప్రాణం పోస్తూ మహానటుడయ్యాడు.

"నా సలహా కోరి ఇంత దూరం వచ్చావ్ కాబట్టి చెప్తున్నాను. ఈ స్టోరీ ప్రొడ్యూస్ చేసేందుకు ఎవ్వరూ ముందుకు రావడం లేదన్నావు. సుధాంశా! ఇన్నేళ్లుగా ఫీల్డులో తిరుగులేని దర్శకుడిగా నిలబడ్డావు. నీ అంతట నువ్వుగా ఒక పిక్చర్ తీసే పాటి వాడివి కావా? నువ్వు మెచ్చిన కథ ఎవరో సినిమా తీసి లాభమో, నష్టమో— ఫలితం వాళ్లెందుకు అందుకోవాలి? నీకు నచ్చి నువ్వు తీసుకున్న నిర్ణయం ఎలాంటిదైనా దాని రిజల్ట్ నువ్వే ఎందుకు భరించకూడదు? ఈ కథని నువ్వే ఎందుకు సినిమాగా తియ్యకూడదు?"


"నేనా?"


"ఏం, నష్టం వస్తుందేమోనని భయమా?" మధుసూదన్ నవ్వాడు.

సుధాంశకు అప్పటిదాకా ఆలోచనకు సైతం తట్టని అంశం. దర్శకుడిగా తన పరిధిలో తానుండి పోయాడు ఇంతకాలమూ. నిర్మాతల సమస్యలూ, కష్టనష్టాలూ ఎప్పుడూ తెలుసుకోలేదు. సినీరంగంలో నిర్మాత స్థానం ఎంత కష్టతరమైందో అప్పుడప్పుడూ విన్నాడు. ఎప్పుడూ తనంతట తానుగా ఓ చిత్రం తియ్యాలన్న ఆలోచన లేనివాడికి, ఆ ఊహే రానివాడికి హఠాత్తుగా ఎదురయిన అవకాశం.

"ఏం సుధాంశా! ఎందుకొచ్చిన గొడవ. ఈ కథ డ్రాప్ చేసుకుంటే చాలు అనుకుంటున్నావు కదూ?"

(మిగతా వచ్చే సంచికలో)











'జ్యోతి' ఉత్తమ కథ అవార్డు






తెలుగు సాహితీ వనంలో ఇరవై ఆరేళ్లుగా ప్రకాశిస్తున్న 'జ్యోతి' ఇంటింటి మాసపత్రిక ఇరవై ఏడో ఏట ప్రవేశిస్తున్న శుభ సందర్భంగా—

తెలుగు సాహితీ చరిత్రలోనే తొలిసారిగా 'జ్యోతి అవార్డ్'ను ప్రవేశపెడుతున్నామని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం.

ప్రతినెలా తెలుగులో వెలువడుతున్న దిన, వార, మాస పత్రికలలో ప్రచురితమైన కథల నుంచి లబ్ద ప్రతిష్ఠులైన రచయితలు, సంపాదకులు ఆ నెలలో వచ్చిన ఉత్తమ కథను ఎంపిక చేస్తారు. ఆ కథ తమ కెందుకు నచ్చిందో ఆ న్యాయ నిర్ణేత విశ్లేషిస్తారు. ఈ విశ్లేషణతోపాటు ఆ కథా రచయిత సమగ్ర వివరాలతో ఆ కథను 'జ్యోతి' మాసపత్రికలో ప్రచురిస్తాం. ఆ విధంగా పన్నెండు నెలలూ పన్నెండు మంది న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన పన్నెండు ఉత్తమ కథలు 'జ్యోతి'లో పునర్ముద్రిస్తాం.

ఆ పన్నెండు కథలను న్యాయనిర్ణేతలు మరోసారి వడపోసి ఆ ఏడాది వెలువడిన అత్యుత్తమ కథను ఎంపిక చేస్తారు.





'జ్యోతి' ఇంటింటి మాసపత్రిక వ్యవస్థాపకులు, కీర్తిశేషులు వి.వి.రాఘవయ్యగారి అడుగు జాడలో ఏర్పాటుచేస్తున్న ఈ 'జ్యోతి' అవార్డు ఆ కథకు లభిస్తుంది.

ప్రతి ఏటా ప్రదానం చేసే ఈ అవార్డును 1989 సంవత్సరానికి 5000 రూ. నగదులో ప్రారంభిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించాలనే తపనతో ఏర్పాటుచేస్తున్న ఈ అవార్డు విషయమై సంపాదకులు, రచయితలు సహకరిస్తారని ఆశిస్తున్నాం.

—ఎడిటర్

'జనవరి' 'ఉత్తమ కథ' వచ్చే సంచికలో

హైదరాబాద్

హైదరాబాద్ టి.వి. ద్వారా విపరీతమైన ఫాన్ ఫాలోయింగ్ సంపాదించుకొన్న నటుడు అశోక్‌కుమార్. జంధ్యాల, విజయబాపినీడు, ఆదివిష్ణు వంటి సినీ ప్రముఖుల ఆశీస్సులను ఎప్పుడో అందుకొన్న అశోక్‌కుమార్ ఇప్పుడు కె.విశ్వనాథ్ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నాడు.

ఈ కళాకారుడు ఇంత తక్కువ వ్యవధిలో నటుడిగా ఇంత ఎక్కువగా అభివృద్ధి చెందడానికి మార్గం దూరదర్శన్ అయితే ఆ మార్గంలో చాలా దూరం నడిపించిన వారు దర్శకులు జయంత్, మణిశంకర్ అనే వారిపట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతా ప్రకటించే అశోక్‌కుమార్‌ని కల్పినప్పుడు -

"మీరు నటుడిగా మంచి గుర్తింపు పొందడానికి ప్రధాన సాధనంగా ఉపకరించిన దూరదర్శన్ మీద మీ అభిప్రాయం ఏమిటి?"

"టీ.వీ నాకు తల్లితో సమానం. నటుడిగా ఓ కొత్త జీవితాన్నిచ్చింది టీ.వీ నాకే కాదు, ఇటీవల కాలంలో ఎంతోమంది నిజమైన నటీనటుల్ని వెలుగులోకి తెచ్చిన ఘనత టీ.వీదే" అంటూ ఎంతో వినయంగా చెప్పాడు.

న్యాయవాది వృత్తి నుండి తప్పుకొని నటననే వృత్తిగా చేసుకొన్న అశోక్‌ని 'ఎందువల్ల అలా చేశారు? అలా చేయడం రిస్క్ తీసుకోడమే' కదా? అనడిగితే..

"రిస్క్‌లో ఎంతో థ్రిల్ ఉంటుంది కద్సార్ .. అదీగాక నటన గురించి దేన్నయినా వదులుకుందామన్నంత ఉత్సాహం నాకుంది. ఆ ఉత్సాహాన్ని అమలు చేయడానికి ఇన్నాళ్ళకి నాకు పరిస్థితులు అనుకూలించాయి -" అని సమాధానమిచ్చారు.



"మీ కిష్టమైన టీ.వీ సీరియల్ దర్శకులెవరు?"

"నేను పనిచేసిన అందరూ! కానీ ఎక్కువగా అభిమానించే దర్శకుడు మాత్రం మణిశంకర్!"

"మీరు పాపులర్ టీ.వీ హీరో అయ్యుండి సినిమాలలో చిన్న పాత్రలు సైతం నటిస్తున్నారనే విషయం మిమ్మల్ని అభిమానించే వారికి ఒకింత నిరుత్సాహంగా ఉంటుందనే మాటతో మీరు ఏకీభవిస్తారా?"

"నిజమే! కానీ హీరోగా నటించిన చిత్రమూ వుంది- అది 'ముద్దుల మాస్టారు" త్వరలో విడుదలవుతుంది ఇక్కడ మరో విషయం ఏమిటంటే నటుడనే వాడు -వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలనే సిద్ధాంతాన్ని నమ్మిన వాళ్ళల్లో నేనూ ఒకణ్ని. చేయడం వల్ల ఎప్పుడూ ప్రేక్షకుల మధ్యే ఉంటాం. *so that* వాళ్ళు మరింతగా మమ్మల్ని అభిమానిస్తారు, ఆదరిస్తారు... కాదంటారా?" అంటూ ఎదురు ప్రశ్నించారాయన. అశోక్ వాదన కూడా నిజమేననిపిస్తుంది. చాలా మంది నటులు ఇదే విషయం దగ్గర తప్పటడు అంచనా వేస్తుంటారనే విషయమూ నిజమే.

"నన్ను తమ చిత్రాల్లో నటింపచేసి ప్రోత్సహిస్తున్న కె. విశ్వనాథ్, విజయబాపినీడు, జంధ్యాల, మణిశంకర్ గార్లతో పాటు నన్ను సినిమా హీరోని చేసిన గోపాల కృష్ణగార్కి, నేను టీ.వీ హీరోని కావడానికి ముఖ్య కారకులైన జయంత్, శంకర్, ఆనంద్, ప్రసాద్‌లకు ఋణపడి ఉన్నాను. అదే విధంగా నా ఇతర దర్శక నిర్మాతలకూ సర్వదా కృతజ్ఞుడ్ని..."

అంటూ మనస్ఫూర్తిగా తన శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు చెప్పుకొంటున్న అశోక్ కుమార్ ఎంత చక్కని నటుడో అంత చక్కని వ్యక్తిత్వమున్న మనిషి.

— కాదంబరి కిరణ్‌కుమార్.

మీరూ ఆలోచించండి

జనవరి సంచికలో 'ఒక ఇందూ మంగళ సూత్రాల మీద రాసిన కన్నీటి కావ్యాలివి' శీర్షికలో చాలా మంది సోదరీమణులు తమ అభిప్రాయన్ని రాసి పంపారు. అందరికీ అభినందనలు. వచ్చిన వాటిలో అత్యుత్తమంగా ఉన్న 'కుమారి ప్రసూన స్వామి' అభిప్రాయాన్ని ఎంపిక చేసి ప్రచురిస్తున్నాం.

"ఒకరికి గృహిణి— ఇంకొకరికి ప్రేయసి

ఇందులాంటి కన్నతల్లులు ఉండకూడదు. ఇలాంటి కామాంధురాలు మాతృత్వానికే మచ్చ రాదు. నాలుక రుచులను కోరిన తనకు అందుబాటులో ఉన్నవి మాత్రమే తిని తృప్తి చెందాలి. పెళ్ళయిన స్త్రీ తన భర్త ద్వారా కోరికను తీర్చుకొని తృప్తి చెందాలి. ఇలాంటి స్త్రీలు ఇంకొకరి ఇంటికి చిచ్చు పెట్టడానికి భయపడరు. పిల్లల్ని మరిది తీసుకొని వెళ్ళడంపై అతనిపై నేరం మోపడానికి ఇందు ప్రయత్నిస్తుంది. లోకంలో తన మరిదికి మాత్రమే మోటారు సైకిలు ఉందని తెలియదా? ఇందు ప్రియుడు ఫ్రెండును అడిగి తీసుకొని రావచ్చును కదా? ఇందు భర్త, అజిత్ (ప్రియుడు) డబ్బు ఉన్న మనిషి అతని వల్ల లాభం పొందవచ్చు అనే ఉద్దేశం కలిగి ఉన్నారు. ఇలాంటి భర్తలు భార్యలను మార్చి మాడనిచ్చి ఉంటే మనిషిని మరిచిన పులి కథ లాగా ఉంది. భర్త ద్వారా ఒక రకంగానూ ప్రియుడి ద్వారా మరో రకంగానూ తృప్తికోసం ఎగబాకడం అవివేకం. ఇలాంటి 'ఇందు'లు సమాజంలో ఉండకూడదు. ఇందుతో అందరికీ తగినంత శిక్ష ఉండాలి. ఇలాంటి వారిని వదిలి వేయడం జరిగినట్లయితే అరాచకాలు మరింత జరగడం తథ్యం. [illegible]

ఏమైనా ఇందు నిజంగా దోషి. చదువుకొన్న స్త్రీలే ఇలా చేస్తే తెలిసి తెలియని వారు మరింత చేయడానికి అవకాశం ఉంది. ఒక గృహిణిగా ఇందు మరొకరితో సంబంధం ప్రేమకే కళంకంగా ఉండడం లాంటిది.

ఇందుకు శిక్ష, భర్తకి మందలింపు, ప్రియుడికి ఆలోచన కూడ్యంగా, ఒకరి చెప్పుడు మాటలకి లొంగి అర్థంపర్థం తెలియని పసివాళ్ళను హత్య చేయడం పెద్ద శిక్షగా ఉండాలని నా అభిలాష.

కుమారి ప్రసూన స్వామి.

విజయనగరం


రు.28లు ఖరీదుచేసే 'అప్పన్న సర్దార్' 'జ్యోతి' పాఠకులకు రు.22/_కే

అన్ని పత్రికలు, ప్రముఖరచయితలు ముక్తకంఠంతో "నంబర్‌వన్ రాజకీయ వ్యంగ్యనవల" గా కీర్తించిన 'అప్పన్న సర్దార్'ను 'జ్యోతి' పాఠకులకు ఆరు రూపాయలుతగ్గించి ఇవ్వాలని నిర్ణయించాము. మీ జీవితకాలమంతా నవలలో ఏభాగం గుర్తుకొచ్చినా కడుపుబ్బా నవ్వుకొనే ఈ రాజకీయ వ్యంగ్య (లేదంటే వ్యంగ్యరాజకీయ) నవల కొన్నవారికి, 'జ్యోతి' ఫిబ్రవరి సంచిక ఉచితం లభిస్తుందన్న మాట.

మీరుచేయవలసిందల్లా:

- ఈ దిగువ కూపన్ పూర్తిచేసి 'జ్యోతి'మంత్లి పేరిట 22రూపాయలకు డి.డి. గాని, ఎం.ఒ.రసీదు గానీ, జతచేసి 'జ్యోతి' కార్యాలయానికి పంపించండి. మీకు వెంటనే ఒక కోడ్‌నంబరుతో ఆథరైజేషన్ లెటర్ పంపిస్తాం. మీ పట్టణంలోని 'జ్యోతి' ఏజెంట్ (లేదా విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్ శాఖ) కు ఆ లెటర్ అందజేస్తే, మీకాపీ క్షేమంగా అందుతుంది.

రూ.22లకు డి.డి./ఎం.ఓ.రసీదు/పంపిస్తున్నాను.
'అప్పన్న సర్దార్' నవల ఆథరైజేషన్ పంపించండి.
పేరు..
చిరునామా(విడిఅక్షరాలు)..
....
....
వయస్సు..........................
అభిరుచులు..........................
..........................వృత్తి..........................
...... సంతకం..........................



ఫెర్టిలైజర్ మ్యాన్

ఏ అధికారిలో అయినా పనికొచ్చే లక్షణాలు నాలుగుంటేచాలు,ఇక ఆయనను పట్టుకోవడం కష్టం. వాళ్ళని ఈగోయిజం పెట్టి పీడించేస్తుంటుంది. నూటికి తొంభైమందితో వచ్చిన ఇబ్బంది ఇదే. సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ గోపాలకృష్ణతో కాసేపు మాట్లాడినవారికి ఆయన ఒక బ్యూరోక్రట్ వలె కన్పించరు. ఒక సాంస్కృతికపరమైన మనిషి వలె కనిపిస్తారు. కాని సాధించిన విజయం చూస్తే ఆశ్చర్యమేస్తుంది.తెలియనివారికైతే కేవలం పొగడ్తవలె కనిపిస్తుంది. ఐ.ఎ.ఎస్‌లో 1962లో చేరిన శ్రీ గోపాలకృష్ణ ఫెర్టిలైజర్ టెక్నాలజీని ఉపాసన పట్టారు. దానికి నిదర్శనంగా కాకినాడలోని గోదావరి ఎరువుల కర్మాగారం, ఆయన నేతృత్వంలో మరో రెండు ఎరువులకర్మాగారాలు రూపుదిద్దుకుంటున్నాయి. గతపాతిక సంవత్సరాలుగా అటు అస్సాం ప్రభుత్వంలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోనూ, ఆయన స్పృశించని పరిపాలనాశాఖ లేదంటే ఆశ్చర్యం లేదు. చివరకు 'ఫెర్టిలైజర్ టెక్నాలజీ' ఆయనకు ప్రీతిపాత్రమైన అంశంగా మారింది. ఇందుకోసం ఆయన విదేశాలలో విస్తృతంగా పర్యటించారు. జాతీయస్థాయిలో శ్రీ గోపాలకృష్ణకు 1988వ సంవత్సరపు ప్రతిష్ఠాత్మక "మేనేజర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు లభించింది. "పారిశ్రామిక విధానం ప్రణాళిక-అభివృద్ధి" అనే అంశంపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో 'విజిటింగ్ ఫెలోషిప్'గా శ్రీ గోపాలకృష్ణను భారత ప్రభుత్వం ఎంపిక చేసింది. సాహిత్యంలోనూ,క్రీడారంగంలోను కూడా మంచి ప్రవేశం వున్న శ్రీ గోపాలకృష్ణను తనపని తనను చేసుకోనిస్తే, ఈ రాష్ట్రానికి మరో రెండు మంచి ఎరువుల కర్మాగారాలు రావడం తథ్యం.




మినీ నవలల పోటీ పథకం

వివరాలు లోపలి పేజీల్లో...

టిక్... టిక్... టిక్...

అది గోడ గడియారం

మూలుగుకాదు. మరి? అది అక్కడ చేరిన యువతీ యువకుల గుండెల చప్పుళ్ళు! వారి గుండెల్లో అలలు అలలుగా అనంతంగా లేచి పడుతూ మళ్ళీ లేచి మళ్ళీ పడుతున్న ఆశా నిరాశా తరంగాల హోరు! ఘోష!! ఇంతకీ ఎవరు వాళ్ళు? ఎడ్రసుల్లేని మనుషులు! వెలగని గుడ్డిదీపాలు! ఉప్పు సముద్రంలో కలిసిపోతున్న జీవనదులు! అమావాస్యనాటి చుక్కలు! తెగిముక్కలై దూరంగా పడ్డ వీణతీగలు! చెల్లాచెదురైన తెలుగు వర్ణమాలలోని అక్షర కన్నెలు!



ముందుగా వెంట్రుకలన్నీ ఒకచోట చేర్చి ఆధారం వద్ద ఓ దారం సాయంతో గట్టిగా కట్టాలి. తర్వాత వెంట్రుకల్ని పది భాగాలుగా విడదీయాలి. ఆ తర్వాత ఒక్కో భాగాన్ని ముడిచి పిన్నులు పెట్టాలి. పదో భాగాన్ని మాత్రం కొంత వదులు చేసి ముడవాలి.

వాళ్ళకీ సభ్య సమాజం పెట్టిన ముద్దుపేరు చదువుకున్న నిరుద్యోగులు!

ఓ పెద్ద కంపెనీ తాలూకు ఆఫీసులో ఖాళీవున్న అతి తక్కువ చిన్న తరహా గుమాస్తా పోస్టులకుగాను ఇంకొద్ది సేపట్లో జరపబోయే ఇంటర్వ్యూ అనే తతంగంలో మద్దెల లేకుండా ఆడడానికొచ్చిన జీవులు వీళ్ళు!

అందుకే వాళ్ళ గుండెలమీద భయం నీడలు నగ్ననృత్యం చేస్తున్నాయి!

ఆ భయం ఈనాటిది కాదు. పట్టాలుపుచ్చుకున్నప్పట్నుంచీ వెంటాడుతున్నదీ భయమే! బతుకు బాట నిండా స్వార్థపు ముళ్ళు పొంచి ఉన్న నగ్న నిజం గ్రహించినప్పట్నుంచీ తరుముతోన్నదీ భయమే! ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో కొండవీటి చేంతాడంత క్యూలో నిలబడి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక వాళ్ళిచ్చిన కార్డు మీది నెంబరు చూసినప్పట్నుంచీ పగబట్టిన తాచులా వెన్నంటే తరుముతూ భయపెడుతోన్నదీ భయమే!

ఒకటి... రెండు... మూడు... మాట ఇరవైమూడు...

ఆ జనంలోని ఒకరి పేరు విశ్వం. లోపల ఖాళీ లేనందున వరండాలో అదిగో ఆ కిటికీ ఊచల్ని పట్టుకుని దీనంగా నిలబడ్డాడే అతడే విశ్వం.

ఎక్కడో గోదావరి జిల్లానుంచి వచ్చిన అతడు ఫస్ట్‌క్లాస్ బియస్సీ డిగ్రీ హోల్డర్. నాలుగేళ్ళుగా నిత్యం లైబ్రరీ వెళ్ళి అన్ని రకాల పేపర్లలోని వాంటెడ్ కాలమ్స్ చూస్తూ అప్లికేషన్లూ, వాటితోబాటు డ్రాఫ్టులూ, పోస్టల్ ఆర్డర్లూ పంపిస్తూ ఆ మర్నాటి నుంచే పిలుపుకోసం నిరీక్షిస్తూ మధ్యమధ్య రిగ్రెట్ లెటర్స్ అందుకుంటూ కొన్ని పరీక్షలు రాస్తూ మరికొన్ని ఇంటర్వ్యూలకి హాజరవుతూ ఎన్నోరకాల అనుభవాలని మూటగట్టుకుంటూ కూడా పట్టువదలకుండా ప్రయత్నిస్తోన్న విక్రమార్కుడతడు.

ఇంకో నాలుగేళ్ళలో రిటైరవ్వబోతున్న తండ్రీ, మా అబ్బాయికి ఉద్యోగమొస్తే మాకు మంచి రోజులొచ్చినట్లేనని కొండంత ఆశతో నిరీక్షిస్తున్న తల్లీ, పెళ్ళికెదిగిన చెల్లీ, ఇంకా హైస్కూల్లోనే ఉన్న తమ్ముడు, తమ ప్రాణప్రదంగా ప్రేమించి ఉద్యోగం రాగానే పెళ్ళిచేసుకుందామనీ చూస్తున్న రాధ అతడి కళ్ళముందు మెదిలారు.

అతడి కళ్ళల్లో సన్నటి కన్నీటిపొర నిశ్శబ్దంగా పగిలింది!

ఇంతలో ఏదో కలకలం...

గబగబా కళ్ళు తుడుచుకుని చూశాడు.

ఒక కోటువాలా, ఒక బట్టతలాయనా, ఒక నవ్వేరుగని మొఖం తాలూకు మనిషీ కారుదిగి వస్తున్నారు.

వాళ్ళు ఇంటర్వ్యూ బోర్డు మెంబర్లని గ్రహించేసి పోటీలుపడి విష్ చేశారంతా.

విశ్వం 'హూ ఈజ్ హూ'లో చిక్కుకుపోయాడు. పూటకోమంత్రి, రోజుకో మంత్రివర్గం, మారుతున్న రోజులాయె!

ఇంటర్వ్యూ తతంగం మొదలైంది.

రిసెప్షనిస్ట్ అభ్యర్థిపేరు చదువుతుంటే ప్యూన్ కోర్టు జవాన్లా రెండుసార్లు అరుస్తోంటే ఒకరి వెంట ఒకరు పులిబోనులో వెళుతున్నట్లు వెళ్తూ చెమటలు తుడుచుకుంటూ వస్తున్నారు.

తొంభైరెండోవాడిగా లోపల ప్రవేశించాడు విశ్వం.

'బోర్డు' విసుగ్గా చూసింది. ఈ తంతు వాళ్ళకీ అసహనంగానే వుంది పాపం.

"మిస్టర్ విశ్వం. ఎడారి— అదే సహారా ఎడారిలో నీళ్ళున్నాయని ఇంతక్రితం ఓ కేండిడేట్ చెప్పాడు. నువ్వేమంటావ్?" 'బట్టతల' అడిగింది.

"అయిదువేల అడుగుల లోతున నీళ్ళున్నాయి సార్"

"నువ్వు చూశావా?"

"అబ్బే...శాస్త్రజ్ఞుల ప్రకటన ఆధారంగా..."

"ఏసీ, డీసీ మధ్యలో వుండేదేమిటి మిస్టర్...?"

ఈ ప్రశ్నకి జవాబుమీదే ఉద్యోగం ఆధారపడివున్నట్టు గబగబా ఆలోచించాడు... అవుమ చించాడు.

"బి సార్"

'బట్టతల' మొహం ఇబ్బందిగా కదిలింది.

"మిస్టర్, మెరుపువేగమెంతుంటుంది?" 'కోటు' ప్రశ్న ఇది.

"సెకనుకి రెండు లక్షల ఎనభై అయిదువేల మైళ్ళుసార్. ఒక మెరుపులో రెండువందల యాభైకోట్ల వోల్టుల విద్యుచ్ఛక్తి వుంటుందిసార్"

"డటీజ్ బేడ్. అడిగిందానికి మాత్రమే సమాధానం చెప్పాలి" మందలించింది 'కోటు'

విశ్వం నీరుకారిపోయాడు.

"మాడూ, బెర్ముడా ట్రయాంగిల్ గురించెప్పుడైనా విన్నావా?" తన స్టాక్ క్వశ్చన్ అడిగాడు 'నవ్వేరగని మొఖం'

"విన్నాను సార్..." అని చెప్పనా మానవా అన్నట్లు చూస్తూ ఆగేడు.

అతడి మొఖంలో బుల్లి ప్రశ్న కనబడింది. "ఏం విన్నావో చెప్పు చూద్దాం".

"క్యూబాకు వాయువ్యంగా అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంనుండి వెస్టిండీస్‌కు ఎదురుగా సార్గాస్సో సముద్రంలోని బహామా దీవుల ప్రాంతాన్ని జోన్‌గాచేసి బెర్ముడా ట్రయాంగిల్‌గా పిలుస్తున్నారు. సుమారు ముప్పైఅయిదేళ్ళుగా వేలాదిమంది నౌకా సిబ్బందినీ, వాయుదళాల్నీ పొట్టనపెట్టుకున్న ఆ సముద్ర గర్భం ఇప్పటికీ శాస్త్రజ్ఞుల ఊహాకందని వింత విషయంగా ఉండిపోయింది."

"యస్. యు కెన్ గో మిస్టర్..."

"థాంక్యూ సార్"

ఆశ మూటని భుజాన వేసుకుని ఇంటిముఖం పట్టాడు విశ్వం.

పార్కులో ఒకమూల

విశ్వం వెల్లకిలా పడుకుని ఆకాశం వంక చూస్తూ దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు.

అతడిప్రక్కనే కూర్చుంది రాధ. ఆమె చేతిలో ఓ లెటర్ వుంది. అతడీమధ్య ఇంటర్వ్యూకెళ్ళిన సంస్థవారు పంపిన రిగ్రెట్ లెటర్ అది!

"విశ్వం"

"వూ"

"ఏమిటంత సీరియస్‌గా ఆలోచిస్తున్నావ్? ఆకాశానికి అంతం వుందా లేదా అనా?"

నిట్టూరుస్తూ అన్నాడు. "ఆ ఆకాశం గురించి కాదు రాధా. దానికి అంతంవుందని తెలుసు. కాని నా నిరుద్యోగపుటాకాశానికి అంతం వుందా అని ఆలోచిస్తున్నాను."

"తప్పకుండా వుంది విశ్వం. రోజూ మన కళ్ళముందర ఎందరు వుద్యోగస్తులవడంలేదు చెప్పు? ఈ ఏడాది మొదటి ఆరునెలల్లో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలద్వారా ఇన్నివేల మందికి ఉపాధి చూపించామని మొన్న ఓమంత్రిగారు ప్రకటించలేదూ?"

"ఏమోరాధా! ఇంకో మూడు నెలలు గడిస్తే నా నిరుద్యోగ జీవితానికి నాలుగేళ్ళు నిండుతాయి. ఇంతకాలం ఇన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలించలేదంటే అసలెప్పటికైనా ఉద్యోగం వస్తుందా అని అనుమానం వస్తోంది".

"మరీ అంత నిరాశ పనికిరాదు విశ్వం".

"నిజమే! కాని చేస్తున్న ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరవుతోంటే, విసిరిన రాళ్ళన్నీ ఏటిపాలవుతోంటే ఎంతకాలమని ఆశతో, ఆరాటంతో కళ్ళల్లో ఒత్తులేసుకుని ఎదురు చూడగలం చెప్పు? దానికి తోడు మన గురించి కూడా భయమేస్తోంది ఒక్కోసారి...

"మనగురించా? ఎందుకు?".

"నువ్విప్పుడేదో చదువుతున్నావని మీ వాళ్ళు పెళ్ళి ప్రయత్నాలు చెయ్యడంలేదుగానీ ఓ సంవత్సరం పోతే నీ డిగ్రీకోర్సు పూర్తైపోతుంది. అప్పటికీ నాకుద్యోగంరాకపోతే మా నాన్న ఒప్పుకున్నా నిరుద్యోగికి తన కూతుర్నివ్వడానికి మీ నాన్న ఒప్పుకోకపోవచ్చు..."

"అంటే మనమిప్పుడు పెద్దల అంగీకారంతోనే ప్రేమించుకున్నామంటావా?"

"ఇది ప్రేమ. అది పెళ్ళి..."

"ఆ రెండిట్లకీ కావల్సింది మనమూ, మన మనస్సులే విశ్వం. మన మనస్సులు కలిసినప్పుడు ఎవరూ, ఎలాంటి పరిస్థితులూ మనల్ని విడదీయలేవు. అసలు నిన్ను తప్ప ఇంకెవర్నీ పెళ్ళి చేసుకోనంటే వాళ్ళేం చెయ్యగలరు?" ఆవేశంగా అందామె.

"ఆడపిల్ల పెళ్ళి చేసేముందు ఆడపిల్ల అభిప్రాయాన్ని కనుక్కునే సంస్కారం ఇంకా ఈ దేశపు తల్లిదండ్రులకు రాలేదు రాధా"

"ఒకవేళ అదే జరిగిన్నాడు వాళ్ళని కాదని నీదగ్గరికొచ్చేస్తాను" స్థిరంగా అంది.

"నీ గుండెధైర్యం నాకు తెలుసు. నువ్వులేని నా భవిష్యత్తు గురించి వూహించలేనుకూడా. కానీ...

"కానీ? ఆగిపోయావేం?"

"అన్నీ మనం అనుకున్నట్లే జరగవు. మనం విధిచేతిలో కీలుబొమ్మలం"

"అది పిరికివాళ్ళు చెప్పేమాట."

ఇదివరకైతే నేనూ అలాగే అనేవాణ్ని. కానీ పరిస్థితులు రోజురోజుకీ నన్ను బలహీనుణ్ని చేస్తుంటే విధిని నమ్మకుండా ఎలా ఉండగలను? నీకు తెలీదుగాని రాధా! చదువుకునే రోజుల్లో నాకు చదువు తప్ప ఇంకేం కన్పించేదికాదు. క్లాసువస్తే వెంటనే బ్రహ్మాండమైన ఉద్యోగం వస్తుందనీ, నాకోసం పండు వెన్నెల్లాంటి చక్కని భవిష్యత్తు కాచుక్కూర్చుంటుందని రంగురంగుల కలలెన్నో కనేవాణ్ని. ఇప్పుడవన్నీ తలచుకొంటోంటే అదంతా గతజన్మ తాలూకు జ్ఞాపకాలన్పిస్తోంది!"

"నువ్వు మరీ సెంటిమెంటల్‌గా ఫీలై పరిస్థితిని భూతద్దాల్తో చూసి నిరాశతో కృంగిపోతున్నావు గాని నిజానికి పరిస్థితి నువ్వనుకుంటున్నంత ఘోరంగా లేదు."

"అదీ చూద్దాం." ఒక నిశ్చయానికొచ్చినవాళ్ళా అంటూ లేచాడు.

మెల్లగా మౌనంగా అడుగులేస్తుంటే ఓ పెద్ద పెళ్ళి ఊరేగింపు ఎదురయ్యింది.

లైట్లని మోస్తున్నవాళ్ళనీ, బ్యాండు మేళాన్నీ, పూలవాహనంలా అలంకరింపబడ్డ కారునీ, ఖరీదైన దుస్తుల్లో మెరిసిపోతున్న నవదంపతుల్నీ, పెళ్ళిపెద్దల్నీ చూస్తూండిపోయాడోక్షణం విశ్వం.

"అంత అదృష్టం పట్టాలంటే ఎంత పుణ్యం చేసుకుని పుట్టాలో!" అని అనుకోకుండా వుండలేకపోయాడు.

"నువ్వూ ఓ ధనవంతుడి అల్లుడివవ్వు. నిన్నూ అలాగే కార్లో గొప్పగా వూరేగిస్తారు." రాధ అంది నవ్వుతూ.


అతడూ నవ్వి వూరుకున్నాడు. అతడి ముఖభావం బాధించిందామెని.

"ఈ మధ్య నువ్వు బాగా మారిపోతున్నావు. ఇదివరకెంతో హుషారుగా వుండేవాడివి. నువ్వుమాట్లాడుతుంటే కళ్ళల్లో మెరుపులు కురిసేవి.

"ఆ ఇదివరకప్పుడు నేను విద్యార్థిని. ఇప్పుడు నిరుద్యోగిని".

"అయితే మాత్రం మరీ ఇంత నిస్పృహా? ఒక్కోసారి నీ వాలకం చూస్తోంటే నీ నక్సలైటుగానో మారిపోతావేమో అన్పిస్తుంది.

ఆమె వంకోసారి సాభిప్రాయంగా చూసి గబగబా నడిచాడు.



ఈ హెయిర్ స్టయిల్‌లో ముందు వెంట్రుకల్ని భాగాలుగా విడదీసి ఆ తర్వాత వెనకకు దువ్వి ఉండలుగా చుట్టాలి.

క్రాస్‌రోడ్లో కళ్ళతో వీడ్కోలు చెప్పుకుని విడిపోయారు.

"ఉత్తరాలేమైనా వచ్చాయా అమ్మా" ఇంట్లో అడుగు పెడుతూనే అడిగాడు ఆత్రంగా.

'ఏం రాలేదురా' తల్లి జవాబిచ్చింది.

డీలా పడిపోయాడు విశ్వం. ఏదో ఒకటి వస్తుందని ఆశగా ఎదురు చూడటం, ఏవీ రాక నిరాశతో నీరసపడటం అతడికి మామూలైపోయింది. అయినా చావడంలేదు. అవును మరి దాని ప్రాణం చాలా గట్టిది!

"కాళ్ళుకడుక్కురారా అన్నం వడ్డిస్తాను"

"తింటాన్లేమ్మా"

'ఏంరా. ఒంట్లో బాగోలేదా? ఉద్యోగం రాలేదని బెంగతో చిక్కి సగమయ్యేదుబిడ్డ. ఆ ఏడుకొండలవాడు ఎప్పుడు కరుణిస్తాడో ఏమో ఒరే అబ్బాయ్! ఉద్యోగం వచ్చేక అంతా కొండకొస్తామనీ, మొదటినెల జీతమంతా హుండీలో వేస్తామనీ మొక్కుకోరా. ఆపైన ఆ దేవుడే వున్నాడు"

"అలాగేలే"

"నువ్వేం ఇదవ్వకురా నాన్నా. కాస్త ముందూవెనకైనా చక్కని వుద్యోగం వస్తుందిరా. నాలుగు మెతుకులు



3. తలపై ముందుభాగంలో వుండే వెంట్రుకల్ని-వెనకకు దువ్వి 'బఫన్' గా అమర్చాలి.

ఎంగిలి
పడుదువుగాని రారా''

మాతృవాత్సల్యం కంఠం దగ్గరికి లాక్కెళ్ళింది.

ఫోంచేస్తాంటే అతడి తండ్రి రాఘవయ్యగారొచ్చారు.

''వూళ్ళోకి శివరావుగారొచ్చేర్ట. వెళ్ళి కలుసుకున్నావ్రటా?''

విశ్వం తల అడ్డంగా వూపడంతో ''ఇంకా వెళ్ళలేదటండీ. ఇవాళో రేపో వెళ్తాడులెండి'' అని సమర్థించింది తల్లి.

సర్రున కోపం వచ్చిందాయనకి. ''అవున్లే. వాడెందుకు కలుసుకుంటాడూ. వాడికి వుద్యోగం రాలేదని నువ్వూ నేనూ ఇదవ్వటంతప్పిస్తేవాడికి ఏమకుట్టినట్టైనాలేదు.''

''చాల్లెండి. సాధించడానికి వాడొకడు
దొరికాడు మీకు'.

''నా మాటలు నీకూ, నీ కొడుక్కీ సాధింపుల్లాగానే ఉంటాయే. పార్కులో నీకొడుకు ఎవరో అమ్మాయితో షికార్లు కొడుతున్నా చూస్తూ వూరుకుంటే మీకు బాగుంటుంది.

''అయ్యో! అదేం పాడుపని నా అబ్బాయ్. బంగారంలాంటి వాడిని నీకిలాంటి బుద్దేలా పుడుతుందిగాని ఆ అమ్మాయే వెడగొట్టుంటుంది...''

''అదేంకాదమ్మా. నాతో చదువుకున్న అమ్మాయి కన్పిస్తే మాట్లాడేను. ఆ మాత్రానికింత రాద్ధాంతం చేస్తా రెందుకూ?''

''విన్నారా! అబ్బాయి నిప్పండీ''.

''మా ఆఫీసతనేదో చెబితే కాబోలనుకున్నానుగాని...''

''ఇంకా చాల్లెండి. ఎవరైనా వింటే సంబంధాలెక్కుతాయా మన గుమ్మం.''

''అయినా శివరావుగారొచ్చి నప్పుడైనా వెళ్ళి కలుస్తూండకపోతే ఎలారా? అవసరం మనదా? ఆయన్దా? ఒకటికి నాలుగుసార్లెళ్ళి కలుసుకుంటే బావుండదని, తప్పదని చేస్తారుతప్ప మేం ఇంట్లోనే కూర్చునుంటాం. మాకేదో ఉద్యోగం వేయించడంటే వేయిస్తారా చెప్పు? మనకున్నది ఆయనొక్కడేగాని ఆయనకి మనలాంటి వాళ్ళు వందమంది'' వంటింటి గుమ్మంలోకొచ్చి అన్నారాయన.

''ఇకనుంచి వెళ్తాళ్ళెండి...''

ఏదో తెలీని ఉక్రోషంరాగా చెయ్యి కడుక్కునొచ్చేశాడు విశ్వం.

''దేనికి లోటున్నా రోషాలకి లోటులేదు. నిన్నగాక మొన్న పాసైన ఆ మురళికి బ్యాంకు వుద్యోగం వచ్చింది మనకి రాలేదే అన్న చింతలేదు. కోపాలు కూడెట్టవురా ఏవిటనుకున్నావో''.

నిశ్చేష్టుడయ్యాడావార్తకి.

పేపర్ ప్రకటనలు చూసి అప్లికేషన్ పెట్టడం ఎలాగోతెలీని మురళికి బ్యాంకు వుద్యోగం వచ్చిందా?

చొక్కా వేసుకుని వీధిలోపడ్డాడు.

మురళి లేడుగాని అతడి చెల్లెలు రాజేశ్వరి వుంది. విశ్వాన్ని చూసి సిగ్గుపడి దాక్కుంది.

విశ్వం డిగ్రీ పాసైన క్రొత్తలో ఆ అమ్మాయినిచ్చి పెళ్ళి చేస్తామన్నారు. కట్నం కూడా బాగానే ఇస్తామన్నారు. కానీ వుద్యోగం వస్తే మరింతెక్కువ కట్నం వస్తుందని రాఘవయ్యగారొప్పుకోలేదు. ఉద్యోగం వచ్చేదాకా పెళ్ళి వూసెత్తమన్నారు. ఆ తర్వాత వాళ్ళామెకి ఏవో సంబంధాలు చూశారూ, కుదిరిపోయినట్లేనని ప్రతిసారీ చెబుతూనే ఉన్నారుగాని ఇంతవరకూ పెళ్ళవ్వలేదు.

''లోపలికి రండి''...

అయిష్టంగానే మెట్లెక్కాడు.

కొద్ది సేపటిక్రితం చూసిన పెళ్ళి వూరేగింపు కళ్ళముందు కదిలింది.

లక్షాధికారైన మావగారు అభిస్తే చక్కని వుద్యోగం కొనిపెట్టగలరు. పెట్టుబడిపెట్టి వ్యాపారం చేయించమాగలరు. అదే రాధ అయితే... సెకండరీ గ్రేడ్ టీచరైన ఆమె తండ్రివిదివిమిది వేలకన్నా ఎక్కువకట్నం ఇవ్వలేదు...

తన వూహాకి తుళ్ళి పడ్డాడతడు.

ఛా! ఏవిటి తనిలా ఆలోచిస్తున్నాడీ మధ్య? ప్రాణప్రదంగా ప్రేమించిన రాధ ముందు ఈ ఆస్తులూ, ఐశ్వర్యాలూ ఏపాటి? ఇంకిలాంటి విషపు పురుగుల్ని బుర్రలో ప్రవేశించనివ్వకూడదు.

టీగ్లాసు టీపాయ్‌మీదపెట్టి గబుక్కున తప్పుకుంది రాజేశ్వరి

''ఇప్పుడేవీ వద్దండీ. మురళి వున్నాడేమోనని వచ్చేను.''

''బ్యాంకులో జేరటానికి గుంటూరెళ్ళాడండి. నాన్నగారు కూడా వెళ్ళేరు.''

అలాగా! మీ కనవసరంగా శ్రమ ఇచ్చాను. టీ గ్లాసందుకుంటూ అన్నాడు.

ఆమాటకామె పొంగిపోయింది. కొంచెంగా పరవశించిందేమో కూడా. ఎంతైనా కన్నెపిల్లకదా చిరు నవ్వుడికే ప్రతిస్పందిస్తుంది మరి.

''మురళి ఉద్యోగానికి మీ నాన్నగారేమైనా ప్రయత్నించారా లేక...''

''ఎవరిద్వారానో పదివేలు ఖర్చు పెట్టేరండి''

''వస్తాను. టీ పూర్తిగా త్రాగకుండానే గ్లాసు క్రిందపెట్టేసి వచ్చేశాడు.

వూరిని చీకటి పూర్తిగా మింగేసింది. విశ్వం మెదడుని ఆలోచనలు కూడా అదేపని చేశాయి.

మురళికోసం వాళ్ళ నాన్న పదివేలు ఖర్చుపెట్టి బంగారంలాంటి వుద్యోగం వేయించాడు. తను రాజేశ్వరిని చేసుకుంటే తనకీ...

కానిప్పుడు...

వాళ్ళ స్థితి మునుపటికన్నా చాలా మెరుగైంది.

తమ పరిస్థితి ఇదివరకన్నా దిగజారింది.

రాజేశ్వరిని చేసుకుంటామని సిగ్గువిడిచి కబురంపినా వూ కొట్టరు వాళ్ళు.

ఏదేదో వూహించుకుని మధనపడుతున్నాడతడు.

అక్కడ రాజేశ్వరి అతడ్ని తలచుకుని తీయని అనుభూతులమధ్య బందీ అయ్యింది.

అవునుమరి. రాజేశ్వరినిచ్చి అతడికి చేస్తామని మళ్ళీ అడుగుదామని ఆమె తల్లీ, తండ్రీ అనుకున్న సంగతి ఆమెకి తెలుసుగాని విశ్వానికి తెలీదు!

3

ఎమ్మెల్యే శివరావుగారి స్వస్థలం ఆవూరే అయినా చుట్టపుచూపుగా వచ్చి పోతుంటారు. అంటే ఎన్నికల రోజుల్లోనూ, సభలూ గట్రా జరిగినప్పుడూ ఆ వూరి మొఖం చూస్తూ మిగతాప్పుడు హైదరాబాద్‌లోనే తిష్ట వేస్తూంటారన్నమాట.

ఆయన విశ్వానికి దూరపు బంధువు. ఇతడు నిరుద్యోగి అయ్యాక అదికాస్తా దగ్గరి బంధుత్వంగా మారిపోయింది.

''ఏరా! ఈ మధ్య బొత్తిగా నల్లపూసవైపోయావేం. ఏమైనా వుద్యోగం వచ్చిందా? శివరావుగారి సతీమణిఅంది తలగడమీద తన భారీ శరీరాన్ని ఆనుస్తూ.

''అబ్బే—ఇంకా లేదత్తా'' విశ్వం అన్నాడు ఇబ్బందిగా.

''రాలేదన్నమాట. మీ యమ్మెల్యేగారేదోటి వేయిస్తార్లే. మీ అమ్మేం జేస్తోందిరా. తనకి నేనంటే ఎంతో ఇది అనుకో. ఓసారి సున్నివుండలు చేసి పంపింది. ఎంత బావున్నాయనీ. మళ్ళీ ఎక్కడా అంత రుచికరమైనవి తినలేదనుకో.''

''ఇవాళ కూడా చేసిస్తానవే అంది. కానీ మంచినెయ్యి దొరక్క...రేపెలాగైనా చేయించుకొస్తానత్తా.''

''దానికేం లేరా. అన్నట్టు రేపు ఫస్ట్ షో కెళదామనుకొంటున్నాను. కాస్త పెందరాళేరా. ఏవిటో మనవాళ్ళంటూ లేకుండా ఎక్కడికీ వెళ్ళబుద్ధికాదనుకో''.

తలూపేడు.

మరి కాస్సేపటికి శివరావుగారొచ్చేరు ''ఏవిటోయ్'' అంటూ.

''ఏమీలేదండీ'' వినయంగా జవాబిచ్చాడు.

ఇందాకే నీమాటనుకున్నామోయ్. నువ్వేదో ఇలా వస్తూ వెళ్తూ నేన్నీకేమీ సాయం చెయ్యటంలేదని నిందవేస్తే

కాదు మరి. ఎక్కడెక్కడ ఖాళీలున్నాయో ఏవిటో అవన్నీ నేను కనుక్కోలేను కదా. అంచేత నువ్వు ఫలానా ఆఫీసులో ఫలానా పోస్టు ఖాళీగా ఉందని చెప్పు. క్షణాల్లో చేయిస్తాను. లేదూ ఫలానా పోస్టుకి ఇంటర్వ్యూ వచ్చిందంటూ రా వెయ్యకపోతే అప్పుడడుగు.

"అలాగేనండి"

"ఇది చిన్న పోస్టు అది పెద్ద పోస్టు అని చూడక ప్రతిదానికీ అప్లై చెయ్యాలి. మీరు కుర్రాళ్ళు. మీకు తెలీక ఏదేదో అనుకుంటారుగాని అసలు చిన్నదో చిటికెదో ఓ పోస్టులో దూరితే పైన మేమెలాగూ వున్నాంగనుక చలాగ్గా పైకి లాగేస్తాం. అర్థమయ్యిందా నా మాట?"

"అయ్"

శలవు తీసుకువొచ్చేశాడు.

మూడేళ్ళనుంచీ యమ్మెల్యే గారింటి చుట్టూ ఉపగ్రహంలా తిరుగుతూ ఏవోపన్లు చేసి పెడుతూ ఆయన చేత సుత్తి కొట్టించుకుంటూవే వున్నాడు. దానివల్ల ఇంతవరకూ ఒరిగిందేమీలేదు. ఇకపై ఒరుగుద్దన్న ఆశా లేదు.

"ఏదో ప్రాకులాట్టంగానీ తమ లాంటి వాళ్ళకి వీళ్ళారికే సాయం చేస్తారా. రాజకీయంగానో ఇతరత్రానో తమకుపయోగపడేవాళ్ళకి చేస్తారుతప్ప.

నిట్టూర్చాడు.

పిచ్చిపిచ్చిగా ఆలోచిస్తూ అర్ధరాత్రి వరకూ ఎక్కడెక్కడో తిరిగి ఇంటికెళ్ళాడు.

తానేమయ్యాడోనని ఇంట్లోవాళ్ళు వెదుకుతూండటంచూసి సిగ్గుతో చితికిపోయాడు విశ్వం.

ఎప్పుడో ఏడాది క్రిందట అప్లై చేసిన ఉద్యోగానికి రైల్వే సర్వీసు కమిషన్‌వారు పరీక్షనిమిత్తం విజయవాడ రమ్మన్నారు విశ్వాన్ని.

రాఘవయ్యగారెక్కడో అప్పచేసి తెచ్చిచ్చిన డబ్బుతో విజయవాడ వెళ్ళి ఒక చిన్న లాడ్జిలో చిన్న గది తీసుకుని పుస్తకం విప్పేడు.

"పిలిచినట్టున్నారు మీకేమైనా కావాలా?" అదోలా నవ్వుతూ అడిగాడు లాడ్జి అతను.

"అక్కర్లేదండీ"

"ఫరవాలేదు. బావుంటుంది. ఇక్కడ మీకేం భయంలేదు. పోనీచూసి చెప్పండి అనెళ్ళిపోయాడతడు.

సంగతేమిటో అర్థం కాలేదు. చదువుకోనివ్వకుండా అడ్డు తగుల్తున్నందుకు విసుక్కుంటూ తలుపు వేసేద్దామని లేచాడోలేదో ఓ చిత్రం జరిగింది.

గబుక్కునో అమ్మాయి గదిలో కొచ్చి తలుపువేసింది.

హఠాత్పరిణామానికి నిశ్చేష్టుడయ్యాడు విశ్వం. ఆమెని గుర్తు పట్టి మరింత విస్తుబోయాడు.

ఆమె జడలోని మల్లెలు నవ్వేయ్. ఆమె పెదాలూ నవ్వేయ్. కాని రెంటికీ ఎంతో తేడా!

"మీరు...మీపేరుపుష్పకదండీ?"

ప్రక్కన బాంబుపడ్డట్టు అదిరిపడింది. ఒక్కడుగు వెనక్కివేసినన్నగా కంపిస్తూ భయం, భయంగా చూసింది.

"మీకు నేను గుర్తుండన్లెండి. నేను మీ జూనియర్ని. నేను ఇంటర్ చదువుతోంటే మీరు సెకండియర్ డిగ్రీ చదువుతున్నారు. అప్పుడు మీరెక్కువగా రాధ అక్క శ్యామలతో తిరుగుతూండేవారు. మీరూ, శ్యామలామంచి ఫ్రండ్సని రాధ చాలాసార్లు చెప్పింది. కానీ మీరిక్కడికీ సమయంలో ఇలా రావటం...

అరచేతిలో మొఖందాచుకొని ఏడ్చేసిందామె. పరిస్థితి గ్రహించిన అతడి కామెనెలా సముదాయించాలో అర్థం కాలేదు.

"డిగ్రీ చదివిన మీరిలా..."

"చదువుకీ, ఈ నికృష్ట బతుక్కీ సంబంధంలేదండీ. కాని ఆకలికీ దీనికీ బాంధవ్యం వుంది."

అర్థంకానట్లు చూశాడు.

"మా నాన్న బడుగు గుమాస్తా. మేం నలుగురం అక్క చెల్లెళ్ళం. అతి కష్టంమీద మా అక్కకి పెళ్ళి చెయ్యగలిగారు. నాన్నకి మరింత భారం కాకూడదని ఉద్యోగ ప్రయత్నాలు చేస్తుంటే యన్టీఆర్ ఒక్క కలం పోటుతో నాన్నని రిటైర్ చేసి మమ్మల్ని రోడ్డెక్కించాడు. నాన్న మంచం పట్టారు. అతి కష్టంమీద నేనో బట్టల షాపులో సేల్స్‌గరల్‌గా చేరాను. ఆ గొర్రె తోక జీతం బియ్యానికే చాలక ఇలా ఒళ్ళమ్ముకుంటూ..." బావురుమందామె.

తనే నిర్భాగ్యుడమకొంటుంటే తనకంటే నికృష్టమైన పరిస్థితిలో వుందామె.

కడుపులో చెయ్యి పెట్టి దేవినట్లనిపించింది.

"గబగబా కళ్ళు తుడిచేసుకుంటూ అందామె." నా గొడవకేం లెండి శ్యామల ఏం చేస్తోంది? పెళ్ళయ్యిందా?

"అయిందండీ, తనుబాగానేవుంది కానీ ఆమె పెళ్ళి అప్పనుండి వాళ్ళ వాళ్ళింకా తేరుకోలేదు."

"అంతేలెండి. అన్నట్టు రాధేం జేస్తోంది? ఇదివరకోసారి విశ్వం అనే కుర్రాడ్ని ప్రేమించాననీ పెళ్ళి చేసుకుంటామని చెప్పింది..."

"ఆ విశ్వం నేనేనండీ" సిగ్గు పడ్డాడు.

"రాధ అదృష్టవంతురాలు. మరి పప్పన్నం ఎప్పుడు పెడతారు?"

"నాకు జాబ్ రాగానే..."

"మంచిదే వస్తుందిలెండి. విష్ యూ గుడ్‌లక్. రాధని అడిగినట్టు చెప్పండి... వద్దు. వద్దు. నేను కన్పించాననే చెప్పొద్దు..." తడబడుతూ వెళ్ళిపోయింది పుష్ప.

ఆమె తలపుల తడి గుండెల్ని బాధతో మెలిత్రిప్పాయ్.

తూర్పుగాలికి చెదిరిన మేఘాల్లా రాధ ఆలోచన రాగానే అదంతా హుష్ కాకి అయిపోయింది.

రాధ తనని ప్రేమిస్తున్నట్టు చెప్పిందట!

ఎంతో గాఢంగా ప్రేమిస్తేతప్ప ఒక ఆడపిల్ల తన గుండెల్లోని మాటబయట పెట్టదు.

అటువంటి ప్రేమమూర్తినికాదని రాజేశ్వరినో, మరొకర్నో ఎలా పెళ్ళాడగలడు?

అసంభవం!

మర్నాడు కాలేజీ లోపలా బయటా కూడా నేల ఈనినట్టుగా ఉన్న జనాన్ని చూసేసరికి మతిపోయింది విశ్వానికి. తన నెంబరు యాభై ఏడు వేల మీద ఉన్న సంగతప్పుడు గుర్తొచ్చింది.

మొత్తం ఎన్నివేలమంది రాస్తున్నారో. వాళ్ళందర్తో పోటీచేసి నెగ్గుకు రాగలడా?

నిరుత్సాహం వ్యాపించిందతడి నరనరాల్లోనూ.

దానికితోడు పరీక్షలు స్ట్రిక్టుగా జరగలేదు. కొందరు కాపీలు రాశారు. కొందరికి జవాబులు చెప్పబడ్డాయి. మరికొందరు పుస్తకాలు తిరగేసి మరీ రాశారు.

ఇవి ప్రతిభకి పరీక్ష కాదు. నిజాయితీకి పరీక్ష అనిపించిందతడికి పరీక్ష జరిగిన తీరు చూస్తుంటే. కానీ ఆ నిజాయితీ మార్కులేయించిందనీ, ఉద్యోగాలిప్పించిందనీ స్వానుభవం ఎన్నోసార్లు చెప్పింది!

అందుకే గుడ్లనీళ్ళు కుక్కుకుని జాలిగా చూశాడు తోటి అభ్యర్థుల్నీ, దేశాన్నీ!

4

"అబ్బ! ఇంతసేపటికా రావటం? నీకోసం ఎదురు చూస్తుంటే కళ్ళు కాయలు కాశాయి కూడాను. కావలిస్తే చూడు" తన కళ్ళని చూపిస్తూ అంది రాధ.

"తుమ్మెద రెక్కలు తప్పకాయలు కన్పించటం లేదే" విశ్వం అన్నాడు.

"కోసుకుని తినేశానుకానీ ఇంత లేటయ్యిందేం! అసలు నాకు తెలీకడుగుతామా ఇంటికాడ తమరు వెలగబెడుతున్న రాచకార్యాలేమిటబ్బా?"

"నేనెంత నిరుద్యోగినైనా నిర్వ్యా



4. ముందుగా వెంట్రుకల్ని దువ్వాలి. తర్వాత వాటిని పైకెత్తి 'బన్' తయారు చేయాలి. చుట్టూ వెంట్రుకల్ని వదులుచేసి అటు తర్వాత వాటిని గట్టిగా పిన్ చేయాలి.

పొరుడ్ని మాత్రం కాను.'' నొచ్చుకున్నాడతడు.

''అదేవిటి విశ్వం. నేనేదో సరదాకంటే...''

''సారీ! ఎందుకో ఈ మధ్య ప్రతి దానికీ ఫీలవుతున్నాను రాధా. ఎవరేమన్నా నా నిరుద్యోగస్థితినీ, నా అభాగ్యత్వాన్నీ ఎత్తిపొడుస్తున్నట్లే అన్పిస్తోంది.''

''టేకిట్ ఈజీ. ఇంతకీ నిన్న రైల్వే సర్వీస్ కమిషన్ పరీక్షలెలా రాసిందీ చెప్పలేదు.''

''షరామామూలే. గీతలో అన్నట్టు నా డ్యూటీ నేను చేశాను.''

''ఈసారి తప్పకుండా సెలక్టవుతావని నాకెందుకో గట్టిగా అన్పిస్తోంది విశ్వం.''

''చూద్దాం. అన్నట్టో న్యూస్. రేపు నేను జాబ్ ట్రయల్స్‌కి హైదరాబాద్ వెళ్తున్నాను రాధా. జాబ్ వచ్చేవరకూ ఈ ఛాయలకిక ఛస్తే రాను.''

''నిజమా?'' తుళ్ళిపడిందామె.

''అవును రాధా. మా అత్త ఆడబడుచు గారబ్బాయి హైదరాబాదులో బి హెచ్ ఇ ఎల్‌లో పనిచేస్తున్నాడు. పదిహేనొందల జీతగాళ్ళే. అతడు మా నాన్నతో నన్నక్కడికి పంపించమనీ, ఏదో దాంట్లో దూరేస్తాననీ చెప్పేట్ట. రేపే ప్రయాణం అంటున్నారు మా వాళ్ళు''



5. ఫోటోలో చూపినట్టుగా దువ్వి అవసరమనుకుంటే వలను అమర్చుకోవాలి.

''ఇక్కడుండి ప్రయత్నించ కూడదా విశ్వం?''

''లాభం లేదు రాధా. హైదరాబాదులో ఖాళీలెక్కువ. అవకాశాలెక్కువ. ఆఖరికి ఏ ప్రైవేటు కంపెనీలో చేరినా తేలిగ్గా అయిదొందలు సంపాదించుకోవచ్చు. మా వాళ్ళకి భారం కాకుండా వుంటే చాలదూ?''

''నిజమే కాని నాకెందుకో దిగులుగా ఉంది విశ్వం.''

''నాకు మాత్రం సంతోషంగా ఉందా చెప్పు? నీకు దూరంగా ఉండాలన్న వూహే భరించలేకపోతున్నాను.

కానీ తప్పదు. నా భవిష్యత్తుదృష్ట్యా మన భవిష్యత్తు దృష్ట్యా ఈ గరళం మింగక తప్పదు.

''అది మహానగరం. ఎన్నెన్నో ఆకర్షణలకి నిలయం.''

నవ్వేడతడు. ''మొత్తానికి ఆడబుద్ధి పోనిచ్చుకున్నావుకాదు. ఏ ఆకర్షణలూ ఏ ప్రలోభాలూ నన్ను లొంగదీయలేవుగాని నువ్వు నిశ్చింతగా ఉండు. ఇన్నాళ్ళూ మనం రాసుకు తిరిగినా ఏనాడైనా హద్దు మీరానా? ఇక్కడ లేని, రాని బలహీనతలక్కడెలా వస్తుంది చెప్పు?''

''మన్నించవద్దు మహాప్రభో! కరుణించండి''.

''ఆ తప్పుకి శిక్ష జంటగా సినిమా చూట్టం''

''చిత్తం మహరాజా!'' నవ్వింది రాధ.

తనూ శృతి కలుపుతూ ''పద'' అన్నాడు.

''ఒక్క నిమిషం'' ఏదో గుర్తురాగా హేండ్‌బ్యాగ్ తెరిచి ఓ వుంగరం తీసి విశ్వం ఎడమచేతి వేలికి తొడగబోతోంటే ''ప్రేమచిహ్నం కుడి చేతికే ఉండాలి మేడమ్.'' అని కుడిచేతి వేలికి తొడిగించుకున్నాడు.

''ఇది ప్రేమ చిహ్నమే కాదు, ఏమైనా తప్పు చేస్తోంటే తప్పుగా ప్రవర్తిస్తోంటే నా బదులు హెచ్చరిస్తుంది కూడాను''.

'అయితే మాయా రాధ అన్న మాట. బావుందిగాని మీవాళ్ళు ఉంగరం ఏదని అడిగితే''?

''ఇది మా అక్క నాకిచ్చింది. రెండ్రోజులు పెట్టుకున్నానుగాని నాకీ లేని చేతికి బాగుండక తీసేశాను''.

''అవున్నీకు నాకీ లేదుకదూ! నా మొదటి జీతంతో నీకు వాచీ కొని ప్రజెంట్ చేస్తాన్లే. ఇక రాణీగారు బయల్దేరితే బావుంటుంది.''

''మహారాజావారి కోరికని మన్నించాం''.

సరదాగా నవ్వుకుంటూ సినిమా కెళ్ళారు.

అదో పౌరాణిక సినిమా.

కృష్ణుడు కిరీటంతోనే పడుకుంటున్నాడనీ, నారదుడు స్వంతదండేసుకుని తిరుగుతున్నాడనీ, ఒకరు ఆవేశంగా మాట్లాడుతోంటే ప్రక్కవాళ్ళు తాపీగా నిలబడ్డారనీ, కరెంటుందనీ, వచ్చినవాళ్ళు కదిలారనీ, అదనీ, ఇదనీ లోటుపాట్లు బిగ్గరగా చెప్పుకుంటూ నవ్వుకుంటూ తామిద్దరూ ప్రత్యేకంగా సినిమా చూస్తున్నట్టు ప్రవర్తించారు.

ఇంటర్వెల్‌లో అటూ ఇటూ చూసిన విశ్వం దృష్టిలో తమ వెనుక వరుసలో కూర్చునున్న రాజేశ్వరీ, ఆమె తల్లీ పడ్డారు.

అతడి మొహం పాలిపోయింది.

తనని చూసి మొహం త్రిప్పేసుకున్న రాజేశ్వరి కళ్ళల్లో ఏదో వెగటు భావం కన్పించి తల్లడిల్లి పోయాడు.

పెళ్ళికాని తన వయస్సులో ఉన్న ఒకమ్మాయి ప్రక్కన కూర్చుని పగలబడి నవ్వేడంటే తనగురించెంత బలహీనంగా అనుకుంటున్నారో! దాని ప్రభావం తన భవిష్యత్తు మీదనేరకంగా పడబోతోందో ఎలాంటి అవకాశం చేజార్చబోతోందో! ప్చ్... భౌత్తిగా అనాలోచితంగా ప్రవర్తించాడు.

''సిగ్గుతో, అవమానంతో కుంచించుకుపోయాడు విశ్వం.

మిగతా సినిమా అంతా మౌనంగానే చూశాడతడు. రాధ నవ్వించాలని చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమయ్యాయి!

అతడి మెదడులో చెలరేగుతున్న భావ సంచలనం గురించి ఏమాత్రం పసిగట్టినా ఆమె అంత నిశ్చింతగా కూర్చుని సినిమా చూసేదికాదు!

*** *** ***

హైదరాబాద్ ప్రయాణానికన్నీ సర్దేసుకుని సిద్ధమయ్యాడు విశ్వం.

అతడికేదో వెలితిగా, బాధగా, భయంగా, కంగారుగా వుంది. అక్కడెలాంటి అనుభవాలు ఎదురవుతాయోనని ఆందోళనగా ఉంది!

దానూ వాళ్ళ కోసం పిండి వంటలవీ చేసిచ్చింది తల్లి. భోజనం దగ్గర మొహమాట పడొద్దంటూ జాగ్రత్తలు చెప్పిందావిడ.

''త్వరగా ఉద్యోగం రాలేదని నువ్వేం బెంగెట్టుకోకురా. రెండ్రోజులాలస్యమైనా తప్పకుండా మంచి ఉద్యోగమొస్తుందిలే. నీకెలాంటి అవసరం వచ్చినా వెంటనే నాకు రాయి. అర్జంటైతే నానునడిగి పుచ్చుకోగాని సిగ్గుపడకు. బస్సులెక్కేప్పుడూ, దిగేప్పుడూ జాగ్రత్తసుమా. ఎవ్వర్తోనూ గొడవపడకు.'' అంటూ చాలా చాలా చెప్పేరు రాఘవయ్యగారు.

ఇన్నాళ్ళూ తనని కోప్పడ్డారనీ, కేకలేశారనీ ఇదవుతూ వచ్చిన విశ్వం తండ్రి మనస్సునీ అందులోని ఆర్ద్రతనీ ఆప్యాయతనీ ఇప్పుడు గ్రహించగలిగాడు. అతడి కళ్ళు సజలమయ్యాయి.

''హైదరాబాదు నుంచి నీకేం తేను చెల్లాయ్.'' అనడిగాడు.

''మరేమో అక్కడ ముత్యాలు చవకంట. నాకొన్ని తెచ్చి పెట్టన్నయ్యా.''

''ఆ ఏడుకొండలవాడు కరుణించి త్వరగా ఉద్యోగం వస్తే ముత్యాలేమిటే ఘనంగా మొగుడ్నే తెస్తాడు'' అంది తల్లి.

''ఫీ ఫో'' సిగ్గుపడి పారిపోయిందతడి చెల్లి.

అప్పుడు గుర్తొచ్చింది విశ్వానికి. ఒకటి రెండేళ్ళలో చెల్లికి పెళ్ళి చెయ్యాలనీ, ఆబాధ్యత తన మీదే ఉందనీనూ!

''త్వరగా జాబ్ వస్తే ఫరవాలేదు. రాకపోతే...''

''బస్సుకి టైమవుతోందిరా'' తండ్రి కేక అతడి ఆలోచనకి అడ్డంకి వేసింది.

బిక్కమొఖం వేసుకుని చూస్తున్న ఇంటిల్లిపాది దగ్గరా శెలవు తీసుకుని తండ్రితోబాటు రిక్షా ఎక్కాడు విశ్వం.

బస్సు రాగానే సామాను సర్దుకుని సీటు చూసుకున్నాడు. రాధ కోసం కలయచూశాడు. కానామె వస్తున్న జాడలేదు!

నిట్టూర్చాడు.

మధ్యాహ్నం రాధ వాళ్ళింటికెళ్ళినప్పుడు ఆమె అక్క శ్యామల తమ ప్రేమ

గురించి కించిత్తు సందేహం వ్యక్తపరిచింది. ఉద్యోగం రాగానే రాధని పెళ్లి చేసుకుంటాననీ ఎవరడ్డొచ్చినా లెక్క చేసేది లేదనీ నమ్మకంగా చెప్పేడు. అవలామెకా సందేహం ఎందుకొచ్చిందో అర్థంకాలేదతడికి. రాధ బస్టాండుకి వస్తానంది గనుక అడగొచ్చనుకున్నాడు, కాని టైమవుతోన్నా...

మళ్ళీ ఎన్నాళ్ళకి చూస్తానో అన్న ఇది లేకుండా ఎక్కడ షికార్లు కొడుతోందో!

విసుక్కున్నాడు. ఆమె వస్తే తండ్రికేం సమాధానం చెప్పటమా ఆలోచించలేదతడు. అదెంత ప్రమాదకరమో ఊహించలేదతడు.

బెల్ కొట్టాడు కండక్టర్.

అయిష్టంగా బస్సెక్కాడు. యాంత్రికంగా తండ్రికి వీడ్కోలు చెప్పేడు. రాధ కోసం ఆఖరిసారి చూసి విట్టూర్చాడు.

బస్సెళ్ళిన అయిదు నిమిషాలకి హడావిడిగా వచ్చిన రాధ బస్సెళ్ళిపోయిందన్న నిజం గ్రహించి తల్లడిల్లిపోయింది.

కన్నీళ్ళు ఉబికి వచ్చింది.

ఒక మిత్రురాలు స్లీపింగ్ పిల్స్ మింగిందని తెలిసి ఆసుపత్రికెళ్ళి పరామర్శించొచ్చే సరికి ఆలస్యమైపోయింది.

చెమ్మగిల్లిన కళ్ళు తుడుచుకోవడం మరచిపోయి ఆ చీకట్లో అనంతంగా ఉన్న ఆ రోడ్డువంక చూస్తోంది రాధ తన విశ్వాన్ని తీసుకెళ్తోన్న బస్సు కనిపిస్తుందేమోనని.!

5

ప్రప్రథమంగా భాగ్యనగరంలో అడుగు పెట్టిన విశ్వం నగరశోభకీ భవనాల ఠీవికీ రోడ్ల వైశాల్యానికీ ఆశ్చర్యపడలేదు. ఆనందించలేదు.

కాని అడుగడుగునా కనిపిస్తోన్న ఫ్యాక్టరీలనీ పరిశ్రమలనీ ఇతర సంస్థలనీ ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసుల్నీ చూసి మహదానందంతో పొంగిపోయాడు.

ఎన్నో లక్షల మందికి ఆశ్రయమిచ్చిన మహానగరం తనకివ్వక పోతుందా అనుకున్నాడు. తన విద్యార్హతలకి తగ్గ చక్కని ఉద్యోగం ఇచ్చి ఆదరిస్తుందనుకున్నాడు నమ్మకంగా.

వాసు రాసిన వివరాలని బట్టి తేలిగ్గానే రామచంద్రాపురంలోని అతడింటికి వెళ్ళేడు.

వాసు స్థితిగతులు చూసి ఆశ్చర్య పడకుండా వుండలేకపోయాడు విశ్వం.

చిన్నప్పుడు అల్లరి చిల్లరిగా తిరిగే వాడు వాసు. యస్సెస్సీ ఫెయిలై చదువుకి నమస్కారం పెట్టి వ్యవసాయంలో దిగాడు. అతడి తండ్రి అభ్యర్థన మేరకు చదువు కొనసాగించమని వాసుకి నచ్చచెప్పాలని చూశాడు కూడా. ఆస్తులు శాశ్వతం కాదనీ చదువు మంచి జీవితం, జీతం, హోదా, గౌరవం ఇస్తుందనెంతో చెప్పేడుగానతడు విన్పించుకోలేదు.

కడకెవరు సలహా ఇచ్చారోగాని ఐటిఐ పూర్తిచేసి విశాఖపట్నంలో ఎప్రెంటిస్ చేసి బిహెచ్ఇఎల్‌లో చేరాడు. ప్రస్తుతం పదిహేనొందల జీతగాడు. ఆ పైన ఫ్రీ క్వార్టర్సు.

యస్సెస్సీ తప్పి ఐటిఐ చదివిన వాడికి వెంటనే ఉద్యోగం వచ్చింది. చక్కని జీతం వస్తోంది.

యస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ చదివిన వాడికి సీను గుమాస్తా ఉద్యోగం కూడా కరుణించటం లేదు.

ఎంత సిటీ!

ఇంత లోపభూయిష్టమైన విద్యావిధానం గురించేమనుకోవాలి? గట్టిగా అడిగితే అది సాంకేతిక విద్య, వృత్తివిద్య అంటూ కబుర్లు చెబుతారు. మరెందుకూ పనికిరాని డిగ్రీ కోర్సు లెందుకో చెప్పరు. ఎందరో విద్యార్థుల అమూల్యకాలమూ డబ్బూ వృధా అయిపోతోందని చెప్పరు.

ఓ అంధ పాలకుల్లారా కళ్ళు తెరవండి! నిరుద్యోగుల పాట్లు చూడండి! వాళ్ళకింత ఉపాధి కల్పించే మార్గం చూడండి!

ఆవేశపడ్డాడు ఊరికే.

ఒక్కడివే కూర్చునేం చేస్తున్నావయ్యా వాసు భార్య పార్వతి అడిగింది.

"ఏం లేదు వదినా.." వాసు తనకన్నా చిన్నవాడైనా అతడి పరిస్థితి దృష్ట్యే తనతడి పంచన చేరాల్సి వచ్చిన దృష్ట్యే అతడ్ని అన్నయ్యా అని పిలుస్తున్నాడు విశ్వం.

మీకు తెలుసో లేదోకాని మా పుట్టింటివారు పూర్వం జమిందారులయ్యా.. ఆమె సొరకాయల్ని తరవరా కోస్తొంటే ఆనందంగా వినసాగాడతడు.

వాసూ పార్వతీ కూడా అతడ్ని అభిమానంగానే చూస్తారు. అయినా అతడా ఇంట్లో ఉక్కిరి బిక్కిరిగా ఫీలవుతున్నాడంటే దానిక్కారణం ఆదీ అంతంలేని పార్వతి సుత్తి కార్యక్రమమే!

రాధా!

ఇక్కడకు వచ్చే ముందు నిన్ను కలుసుకోలేకపోయినందుకెంతో బాధగా ఉంది. నువ్విచ్చిన ఉంగరం నీ ప్రతెంటుగా నా దగ్గరుందనుకో అయినా నీ ఫోటో కూడా ఉంటే కొండంత ధైర్యంగా ఉంటుంది. పంపిస్తావు కదూ?

ఏలూరు నుంచి ఎంప్లాయ్‌మెంట్ కార్డ్‌ని ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ సీనియారిటీ అలాగే ఉంటుంది గనుక త్వరలోనే కాల్ లెటర్ వస్తుందనెంత నమ్మకంగా ఉంది. ఇక్కడెన్నో అవకాశాలుంటాయని నీతో అన్నాను గుర్తుందా? దానికి నిదర్శనం డెక్కన్ క్రానికల్‌లోని వాంటెడ్ కాలమ్సే. రోజూ రెండు మూడిట్లకి అప్లై చేస్తున్నా. ఏదో రాయి తగలక పోతుందా!

మా వాసు సిటీ చూపించాడు. ప్రక్కన నువ్వు లేనందున ఏదో వెలితిగా అన్పించింది. మనిద్దరం జంటగా జంటనగరాల్లో విహరించే శుభ సమయం ఎప్పుడొస్తుందో!

అన్నట్టు మన ప్రేమ విషయంలో మీ అక్కకి తప్ప ఇంకెవ్వరికీ తెలీదనుకుంటాను. ఇప్పుడే అందరికీ చెప్పి టాంటాం వెయ్యడం ఏ బావుంటుంది చెప్పు? మన ప్రేమని కొన్నాళ్ళపాటు గుండెల్లోనే దాచుకుందాం.

ఇంకా ఏదేదో రాసెయ్యాలని ఉంది. కాని మాటలు దొరకటం లేదు. అయినా నా గుండెలు పాడుతున్న ప్రేమగీతాలు నీకు విన్పిస్తున్నాయనే అనుకుంటున్నాను. జవాబు తిరుగు టపాలో వస్తుందని ఆశిస్తూ—

నీ విశ్వం...

ఉత్తరం రాయటం పూర్తిచేసి మరోసారి చదువుకుంటోంటే గదిలోకొచ్చింది పార్వతి "ఉత్తరం ఎవరికి? ఇంటికా?" అంటూ.

"అవునొదినా" నసత పెడుతూ అన్నాడు.

"ఏం రాశావ్? ఏదీ చూడనీ.

ఆమె చొరవకి విస్తుపోతూ "ఏం లేదు ఏదో మామూలుసాదే" అన్నాడు.



వెంట్రుకల్ని ఒకచోట చేర్చి వాటిని వెనకవైపు పైకెత్తి వాటిని రెండు భాగాలుగా విడదీయాలి. కుడివైపు వెంట్రుకల్ని ఎడమ వైపుకూ ఎడమవైపు వెంట్రుకల్ని కుడి వైపుకూ తెచ్చి వాటిని మెల్లిగా ఉండచుట్టాలి. ఆ విధంగా గుండ్రటి ఉండను చేసి పిన్నులతో దాన్ని గట్టిగా అమర్చుకోవాలి.

'నా రాత నాకే అర్థం కాదొదినా" అంటూ జేబులో పెట్టేసుకున్నాడు. ఆమె మొఖం మాడ్చుకుందామె.

హాక్కా తొడుక్కుంటూ బయట పడ్డాడు విశ్వం.

మంకోళ్ళ ఉత్తరం చదవడానికంత ఉత్సుకతెందుకో తమ గురించేమైనా చెడుగా రాశానని అనుమానమా? ఈ సంఘటనని దృష్టిలో ఉంచుకొని వాసుతో లేనిపోనివి కల్పించి చెప్పదు కదా? అదే జరిగితే ఈ కాస్త నీడ కూడా... కాళ్ళ క్రింది భూమి కంపిస్తున్నట్టు ఫీలయ్యాడు.

6

ఒక్కోసారి ఒక్కో పరిచయం జీవితంలో ఊహించనంతటి మార్పులు తీసుకొస్తూంటుంది.

విశ్వం విషయంలోనూ అదే జరిగింది.

లైబ్రరీలో ప్రభాకర్ పరిచయమయ్యాడు. అతడూ నిరుద్యోగే కావడంతో కొద్ది రోజుల్లోనే సన్నిహితులయ్యారు. ఒక రోజునతడు వాళ్ళింటికి ఆహ్వానిం

రచయిత(త్రు)లకు
పాఠకులకు
ఏజెంట్లకు—

మినీ నవలల పోటీ పథకం

* ఉత్తమ కథలతోపాటు, మంచి 'చిన్న నవలలను అందించడానికి మీ 'జ్యోతి' పూనుకుందని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం. ఇందులో పాఠకులు, రచయిత(త్రు)లు, ఏజెంట్లు మొత్తం అందరి భాగస్వామ్యం ఉంటుందని తెలియజేస్తున్నాం.
* ఈ పథకంలో మొదట మా ప్రియ యువ పాఠకులు రచయితలకు సంక్షిప్త కథ (సినాప్సిస్)ను ఇస్తారు.
* ఆ 'సినాప్సిస్'కు రచయిత(త్రు)లు సమగ్ర రూపాన్నిచ్చి ఆ చిన్న నవలల్ని మాకు పంపుతారు.
* ఆ నవలల్ని సాహిత్య ప్రియులైన మా ఏజెంట్లలో ఒకరు ఎంపిక చేస్తారు. అలా ఎంపికైన చిన్న నవలలు ప్రతి నెలా మీకు దర్శనమిస్తాయి.
* నవల అరవై అరఠావులు మాత్రమే ఉండాలి.
* కొత్త, పాత, రచయిత(త్రు)ల్లో ఎవరైనా ఇందులో పాల్గొన వచ్చు.
* పాఠకులొక్కరే కాకుండా రచయిత(త్రు) మిత్రులు (మీరు కూడా మా పాఠకులే కాబట్టి) కూడా తామనుకున్న సబ్జెక్టు మీద 'సినాప్సిస్' రాసి పంపొచ్చు.
* ఎంపిక చేసిన 'సినాప్సిస్'కు 100 రూపాయల పారితోషికం ఇవ్వడం జరుగుతోంది.

ప్రచురించిన మినీ నవలకు 500 రూ. పారితోషికం:

'సినాప్సిస్' ఇవ్వండి: నవల రాయిస్తాం:

పాఠకులు: రచయిత(త్రు)లు తమ 'సినాప్సిస్'లను పంపాల్సిన చిరునామా: 'మినీ నవలల పోటీ పథకం' శీర్షికకు:
ఎడిటర్
జ్యోతి (ఇంటింటి మాసపత్రిక) చిక్కడపల్లి, హైదరాబాద్—20

వాడు. కాదన్లేకపోయాడు విశ్వం.

వాళ్ళుంటున్న బ్లాక్ ముందు చిన్న సైజు పూలతోట పెంచారు. కాలనీలో చాలా మంది మొక్కలు పెంచినా ఇక్కడ పెంచిన తీరు ప్రత్యేకంగా ప్రశంసనీయంగా ఉంది.

క్రరల గేటు తోసుకుని లోపలికొస్తోన్న వాళ్ళని చూసి ఒకమ్మాయి మొక్కలకి నీళ్ళు పోస్తోన్నదల్లా చేస్తున్న పని వదలి లోపలికెళ్ళిపోయింది తడబడుతూ.

ఆమె మొఖం కన్పించింది అర్ధక్షణమే అయినా విశ్వం హృదయంలో హత్తుకుపోయింది. తెల్లని చీరలో మెరిసిపోతూ వెన్నెల కన్నెలా వెలిగిపోతూ ఉందా అందాల సుందరి. బంగారానికబ్బిన తావిలా ఉంది యౌవనం మూర్తీభవించిన ఆమె అవయవ సంపద. ఏ మహాశిల్పో తన జీవిత కాలాన్నంతా వెచ్చించి అపూర్వంగా అమోఘంగా సృష్టించిన దేవతాస్త్రీమూర్తిలా ఉంది.

కాని బొట్టులేని ఆమె మోము చంద్రుడు లేని ఆకాశంలా వెలితిగా వెలవెలబోతూ గుండెల్ని పిండుతోంది. ఒక్క క్షణం పాటామె వితంతువేమోననుకున్నా ఆ వెంటనే "పట్టుమని పాతికేళ్ళు కూడా లేని ఈమె వితంతువేమిటీ పొరబాటున బొట్టు చెరిగుంటుంది" అని సర్ది చెప్పుకున్నాడు విశ్వం.

"ఆగిపోయారేం? రండీ"

ప్రభాకర్ మాటలకి తత్తరపడుతూ అన్నాడు విశ్వం. వస్తున్నా. ఈ పూల మొక్కలూ ఒక పద్ధతిలో అమర్చిన పూలకుండీలూ అవీ చాలా బావున్నాయండీ. అరె గులాబీల్లో ఇన్ని రకాలున్నాయా? బోటనీవాడ్నైనా నమ్మలేకపోతున్ననుకోండి..

"మా సిస్టర్‌కి గార్డెనింగ్ చాలా ఇష్టం. ఇవన్నీ తనే నాటింది. వాటి సంరక్షణ అంతా తానే చూస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే వంటి పిల్లల్ని సాకినట్టు సాకుతుందనుకోండి'

"అబ్బ చాలా ముచ్చటగా ఉందండీ. పార్కుల్లో కన్పించని ప్రశాంతత ఆహ్లాద వాతావరణం నాకిక్కడ కన్పిస్తోంది"

"గార్డెనింగ్ అంటే మీకిష్టమనుకుంటాను.."

మొక్కల్ని పెంచడం రాదుగాని మొక్కలంటే చాలా ఇష్టం. పూల మొక్కల్ని చూస్తూ ఒంటరిగా కూర్చోవడం ఇంకా ఇష్టం.

"మీ టేస్టూ మా చెల్లెలి టేస్టూ ఒకటేనన్నమాట" నవ్వేడు విశ్వం.

లోపల కూర్చుందాం రండి.

డ్రాయింగ్ రూములో కూర్చున్నారు.

ప్రభాకర్ ఓ ఇంటర్వ్యూ అనుభవాన్ని చెబుతోంటే వింటూ చక్కగా అలంకరింపబడ్డ ఆ గదినీ పూసల్తో బటన్స్‌తో స్పాంజితో చేసిన రకరకాల చేతి కళారూపాలనీ పాత గ్రామ్‌ఫోన్ రికార్డుల మీద పెయింట్ చేసిన దృశ్యాల్నీ విస్మయంగా చూడసాగాడు విశ్వం.

వీటన్నిటి వెనుకా ప్రభాకర్ చెల్లెలి హస్తం ఉందని వెంటనే గ్రహించాడు. తను స్వయంగా ఓ కళారూపంలా ఉండటమే గాక అనేక కళల్లో ఆరితేరిన ఆమెని చూడాలనీ పరిచయం చేసుకోవాలనీ ఉవ్విళ్ళూర సాగాడు గాని ప్రభాకర్ ఆమెని పరిచయం చేసే ప్రయత్నమేమీ చెయ్యకపోవడంతో నిరాశగా కూర్చుండి పోయాడు.

ఇంతలో బయటి నుంచి ప్రభాకర్ తండ్రి కామేశ్వరరావు గారొచ్చేరు. పరిచయాలయ్యాక అన్నారాయన "ఇంతకీ ఎవరింటి కొచ్చినట్టు? అంటే మీ వాళ్ళెవరైనా ఇక్కడ పని చేస్తున్నారా?"

అవునండి మా కజిన్ బ్రదర్ వాసు గారింటికొచ్చానండి జాబ్ ట్రయల్స్ కోసం. "ఏంటీ వాసు బ్రదరువా? మరి చెప్పవేం. అయితే మా వాడివే నన్న మాట. చాలా సంతోషం. పెళ్ళయ్యిందా?

"ఇంకా లేదండీ.."

"అలాగా" తలపంకిస్తూ అన్నారు" మీ బ్రదర్‌కిక్కడ చాలా పలుకుబడి ఉందోయ్. చాలామందితో చాలా రకాల పరిచయాలున్నాయిలే.."

తన శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నాడండి..

మరింకా పనవ్వలేదూ? ఆశ్చర్యంగా ఉందే. అతడికున్నవన్నీ పెద్ద స్నేహాలేనోయ్. ఆఫీసర్లతో కలిసి తింటాడు తాగుతాడు పేకాడతాడు. మరి.. మీ బ్రదర్ గురించి నేనేదో అంటున్నానని ఇదవ్వకు. అసలతడి పద్ధతి చెబుతున్నా. ఎక్కడెక్కడ్నుంచో ఇక్కడికొచ్చాం కదా. మనం అన్నవాళ్ళమందరం కలిసుందామని మన కుల సంఘం ఏర్పాటుచేస్తే అందులో మీ వాడు సరిగ్గా కలసను కూడా కలవడనుకో. మాతో కూడా సరిగ్గా ఉండడు అదేం మనిషో. అని ఆగి విశ్వం మొఖాన్ని పరీక్షగా చూసి అన్నారు కామేశ్వరరావుగారు. కాని ఏ మాట కామాటే చెప్పుకోవాలి. మీ వాడికి ఆఫీసర్లలో బాగా ఇన్ఫ్లూయన్స్ ఉంది. సిటీలోని చాలా మంది కూడా మీ వాడికి బుద్ధిదోస్తులే. అబద్ధం కాదోయ్. అన్నట్టు.. అమ్మాయ్ కరుణా. మన వాళ్ళబ్బాయొచ్చాడు ఏ లేమన్ జ్యూసో తీసుకురామ్మా..

ప్రతి మాటకీ కులాన్ని గుర్తుచేసే ఆయనంటే ఏమంత సదభిప్రాయం కలగలేదు విశ్వానికి. పైగా అందరూ ఇక్కడికి పొట్టచేత బట్టుకునొచ్చిన వాళ్ళే అయినా మళ్ళీ అందులో కులాలూ కుల సంఘాలూ ఏవిటని విస్తుపోయాడు. చదువుకున్నవాళ్ళే ఇలా ప్రవర్తిస్తోంటే ఇంక దేశమే గతి బాగుపడునోయ్ అనుకున్నాడు.

తాము లోపలి కొస్తోంటే కన్పించిన అమ్మాయి ట్రేలో మూడు గ్లాసుల్లో జ్యూస్ పోసి తెచ్చి టీపాయ్ మీద పెట్టి వెళ్ళబోతోంటే కామేశ్వరరావుగారాపారు.

"విశ్వం అనీ మనవాడేనమ్మాయ్. ఆ స్కూలు ప్రక్కన వాసు లేడూ అతగాడి బ్రదర్. ఈమె మా అమ్మాయి కరుణ. ఇంటర్మీడియట్ చదివింది. పెళ్ళి కూడా చేశాను. కాని సంవత్సరం తిరక్కుండానే.. ఆయన గొంతు రుద్దమయ్యింది.. క్షయవచ్చి పోయాడు అల్లుడు. పెళ్ళికి ముందు క్షయ ఉన్నట్టు మాట మాత్రంగ తెలీనివ్వకుండా మోసం చేశారు...

కళ్ళు తుడుచుకున్నారాయన.

కరుణ లోపలికెళ్ళి పోయింది తలవంచుకుని.

విశ్వానికి తన గుండెల్నెవరో ఉక్కు హస్తాలతో నలిపేస్తున్నట్టు అన్పించింది.

పాతికేళ్ళు నిండని కరుణ అందాల రాశి కరుణ వితంతువా? దేవుడిక్కూడా అసూయ ఎక్కువే కాబోలు. అందుకే ఆమె అందాన్నీ ఆనందాన్నీ మూణ్ణాళ్ళకే ఆమె సౌభాగ్యాన్ని కాలరాచేశాడు!

కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకున్నాడతడు. అతడి గుండెలు కరుణయెడ జాలితో నిండిపోయాయ్.



7. ఫోటోలో వున్నట్టుగా పువ్వును వెంట్రుకల్లో తురమాలి.

"దేనికైనా రాతవుండాల్లే.." దిగులుగా అన్నారాయన.

"మళ్ళీ పెళ్ళి ప్రయత్నాలేమైనా చెయ్యకపోయారు?"

విశ్వాన్నో అర్ధక్షణం పాటు వెర్రిగా చూసి అన్నారు "చూస్తూనే ఉన్నాం. ఎక్కడా ఏదీ కలిసి రావట్లేదు.."

"కలిసిరాక పోవడమేవిటండీ ఆమెని చూసిన ఎవరైనా ఇట్టే ఎగరేసుకు పోతారు."

"అవుననుకో అయినా కట్నం అదీ కొంచెం ఎక్కువ అడుగుతున్నారు. అయినా చూస్తున్నాన్లే.

చటుక్కున ఆయన బుర్రలో ఓ ఆలోచన మెరిసింది.

" ఈ కుర్రాడు తమ కులస్థుడు. ఎర్రగా బుర్రగా బాగానే ఉన్నాడు. కరుణంటే మోజుగానే ఉన్నట్టున్నాడు. పైగా ఇద్దరికీ ఈడూ జోడూ కూడానూ. తను గట్టిగా ప్రయత్నిస్తే కరుణని చేసుకోకపోడు చూద్దాం. ఓ వలపన్ని నువ ప్రయత్నం మనం చేద్దాం అనుకున్నారు.

నీ పేరూ క్వాలిఫికేషనూ అదీ రాసియ్యి. మన సంఘంలోని అందరికీ చెప్పి ఎక్కడే అవకాశాలున్నా తెలియజేయమంటాను. వాళ్ళు చెయ్యగలిగిన సహాయమంతా తప్పకుండా చేస్తారోయ్. వచ్చే నెలలో మన ఎమ్మెల్యేలనీ

మంత్రిగార్ని పిలిచి సన్మానించాలని మొన్ననే తీర్మానించాం. అప్పుడు పెద్ద వాళ్ళతో చెప్పి నీకేదోటి చూపిస్తాన్లే. కులంవాడివి ఆ మాత్రం చెయ్యమూ?

"అలాగేనండి"

"అప్పుడప్పుడూ వస్తూండవోయ్. ఇది నీ ఇల్లే అనుకో. ఎలాంటి సంకోచాలూ పెట్టుకోకు సుమా. ఎంతైనా, ఎక్కడికెళ్ళినా మనం మనం ఒకటేగా. అంచేత మా ఇంటికి మీరు మీ ఇంటికి మేమూ వస్తూ వెళ్తూంటే అందం చందం బంధం బాంధవ్యం ఏమంటావ్?

"అంతే కదండీ" ఇబ్బందిగా నవ్వేడు.

"ఉద్యోగం గురించి నువ్విహ నిశ్చింతగా ఉండవోయ్. నీ బాధ్యత నా భుజాల మీద వేసుకుని వేను చేయిస్తానంటే నమ్ము"

అలాగే నండీ వస్తానండీ" అన్చెప్పి వచ్చేశాడు విశ్వం.

అతడి మనస్సు ఆనందం పట్టలేక దూదిపింజకన్నా తేలికై తేలిపోతోంది.

ఇవాళ అప్సరాంగన అభాగిని అయిన కరుణని చూడటం ఒక కారణమైతే కామేశ్వరరావుగారు తన ఉద్యోగ ప్రయత్నాల్లో సాయపడతానని మాట ఇవ్వటం మరో కారణం.

నాకూ మంచిరోజులు రాబోతున్నాయోచ్ అనుకున్నాడు హుషారుగా ఈల

వేస్తూ ఊగుతూ స్టైలుగా నడుస్తూ విశ్వం.

పొంచివున్న దురదృష్టం గురించి కొంచెం కూడా తెలీదతడికి!

7

నాను స్నేహితుడు మాధవరావు తనకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజిలో పని చేస్తున్న ఓ క్లర్క్ తెలుసనడంతో ఒక ఆదివారం ప్రొద్దుటే అతడ్ని తీసుకుని సిటీకెళ్ళారు నానూ విశ్వనూ.

ఆ గుమాస్తా ఉంటున్న ఇల్లు చిన్నదే అయినా మంత్రిగారింటి ముందుండే జనంలా ఉన్నారు నిరుద్యోగులు.

"వీళ్ళందరికీ సాయం చేస్తాడా లేక ఇదో రకం మోసమా?" అని అనుకోకుండా వుండలేకపోయాడు విశ్వం వాళ్ళందర్నీ చూసి.

కొంచెం సేపటికతడు బయటికొచ్చి మాధవరావుని విష్ చేశాడు.

"నీతో పనిబడివచ్చాం గురూ" మాధవరావన్నాడు.

"ఈ మధ్య మీరు బొత్తిగా కన్పించడం లేదు. ఇలారండి మాట్లాడుకుందాం." అంటూ పెరట్లోకి తీసుకెళ్ళాడు ముగ్గుర్నీ.

"ఇప్పుడు చెప్పండి సంగతేంటో"

"ఇతడు విశ్వం అని మా కొలీగ్ బ్రదర్. గ్రాడ్యుయేట్. ఎంప్లాయ్‌మెంట్లో సీనియారిటీ ఎక్కువగానే ఉంది. నువ్వెలాగైనా హెల్ప్ చెయ్యాలి. తప్పకుండా చేస్తావనే ఉద్దేశ్యంతో తీసుకొచ్చాను అన్నాడు మాధవరావు అతడికో సిగరెట్ ఇచ్చి తనొకటి ముట్టిస్తూ.

"కాని పరిస్థితి ఇదివరకట్లా లేదు గురూ. ఇప్పుడు రూల్స్ స్ట్రిక్టుగా ఉన్నాయి. ఎక్కువ సీనియారిటీ ఉన్న వాళ్ళని వదిలేసి జూనియర్‌కి కాల్స్ పంపుతోంటే గొడవవుతోంది. వాళ్ళేమైనా పిటిషన్ లాంటిది పెడితే మా పని కాలీయే. ఆ గొడవలోంచి బయట పట్టానికి పై నుంచి క్రింది వరకూ మేపుకి రావాలి. మా ఇబ్బందులు నీకు తెలీందేవుంది గురూ"

"తెల్సులే అయినా నువ్వు తలచుకుంటే ఎంతలే గాని కాదనకుండా చెయ్యి బాగానే ఇచ్చుకుంటాళ్ళే. ఇదిగో కార్డు" అంటూ కార్డు అందిచ్చాడు.

"సరే నువ్వు చెబుతున్నావు గనుక అలాగే చూస్తాను. కాని పైసలు నిక్కచ్చిగా ఇవ్వాలి గురూ."

"నీకా భయం అక్కర్లేదు. కాల్ వచ్చేక డబ్బులెగరేసే రకాలు కాదు. పోనీ నన్ను హామీగా వేసుకో వాళ్ళివ్వకపోతే నేనిస్తాను"

"నువ్విస్తానంటే ఇంకేం అలాగే చేద్దాం. ముందు రెండొందలిమ్మను. తర్వాత ప్రతికాల్‌కీ మూడొందలవుతుంది. ఆలోచించుకోమను మరి. కింద నుంచి పై దాకా వాటాలుంటాయని నీకు తెలుసుగా."

"డబ్బు గురించాలోచించకు గురూ. కావాల్సింది పని. నువ్వైతే గ్యారంటీ అనేగా నీ దగ్గరికి తీసుకొచ్చాను" అంటూ మాధవరావు సైగ చెయ్యడంతో విశ్వం రెండు వందనోట్లు ఇచ్చాడతడికి.

అతడు దాన్ని గబుక్కున అందుకుని దాచేసుకుని నవ్వి అన్నాడు "ఓ నెలలో మీకు కాల్‌వస్తుంది. స్టేట్ గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటూ అని లేకుండా పంపమన్నారా?"

"అన్నిట్లకీ పంపండి. ప్రైవేటు కంపెనీలకొద్దు"

జీతం బావుంటే ప్రైవేటు వాటికైనా సరే అందామనుకుని ఆగిపోయాడు విశ్వం. వెంటనే కాల్ పంపేస్తానంటున్నాడు గనుక గవర్నమెంటు జాబ్ అయితేనే మంచిదని ఊరుకున్నాడు.

అతడికి థాంక్స్ చెప్పి వచ్చి ఆ దగ్గర్లో ఉన్న కాకా హోటల్లోకెళ్ళారు.

మాధవరావు చేతులు కడుక్కోడానికి వాష్ బేసిన్ దగ్గరికెళ్ళగానే నాను అన్నాడు "అతడ్ని పరిచయం చేసినందుకు వీడికి మందుపార్టీ ఇస్తానన్నాను. ఒక వంద అవుతుంది. ఇక్కడ్నుంచే కొనుక్కెళదాం రేట్లు తక్కువ వుంటాయ్"

మౌనంగా డబ్బిచ్చి పర్సులోకి చూశాడు విశ్వం. సుమారు యాభై వుంటాయి.

అతడి గుండె ఝల్లు మంది.

ఇంటి వద్ద నుండి అయిదొందలు తెస్తే మిగిలిందది!

ఇలాగే ఖర్చైతే ఇంకెన్నాళ్ళొస్తుందది?! డబ్బు పంపమని ఇంటికి రాస్తే ఎలా ఎక్కడ్నుంచి తెచ్చి పంపుతారు? మొన్న వచ్చేప్పుడే ఇంట్లో ఉన్న ఒక్కనగా తాకట్టు పెట్టేరు!

త్వరగా ఎంప్లాయ్‌మెంట్ నుండి కాల్ వచ్చి ఉద్యోగం వస్తే బావుండనుకు

ని భారంగా నిట్టూర్చాడు.

ఆ రాత్రే తనింట్లోనే మాధవరావుకి మందు పార్టీ ఇచ్చాడు నాను. ఇంట్లోనే దుకాణం పెట్టడం చూసి పార్వతి ఏం గొడవ చేస్తుందోనని విశ్వం భయపడ్డాడు గాని ఆమ్లెట్లూ ఫ్రై చేసిన ఎగ్సూ తెచ్చిచ్చి అతడ్ని ఆశ్చర్యాంబుధిలో ముంచేసింది.

తమతోబాటు విశ్వాన్ని తాగమన్నారు. వద్దన్నాడు విశ్వం.

"నువ్వెక్కడో బీసీ నాటి వాడివని మాకు తెలుసుగాని తాగరా. ఇదేం తప్పు కాదులే కాఫీ త్రాగినట్టే. నీ కోసమనే ఓ బాటిల్ బీరు తెచ్చాం. నీ

పాతివ్రత్యానికేం భంగం రాదుగాని కంపెనీ కోసం త్రాగు. లేకపోతే బావుండదురా" అని గ్లాసులో పోసి నాను అందివ్వడంతో అందుకోక తప్పలేదు విశ్వానికి.

కొన్ని క్షణాలపాటు ఆ బంగారు వర్ణపు ద్రవాన్ని చూసి చూసి త్రాగబోతోంటే అతడి వేలిమన్న ఉంగరంలోని రాయి తళుక్కున మెరిసింది కాంతికిరణాలు పడి.

రాధా, రాధ అన్న మాటలూ గుర్తొచ్చాయ్.

తను దిగజారిపోతున్నాడా? పతనానికిది ప్రథమ సోపానమా? మనసే దోలా అయిపోయింది తప్పు చేస్తున్నన్న భావం నిలువెల్లా ఆక్రమించడంతో.

"ఏవిట్రా పరీక్షిస్తున్నావ్. విషమేమీ కాదు గాని కళ్ళు మూసుకుని త్రాగెయ్".

ఇక గత్యంతరం లేక "సారీ రాధా ఈ సారికి నన్ను క్షమించు" అనుకుంటూ రెండు గుక్కల్లో త్రాగేశాడు విశ్వం కళ్ళు మూసుకుని.

నోరంతా చేదు! కుంకుడు రసం త్రాగినట్టు వెగటు!

బీడినవ్వు పలుకులు నాలుగు నోట్లో వేసుకుంటూ అనుకున్నాడు. ఇంత వెగటైన ద్రవం కోసం ఇలా పడి ఛస్తారెందుకో!

తల తిరుగుతున్నట్టునిపించడంతో



8. ముందుభాగంలో వెంట్రుకల్ని కొంచెం విడదీసి వెనుకవైపున్న వాటిని వెనుకకు దువ్వాలి.

లేచి వెళ్ళి పడుకున్నాడు విశ్వం.

"గ్లాసు బీరుకే అవుటైపోయాడు గురుడు" అంటూ వాసూ మాధవరావూ పెద్దగా నవ్వుకొని అతడి మీద జోక్స్ కట్ చేస్తూ విస్కీ తాగుతూ ఒంటి గంటవరకూ వాగుతూనే ఉన్నారు.

8

ఓ కేంద్ర సంస్థలో ఏవో ఖాళీలున్నాయనీ అర్హతలున్న వారు అప్లై చేసుకోవచ్చనీ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి దగ్గర నోటీసు పెట్టారని ఎవరో చెప్పేరు విశ్వానికి. నోటీసు ప్రభాకర్ చూశాడేమో వివరాలు కనుక్కుందామని అతడింటికెళ్ళేడు.

లోపల్నుంచేవో కూనిరాగాలు వినరావడంతో ఆగిపోయాడు. లోపలికెళ్ళి ఆ పాడుకునే వారి ఏకాంతాన్నీ ఆనందాన్నీ భగ్నంచేసేకన్నా వెళ్ళి మళ్ళీ వస్తే మంచిదని వెనుదిరిగాడో లేదో వెళ్ళిపోతున్నారేం? లోపలికి రండీ అని కరుణ పిలిచింది.

ఇంతవరకూ కోయిలలా రాగాలు తీసింది కరుణే అయితే బాగుండుననుకున్నాడు. ఇప్పుడామే అని తెలిసేసరికి ఆశ్చర్యమూ ఆనందమూ ఒక్కసారే ఉవ్వెత్తున కలిగాయి.

అసలే అందమైన రూపం. దానికి ధీటైన అవయవ సంపద. వాటికి తోడు తీయని కంఠం. హో హో నిజంగా ఆమె అద్భుత స్త్రీయే. కాని.. అన్నీ ఉన్నా అయిదోతనం లేని లోటు... జాలిగా బాధగా ఆమెను చూస్తూండి పోయాడు.

"రండీ"

"ప్రభాకర్ లేడాండీ?"

"లేడండీ. ప్రొద్దుటనగా వెళ్ళాడెక్కడికో ఇంతవరకూ రాలేదు. వచ్చే వేళయ్యింది కూర్చోండి.

లోపలికెళ్ళి కూర్చోక తప్పలేదు. ఆమె టీ తెచ్చిచ్చింది. "మీ నాన్నగారూ వాళ్ళూ లేరాండీ?" "నాన్న పూరెళ్ళారు. అమ్మ ఈ లోకంలోనే లేదు" "ఓ... అలాగాండీ.. కొంచెం సేపుమౌనం రాజ్యమేలింది. ఊరికే కూర్చోవడం ఇబ్బందిగా అన్పించి అన్నాడు విశ్వం "మీ వారెందులో పని చేసే వారండీ?"

"యల్లైసీలో" ఆమె కళ్ళల్లోకి నీళ్ళు పొంగివచ్చాయ్.

"సారీ మీ వారి జ్ఞాపకాల్ని రేపినట్లున్నాను"

"అది కాదండీ ఆయన నా పాట నెంతగానో మెచ్చుకునే వారు. వీలున్నప్పుడల్లా పాడించుకునే వారు. కాని ఇప్పుడు కనీసం చిన్నగా పాడుకోడానికైనా అర్హత లేకుండాపోయింది. ఆడదాని అయిదోతనానికెంత విలువుందో ఇప్పుడు తెలుస్తోందండీ. భర్త పోతే పువ్వులూ గాజులూ మాత్రమే పోతాయనుకునే దాన్నిదివరకు. కాని పాటలు పాడకూడదనీ సరదాలని చంపేసుకోవాలనీ నవ్వకూడదనీ నలుగుర్లో తిరక్కూడదనీ ఆనందంగా కన్పించకూడదనీ అసలు వీధిలో నిలబడ కూడదనీ ఎన్నో ఎన్నెన్నో ఆంక్షలు! ఎవరైనా సరే తమకి తోచిన ఆంక్ష విధించవచ్చు వితంతువుల మీద. అంతటి హీన దీన బ్రతుకైపోయింది. ఈ నరకం అనుభవించలేక కాబోలు ప్రతి ఆడదీ సౌభాగ్యవతిగానే మరణించాలని కోరుకుంటుంది.

ఆమె గుండెల్లోని లావా అక్షర రూపం ధరించింది.

"మీరన్నది అక్షరాలా నిజమండీ. నేటి సమాజంలో ఎన్నో అసమానతలూ అంతరాలూ ఉన్నాయ్. అవి సమసిపోయే వరకూ స్త్రీలకీ నిరుపేదలకీ కూడా విముక్తి లేదు"

"అయినా మనవాళ్ళలో హిపోక్రసీ ఎక్కువండీ. చెప్పేదొకటీ చేసేదొకటీనూ చదువుకున్నవారిలో కూడా సంకుచిత భావాలు పోవడం లేదంటే ఏమనుకోవాలి చెప్పండి? అంతెందుకూ నిన్నగాక మొన్న అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఎన్నో సభలూ సమావేశాలూ జరిపేరుగాని తామొక్క ఆడదానికి సాయం చేశామని గుండెల మీద చేయివేసుకుని చెప్పమనండెవర్నైనా అంతేనండీ. వాళ్ళక్కావల్సింది స్త్రీజనోద్ధరణ కాదు. ఆ పేరున వచ్చే కీర్తి ప్రతిష్టలు!

అంతెందుకూ ఆ మధ్య పేపర్లో పడిన ఢిల్లీ యువతుల్తో జరిపిన ఇంటర్వ్యూలో వాళ్ళేమన్నారు? పరుళ్ళు కట్నాలు తీసుకోకూడదు గాని వాళ్ళు పెద్ద పెద్ద ఉద్యోగాలో వ్యాపారాలో చేస్తూండాలట! అలా పై అంతస్తుల్లో ఉన్నవాళ్ళని తమ తల్లిదండ్రులు కొనలేరని కట్నాలు తీసుకోకూడదంటున్నారుగాని ఇంకే కారణమూ ఉండి కాదు. పురుషుడితో సమానంగా ఎదగాలనీ అన్నిట్లా ముందంజవెయ్యాలనీ తన కాళ్ళపై తాను నిలబడాలనీ ఆలోచించడంపోయి తన భర్త గొప్పవాడైతే చాలనీ అతడి హోదా నీడలో గొప్పగా బతికెయ్యాలనీ కోరుకొంటోందంటే ఆధునిక మహిళ ఎంత ఎదిగిందో తెలీడం లేదూ?"

ఆమె భావావేశానికి ముగ్ధుడయ్యాడు విశ్వం.

మీ భావాలు చాలా క్లియర్ కట్‌గా ఉన్నాయి. వాటిని కాగితం మీదెందుకు పెట్టకూడదు?"

"నాకూ అప్పుడప్పుడు అలానే అన్పిస్తూంటుందండీ. ఆయన పోయాక పట్టుమని పది నిమిషాలు మాట్లాడటం ఇప్పుడే అంటే నమ్మండి. ఎన్నో చెప్పాలనీ బాధని దించుకోవాలనీ అన్పిస్తుంది. కాని వాటిని నాలోనే సమాధి చేసుకోవాల్సిన బయటపెట్టకూడని పరిస్థితి. అందువల్ల కాగితం మీద పెడితే కొంతైనా మనశ్శాంతిగా ఉంటుందేమో అన్పిస్తుంది. కాని మళ్ళీ నేనేమిటీ రాయడమేమిటీ అన్పిస్తూంటుంది"

అలా అనకండి. ఇప్పుడున్న రచయిత్రులంతా మీకన్నా గొప్పవాళ్ళనుకోకండి. చాలామందికి మీకున్నపాటి ఆలోచనా అభ్యుదయ దృక్పథమూ కూడా లేదు. అందువల్ల మీరు తప్పకుండా రాయాలి. దాని వల్ల పాఠకులకే ప్రయోజనం కలుగుతుంది మీకూ ఒంటరి తనం పోతుంది.

మీరంత అభిమానంతో అంటోంటే ఎలా కాదంటాను. అలాగే రాసి చూపిస్తాను. మీరు చూసి తప్పులు దిద్ది గైడెన్స్ ఇవ్వాలి సుమా.

తప్పకుండానండీ. ఈ మధ్య తగ్గిపోయింది కానండీ ఇదివరకు సాహిత్యమంటె చెవి కోసుకునే వాడ్నండీ. రోజూ లైబ్రరీలో గంటసేపు గడపడం అలవాటు. ఏ పుస్తకం ఏ పత్రిక వదిలే వాడ్నికాదు. అప్పట్లో కవితలంటూ ఏదో రాసి కాగితాలు ఖరాబు చేసిన వాడ్నేలెండి నవ్వేడు విశ్వం.

"అలాగా అయితే మీరు కూడా రాయండి"

"ఇప్పటి నా పరిస్థితుల్లో ఏమీ రాయలేనండీ. ఇదంతా సర్దుమణిగాక ప్రశాంతత చిక్కాక అప్పుడేమైనా రాయగలనేమో. నా సంగతలా ఉంచి మీ సంగతి చేకప్ చేద్దాం. రచయిత్రులనునే ప్రతివారూ ముందు ఉత్తమ పాఠకుడు కావాలని నా అభిప్రాయం. అందుచేత వీలైనన్ని ఎక్కువ పత్రికలూ మంచి నవలలూ చదవండి. వాటి పఠనం వల్ల నవలా కథా స్వరూప స్వభావాలు బాగా అర్థమవుతాయి. ఆ తర్వాత స్త్రీల గురించీ వారి సమస్యల గురించీ వారిలో రావాల్సిన మార్పుల గురించీ చిన్న చిన్న వ్యాసాలు రాసి పత్రికలకి పంపండి. ఆ తర్వాత కథలు రాయడం అదే వచ్చేస్తుంది."

అలాగేనండీ మీలాంటి వారి స్నేహం దొరికినందుకెంతో ఆనందంగా ఉంది. మీ రుణం తీర్చుకోలేనిది. అసలు ఆడవాళ్ళన్నా అభాగ్యులన్నా మీకెందుకింత సానుభూతి?

నేనూ అభాగ్యుడ్నే గనుక

అంటే?

నిరుద్యోగిని.

"ఓహ్ అదా. మొన్న విన్నానెండి. ఆ మాత్రం దానికింత నిరాశపడటం బావోలేదు. ఇవాళకాకపోతే రేపు వస్తుంది ఉద్యోగం.

"నాలుగేళ్ళ నుంచీ అలాగే అనుకుం



9. మొదట తల దువ్వి ఆ తరువాత వెంట్రుకల్ని ఆరు భాగాలుగా విడదీయాలి. నడిమి భాగాన్ని మధ్యలో చుట్టాలి. మిగతాభాగాల్ని దాని చుట్టూ ఉండలుగా చుట్టి వాటిని పిన్నులతో గట్టిగా అమర్చుకోవాలి.



10. నడుమ ఒక పెద్ద ఉండను చేసి దాని చుట్టూ చిన్న చిన్న ఉండల్ని అమర్చుకుని వాటిని గట్టిగా పిన్ చేయాలి.

టూ ఎదురుచూస్తూ ఉన్నానండీ..

విస్మయంగా అంది మీరు చదవు పూర్తిచేసి నాలుగేళ్ళయ్యిందా?''

''అక్షరాలా నాలుగేళ్ళు''

చాలా దారుణమే

ఈ దేశంలో జరుగుతోన్న సవాలక్ష దారుణాల్లో ఇదొకటి లెండి. అన్నట్టు మీకు నా అభినందనలు.

''ఎందుకు?''

మీ ఇంటిముందో చిన్న ఉద్యానవనం సృష్టించినందుకూ. ఈ రూమ్‌ని చిన్న చిన్న కళాఖండాలతో అలంకరించినందుకూ

''మరీ మునగ చెట్టెక్కించెయ్యకండి మరి. మా గార్డెన్ మీకు బాగా నచ్చినట్టు అన్నయ్య చెప్పేడు. కాస్తా కూర్చుంటున్నదాన్ని ఆ మాత్రం కూడా చెయ్యలేక పోతే ఇంకెందుకండీ?''

హమ్మయ్య అలా అనకండి. కాళీ వుంటే ఇరుగమ్మ పొరుగమ్మలతో చేరి పోచికోలు కబుర్లు చెప్పడం మన ఆడవాళ్ళ జన్మహక్కు. కాళీవేళల్లో ఇంటిని సర్దుకుందాం అందంగా అలంకరిద్దాం అలంకరణ వస్తువులు తయారుచేద్దాం పూల మొక్కలూ కాయగూరల మొక్కలూ పెంచుదాం అనెంతమంది అనుకుంటున్నారూ ఆచరిస్తున్నారో చెప్పండి? ఏమైనా మన వాళ్ళలో కళాదృష్టి తక్కువండీ. పల్లెల్లో ముగ్గుల మీద మోజున్నా మావు తారు పట్నాల్లో అదీలేదు. సినిమాలూ సినిమా కబుర్లూ తప్ప మరో విషయం పట్టదు వీళ్ళకి!''

నిజమేలెండి. ఏమైనా మీరు నన్ను అందలం ఎక్కించేస్తున్నారు''

''అర్హత ఉన్నవాళ్ళని అందలం ఎక్కించడంలో తప్పులేదండీ.

''అసల్నేనావాళే మిమ్మల్ని అభినందిద్దామనుకొన్నానుగానీ మీనాన్నగారుండటంతో వీలు పల్లేదు. అరె చాలా టైమయ్యిందే. ఇక వస్తానండి'' లేస్తూ అన్నాడు.

''అన్నయ్య వచ్చేవరకూ ఉండరూ?''

''మా వాసు పిల్లల్ని స్కూలు నుంచి తీసుకు రావాలండీ అయినా తరచూ వస్తుంటానుగా, మీరు మాత్రం ఇవాళ రచనలకి శ్రీకారం చుట్టాలి. రేపొచ్చి చూస్తాను''

''అలాగేనండి గురువుగారూ'' నవ్వుతూ వుత్సాహంగా అందామె. ''గురువుగారూ అని పిలిస్తే చాలదండీ గురుదక్షిణ కూడా ఇవ్వాలి''

''మీ రడిగిందివ్వటానికి నేనెప్పుడూ సిద్ధమే''

''ఓ.కె. ఆ టైమ్ వస్తుంది. అప్పుడడుగుతాను'' బయటికొచ్చేస్తూ అన్నాడు విశ్వం.

9

ఉద్యోగం వచ్చేకగాని ఇంటికెళ్ళ కూడదని ఇంతకుపూర్వం అనుకున్నా అనుకోకుండా తగిలిన ప్రయాణం వల్ల ఇంటి కెళ్ళాల్సొచ్చింది విశ్వానికి. ఇంట్లో సూట్‌కేస్ పడేసి తిన్నగా రాధా వాళ్ళింటికెళ్ళాడు. ఆమెని కలుసుకోకుండా ఇంకొక్క క్షణమూ వుండలేనన్పిస్తోందతడికి.

రాధ లేదు. కాలేజీనుండింకా రాలేదంది వాళ్ళమ్మ.

అయిదున్నరవుతున్నా ఇంకా రాకపోవడమేమిటబ్బా అనుకుంటూ పార్కు దగ్గరికెళ్ళాడు.

యువకులూ, యువతులూ, పిల్లలూ, వృద్ధులూ ఒంటరిగా జంటలుగా గుంపులుగా ఏర్పడి వుల్లాసంగా కబుర్లు చెప్పుకుంటున్నారు. వాళ్ళనలా చూసే సరికి తనూ రాధా గడిపిన సాయంత్రాలన్నీ గుర్తొచ్చాయ్.

ఆత్రంగా పార్కు నలుమూలలా వెదకి నిరాశపడ్డాడు.

ఏవేవో ఆలోచనలు తలోతోకా లేనివి వుచ్చ నీచం, మంచీ చెడ్డా, వాస్తవం కల్పనా లేని తెలీనివి అతడ్ని తేనెటీగల్లా చుట్టి ముట్టేశాయ్. వాటిని వూరడించ ప్రయత్నింస్తోన్న కొద్దీ రెచ్చిపోసాగాయ్.

ఓ సిమ్మెంటు బెంచీ మీద దిగాలుగా కూర్చున్నాడు విశ్వం. ఇంతలో ఓ అందమైన చిన్న కారుదూసుకు వొచ్చి ఆగిందతడిముందు. ఇంత చక్కని కారు ఏ చక్కని వాడిదబ్బా అని తలెత్తబోతోంటే ఓ అమ్మాయి నవ్వులు పూలజల్లుల్లా కురిసి అతడి వీనులకి విందుచేశాయి.

'ఎవరీ నవ్వుల రాణి?' అని చిత్తుబోతూ కారులోకి చూసిన వాడల్లా చేష్టలు దక్కి చూస్తుండిపోయాడు!

ఆమె ఎవరోకాదు రాధ — తన ప్రేయసి రాధ!

మరో నవ యువకుడి ప్రక్కన కూర్చుని అతడి కార్లో షికారు కొచ్చింది!

రాధ అతడ్ని చూసినా చూడనట్టే ఆ యువకుడితో నవ్వుతూ కబుర్లు చెబుతూ వెళ్ళిపోతోంటే పిచ్చిగా జుట్టు పీక్కున్నాడు విశ్వం. ఆపైన ''రాధా'' అని పిలిచాడు హీన స్వరంతో.

ఆమె నల్లకళ్ళజోడుని సవరించుకుంటూ ఓ డర్టీ బెగ్గర్‌ని చూసినట్టు చూసి ఆ యువకుడితో స్టైల్‌గా నడిచి వెళ్ళిపోయింది!

వాడిబాణం దెబ్బ తిన్న పక్షి పిల్లలా విలవిల్లాడిపోయాడు. ఏదో గుర్తుకొచ్చి తన వంక చూసుకున్నాడు. బట్టలు చూసి చిరిగి పీలికలై వ్రేలాడుతున్నాయ్! తైల సంస్కారం లేని జుట్టుతో పోటీ పడుతోంటి గెడ్డం! కళ్ళు లోతుకుపోయాయ్. చర్మం అస్థిపంజరాని కంటుకుపోయింది! వెరసి తనో నికృష్ట భిక్షగాడిలావున్న నిరుద్యోగి!!

ఆ యువకుడు..? ఆరడుగుల పొడవూ, బలిష్ఠమైనదేహం, ఖరీదైన వస్త్రాలూ, ప్రేమ నిండిన గుండెకాయా జేబుల్నిండా డబ్బూ, అంతులేని ఆస్తీ తనని గాఢంగా ప్రేమించే ముసలి జమిందారిణీ కుక్కలా విశ్వాసంగా మసలే నౌకరూ.. ఇంకా.. ఆడపిల్లల్ని ఇట్టే ఆకర్షించగల అందమూ, పడవలాటి కారూ వీటన్నిటినీ మించి పెళ్లి కాని వాడూనూ!

అందువల్లే రాధ తనని అసహ్యించుకొంటోంది! అతడ్ని కౌగలించుకుంటోంది!

మోసం, దగా! అన్యాయం! దారుణం!

అరిచాడు. ఏడ్చాడు. జుట్టు పీక్కున్నాడు.

అంతా పిచ్చివాడేమోనన్నట్టు చూస్తున్నారు. నవ్వుకుంటున్నారు.

వారి నవ్వుల్నీ, చూపుల్నీ, మాటల్నీ లెక్క చెయ్యకుండా దారిలేని దిక్కు తోచని దారంట చీకట్లోకి వేగంగ నడుస్తున్నాడు. కాదు పరుగెడుతున్నాడు. ముళ్ళు కాళ్ళల్లో దిగబడుతున్నాయ్. పాములు కాటు వేస్తున్నాయ్ పులులు గాండ్రిస్తున్నాయ్. అయిన అతడు భయపడ్డం లేదు. లక్ష్య పెట్ట డం లేదు. పళ్ళు నూరుతూ పిడికిళ్ళు బిగిస్తూ కళ్ళల్లో నిప్పులు కురిపిస్తు నడుస్తున్నాడు... అడవి అదిరేలా గ స్తూ వడివడిగా నడుస్తున్నాడు...

హఠాత్తుగా మెలుకువ వచ్చిం విశ్వానికి.

ఒళ్ళంతా ముచ్చెమటలు!

తడిసిపోయిన చొక్కాని తీసే దాంతోనే ఒళ్ళంతా తుడుచుకున్నాడు

అతడి గుండెలింకా వేగంగా కొ కుంటూనే ఉన్నాయ్.

లేచివెళ్లి గుమ్మం ప్రక్క నుంచి గ్లాసులోని నీళ్ళు త్రాగేక కొంచెం స్థిమితపడ్డాడు.

తను రాధకి ఉత్తరం వ్రాసి నె రోజులైనా సమాధానం రాలేదని ఏదే వూహించుకుంటూ పడుకున్నందు చెధవ కలొచ్చిందని సిగ్గుపడ్డాడు. రా ఎన్నడూ అలాటి పని చెయ్యదనుకు సరికెంతో ధైర్యం వచ్చింది. అయి జవాబు రాయలేదంటే ఆ ఉత్త రాధ కందలేదేమో! లేకపోతే రా బద్ధకించే మనిషి కాదు. అయితే వుత్తరం ఏమయ్యుంటుంది?

అప్పుడు గుర్తొచ్చింది. పార్వతి త్తరం చూస్తాననడంతో ఆ కంగా చిరునామా రాయడం మర్చిపోయి స్టు చేశాడని!

తన ఫూలిష్‌నెస్‌కి జాలేసింది.

ఇంతవరకూ వుత్తరం రాయలే రాధ ఏమనుకుంటోందోనని చెంట

ఓ తెల్ల కాగితం తీసుకొని వుత్తరం రాసి మరీ పడుకున్నాడు విశ్వం.

10

సెక్రటేరియట్‌లో టైపిస్ట్ పోస్టుకి కాల్ లెటర్ వచ్చింది.

విశ్వం ఆనందానికి అవధుల్లేకపోయాయ్. యాఖంగా పోస్టింగ్ వచ్చేసినంత సంబరంగా వుంది. వెంటనే వానుతో కలిసి ఎంప్లాయ్‌మెంట్లో పని చేస్తోన్న క్లర్క్‌ని కలిసి అతడి కివ్వాల్సిన ముడుపు చెల్లించి ఏ డిపార్ట్‌మెంట్లోనో ఖాళీలెన్నో వగైరా వివరాలు కనుక్కొనొచ్చారు.

తనకు తెలిసిన వాళ్ళ ద్వారా రికమెండేషన్ చేయిస్తానన్నాడు వాసు.

"మాశావా? ఇన్నేళ్ళ నుంచి నువ్వెన్ని ప్రయత్నాలు చేసినా రాలేదు గాని ఇక్కడి కొచ్చి మూడ్నెల్లవ్వ కుండానే వుద్యోగం వచ్చేసిందంటే ఇదంతా మీ అన్నయ్య వలనే. అయన్నికోసం చాలా కష్ట పడుతున్నారు. చేసిన మేలు మర్చిపోకూడదు మరి" అంది పార్వతి విషయం విని.

ఇప్పుడొచ్చింది కేవలం ఇంటర్వ్యూకి పిలుపు మాత్రమేననీ, వుద్యోగం ఇంకా వచ్చినట్టు కాదనీ చెబుదామనుకుని మానేశాడు "ఈసారి రాక ఎక్కడికి పోతుందిలే" అనుకుని.

తనకు తెలిసిన అన్ని సోర్సెస్ ద్వారాగూ ఈ జాబ్‌కి ప్రయత్నించాలనీ, పరిమిత అభ్యర్థులు గనుక పోటీ తక్కువనీ భావించి వాసుతో చెబితే వద్దంటాడనీ అతడ్తో చెప్పకుండా కామేశ్వరరావుగారింటికెళ్ళాడు. విషయమంతా చెప్పి సాయాన్ని అర్థించాడు విశ్వం.

"చాలా సంతోషమోయ్. కాల్ రాగానే తిన్నగా నా దగ్గరికొచ్చి చాలా మంచి పని చేశావోయ్. సెక్రటేరియట్లో మనవాళ్ళు చాలామంది వున్నారు. అందులో ఎవరు తలచుకున్నా నీ పని అయిపోయినట్లే. మీ బ్రదర్ అర్థం చేసుకోడుగానీ మన కుల సంఘం లాటి వాటిల్లో బాగా తోడ్పడుతుందోయ్. ఒక అసిస్టెంట్ సెక్రటరీకి నేనో లెటర్ రాసిస్తాను. నువ్వుకూడా చెప్పు. ఇప్పుడు రావాలనే మాశాననీ ఆఫీసు పనిమవడంవల్ల రాలేకపోయాననీ రేపో ఎల్లుండో కలుస్తాననీ చెప్పవోయ్. లాంటి విషయాల్లో కాస్త లౌక్యం కుడా ఉపయోగించాలోయ్. ఆయన తప్పకుండా హెల్ప్ చేస్తాళ్ళే" అని లెటర్ రాసిచ్చారు.

"ఇంతకీ ఇంటర్వ్యూ ఎప్పుడన్నావ్?"

'రేపు ఉదయం పదిన్నరకండి"

"ఆహా. సర్లే ఈలోగా నాకు తెలిసిన మన మంత్రిగారి చెవిలో కూడా ఓ మాట వేస్తాను. అన్ని రకాలగానూ ప్రయత్నించడం మంచిది కదా. ఏమంటావ్?"

"అవునండి"

వారి సంభాషణ మధ్యలో వచ్చిన కరుణ విషయాన్నర్థం చేసుకుని చాలా సంతోషించింది.

"ఈ సిఫారసులవల్ల కాకపోయినా మీ ప్రతిభ వల్ల తప్పకుండా ఆ వుద్యోగం మీకేవస్తుంది" అంది తమ మధ్య పెరిగిన స్నేహాన్ని పురస్కరించుకుని.

ఈమధ్య అంటే తన మాటపై తన ప్రోత్సాహంతో రచనా వ్యాసంగం మొదలు పెట్టేక ఆమె మొఖంలో ఒక విధమైన కళాకాంతీ వుత్సాహం చిందులేస్తుండటం విశ్వమేకాదు కామేశ్వరరావు గారూ గుర్తించారుగానీ ఇద్దరూ రెండురకాల కారణాలు చెప్పకున్నారు!

వారికి తన కృతజ్ఞతలు చెప్పి సిటీకెళ్ళాడు.

న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని శివరావు గారి బ్లాక్‌లోకెళ్ళాడు.

శివరావుగారు లేరు. ఆయన భార్య వుంది. కానామె ఇదివరకట్లా ఫ్రీగా మాట్లాడలేదు. కొంచెం హోదాతో గర్వంగా మాట్లాడినట్టనిపించి ఇదిగా ఫీలయ్యాడతడు.

మాట లెక్కువగా పొడిగించకుండా వచ్చిన పని సూటిగా చెప్పేడు "రేపు ఇంటర్వ్యూ అత్తా. నేవచ్చి వెళ్ళినట్టు చెప్ప కొంచెం..."

"రేపొద్దుటేనో ఎప్పుడో వచ్చి నువ్వే చెప్పరాదూ. నువ్వు చెబితేనే బాగుంటుందిగా" అందావిడ మిఠాయి కిళ్ళీ నములుతూ కాళ్ళాడిస్తూ.

మరింకేం అన్లేక రేపొద్దుటే వచ్చి కలుస్తానని చెప్పి వచ్చేశాడు విశ్వం.

ఆ రాత్రి అతడు నిద్ర పోలేదు ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురు మాస్తుండిపోయాడు!

ఎట్టకేలకు తూర్పున వెలుగురేఖలు విచ్చుకున్నాయ్.

అప్పటికే విశ్వం స్నానాదులు ముగించి సిద్ధమైపోయాడు. వాసుని లేపి వెళ్ళొస్తానని చెప్పేడు "కంగారు పడకుండా జాగ్రత్తగా ఇంటర్వ్యూ చెయ్యరా. నా ఫ్రెండ్స్ ద్వారా రికమెండేషన్ చేయించాన్లే తప్పకుండా సెలక్టవుతావ్"

"కొంచెం సేపుంటే కాఫీ కాసిద్దును...." అంది పార్వతి లోపల్నుంచే.

"ఫర్వాలేదులే వదినా. వస్తానూ"

మరో రెండు గంటలకి శివరావు గారింట్లో అసహనంగా కూర్చుని వున్నాడు వాచీ వంక మాస్తూ విశ్వం.

మరో పది నిమిషాలకి ఆవులిస్తూ లేచొచ్చారు శివరావుగారు.

"తెల్లవారందే వచ్చావేంరా"

విషయమంతా ఏకరువు పెట్టాడు విశ్వం.

"నేను చెబుతాన్లే. ఇంటర్వ్యూ అయ్యాక వచ్చి కనబడు.

ఆ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ పేరేమిటో, ఇంటర్వ్యూ చేసిన వారి పేర్లేమిటో కనుక్కురా"

ఆ మాటలకే పరమానందపడి వచ్చేసి సెక్రటేరియట్‌కి పరుగెత్తాడు కడుపులో కాఫీనీళ్ళైనా పోసుకోకుండా.

అప్పటికే ఇంటర్వ్యూ తాలూకు అభ్యర్థులంతా వచ్చేశారు. మీ క్వాలిఫికేషన్ ఏమిటి? ఎక్స్‌పీరియన్స్ వుందా? రికమెండేషన్ వుందా? అని ఒకర్నొకరు అడుక్కొంటున్నారు. ఆ వివరిది లేదని అంతా అంటున్నా అంతా తమకు వీలైన రీతిలో ప్రయత్నిస్తున్నట్టు అర్థమయ్యింది విశ్వానికి.

అందర్లోనూ ఏదో ఆత్రుత! కంగారు! భయం!

పెదాలార్చుకు పోతోంటే నాలిక తడి చేసుకునే వాళ్ళూ, మాటి మాటికీ టాయిలెట్ రూము కెళ్ళి మొఖానికింత పౌడర్ పులుముకొచ్చే వాళ్ళు, జనరల్ నాలెడ్జి పుస్తకాలు తిరగేసే వాళ్ళూ, పోస్టుల వివరాల గురించి ఎంక్వయిరీ చేసేవాళ్ళూ. సెలక్టయ్యేట్లు మాడమని దేవుడికి ముడుపులు కట్టే వాళ్ళూ, బాబాల్నీ, 'అమ్మ'ల్నీ ధైర్యాన్నిమ్మంటూ ప్రార్థించేవాళ్ళు అంతా అదో లోకంలా వుంది. కాని అందరి లక్ష్యమూ ఒక్కటే!

విశ్వానికిది మొదటి ఇంటర్వ్యూ కాకపోవటంతో కాస్త నిబ్బరంగానే వున్నాడన్చెప్పాలి.

అతడు మొదటిసారిగా మూడేళ్ళ క్రితం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ద్వారా బస్సు కండక్టర్ పోస్టుకి ఇంటర్వ్యూకి పిలవగా వెళ్ళాడు. పెండింగ్ లిస్ట్‌లో వున్న వాళ్ళు తమకిచ్చేకగాని కొత్త వాళ్ళని పిలవకూడదంటూ కోర్టు నుండి స్టే తెచ్చుకోవడంతో ఆ ఇంటర్వ్యూ అర్థాంతరంగా ముగిసిపోయింది.

తర్వాత ఓ జాతీయ బ్యాంకూ, ఓ ప్రైవేటు బ్యాంకూ గుమస్తా పోస్టులకి నిర్వహించిన పరీక్షల్లో వుత్తీర్ణుడై ఇంటర్వ్యూలకు హాజరయ్యాడు గానీ అదృష్టం అతడ్ని వరించలేదు.

ఓ దినపత్రికలో సబ్ ఎడిటర్ పోస్టుకీ, ఓ మెడికల్ రిప్రజెంటేటివ్ పోస్టుకీ కూడా ఇంటర్వ్యూ చేయబడ్డాడుగాని అవీ అతడికి రాలేదు.

ఆర్నెల్ల క్రితం ఓ పెద్ద ఫర్మ్ తాలూకు ఆఫీసులో క్లర్క్ పోస్ట్‌కి వైజాగ్ వెళ్ళి వచ్చాడు కాని నెల తిరక్కుండానే రిగ్రేట్ లెటరందుకోవాల్సి వచ్చింది.

ఈ అనుభవాలదృష్ట్యా ఇంటర్వ్యూలో సెలక్ట్ కావడానికి అభ్యర్థి ప్రతిభ గాక ఇతర విషయాలు ముఖ్యపాత్ర ధరిస్తాయన్న నిర్ణయానికొచ్చేశాడు విశ్వం. అంచేతే అన్ని రకాలగానూ ప్రయత్నాలు చేస్తున్నాడు. అన్నీ అనుకూలంగానే వున్నాయి గనుక తమకూడా



11. తల ముందుభాగంలోని వెంట్రుకల్ని వెనక్కు దువ్వి వెనకవైపు వాటిని ఒక చోట చేర్చాలి. అటుతర్వాత వాటిని ఆరు భాగాలుగా విడదీసి ఒక భాగాన్ని నడుమ ఉండగా మట్టే మిగతా భాగాల్ని దాని చుట్టూ ఉండలుగా అమర్చుకోవాలి. గట్టిగా పిన్ చేసుకోవాలి.

ఇంటర్వ్యూ బాగా చేస్తే జాబ్ గ్యారంటీ అని చూస్తున్నాడు. వాళ్ళు ప్రశ్నలేస్తే ఫరవాలేదు గాని టైపు చెయ్యమంటే కొంచెం ఇబ్బందేమో! కీబోర్డు మీద వేళ్లు అన్ని ఏళ్ళు అవుతోందని మదన పడుతున్నాడు. నిన్న ఏదో ఇన్‌స్టిట్యూట్‌కెళ్ళి ఓ రెండు గంటల పాటు ప్రాక్టీసు చెయ్యాల్సిందని బాధ పడ్డాడు కూడా.

టైము పదకొండున్నర అవుతోంది కాని వాళ్ళ అతీగతీ పట్టించుకున్న వాళ్ళెక్కళ్ళూ లేరు.

అదే డిపార్ట్‌టమెంట్లో పని చేస్తోన్న ఓ క్లర్క్‌ని మాటల్లోకి దించాడు మెల్లగా. ఎవర్తో రికమెండేషన్ చేయిస్తే పనవుతుందని ప్రశ్నించాడు.

"టైమండీ టైమునిబట్టి పోతుంటుందంతా. అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ మీద సంతకాలైపోయాక డిస్పాచ్ చేసెయ్యబోయే ఆఖరి క్షణాల్లో టైపిస్ట్స్ మారొచ్చు. ఆర్డర్సు మారొచ్చు. సెక్రటరీచేత చెప్పిస్తేపనవ్వొచ్చు. మంత్రిగారి చేత చెప్పిస్తే భేషుగ్గా అవ్వొచ్చు. ఇక ముఖ్యమంత్రి అయితే లేని పోస్టు క్రియేట్ చేసి మరీ వేసుకుంటారు. అంచేత మన టైమ్ బావుండాలి"

"థాంక్యూ"

ఇంకో గంటకి అభ్యర్థుల్ని పిలిచి టైపు స్పీడ్ టెస్ట్ పెట్టారు. ముందు వేళ్ళు వణికి తడబడ్డా తర్వాత టైపు బాగానే చేశాడు విశ్వం. తర్వాత పేరూ వూరూ అడుగుతూ నామకా ఇంటర్వ్యూ చేశారు.

ఆ తరువాత పూర్తవ్వగానే కామేశ్వరరావుగారు లెటర్ రాసిచ్చిన అసిస్టెంట్ సెక్రటరీ దగ్గరికెళ్ళాడు విశ్వం.

"కామేశ్వరరావుగారు పంపారా? వెరీగుడ్. ఆయన బావున్నారా?"

"బాగున్నారండి. ఇవాళో రేపో వచ్చి కలుస్తానన్నారండి"

"సరే. ఇంటర్వ్యూ బాగా చేశావా?"

"చేశానండి"

"నేను ఫోన్ చేసి ఆ సెక్రటరీకి చెబుతాలే"

"థాంక్యూసార్. వస్తాన్సార్"

ఉప్పొంగినవుత్సాహంతో సెక్రటేరియట్ నుంచి బయటబడి శివరావుగారింటి కెళ్ళాడు.

శివరావుగార్లేరు. వుస్సురంటూ కేంటీన్లో భోంచేసి వచ్చి కూర్చున్నాడు ఎప్పటికో ముగ్గురు పెద్ద మనుషుల్తో కలిసొచ్చారాయన. వస్తూనే పేకాట ప మాధిలో కూర్చున్నారు నలుగురూ.

"ఏమిటి విశేషం?" మధ్యలో ఆడిగారు పేకముక్క లేస్తూ.

ఇంటర్వ్యూ గురించి చెప్పి రికమండ్ చెయ్యమని కోరాడు.

"తప్పుల్లేకుండా టైపు చేశావు కదా? అడిగిన ప్రశ్నలన్నిటికీ సరైన జవాబులిచ్చావు కదా. మెరిట్ కాకపోతే మనం చెప్పకూడదు. మన మాట తీసెయ్యలేక పని చేస్తారనుకో కాని బొత్తిగా ఇలాటి పూర్ కేండిడేట్ గురించి చెప్పేరేవిటి యమ్మెల్యే గారనుకుంటారు కదా?"

తలూపి "అన్నిట్లకీ బాగానే చెప్పానండీ. మీరు కాస్త చెబితే..." అనినాన్నాడు.

"నీక్కాకపోతే ఇంకెవరికి చెబుతా ? నా వివరాలన్నీ ఓ కాగితం మీద రాసియ్యి మాద్దాం"

రాసిచ్చి వస్తూ అనుకున్నాడు విశ్వం ఇన్నాళ్ళకి తన జీవితంలో నవోదయం రాబోతోందని!

11

తనెళ్ళిన ఇంటర్వ్యూ గురించీ చేసిన ప్రయత్నాల గురించీ తండ్రికి వివరంగా రాసి తప్పకుండా సెలక్టవుతానన్న ఆశాభావాన్ని వ్యక్తపరచి ఓ వంద రూపాయలు పంపించమంటూ వుత్తరం రాశాడు విశ్వం.

దగ్గర్లోని పోస్టాఫీస్‌కెళ్ళి పోస్టు చేసి వస్తోంటే కరుణ ఎదురయ్యింది. ఆమె చేతిలో రెండు కవర్లున్నాయ్.

"హలో" విశ్వం పలకరించాడు.

"నిన్న ఇంటర్వ్యూ బాగా చేశావు కదూ? పార్టీ ఇవ్వాల్సిందే"

"ఇవ్వక తప్పదులెండి. గ్యారంటీగా వస్తుందనుకుంటున్నా"

"కంగ్రాట్యులేషన్స్"

"థాంక్యూ. ఆ కవర్లేమిటి? పత్రికలకి పంపిస్తున్నారా?"

కొంచెం సిగ్గుపడుతూ అంది అవునండీ. అచ్చవుతున్నాయా లేదా అని చూడకుండా రాసేసి పత్రికల మీదకి దండయాత్ర చేయించడం మన కర్తవ్యం అన్నారుగా. అంచేత రోజూ ఏదో ఒకటి రాసేస్తూ పోస్టు చేసేస్తున్నాను. కొన్ని తిరుగుటపాలో వచ్చేస్తున్నాయనుకోండి"

"కొన్నే తిరిగి వస్తున్నాయి అంటే కొన్ని నచ్చబట్టే తిరిగి రావడం లేదన్నమాట. వెల్. వెరీగుడ్ ప్రోగ్రెస్. ఇలాగే రాస్తోంటే మీ చెయ్యిబాగా తిరుగుతుంది. త్వరలోనే పెద్ద రచయిత్రి అయిపోవడం ఖాయం"

"చెయ్యి తిరగటం సంగతేమోగాని చెయ్యి పడిపోతోందండీ ఫెయిర్ చేసేసరికి"

ఆమెతోబాటు తనూ నవ్వేశాడు గట్టిగా.

"ఫర్లేదు. మీరూ పెద్ద జోక్ లేసేస్తున్నారు"

"ఇదంతా మీ చలవే కదా"

"నాదేముందండీ. అగ్గిపుల్లగీశాన్నేను. దాంతో మీరే అంటించుకుని వెలుగుతున్నారు"

"కొన్ని రసాయనిక ప్రక్రియలకి ఆమాత్రం వేడి సరిపోతుందనుకోండి. అలాగని ఆ వేడి లేక పోతే నో యాక్షన్ కదా"

"పోనీ అలాగే అనుకోండి. మీ మెదడులోని ప్రతిభని కప్పిన పొరల్ని తుడిచేశాన్నేను. సరేనా?"

"తుడవటమే కాదండీ ఆయిల్ కూడా పోసి స్టార్ట్ చేశారు"

"బావుంది. నా వీపు మీరూ, మీ వీపు నేనూ గోక్కోవడమేనా?"

ఇద్దరూ మరోసారి హాయిగా నవ్వేసుకున్నారు.

"ఒక్క క్షణం వుండండి పోస్టుచేసి వచ్చేస్తాను" అంటూ పోస్టాఫీసులోకెళ్ళి కవర్లని తూకం వేయించి స్టాంపులంటించి బాక్సులో పడేసి వచ్చింది "పదండి" అంటూ.

ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ వస్తోంటే ఓ షాపులో ఉన్న కామేశ్వరరావుగారు వారిని గమనించడం ఆ ఇద్దరూ గమనించలేదు!

ముందుగా కరుణా వాళ్ళిల్లు రావడంతో ఆమె ఆగిపోయింది. అతడు ముందుకు నడిచాడు.

* * * * *

విశ్వం మనస్సంతా అశాంతిగా వుంది. సెక్రటేరియట్ జాబ్ సంగతి తేలలేదు. రాధ దగ్గర్నుంచి వుత్తరం రాలేదు. వాటికి తోడు వాసు భార్య పార్వతి ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది. బజారు పనులు చెబుతోంది. పిల్లల్ని కాన్వెంటుకి తీసుకెళ్ళమంటోంది. ఇంగ్లీషులో వంటల పుస్తకం చదివి తెలుగులో చెప్పమంటోంది. కొన్నిసార్లు కాయగూరలవీ తెమ్మంటుంది కాని డబ్బులివ్వదు. ఇక విసుక్కోవడాలు సరేసరి.

వీటన్నిటి మధ్యా కాస్త ప్రశాంతంగా వుండేది కరుణ సన్నిధిలోనే. అందువల్ల వీలైనన్ని ఎక్కువసార్లు అతడామె ఇంటికి వెళ్ళడం, ఆమె చదివిన పత్రికల గురించీ, రాసిన కథల గురించీ చర్చించడం చేస్తున్నాడు.

ప్రభాకర్‌కి ఫుడ్ కార్పొరేషన్లో వుద్యోగం రావడంతో నిజామాబాద్ వెళ్ళిపోయాడు. కామేశ్వరరావు గారు ఇంట్లో వుండే సమయం తక్కువ. అంచేత వారి స్నేహానికి అడ్డువుల్ల వేసే వాళ్ళే లేకపోయారు. వాళ్ళూ అలాగే అనుకుంటున్నారుగాని తమ చుట్టూ సంఘం వుందనీ అది వేయి కళ్ళతో తమని నిరంతరం పరీక్షిస్తూ ఏ చిన్న తప్పు దొరికినా ఈటెల్తో దాడి చేస్తుందనీ వాళ్ళు మరచిపోయారు!

అవాళ తప్పనిసరిగా సెక్రటేరియట్ నుంచో రాధ దగ్గర్నుంచో లేక రెండు చోట్ల నుంచీనో జవాబు వస్తుందని పోస్టుమేన్ వచ్చే వరకూ ఆశ



12. ఫోటోలో చూపినట్టుగా శిగకు క్రింది వైపున ఓ పువ్వును తురుముకోవచ్చు.

గా చూసి నిరాశ పడ్డాడు. ఇంట్లో వుండబుద్ధికాక బట్టలేసుకొంటోంటే "శ్త్రైబరీ కెళుతున్నట్టున్నావ్ బుజ్జీని బాబునీ తీసుకెళ్ళకూడదూ పని చేసుకోనివ్వకుండా విసిగిస్తున్నారూ" అంది పార్వతి.

"అబ్బే అక్కడికెక్కడు వదినా కొంచెం పనుండీ..."

"వుద్యోగం సద్యోగం లేని వాళ్ళక్కూడా ఏం పన్లో ఏం తిరుగుళ్ళో!"

తలొంచుకునొచ్చేశాడు విశ్వం ఆ మాటలు బాణాలతడి హృదయాన్ని తూట్లు పొడుస్తున్నా! అవునుమరి. వాళ్ళ.మీద ఆధారపడ్డప్పుడు వాళ్ళేమన్నా ఎలా చూసినా భరించాలి. తనకాళ్ళ మీద తను నిలబడగలిగే రోజొచ్చే వరకూ ఈ నరకం తప్పదు!

ఆలోచిస్తూ అడుగులో అడుగు వేసుకుంటూ కామేశ్వరరావు గారింటి కెళ్ళాడు విశ్వం.

"వచ్చారా? రండిరండి మీ కోసమే ఎదురుచూస్తున్నా. కూర్చోండిప్పుడే వస్తాను" అంటూ గాలిలో తేలుతున్నట్టుగా లోపలికెళ్ళింది కరుణ.

ఆమె మాటలకీ, ప్రవర్తనకీ ఆమెలో వచ్చిన మార్పుకీ ఆమితాశ్చర్యపడ్డాడతడు. ఇన్నిసార్లు తనొచ్చినా తనని చూడగానే ఆమె మొఖం ప్రఫుల్లమయ్యేమాట నిజమేకాని ఎప్పుడూ ఇలా మీకోసం ఎదురు చూస్తున్నానన్లేదు. ఇలా ఆనందంతో తేలిపోతూ పరుగులు పెట్టనూ లేదు. మరింత మార్పుకి కారణమేమై వుంటుంది?

"ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?"

ఆమె కొత్త అందాలతో అణచుకుందామన్నా అణగని ఆనందంతో మెరిసిపోతుండటం చూసి విస్తుబోతూ అన్నాడు మీ మాటల్లోని సస్పెన్స్ గురించి..." ఇంకా ఏదో అనబోయి అతిచనువు తీసుకుంటున్నానేమో నని ఆగిపోయాడు.

"ఈ స్వీట్ తీసుకోండి సస్పెన్స్ విడిపోతుంది"

"వూహూ. నా మట్టి బుర్ర కేం తట్టడం లేదు"

"మీదే మట్టిబుర్రయితే ఇహ నా బుర్ర సంగతి చెప్పాలా?"

"బుర్రలకథ వదిలేసి విశేషమేమిటో చెప్పండి" "స్వీట్ కొరుకుతూ అన్నాడు.

"మీ వల్ల నేనివాళ నా జన్మలో పొందనంత ఆనందాన్నుభవిస్తున్నాను"

"ఆ తెల్సిపోయిందండోయ్. మీ కథ అచ్చయ్యింది. యామై కరెక్ట్?"

"మీ రెప్పుడూ కరెక్టేనండీ. కానింకా కథ అచ్చవ్వలేదు. అచ్చవ్వబోతోందని వార్త వచ్చింది.

"కంగ్రాట్యులేషన్స్"

"ఒక వ్యాసం మాత్రం అచ్చయ్యింది" వీక్లీ అందిస్తూ అంది.

"డబుల్ కంగ్రాట్యులేషన్స్"

"నేనే మీకు చెప్పాలి మీ సహాయానికీ, ప్రోత్సాహానికీ"

"ఎలాగైతేనేం శ్రీకారం చుట్టేరు గనుక ఇక మీకు ఢోకా వుండదు. త్వరలోనే మీరు పాఠకుల అభిమాన ఆరాధ్య రచయిత్రి అయిపోవడం ఖాయం. పత్రికల వాళ్ళూ పబ్లిషర్లూ మీ నవలల కోసం క్యూలో నిలబట్టం తథ్యం"

"అదంతా మీ అభిమానం. అంతే తప్ప నేనేమిటీ పెద్ద రచయిత్రి నవడం ఏమిటీ చెప్పండి?"

"మీరా మాటంటే నే నొప్పుకోను"

'సరే ఆ మాట వదిలేస్తున్నాన్లెండి. ఇదివరకు ఇంట్లో ఒంటరిగా బిక్కుబిక్కుమంటూ వుంటూ కష్టం మీద పొద్దు పుచ్చేదాన్ని. అటువంటిది మీ సహచర్యంవల్ల సాహిత్యం మీద ఆసక్తి రాయలన్న తపనా కలగటంతో ఇప్పుడు టైమే చాలటం లేదు. నా కథ అచ్చవుతోందని తెలిశాక ఫరవాలేదు నేనూ రచయిత్రిని కాగలనన్న ధైర్యం వచ్చింది. దీనికంతటికీ కారణమైన మీకు నా కృతజ్ఞతలెలా చెప్పాలో తెలటంలేదు"

ఆమె కళ్ళల్లో తనయెడ ఆరాధన భావం మధ్యమధ్య తళుక్కుమని మెరుస్తూండటం గమనించి తుళ్ళిపడ్డాడు విశ్వం. తను ఆమెలో లేనిపోని ఆశలు కల్పిస్తున్నాడేమోనని సందేహంగా చూశాడో అరక్షణం. అంతలోనే అదంతా తన వూహ అని కొట్టేసుకున్నాడు.

"అదిగో అప్పుడే పెద్ద మాటలు మాట్లాడేస్తున్నారు. నే చెప్పలేదూ మీరు తప్పకుండా పెద్ద రచయిత్రి అవుతారని, అదిసరే ఇప్పుడేం రాస్తున్నారు?" అడిగాడు.

"చెబుతా నొక్క నిముషం" అంటూ లోపలికెళ్ళి ఫ్లాస్కులోని టీ రెండు కప్పుల్లోకి ఒంపి తెచ్చి అతడికో కప్పు అందిచ్చింది.

ఓ కథ ప్లాట్ గురించి దాని ముఖ్యోద్దేశ్యం గురించి చెప్పింది కరుణ. అతడు దాన్ని మార్చాడు. చాలా మార్చాడు ఆఖరికి ముఖ్యోద్దేశ్యాన్నికూడా మార్చాడు. అయినా ఆమె ఏమీ ఇదవ్వలేదు. ఎందుకంటే అతడి మాటంటే ఆమె కెంతోగురి. ఎంత లోప భూయిష్టంగా కన్పించినా అతడి కెదురు చెప్పడం ఆమె కిష్టముండదు. అతడు చెప్పినట్టు నడవటమే ఆమె కెంతో బావుంటుంది.

ఈ సంగతి విశ్వం గమనించడమే కాదు అందుకు చాలా సంతోషించాడు కూడా. ఆమె అంటే ఏదో తెలీని ఇష్టం కూడా కలిగింది. ఆమెలా రాధ ఉండనందుకు కొంచెంగా బాధలాంటిది కలిగిందికూడా.

రాధ ఇతరులతో వాదించినట్టుగానే తనతోనూ వాదిస్తుంది. ఒకవేళ తన వాదం బలహీనంగా కన్పిస్తే ఏకి పారేస్తుందిగాని తన మాటలకి ప్రత్యేక గౌరవం ఇవ్వదు. ఆ పద్ధతి విశ్వానికంతగా నచ్చదు. ఒక్కోసారామెతో వాదించడానికి జంకుతుంటాడుకూడా!

జలపాతంలా తుళ్ళిపడే రాధ ప్రశాంతంగా ప్రవహించే నదిలాంటి కరుణలా వుండివుంటే ఎంత బావుండేదో అనుకున్నాడు విశ్వం.

12

పోస్టుమేన్ విశ్వానికి రెండుత్తరాలిచ్చి వెళ్ళిపోయాడు.

ఉద్యోగ ప్రయత్నాల గురించి వివరాలు రాయమంటూ డబ్బు త్వరలో పంపిస్తానంటూ రాశాడు తండ్రి ఒక ఉత్తరంలో.

"నాకూ రాయాలనే వుంది నాన్నా. కాని వలానా దానికి అప్లై చేశాననీ ఇంటర్వ్యూ కెళ్ళాననీ అదనీ ఇదనీ రాసి పుత్సుకత కలిగించి ఆశ రగిలించి అది రాలేదు ఇంకోటి ప్రయత్నిస్తున్నానంటూ విముఖం పెట్టుకుని రాయగలను చెప్పు? నాలాగే మిమ్మల్ని టెన్షన్ లో బంధించడం ఇష్టంలేక ఉత్తరాలు తగ్గించాను నాన్నా" అనుకుంటూ రాధ దగ్గర్నుంచొచ్చిన రెండో వుత్తరం తెరిచాడు.



13. ఫోటోలో చూపినట్టుగా పువ్వుల్ని రెండో మట్టులో అమర్చుకోవాలి.

సమయానికి బస్టాండు కొచ్చి వీడ్కోలు చెప్పలేకపోయినందుకు చింతిస్తూ వుత్తరం ఆలస్యంగా రాసినందుకు కోపిస్తూ, ఫస్ట్ క్లాస్ డిగ్రీ వాడివి గనుక త్వరగా వుద్యోగం వస్తుందని ఆశిస్తూ ఉగాది కొస్తావు కదు అంటూ ముగించింది రాధ.

పదే పదే చదివాడా వుత్తరాన్ని. అందులోని ప్రతి అక్షరం తనయెడ ప్రేమను ప్రదర్శిస్తూండటం చూసి తనామధ్య ఏదోలా కలగని వెధవలా ఆలోచించినందుకు సిగ్గుపడ్డాడు. ఎప్పటికీ రాధ తనదే. తామిద్దర్నీ వేరు చేసే వాళ్లీ లోకంలో లేరుగాక లేరనుకున్నాడు ధృఢంగా.

"ఉత్తరాలొచ్చాయంట ఎక్కడ్నుంచీ" పార్వతి అడిగింది గదిలో కొస్తూ.

"మా నాన్న రాశారు"

"మా గురించేం రాశారేంటీ"

"మరీమరీ అడిగానని చెప్పమన్నారు"

"రెండో వుత్తరం ఎవ్వరాశారు?"

"ఓ ఫ్రెండ్...."

"ఆడా? మగా?"

"మగ స్నేహితుడే. నా ప్రయత్నాలు బాగున్నాయా అంటూ రాశాడు"

"ఆ మాత్రం దానికే ఉత్తరాలు రాయాలా ఇక్కడామాత్రం కనుక్కు



14. తల పక్కగా దువ్వి వెం(్రుకల్ని ఆరు భాగాలుగా విడదీయాలి. రెంటిని తిన్నగా రోల్ చేసి మిగతా వాటిని వాటి చుట్టూ ఉండలుగా చుట్టాలి. ఉండల్ని పెద్దవిగా అమర్చుకోవాలి.

నే వాళ్ళు లేవట్టూ!''

ఆవిడ అంతటితో వదిలినందుకు సంతోషించకుండా వుండలేక పోయాడు.

సె(్రకటేరియట్ జాబ్‌కి ఇంటర్వ్యూకెళ్ళి దాదాపు నెల కావొస్తోంది గనుక వెళ్ళి కనుక్కుంటే బావుంటుందనుకున్నాడు.

''సిటీ కెళ్తున్నాను వదినా'' అన్నాడు పార్వతితో.

''సిటీకా? వుండుండు. ఇదిగో ఈ గాజు అదేవి ఎనిమిది గాజులు తీసుకురా. మొన్న మన (పక్కింటి రెడ్డిగారమ్మాయి వేసుకురాలేదూ ఎ(రని అలాంటి వ(టా. మల్తాన్ బజార్లో అమ్ముతున్నార్ట''

''ఆవిడ గాజులు నేను మాళ్ళేదు...''

''కొత్త ఫేషన్ గాజులంటే వాళ్ళే ఇస్తార్లే...''

తలూపేడు. డబ్బిస్తుందేమోనని చూసి విట్టూర్చి బయల్దేరాడు. తన దగ్గరున్నవి పర్నాలుగు రూపాయలే మరి.

సె(్రకటేరియట్ లోకెళ్ళడానికి పాస్ కోసం అప్లై చేస్తుంటే తనతో బాటు ఇంటర్వ్యూకొచ్చినతను కన్పించాడు.

''హలో. మన ఇంటర్వ్యూ రిజల్ట్ తెలిసిందా?''

''నేమా, (ప్రకాశరావూ సెలక్టయ్యాం. మేం జాయినయ్యి వారం రోజులయ్యింది''

నీరుగారిపోయాడు ''అలాగా.. ఇంకా ఖాళీలు....''

''ముందొకటే ఖాళీ అన్నారు. తర్వాతెంచేతో ఇద్దర్ని తీసుకున్నారు. లిస్టుని ఎంప్లాయ్‌మెంట్‌కి (తిప్పి పంపేశారుకూడా''

ఒంట్లోని శక్తినంతా ఎవరో లాక్కుపోయినట్లు అన్పించింది విశ్వానికి. కళ్ళ ముందు శాఖోపశాఖలుగా విస్తరించిన ఆశావృక్షం కూకటి(వేళ్ళతో కూలిపోయింది!

నీరసం, నిస్పృత్తునా ఆవరించగా కొంచెం సేపలాగే నిలుచుండిపోయాడు.

ఇంటర్వ్యూ కొచ్చిన వాళ్ళందరికన్నా తను మార్కుల దృష్ట్యా మెరిట్ గనుక, శివరావుగారూ, కామేశ్వరరావుగారూ, వాసూ తలో చెయ్యి వేస్తానన్నారు కనుక ఆ జాబ్ తనకి తప్పకుండా వస్తుందనుకుంటే అంతా తారుమారైపోయింది!

ఉస్సురంటూ విట్టూర్చి కళ్ళల్లో (వేలాడుతున్న కన్నీటి బొట్లను తుడుచుకుని నీరసంగా నడుస్తూ యమ్మెల్యే క్వార్టర్స్ కెళ్ళాడు.

శివరావుగారి పోర్షన్‌కి తాళం (వేలాడుతోంది!

'అన్నిటా చుక్కెదురే! తన జాతకం ఏమిటోగాని!' గొణుక్కున్నాడు.

సిటీ బస్సెక్కితే గాజులకి డబ్బు సరిపోదేమోనని ఎండలో మల్తాన్ బజార్ నడిచెళ్ళి నాలుగు చోట్ల చూసి గాజులు కొన్నాడు. బస్సు టిక్కెట్టుకి సరిపడా చిల్లర మా(తం మిగిలింది!

విశ్వం ఇంటికెళ్ళే సరికి వాసు ఇంట్లోనే వున్నాడు. కాని పలకరించలేదు. మొఖం గంటు పెట్టుక్కూర్చున్నాడు.

భార్యతో పోట్లాడేడో లేక ఇంకేం జరిగిందో అనుకుంటూ పార్వతికి తను కొనుక్కొచ్చిన గాజులిచ్చాడు.

వాటివంక చిరాకుగా చూస్తూ ''ఇలాంటి చవకరకం గాజులు తెచ్చావేం? ఇవి కాదు నేను తెమ్మంది. తెలీదంటే రెడ్డిగారమ్మాయి గాజులు తెచ్చి చూపిద్దును. ఖలే వాడిచే మొత్తానికి. చదివితే చాలదు. తెలివితేటలుండాలి. నల్లేరేపో ఎల్లుండో వెళ్లి మార్చేయకురా'' అందామె.

కన్నీళ్ళ పర్యంతమయ్యింది విశ్వానికి. మౌనంగా తలూపి తన గదిలోకి వెళ్తోంటే వాసు అన్నాడు ''కామేశ్వరరావు గారి ద్వారా (టై చేశావుటకదా? అసలు వాళ్ళ దగ్గరకెందుకెళ్ళేవు? వాళ్ళకసలే నేను ఆఫీసర్స్‌తో తిరుగుతానని కుళ్ళు. నేన్నీకు హెల్ప్ చెయ్యనన్నాననీ, అందుకే నువ్వెళ్ళి కామేశ్వరరావుగార్ని (బతిమాలావనీ, ఆయన చేస్తానని హామీ ఇచ్చాడనీ అందర్తోనూ చెబుతున్నాడాయన. నేన్నీకు చెయ్యనన్నానా?

తల అడ్డంగా ఊపాడు.

''మరాయనెందుకలా అందర్తోనూ చెబుతున్నాడూ? అసల్నాకు చెప్పకుండా ఆయన దగ్గర కెందుకెళ్ళావ్?''

తలొంచుకున్నాడు విశ్వం.

''బాగానే వుంది వరస. ఇంట్లో ఉంటున్నది కాకుండా ఇంటి పరువు బజార్లో పెడుతోంటే ఇంకేం చెప్పక్కర్లేదు'' చేతులూ, మూతీ (తిప్పింది పార్వతి.

''ఉంటే బుద్ధిగా ఉండు. లేదా వెళ్ళిపోయి వేరేగా ఉండు. నీ ఇష్టమొచ్చినట్లు ఊరేగు. అంతేకాని ఇక్కడుండి నా (పెస్టేజీ దెబ్బతినేట్టు (పవర్తిస్తే సహించేది లేదు. ఆలోచించుకోమరి'' విసురుగా బయటికెళ్ళి పోయాడు వాసు.

తల కొట్టేసినట్లన్పించింది విశ్వానికి. తనకన్నా చిన్నవాళ్ళు తననన్నేసి మాటలన్నందుకు కాదు. ఈసడించినందుకూ కాదు. తన (పమేయం కించిత్తు కూడా లేకుండానే జరిగిపోతున్న సంఘటనలకి!

కామేశ్వరరావుగారేదో సాయం చేస్తానన్నారు గనుక నాలుగు రకాలుగా (పయత్నిస్తే తప్పకుండా పనవుతుందని తను ఆశిస్తే పనవ్వలేదు సరికదా మాటవచ్చింది. ఆయనైనా వాళ్ళ మధ్య విభేదాల్లో తనవిరికించి మాట్లాట్టం ఎందుకు? ఇవేం రాజకీయాలు?

జీవితంలో (ప్రథమంగా తుడుచుకున్నా ఆగనన్ని కన్నీళ్ళొచ్చాయి విశ్వానికి!

13

పార్వతి పెద్దన్నయ్య పరంధామయ్య గారూ ఆయన భార్యా పెళ్లీడు కొచ్చిన వారి కూతురు మణీ వచ్చారు వాసూ వాళ్ళింటికి.

హైదరాబాద్‌లోనే ఉంటున్న తోడల్లుడి గృహ (పవేశానికి హాజరవడానికని బయల్దేరారు. పన్లో పనిగా చెల్లెలి సంసారాన్నీ, సిటీనీ చూడొచ్చనీ మణికి సంబంధాలు వెతకొచ్చనీ న్నాలోజులు ముందే వచ్చేశారు.

పార్వతి హడావిడికీ, అట్టహాసానికీ లోటు లేదు.

విశ్వం పడక గదిలోంచి వరండాలోకి మారింది. అయినా నొచ్చుకోలేదు. కాని పార్వతీ ఆమె వదినా కూడా తనని పనిమనిషిగా చూస్తూ పనులు చెబుతోంటే ఒళ్ళంతా బ్లేడుతో చీరి కారం పూసినట్టుగా ఉంటోంది.

పరంధామయ్య గారు కాస్త గౌరవంగానే చూస్తున్నారు. మణి రెప్పవెయ్యకుండా చూస్తూంటుంది తినేశాలా విశ్వాన్ని. తన జ్ఞాపకాల్లో తనుండటం మంచిదనుకున్నాడతడా చూపులు చూసి!

వచ్చిన వాళ్ళు ఊరికే ఉండక ''అత్త కొడుకూ కాదు, మేనత్త మొగుడూ గాదు. దారే పోయే దానయ్యని తీసుకొచ్చి నెత్తికెత్తుకున్నావేమిటే'' అంటూ పార్వతికి ధూపం వేశారు.

''పై మనిషి ఇంట్లో పడేతింటే ఇంత ఖర్చవుతుందని ఆయన అనుకోరు. ఊరికే వాళ్ళింట్లో తినటమూ అని ఇతగాడనుకోడు. నాకూ చిరెత్తుకొస్తోంది వదినా. ఇంకో న్నాలోజులు ఓపిక పట్టేక ఉన్నమాట మొఖాన కక్కేస్తాను'' అందామె.

''అదిసరే గాని ఆ అబ్బాయికి మన మణినిచ్చి చేస్తే ఎలా ఉంటుందంటావ్?'' పరంధామయ్య గారన్నారు మెల్లగా.

''ఆ ఉద్యోగం సద్యోగం లేనోడికా?! పెళ్ళాన్నెలా పోషించుకోగలడనుకున్నారు? అతగాడికి పిల్లనిచ్చి దాని కొంతు కోసేకన్నా ఏ ముష్టి వెధవకో ఇచ్చి చేస్తే ఇంతన్నం అడుక్కొచ్చైనా దాని కడుపు నింపుతాడు'' ఆయన భార్య అంది హేళనగా.

''చాల్లే ఊరుకో. వాటికెంత మాటొస్తే అంత అనెయ్యడమే? నువ్వేదో అనుకుంటున్నావుగాని కూలిన గోడలు కూలినట్టే ఉండిపోవే. ఇవాళ ఉద్యోగం లేదని ఎప్పుడూ

రీడర్స్ క్యాలెండర్

యువపాఠకులకో

విజ్ఞప్తి:

మీ ఫోటోను సెంటర్ స్ప్రెడ్‌లో చూసుకోవాలనుకుంటున్నారా? అయితే 'రీడర్స్ క్యాలెండర్'కు మీ 'బ్లాక్ అండ్ వైట్' ఫోటోను పంపండి. ప్రతి నెలా ఒక రీడర్ ఫోటోనుఎంపిక చేసి ప్రచురిస్తాం. కేబినేట్ సైజు ఫోటోలు మంచి 'ఏంగిల్స్' చూసుకుని మూడు ఫోటోలు పంపండి. ఫోటోతోపాటు మీ చిరునామా, సంరక్షకుల హామీ పత్రం తప్పనిసరి.

అమ్మాయిల ఫోటోలకు అమ్మాయి పేరు, ఊరు పేరు మాత్రం ప్రచురిస్తాం.

మీ ఫోటోలు పంపాల్సిన చిరునామా:

JYOTHI (FAMILY MONTHLY)

ఫిబ్రవరి

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28				

'జ్యోతి' పాఠకులకో అపురూప కానుక



...టుందా? చదువుకున్న వాడు ఏ రాష్ట్రమైనా ఎలాగైనా మారగలడు. ఇంతకీ ఏ ఆలోచనలో ఉన్నావ్ పార్వతీ?"

"అడిగితే పదివేలకన్నా పైసా ఎక్కువిచ్చినా దండగే" అంది పార్వతి. ఆమెకి ఆ సంబంధం బొత్తిగా ఇష్టం లేదు.

"సరే ఓసారి వాళ్ళూరెళ్ళి కదుపుతాను. మనమైనా ఎక్కువ కట్నాలిచ్చుకోలేం కదా".

అప్పుడు గుర్తొచ్చింది అన్నగారి పరిస్థితి పార్వతికి. నాలుగెకరాల భూమినీ వ్యవసాయాన్నీ నమ్ముకున్న వాళ్ళు. ముగ్గురు ఆడపిల్లల పెళ్ళిళ్ళు చెయ్యాలంటే మాటలా?

"అయితే ఇప్పుడైతేనే తక్కువ కొస్తారన్నయ్యా. మళ్ళీ ఉద్యోగం వస్తే కొండెక్కేస్తారు. ఎలాగూ మా ఇంట్లో ఉంటున్నాడు గనుక మా మాట తీసెయ్యలేరు. ఆయన కూడా చెప్పి అబ్బాయితో ఉత్తరం రాయిస్తారు. నువ్వెళ్ళి వాళ్ళనాన్నని కలుసుకో అన్నయ్యా"

"ఎలాగోలా ఒప్పించి ఆ నాలుగక్షింతలూ వేసెయ్యాలి."

వారి సంభాషణంతా విన్న విశ్వానికి వాళ్ళు తనని చక్రబంధనం వెయ్యబోతున్నారన్న సంగతి అర్థమై పోయింది.

పెళ్ళి సంగతెలా ఉన్నా ముందు సాధ్యమైనంత వెంటనే వాసూ వాళ్ళింట్లోంచి వెళ్ళి పోవాలనుకున్నాడు. ఆ మర్నాడు తన అభిప్రాయాన్ని తండ్రికి తెలియబర్చాడు కూడా.

మర్నాటి నుంచంతా ఎక్కడలేని ఆప్యాయతనీ ఒలకబోస్తోంటే నవ్వుకున్నాడు లోలోపల.

వాసు సెలవు లేదనటంతో హైదరాబాదంతా తిప్పి చూపించాల్సిన బాధ్యత విశ్వం మీద పడింది. కొరికేస్తోన్న మణీ చూపుల్నుంచీ, పార్వతిసారకాయ కోతల్నుంచీ తప్పించుకుంటూ స్వంత డబ్బుతో సిటీ బస్సుల్లో తిప్పి అన్నీ చూపించక తప్పింది కాదతడికి!

సిటీలో పని ముగించుకుని వెళ్దామనుకునే సరికి అవాళ యూనివర్శిటీలో కాన్వొకేషన్ జరగబోతోందని గుర్తొచ్చింది విశ్వానికి. ఇద్దరు ప్రముఖ శాస్త్రజ్ఞులు కూడా వస్తున్నారనే వార్త చదవడంతో వారి ఉపన్యాసం విందామని వెళ్ళాడు.

అతడెళ్ళే సరికి పట్టాల ప్రదానం అయిపోయింది. ఒక శాస్త్రజ్ఞుడు ప్రసంగిస్తున్నారు. ఆధ్యాత్మిక భావాలనీ, విజ్ఞాన శాస్త్రాన్నీ సమదృష్టితో చూడాలంటూ ఆయన ఉపన్యసించేక కేంద్ర మంత్రిగారు లేచారు.

"మహాజనులందరికీ నా నమస్కారాలు. ఇంతక్రితమే ఎందరో యువతీ యువకులు డిగ్రీలు తీసుకున్నారు. వారిలో యువతులు కూడా చెప్పుకో దగ్గ సంఖ్యలో ఉండటం నిజంగా గర్వకారణం. దేశంలో ప్రతి ఏటా వేలాది మంది బాచిలర్ డిగ్రీలూ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలూ, ఇంకా డిప్లమోలూ తీసుకుంటున్నారు. అందుకు సంతోషమే. కాదనను. కాని వాళ్ళంతా ఉద్యోగాలు కావాలంటే చూపడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో నిరుద్యోగం అనేది ప్రతిదేశంలోనూ ఉన్న విషయం మీకు గుర్తు చేస్తున్నాను. అంచేత డిగ్రీలు తీసుకున్న వాళ్ళు ఉద్యోగార్థం ప్రభుత్వం మీద ఆధారపడకూడదని మనవి చేస్తున్నాను.."

"మరేం జెయ్యాలి?" సభికుల్లోంచి ఎవరో ప్రశ్నించారు గట్టిగా.

"అదే చెప్పబోతున్నాను. చదువులు కేవలం ఉద్యోగార్జనకే గాక విజ్ఞాన సంపాదనకి కూడా అని గ్రహించినప్పుడు సమస్య ఇట్టే విడిపోతుంది. ఇంక బతకడానికెన్నో మార్గాలున్నాయ్. బ్యాంకుల సహకారంతోగాని స్వయంగా గాని పరిశ్రమలు స్థాపించవచ్చు. వ్యాపారాలు చెయ్యొచ్చు. పల్లెటూళ్ళ కెళ్ళి వ్యవసాయం చెయ్యొచ్చు. ఇంకా..."

దున్నే రైతుకి భూమే లేదు మరెవరో అరిచారు.

"అదీ ఒప్పుకుంటున్నాను. అందుకే భూ సంస్కరణలు తీసుకొచ్చి అసమానతలు తొలగించాలనే కృతనిశ్చయంతో ఉన్నాం. అందువల్ల ఇంతక్రితం డిగ్రీలు తీసుకున్న భావి పౌరులంతా ఉద్యోగాల కోసం ప్రభుత్వం మీద ఆధారపడకుండా.."

ఆయన ఉపన్యాసం పూర్తవ్వకుండానే "ఉయ్‌వాంట్ జాబ్స్" అని పది కంఠాలు ప్రమోగాయ్.

"మాకుద్యోగాలు కావాలి!" మరికొందరు కలిశారు.

"ఉయ్ వాంట్ జాబ్స్ టు లివ్"

"బతుకు తెరువు చూపించండి"

"నిరుద్యోగాన్ని రూపు మాపలేని అసమర్థ ప్రభుత్వం రాజీనామా చెయ్యాలి!"

"ఉయ్ వాంట్ జాబ్స్. ఉయ్ డోంట్ వాంట్ డిగ్రీ పేపర్స్" స్టేజి మీదకెళ్తూ అరిచారు కొందరు యువకులు.

ఈ డిగ్రీ కాగితాలు మా కొద్దు. తిండి పెట్టే మార్గం చూపండి.

అప్పుడే డిగ్రీలు తీసుకున్న వాళ్ళూ, ఇదివరకే తీసుకున్న నిరుద్యోగులూ అంతా లేచారు. నినాదాలతో హాలు మార్మోగింది.

"నేటి విద్యార్థులే రేపటి నిరుద్యోగులు" "నేటి నిరుద్యోగులే రేపు రైళ్ళ క్రింద తలలు పెట్టే నిర్భాగ్యులు" ఎన్నో వ్యాఖ్యానాలు! మరెన్నో నినాదాలు!

సభ చెదిరిపోయింది.

స్టేజి మీదకెక్కి కొందరు నినాదాలు చేస్తున్నారు. కొందరు డిగ్రీ పట్టాలు చించేస్తున్నారు. మరి కొందరు ఫర్నిచర్ని నాశనం చేస్తున్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే అశాంతితో, అసంతృప్తితో, ఆవేదనతో యువత తిరగబడింది!

పోలీసులు లాఠీలతో చొచ్చుకొచ్చారు. వారి బూట్ల శబ్దాలతో, లాఠీల విజృంభణతో విద్యార్థుల యువకుల హాహాకారాలతో విశ్వవిద్యాలయం ప్రతిధ్వనించింది!

ఓ నాలుగు దెబ్బలుతిని తప్పించుకుని పారిపోయాడు విశ్వం. కొంతదూరం వెళ్ళి ఆగాడు ఒగరుస్తూ ప్రక్క గోడ మీద నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి ఇవ్వాలి అంటూ రాసి ఉంది.

అటువంటి పరిస్థితిలోనూ అతడికి నవ్వొచ్చింది. నిరుద్యోగ భృతి ఇవ్వనక్కర్లేదు. కనీసం ప్రభుత్వ సంస్థల్లోని ఉద్యోగాలకి అప్లై చెయ్యడానికి 'ఫీజు' వసూలు చెయ్యకుండా చూస్తే అదే పదివేలు!

మరో రెండడుగులేసి ఆగాడు. ఆ విశ్వవిద్యాలయ గోడల్నిండా ఎర్రటి అక్షరాల నినాదాల పరంపర ఆపిందతణ్ణి.

"సాయుధ పోరాటమే ఏకైక మార్గం"

"అవినీతిని అందలమెక్కిస్తోన్న ఈ దుష్ట వ్యవస్థని కూకటి వేళ్ళతో పెళ్లగించండి"

"గుమస్తాలని తయారుచేసే విద్యావిధానం మారాలి!"

"కసిగా శత్రువు శిరస్సు నరకగలిగినవాడే నేటి హీరో"

"అరచేతిని అడ్డుపెట్టి సూర్యోదయాన్ని ఆపలేరు"

వాటివంకే చూస్తూ ఎంతసేపుండిపోయాడో అతడికే తెలీదు!

14

మరో మూడు నెలలు కాలగర్భంలో కలిసి పోయాయిగాని విశ్వం జీవిత గమనంలో ఎలాంటి మార్పూ రాలేదు. ఉద్యోగార్థం అతడెంత చకోర పక్షిలా నిరీక్షిస్తున్నా అది కనుచూపు మేరలో కూడా కన్పించడం లేదు. ఈ మధ్య ఒకటి రెండు ప్రైవేటు కంపెనీల్లో ఏవో చిన్న జాబ్స్‌కి ప్రయత్నించాడు కాని అక్కడా ఆశ్రిత పక్షపాతమే ప్రధానపాత్ర ధరిస్తూండటంతో నిట్టూర్పు విడిచి రాక తప్పలేదు.

అవాళ కామేశ్వరరావు గారి దగ్గరికెందుకెళ్ళేవని వాసు నిలదీసినప్పట్నుంచీ అతడు విశ్వంతో ముభావంగానే ఉంటున్నాడు. పార్వతి ఒక్కోసారి ఒక్కోరకంగా ప్రవర్తిస్తూంటుంది.

వేరే గది తీసుకుని ఉంటానంటే తండ్రి ఒప్పుకోలేదు. ఇన్నాళ్ళూ వాళ్ళ దగ్గరుండి ఇప్పుడు వెళ్ళిపోతే బాగుండదనీ, వాసు కూడా సాయం చెయ్య



15. ముందుభాగంలో 'బఫెట్' చేసుకోవాలి.
16. వెంట్రుకల్తో ఫ్రెంచి ఉండ చేసి పిన్నులతో గట్టిగా అమర్చాలి.



17. ముందుభాగంలో కొంచెం విడదీసి మిగతా వెంట్రుకల్ని వెనక్కు దువ్వుకోవాలి

డనీ, కొంచెం ఓపిక పట్టమనీ రాశారు. డబ్బిస్తే బాగుండదని బియ్యం బస్తాలు రెండు లారీ ట్రాన్స్‌పోర్టు ద్వారా పంపించారు. ఇంట్లో ఎవరూ వద్దన లేదు. పైపెచ్చు సంతోషించినట్లు కన్పించారు.

కరుణ సాన్నిధ్యం అతణ్ని పిలుస్తోన్నా కామేశ్వరరావుగారి కెదురుపడటం ఇష్టంలేక రాకపోకలు తగ్గించాడు.

ఏతావాతా అతడింట్లో ఒంటరిగా మ్రగ్గిపోతోంటే పిచ్చి పిచ్చి ఆలోచన లొస్తున్నాయి. ఉద్యోగరాత తన రాతలో లేదు గనుక ఏ దూర ప్రదేశాలకో పారి పోవాలనీ, ఆత్మహత్య చేసుకోవాలనీ ఒక్కోసారి నక్సలైట్ అయి కసితీర్చు కోవాలనీ అన్పిస్తోంది!

అటువంటి సమయంలో తండ్రి దగ్గర్నుంచి ఓ ఉత్తరం వచ్చింది. మురళి చెల్లెలు రాజేశ్వరినిచ్చి పెళ్ళి చేస్తామంటున్నారనీ కట్నం డబ్బు ముందే ఇచ్చి ఉద్యోగ ప్రయత్నాలు గట్టిగా చేస్తామంటున్నారనీ రాసి అతడి అభిప్రాయం రాయమన్నారు.

ఒక్కసారి అతడి గుండె లయ తప్పింది.

తననుకుంటున్నట్టు తను విలువలేని వాడుకాదనీ తనకీ పిల్లనిస్తామంటూ వస్తున్నారనీ వెర్రి సంతోషం కలిగింది.

ఆ విలువ తనకైనా, తన డబ్బుకైనా, మరిదేనికైనా మొత్తానికి విలువుంది అదే పదివేలన్పించింది.

ఇప్పుడు మళ్ళీ పిల్లనిస్తామంటూ వచ్చారంటే బహుశా మురళిలానే తనకీ బ్యాంకులో ఉద్యోగం వేయించడానికి...

మురళికి ఉద్యోగం వచ్చిందని తెలిసి వాళ్ళింటికెళ్ళినప్పుడు అందంగా సిగ్గుపడ్డ రాజేశ్వరి గుర్తొచ్చింది.. బాగానే ఉంటుంది సుమా. అంతకంటే చాలా చాలా బాగుంటుంది ఉద్యోగం. ఉద్యోగం రాకపోతే వెనక ఆస్తిపాస్తీలేని తన బ్రతుక్కి అర్థం ఉండబోదు!

అంతలో సినిమా హాల్లో తనని అదో రకంగా చూసి తల త్రిప్పుకున్న రాజేశ్వరి గుర్తొచ్చింది.

ముచ్చెమటలు పోశాయి విశ్వానికి. తననీ, రాధనీ ఆమె చూసింది గనుక సంగతి తండ్రికి చెబితే సంబంధం పోతుందేమో....!

అప్పుడు స్పృహలో కొచ్చాడు విశ్వం. తన ఆలోచనా సరళికి నిశ్చేష్టుడయ్యాడు.

ఏమిటి తనిలా ఆలోచిస్తున్నాడు? రాధని ప్రాణాధికంగా ప్రేమించిన తనేనా ఇలా దిగజారి ఆలోచిస్తున్నాడు? ఈ విషయం రాధకి తెలిస్తే ఎంత అసహ్యించుకుంటుందో!

అలా అని ఎటూ తేల్చుకోలేకుండా ఉన్నాడు. ఒకవైపు ఉద్యోగమూ చక్కని జీవితమూ— మరో వైపు ప్రేయసీ తన సుఖమూ— ఏది ఔననడం? ఏది కాదనడం?

బుర్ర బ్రద్దలు గొట్టుకున్నాడు. రాధా కావాలి, ఉద్యోగమూ కావాలి. రెండిట్లకీ అంగరందక ఊగిసలాడాడు. కడకెటూ నిర్ణయించుకోలేక పోయాడు.

కొన్ని సమస్యల్ని కాలమే పరిష్కరిస్తుంది. అలాగే ఈ సమస్యని కూడా కాలానికి వదిలెయ్యాలనీ, ఇంటికి తన అభిప్రాయం తెలియజెయ్యకూడదనీ అనుకున్నాడు విశ్వం.

****

ఫుడ్ కార్పొరేషన్లో పని చేస్తోన్న ప్రభాకర్ శెలవు మీదొచ్చాడు. విశ్వానికింకా జాబ్ రానందుకు విచారం వ్యక్త పరిచి ఆ సాయంత్రం ఇంటికి రమ్మనీ, ఓ ప్రపోజల్ డిస్కస్ చేస్తానని పని జరుగుతుందనీ చెప్పేడు.

ఆ సాయంత్రం వాళ్ళింటికెళ్ళేడు విశ్వం. చాన్నాళ్ళ తర్వాత ఆ ఇంటి ఆవరణలో అడుగు పెడుతోంటే ఏదో ఎటోగా అన్పించింది. కరుణెన్ని ప్రశ్నలేస్తుందో, ఏమంటుందో అనుకుంటూ ముందుకు నడిచాడు. లోపల్నుంచేవో మాటలు వినరావడంతో తలుపు దగ్గరే ఆగిపోయాడు.

"మనం అడిగితే బాగుండదేమో డాడీ. అతడేమైనా అనుకోవచ్చు. అతడు సెన్సిటివ్ మనిషి కూడా" ప్రభాకర్ అన్నాడు.

"ఇదిగో అనుకోవడానికిందులో ఏవుందిరా. ఉద్యోగం సద్యోగం లేకుండా రోడ్లంట తిరుగుతున్న వాడికి మనమ్మాయినిస్తామంటే ఎగిరి గంతెయ్యరూ? మనమ్మాయికి పది పన్నెండు వేల కన్నా ఎక్కువ కట్నం ఇవ్వ లేం గదా. ఉద్యోగ బాధ్యత మనదని చెప్పి ఆడబ్బుతో ప్రయత్నిస్తే తెల్లారేసరికి ఉద్యోగం రాదూ?" కామేశ్వరరావు గారన్నారు కాస్త స్వరం హెచ్చించి.

"అదిసరే కరుణని చేసుకోడానికిష్ట పడతాడా అని"

"ఎందుకొప్పుకోడు, మనమ్మాయి వితంతువన్నమాటేగాని అసలతగాడితో కాపురం చేసిందా నాల్రోజులే కదా! అదీగాక విశ్వం తరచూ ఇంటికొచ్చి అమ్మాయితో బాగానే ఉంటున్నాడ్రా"

"నిజమా ?"

"నిజమేరా. ఒకటి రెండుసార్లు నేను చూశాన్లే. వాళ్ళిద్దరూ ఒకరంటే ఒకరు ఇష్టపడుతున్నారంటే నమ్ము. పైగా వాళ్ళిద్దరికీ ఏదో ఉందని రెండు మూడు కుక్కలు మొరుగుతున్నాయి కూడా. మనం త్వరపడి ఆ మూడు ముళ్ళూ వేయించెయ్యడం మనకీ, అమ్మాయికీ కూడా మంచిది. విశ్వం కుటుంబం గురించంతా ఎంక్వైరీ చేశాన్లే..."

ఆ పైన విన్లేక వెనుదిరిగాడు. గేటు దగ్గర కూరల బుట్టతో ఎదురయ్యింది కరుణ.

"హమ్మయ్య. ఎన్నాళ్ళకెన్నాళ్ళకి కన్పించారూ. ఇంటికొచ్చి నేవచ్చే వరకూ ఉండకుండా వెళ్ళిపోతున్నారన్న మాట. అయితే వెళ్ళండి. బుంగమూతి పెట్టింది.

"అదికాదండీ. వేరే పని మీద ఒకరింటికెళదామని బయల్దేరాను. పరధ్యానంగా నడుస్తున్నావేమో కాళ్ళిక్కడికి తీసుకొచ్చేశాయ్" నవ్వుతూ ప్రయత్నిస్తూ అన్నాడు.

పోన్లెండి. మీకు గుర్తు లేకపోయినా మీ కాళ్ళకైనా గుర్తున్నాం. ఎలాగూ వచ్చారుగా టీ త్రాగి వెళ్దురుగాని రండి.

"ఇప్పుడు కాదండీ మరోసారొస్తాను"

"మీ మాటలు నమ్మను. అసలీ రెండు నెలల్నుండీ మొఖం ఎందుకు చాటేశారో చెప్పండి ముందు"

"మీకు తెలీందేవుంది. ఏవో ప్రయత్నాలూ, పట్టుతప్పి జారటాలూ"

"సర్లెండైతే ఎప్పుడొస్తారు? మీకో చక్కని వార్త చెబుతాను" "రేపు మొల్లుండ్లో వస్తాను" "తప్పక రావాలి సుమా"

తలూపి వడివడిగా నడిచాడు. "ఆ వార్తేమై ఉంటుందబ్బా? కొంపతీసి పెళ్ళిసంగతి కాదు కదా? అని తర్కించుకుంటూ.

అతడు కన్పించినంత సేపూ అలాగే రోడ్డు మీద నిలబడి చూడాలన్పించింది కరుణకి. కాని ఇరుగు పొరుగు గుచ్చి గుచ్చి చూస్తూండటంతో నిట్టూరుస్తూ కదలక తప్పలేదు.

15

సీతాఫల్‌మండిలో సిటీ బస్సు దిగి ప్రభాకర్ చెప్పిన గుర్తుల్ని బట్టి రామబ్రహ్మంగారింటికెళ్ళాడు విశ్వం.

గదిలోనూ, బయటా అరడజను మందిదాకా యువకులు బహుశా నిరుద్యోగులున్నారు. ఒకళ్ళేదో ఫైలు తిరగేస్తోంటే, ఒకళ్ళు టెలిఫోన్‌డైరెక్టరీ తిరగేస్తోంటే, మిగిలిన వాళ్ళతో బ్రహ్మంగారేదో సీరియస్‌గా లెక్చరిస్తున్నారు. ఆ దృశ్యమూ, గదిలోని ఖరీదైన ఫర్నిచరూ అంతా కిటికీ ద్వారా గమనించాడు విశ్వం.

లోపలికెళ్ళి నమస్కరించాడు.

రావోయ్ రా కూర్చో. పని ఎంత వరకూ అయ్యిందీ. ఎంతో పరిచయమున్న వాడితో మాట్లాడినట్టు మాట్లాడుతోన్న అతడి ధోరణికి విస్తుపోతూ అన్నాడు "నా పేరు విశ్వమండీ. రామచంద్రాపురంలోని ప్రభాకర్‌గారు పంపించారు"

"ఓహో! ప్రభాకరు సింథటిక్

(డగ్స్‌లో పని చేస్తున్నాడు కదూ?"

"కాదండీ..."

"కాదూ? అవునందులో కాదులే. బ్యాంకులో... ఏ బ్యాంకంటే..."

"అబ్బే! బ్యాంకులోకాదండీ ఎఫ్‌సిఐలో"

"అవునవును కదూ. మర్చే పోయాను. ఏడాది నుండి చేస్తున్నట్టున్నాడు కౌ. వుందట ఉద్యోగం? వాళ్ళకేంలే బస్తాకింత చొప్పున మామూలు ముడుతుంది, మంచి జీతమూ వస్తుంది.."

"అతడికి మూడు నెలల క్రితమే ఉద్యోగం వచ్చిందండీ."

"దానికేంలే నీక్వాలిఫికేషన్ ఏవిటీ"

మొహం కొంచెం అప్రసన్నంగా మార్చుకున్నాడాయన. అది చూసి కంగారు పడ్డాడు విశ్వం. మిగతా యువకుల ముందు అలా అడ్డు పుల్లలెయ్యకుండా ఉండాల్సిందనుకుంటూ వినయంగా అన్నాడు.

బియస్సీ ఫస్ట్ క్లాసులో పాసయ్యానండీ. పైవు హయ్యర్ కూడా పాసయ్యాను. మీకిక్కడ చాలా పలుకుబడి ఉందనీ మీరు తలుచుకుంటే తేలిగ్గా ఉద్యోగం వేయించగలరనీ ప్రభాకర్ చెప్పేడు"

"దాందేవుందిలే. నా జోటు లేకుండా ప్రయత్నిస్తాను. ఆపైన మీ అదృష్టం. క్లాసు కుర్రాడివైనా ఏ జాబూ రాలేదంటే అర్థం చేసుకో. దేనికైనా ఈ రోజుల్లో తైలం ముఖ్యమోయ్. దాని సంగతి నేను చూసుకుంటాన్లే. ఇదిగో ఈ ఫైల్లో పేపర్ కటింగ్స్ అంటే ఎడ్వర్‌టైజ్‌మెంట్లున్నాయ్. నీక్వాలిఫికేషన్‌కి సరిపోయేవి చూడు. కొంచెం ఎక్స్ పీరియన్స్ అడిగినా ఫరవాలేదు ఎలాగోలా దొంగ సర్టిఫికెట్లు పుట్టిద్దాం.

విశ్వం ఆ ఫైలు తిరగేస్తోంటే అతడి వైపే చూస్తున్నతను "నామాటేం చేశారూ? లెటర్ రాసిస్తారా? మీరొస్తారా?" అనడిగాడాయన్ని.

ఈ మాత్రం దానికి నేనెందుకోయ్ దండుగ. ఆయన్ని నేను బాగా ఎరుగుదున్లే. పెర్సనల్ ఆఫీసరు పేరు.. నవ్.. రావు అనుకుంటాను. టెలిఫోన్ డైరెక్టరీ తిరగెయ్ అందులో ఉంటుంది"

అతడు తిరగేసి "ఆర్.గణేశన్" అన్నాడు.

"అవునవును గణేశనే నోట్లో ఆడుతోందిగాని అవునా కాదా అని సందిగ్ధంలో పడ్డాను. లెటర్ రాసిస్తానుండు"

(డాయర్ సొరుగులోంచి లెటర్ పేడ్ తీసి విశ్వానికిచ్చి అన్నారు "నా రైటింగ్ బావుండదు, నువ్వు రాయవోయ్. ఏమని రాస్తావంటే ఈ లెటర్ తెచ్చినతను నాకు బాగా కావాల్సినవాడు. కనుక మీ ఫ్యాక్టరీలో ఫిట్టర్ పోస్టులేమైనా ఉన్నదీ లేనిదీ వివరంగా అన్ని విషయాలూ తెలియజేయవలెను అని రాయి ఇంగ్లీషులో"

విశ్వం రాశాక "అంతా క్లియర్‌గా రాశావు కదా? ఆ క్రింద నా సంతకం కూడా నువ్వే పెట్టేయ్. లెటర్ ఒకరు రాసి సంతకం ఒకళ్ళు పెడితే బావుండదు" అన్నారు బ్రహ్మంగారు.

అయిష్టంగానే ఆయన పేరు రాసి లెటర్ హెడ్‌లోని వివరాలు చూశాడు. అందులో రామ్‌బ్రహ్మం, రిటైర్డ్ కేషియర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అని వుంది. డిగ్రీలేమీ లేవు.

ఆశ్చర్యపోయాడు విశ్వం. ఆయనేదో ఆఫీసర్‌గా చేసి రిటైరై ఉంటారనీ, అన్ని ఆఫీసుల్లోని ముఖ్యుల్తో పరిచయాలుండి ఉంటాయనీ, వాటివల్ల పనులు చేయిస్తున్నాడనీ చెప్పేడు ప్రభాకర్. తీరా చూస్తే...!

ఆ ఉత్తరాన్ని కవర్లో పెట్టి అంటించి చిరునామా రాసిచ్చి ఆ కుర్రాడ్ని పంపించేశారు.

"నీక్వాలిఫికేషన్లన్నీ వివరంగా ఓ వైట్ పేపర్ మీద రాసెయ్యి. మార్కుల వివరాలు కూడా రాయి" అన్నారాయన విశ్వంతో.

తలూపేడు.

"నీ గ్రూపేమిటీ? సైంటిఫిక్ అసిస్టెంటుగా తీసుకుంటారా?" "కెమిస్ట్రీ మెయిన్ కదండీ తీసుకుంటారండీ"

"మరింకా చూశావేం. నక్కని తొక్కివచ్చుంటావ్. ఎన్.ఎఫ్.సిలో ఖాళీలున్నాయ్. ఇవాళెళ్ళి కనుక్కుందాం. అందులోని ఆఫీసర్లంతా నాకు తెలిసినవాళ్ళే. పైగా సాలరీ అదీ చాలా బాగుంటుంది. దగ్గర దగ్గర వెయ్యి రూపాయలు పైచిలుకొస్తుంది. బస్సు సౌకర్యం ఉంది కనుక హాయిగా ఇక్కడెక్కి ఫ్యాక్టరీ దగ్గర దిగొచ్చు. ఏమంటావ్?"

"అలాగేనండీ" పరమానందంతో ఉబ్బితబ్బిబై పోతూ అన్నాడు.

అయితే ఓ గంటలో వెళ్ళి వద్దాం. నాకింకా చాలా పనులున్నాయనుకో. కాని ఆ పోస్టులకెంతో టైము లేదు. వీళ్ళని పంపేసి వెళ్దాం. అన్నట్టు మీది గోదావరి జిల్లా అన్నావు కదూ. అక్కడ

రొయ్యి పప్పు, లంక పొగాకూ బాగా దొరుకుతాయిగా. నాలుగైదు కేజీల పొగాకూ అవీ పంపమని మీ వాళ్ళకి రాసి తెప్పించవోయ్"

"అలాగేనండీ"

మరి రెండు గంటలకి మిగిలిన వాళ్ళందర్నీ పంపించేసి ఫోంచేసి వస్తూ అన్నారు "నువ్వెళ్ళి ఏ టాక్సీనో ఆటోనో పిల్చుకురావోయ్"

తలూపి బయటికొచ్చి పర్సు తీసి చూశాడు విశ్వం. క్రితం రోజునందుకున్న మనియార్డరు తాలూకు వంద రూపాయలున్నాయ్. జాగ్రత్తగా ఖర్చు పెట్టాలనుకుంటూ వెళ్ళి ఆటోని పిల్చుకొచ్చాడు.

టక్ చేసి పై కట్టుకుని ఆఫీసర్లా తయారైన బ్రహ్మంగార్ని మహాశ్చర్యంగా చూశాడు విశ్వం.

ఇద్దరూ ఆటో ఎక్కుతోంటే కొన్ని గంటల క్రితం ఉత్తరం పట్టుకెళ్ళినతనొచ్చాడు.

"ఏమన్నాడ్రా" బ్రహ్మం గారడిగారు.

మీరెవరని అడిగారండీ. మీకు బాగా తెలుసంటండీ అన్నానండీ. ఈయనెవరో నేనెరుగనన్నారండీ"

"అన్నాడూ? అంటాడు. వెధవ. చేసిన సాయాన్ని మర్చిపోయే వెధవ వాడు. సొనీ అసలా పోస్టులున్నాయో లేదో అదైనా చెప్పి ఏడ్చాడా?"

"లేవంటండీ"

"సరే రేపురా ఇంకోటి చూద్దాం"

ఆటో కదిలింది.

ఎన్.ఎఫ్.సి సెక్యూరిటీ గార్డు బ్రహ్మంగారి వేషానికి శాల్యూట్ చేశాడు.

విశ్వాన్ని బయటుంచి ఆయన లోపలికి వెళ్ళి పది నిమిషాల్లో తిరిగొచ్చారు.

ఆటో కదిలేక అన్నారు. "నీ అదృష్టం బావుందోయ్. ఆయనొప్పుకున్నాడు. ఎంప్లాయ్‌మెంట్ నుంచి కాల్ తెప్పుకుంటే పనైనట్లే. అది కూడా నేను అరేంజ్ చేస్తాన్లే. కాని ఈయన అయిదు వేలడుగుతున్నాడు. అదేమంత ఎక్కువ కాదనుకో. నా ఫ్రెండ్ గనుక అంతటితో ఆగాడు గాని బయటి వాడైతే పదికి తగ్గడు. ఎడ్వాన్స్ వెయ్యి ఇవ్వాలి వారం రోజుల్లో."

"ఇంటికి ఉత్తరం రాసి తప్పకుండా..." గాలి తీసిన బుడగలా అయిపోతూ అన్నాడు.

"ఆలస్యం చేస్తే అమృతం విషం అవుతుందోయ్. టీయమ్‌వో వెయ్యమను. పోస్టుగ్యారంటీ అని రాయి."

తలూపేడు. సికింద్రాబాద్ కామత్ హోటల్లో ఎనిమిది రూపాయల బిల్లు చేశాక విశ్వం డబ్బుల్తో బర్కిలీ సిగరెట్టు పెట్టె, అగ్గి పెట్టె, వక్కపొడి పొట్లం కొని ఒక సిగరెట్టు వెలిగించి అన్నారు "నేనిక్కడో ఫ్రెండ్‌ని కలుసుకోవాలోయ్. హ్యారీలో పర్సుతేవడం మర్చిపోయాను. ఓ హండ్రెడ్ ఇవ్వు తర్వాతిస్తాను"

పచ్చి వెలక్కాయ గొంతులో పడింది. తన పర్సులోని నోట్లు చూశాడు గనుక బావుండదనుకుని యాభై ఉంటుంది సార్ అని ఇచ్చాడు.

ముఖం అప్రసన్నంగా మార్చుకునందుకున్నాడాయన.

ఓ నమస్కారం పెట్టి వచ్చేశాడు విశ్వం.

ఆ పోస్టు తనకి తప్పకుండా వస్తుందనీ బ్రహ్మంగారికి చాలా పలుకుబడి ఉందనీ లేక పోతే అంతమంది ఆయన చుట్టూ తిరగరనీ అనుకున్నాడు. కావే



18. వెంట్రుకల్ని ఆరు లేక ఏడు భాగాలుగా విడదీసి వాటిని గుండ్రటి ఉండలుగా అమర్చుకోవాలి. గట్టిగా ఉండేందుకు పిన్నులు ఉపయోగించాలి. కొప్పులో పూలు పెట్టుకోవచ్చు.



19. వెం(టుకల్ని దువ్వి పైకెత్తి వాటిని మూడు భాగాలుగా విడదీయాలి. పైన రెండు ఉండలు చేసి ఏటవాలుగా అమర్చుకోవాలి. మూడో ఉండను రెండో దాని సమీపంలో ఏటవాలుగా వుండేట్టు చూసుకోవాలి.

దో అనుమానం అతడ్ని తొలుస్తూనే ఉంది. అయినా ఆయన్ని నమ్మడం తప్ప (ప్రస్తుత పరిస్థితిలో వేరే దారి లేదు గనుక విషయం వివరిస్తూ ఎలాగోలా డబ్బు పంపమని ఇంటికి ఉత్తరం రాశాడు. ఈ దెబ్బతో తనకి ఉద్యోగం రావటమో, ఇంకెప్పటికీ రాక పోవటమో తేలి పోతుందని కూడా అనుకున్నాడు.

తీరా ఉత్తరం పోష్టు చేశాక అంత డబ్బు ఎక్కడ్నుంచి తేగలరని మధనపడసాగాడు కుటుంబ పరిస్థితి తెలిసిన విశ్వం.

16

మీరా రండిరండి. రెం(డోజుల్లో తప్పకుండా వస్తానని ఇప్పుడా రావటం? అతిశయించిన ఆనందంతో ఆహ్వానిస్తూనే చిరుకోపం (ప్రదర్శించింది కరుణ.

ఆ మాపూ ఆ కోపం ఆ నిలబడిన భంగిమా చూసి ముచ్చటపడ్డాడు విశ్వం. మెల్లగా అన్నాడు "మీ అన్నయ్య చెప్పిన (బోకర్తోకలిసి ఒక పోష్టు గురించి తీ(వంగా (ప్రయత్నిస్తున్నాం. అంచేత.. సారీ...."

"దానికేం లెండి. త్వరగా ఉద్యోగం రావాలని నేనూ భగవంతుడ్ని (ప్రార్థిస్తున్నాను"

విస్మయంగా చూశాడు. ఆమె లోపలికెళ్ళబోతోంటే "టీ వద్దండీ" అన్నాడు.

"టీ కాదులెండి" అంటూ వెళ్ళి సేమ్యా తెచ్చిచ్చింది.

"అబ్బో. పెద్ద కథ వున్నట్టుందే. మొదటిది చెప్పండి సస్పెన్స్ భరించలేను" అన్నాడు విశ్వం.

"కథ కాదులెండి" లినో మాస ప(త్రిక అరదించింది చిన్నగా సిగ్గుపడుతూ. విషయమూ ఇక చూడనక్కర్లేకుండానే అట్టమీద పెద్ద అక్షరాల్లో వుంది" కరుణగారి కొత్త తరహా నవల— వసంతం వచ్చింది" అని.

అతడికి సంతోషమూ కొద్దిపాటి అసూయాకూడా ఒక్కసారే కలిగాయి.

"ఏమిటి అట్టనే చూస్తున్నారు? ముఖచి(త సుందరినా?" నవ్విందామె.

"అదికాదు కాని నవల రాసినట్టు చెప్పలేదేం?"

"పెద్దకథ గురించి మీతో డిస్కస్ చేశానే అదే ఇది. రాశాక మీరేమంటారోనని భయపడి చెప్పలేదు"

"భలేవారే చిన్నపిల్లలా? భయపట్టానికి?"

"ఎంతైనా గురువులు కదా"

"గురువులు కాదు లఘువులే"

ఇద్దరూ హాయిగా నవ్వేశారు.

ప(త్రిక తిరగేస్తున్నవాడల్లా చివరి పేజీలో "నేను రచయి(త్రిని కావడానికి కారకులూ నా గురువూ స్నేహితుడూ అయిన (శ్రీ విశ్వంగారికీ నవల భక్తితో అంకితం" అని వుండటం చూసి ఆశ్చర్యంగా చూశాడామె వంక.

ఆమె తలొంచుకుంది సిగ్గుతో. అప్పుడామె ఎంతో అందంగా ముగ్ధ మనోహరంగా కన్పించిందతడికి. ఆ బోసిగా వున్న నుదుటిమీద కుంకుమ రేఖ వెలిగితే మరెంత అందంగా (ప్రకాశి)తే సిగ్గుపడేలా వుండేదో అనుకుని నిట్టూర్చాడు.

"మీరిచ్చిన సేమ్యా కన్నా తీయని కబురు చెప్పేరు. వూ— ఇంకేం రాశారూ, రాస్తున్నారూ"

"ఓ నాలుగు కథల్ని (ప్రచురణకి తీసుకున్నారు. లిం(దాలో ఓ కథకి ద్వితీయ బహుమతి వచ్చింది"

"కం(గాట్యులేషన్స్. (ప్రొసీడ్. ఇంకాగొద్దు. ఈ వేడిలో స్పీడుగా పదో పాతికో నవలలు లాగించెయ్యండి"

"ఒక నవల రాశాను. మీ ఆశీర్వాదం వుంటే ఇంకా రాస్తాను"

"నా ఆశీర్వాదమూ, (ప్రోత్సాహమూ మీకెప్పుడూ వుంటాయి. ఆ నవలని పోటీలకి పంపండి. మంచి గుర్తింపు వస్తుంది"

కాస్సేపటి ఇదీ మాట్లాడుకున్నాక అంది కరుణ" ఒక్కోసారి అన్పిస్తూంటూంది. మీతో పరిచయమే కానట్లైతే ఇంకా శిలలానే వుండేదాన్ని కదా అని. శిలని శిల్పంగా మార్చింది అక్షరాలా మీరే. మీలాటి వారి (ప్రోత్సాహమూ, అవకాశమూ లేక ఎంతమంది అణగారి పోతున్నారో దేశంలో! అవి అందరికీ లభ్యమైతే ఎందరో కళాకారులూ శా(స్త్ర వేత్తలూ తయారయ్యేవారు కదా అన్పిస్తూంటూంది"

విశ్వం గుండెలు బరువెక్కాయ్. కళ్ళు చెమ్మగిల్లాయ్.

తనూ అంతేగా. అవకాశం లేక ఇలా అనామకంగా అమావాస్య నాటి చం(దుల్లా వుండిపోతున్నాడు . ఇలా ఇంకెందరు ఎన్నిలక్షల మంది వున్నారో దేశంలో! వాళ్ళందరికీ విముక్తి ఎప్పుడో!

నవల చదివిస్తానని తీసుకుని లేచాడు.

"అప్పుడప్పుడూ, వస్తూంటారు కదూ?"

"ఆ..." నాలుగడుగులేసి ఆగాడు అడగటమా మానటమా అన్నది తేల్చుకోలేక.

అతడి దగ్గర మిలుంపట్టిన పైసా కూడా లేదు. అప్లికేషన్కీ స్టాంపులకీ కాఫీలకీ పార్వతి చెప్పే చిన్న చిన్న సరుకులకీ కొంతైనా డబ్బు అత్యవసరమని ఆమెని అడుగుదామనొచ్చాడు. కానేదో సంకోచం అడ్డొస్తోంది.

"ఏదిపేదో అడగబోతూ సంకోచిస్తున్నారు..."

'ఏం లేదండి. పరాయి వాళ్ళ దగ్గరైతే సంకోచిస్తానుగాని మీ దగ్గర సందేహమెందుకూ. వస్తానండీ"

వుస్సురంటూ నిట్టూరుస్తూ నీరసంగా నడుస్తున్నాడు విశ్వం.

ఇంటి దగ్గర్నుంచి ఉత్తరం రాలేదు. డబ్బు రాలేదు. యన్జెఫ్సీ పోస్టుకి పైముందో లేదోనని కంగారు. పోనీ (బ్రహ్మంగారిని కలిసొద్దామంటే దారి ఖర్చులక్కూడా పైసా లేదు!

"మీ నాన్నా పన్నెండొందలు టీయమ్మో చేశా(డా. నువ్వు పంపమన్నావుటగా. నాతో మాట వరసకైనా చెప్పలేదేం? అతగాడి గురించి బాగా వాకబు చేసి నమ్మదగ్గ వాడైతేనే ఇమ్మన్నాడు మరి" వాసు అన్నాడు ఇంట్లో అడుగు పెడుతోంటే.

అ(ప్రయత్నంగా తేలిగ్గా నిట్టూర్చాడు విశ్వం.

"ఆదుకోవడానికి అయిన వాళ్ళం గానీ అన్నిట్లకీ అయిన వాళ్ళమా!" పార్వతి కామెంట్ చేసింది.

"మొన్ననే వుత్తరం రాశా(నా. రెం(డోజుల్నుండి నువ్వు షిష్టుల వల్ల బిజీగా వుంటున్నావుగా. అయినా నాన్న ఒప్పుకుంటారో లేదో అని సందేహించాను. అంతేగాని నిన్ను కన్సల్ట్ చెయ్యకుండా ఎందుకు చేస్తా(నా. ఏం చేసినా నీద్వారా చెయ్యాలనే నిన్ను నమ్మే కదా ఇంతదూరం వచ్చింది" అంటూ (బ్రహ్మం గురించీ పోష్టు గురించీ అంతా చెప్పేడు.

అతడికి తనమీద కలిగిన దురభి(ప్రాయాన్ని తొలగించడానికిదే అదనని వాసుని కాస్త పొగిడాడు విశ్వం. వెంటనే రియాక్షన్ వచ్చింది కూడానూ.

"వెళ్ళి ఆయన్ని కలిసి మాట్లాడదాం పద"

"బుడబుడామంటూ వెళ్ళడం కాదు. రేపు ఎటు తిరిగి ఎటువచ్చినా డబ్బెట్టుకెళ్ళి బూడిదలో పోశామని మనల్నాడిపోసుకుంటారు" అంటూన్న పార్వతి నోరు మూయించవందుకు వాసు మీద పీకల్దాకా కోపం వచ్చింది విశ్వానికి!

విశ్వమూ వాసూ (బ్రహ్మంగారింటికెళ్ళారు. విశ్వాన్ని చూస్తూనే "రావోయ్ రా. ఇంకా రాలేదేమిటి చెప్మా అవతల టైమైపోతోందనుకుంటున్నాను" అన్నారు (బ్రహ్మం గారు.

'టీయమ్మో రావడం కొంచెం ఆలస్యమయ్యిందండీ... ఇతను మా (బదరండి. బి.హెచ్.ఈ.యల్ లో పనిచేస్తున్నాడు"

విశ్వం మాటలకి "మంచిదోయ్. కూర్చో. మీ (బదర్ నీకన్నీ చెప్పే వుంటాడనుకుంటాను..." అన్నారు (బ్రహ్మంగారు వాసుతో.

"చెప్పేడండి. యన్జెఫ్సీలో పోస్ట్కి ఎంప్లాయ్మెంట్కి రాస్తారనుకుంటూ

నండి''

''రాస్తారా ఏవిటి రాసి రెండ్రోజులైతేనూ, మనం త్వరగా ప్రయత్నించి కాల్ తెచ్చుకోవాలి. అదికూడా నేను చేసి పెడతాననుకో...''

''మాకు తెలిసిన క్లర్క్ వున్నాడండీ. అతడి ద్వారా కాల్ తెప్పించుకుంటాం. మిగతా పని మీరు చేస్తే చాలు''

''ఇంకా మంచిదీ... అతడెవరో య్?''

''పేరదీ తెలీదండీ'' అన్నాడు ఇటువంటి విషయాలు బయట పెట్టటం మంచిది కాదనుకుంటూ

''సరేలే ఎడ్వాన్స్ సంగతేంటి? అవతల ఆఫీసరు పీకలమీద కూర్చున్నాడు. నువ్విప్పిస్తావా ఇంకోడ్ని చూసుకోనా అని''

''తెచ్చాం లెండి. మీరు గట్టిగా కృషి చెయ్యాలి. లేకపోతే మధ్యన నాకు మాటొస్తుంది''

''అంతగా చెప్పాలటయ్యా. మోసాలుచేస్తే నేనసలిక్కడిలా నిలవగల్గా చెప్పండి అలా అని అంతా హరిశ్చంద్రుళ్ళే అని నేనను. మాటల్తో కోటలు కట్టి నిలువునా గోతిలోకి తోసేసే రోగ్స్ సిటీలో చాలామంది వున్నారు. కాని మనతో వ్యవహారం అలాక్కాదు. నిక్కచ్చిగా పనిచేస్తాం. నిక్కచ్చిగానే డబ్బు తీసుకుంటాను. అదీ మన వ్యవహారం. అందుకే ఇలా వుంది మన వ్యాపారం!''

''అది నిజమేననుకోండి. ఒకవేళ పని జరక్కపోతే ఎడ్వాన్స్ సొమ్ము..'' విశ్వం ఆగాడు అర్ధోక్తిగా.

''జరక్కపోవడమన్న ప్రశ్నే లేదు. భారం నామీద వేసి మీరు నిశ్చింతగా నిద్రపోండి. ఆర్డర్ తెచ్చి తలుపుతడతాను. మరి నాకో ఎంగేజ్ మెంటుంది. మీరెళ్ళి ఎంప్లాయ్మెంట్ ప్రయత్నాలు చేసుకోండి. అక్కడేమైనా తేడా వస్తే నా బాధ్యతేం లేదు సుమా''

''అలాగేనండి''

వెయ్యి రూపాయలాయన చేతిలో పోసి జాగ్రత్తలు చెప్పి వచ్చి ఎంప్లాయ్మెంట్ ఎక్చేంజికెళ్ళారిద్దరూ.

మాధవరావు పరిచయం చేసిన గుమాస్తాని తోడ్కొని ప్రక్కనే వున్న ఇరానీ హోటల్లోకెళ్ళారు.

బిస్కెట్లుకి ఆర్డరిచ్చి ''ఈ మధ్య మళ్ళీ కాల్సేమీ పంపలేదు'' అన్నాడు వాసు.

''ఈ మధ్య కొందరు పిటీషన్లు పెట్టడంతో కొంచెం ఇబ్బందిగా వుంటోంది గురూ''

''మీరలా అంటే కాదు. యన్జెన్సీ వాళ్ళు సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులకి రాశార్టగా. దానికి మీరెలా అయినా పంపించాలి''

''రాసిన మాట నిజమే కాని సీనియర్స్ ఎక్స్పీరియన్స్డూ అన్నారే..''

బ్రహ్మంగారి మాట తప్పలేనందుకు అతగాడిమీద మారుపోల్క విశ్వాసం కుదిరింది విశ్వానికీ వాసుకీకూడా.

''ఏమైనా సరే ఈ సారి మాట దక్కించాలి గురూ''

''మరీ బతిమాల్తున్నారు గనుక నాలుగొందలివ్వండి. ఎలావోలా మా ఆఫీసర్ని ఒప్పించి పంపిస్తాను''

హతాశులయ్యారు. బేరమాడి ఆడి మూడుకు యాభైకి ఒప్పించి వంద ఎడ్వాన్సిచ్చారు. ఎక వకా పనులైనందుకు సంబరంగా కదిలారిద్దరూ.

ఎవరో స్నేహితుడ్ని కలుసుకోవాలనెళ్ళిపోయాడు వాసు. విశ్వం పోస్టాఫీసుకెళ్ళి కవరు కొని రాధకి వుత్తరం రాశాడు వుత్సాహంగా.

''రాధా!

మనకి పున్నమివెన్నెల రోజులు రాబోతున్నాయి. నాకు చక్కని వుద్యోగం రాబోతోంది. కాదు వచ్చేసినట్టే. అబ్బ! గుండెలు పగిలిపోతాయేమో అన్నంత ఆనందంగా వుందనుకో. నువ్వెదురుగా వుంటే గిరగిరా త్రిప్పేసేవాడ్ని. నా కౌగిట్లో వుక్కిరి బిక్కిరి చేసేవాడ్ని. అరె— ఏవిటప్పుడే కొత్త పెళ్ళికూతురు సిగ్గులు నా రాధ బుగ్గలపై రోజా మొగ్గలై పెళ్లిమొగ్గలేస్తున్నాయే. పెళ్ళినాటికి కొన్ని సిగ్గులు దాచుకోండి మరి. అతి త్వరలో ఆనందాకాశంలో జంట పక్షులమై విహరించడానికి సిద్ధంగా వుండు డియర్— నీ విశ్వం''

ఉత్తరాన్ని చదువుకుని సంతోషం పట్టలేక ముద్దు పెట్టుకున్నాడు. వివరాలు తెలియజేస్తూ ఇంటికి కూడా వుత్తరం రాసి పోస్టు చేశాడు.

పరిగ్గా అప్పుడొచ్చిందో అనుమానం. రెండు మూడ్రోజుల్లో పన్నెండొందలు సర్దేరంటే ఒకవేళ రాజేశ్వరి సంబంధం ఖాయంచేసే వాళ్ళిచ్చిన డబ్బుని పంపలేదు కదా? తాను రాజేశ్వరినెరుగుదుదు గనుకా ప్రస్తుత పరిస్థితిలో వాళ్ళ సంబంధం రావటమే ఓ గొప్ప అని భావించి తన వాళ్ళు తొందరపడలేదు కదా?

ఎందుకైనా మంచిదని రాజేశ్వరీ వాళ్ళ సంబంధం వద్దని ఇంకో వుత్తరం రాసి పారేశాడు.

అతడికిప్పుడెంతో ఆనందంగా వుంది. ఎంత ఆనందమంటే అంత క్రితమే వుద్యోగంలో జేరి వచ్చినంత ఆనందం.

ఆ ఆనందాన్ని ప్రకృతిలో పంచుకోవాలన్పించింది.

అక్కడ ఎగిరి టాంక్ బండ్ మీద పడ్డాడు.

ఆహ్లాదకరమైన వాతావరణం. చక్కిలిగింతలు పెట్టే చల్లగాలి.

రంగు రంగుల రకరకాల చిత్ర విచిత్ర దుస్తుల్లో సోయగాలు ప్రదర్శిస్తూ వివిధ వయస్సుల్లో వున్న అందమైన జంటలు— నవ్వులు— కిల్లలు— కేరింతలు—ఓహ్ అదో సుమధుర లోకం! ప్రేమ పక్షుల విహారకేంద్రం!

తనూ రాధా జంటగా టాంక్ బండ్ మీద కూర్చుని హుస్సేన్ సాగర్ సౌందర్యాన్ని తిలకిస్తూ పల్లీలు తింటూ తీయని కబుర్లు చెప్పుకుంటూ కమ్మగా నవ్వుకుంటూ గంటల్ని క్షణాలుగా మరపురాని మధుర క్షణాలుగా మార్చుకొని చెరిగిపోని అనుభూతుల్ని మూటగట్టుకునే బంగారు రోజులొచ్చేసినట్టు పగటికలలు కంటూ కూర్చున్నాడు విశ్వం.

17

అంతా అనుకున్నట్టే జరిగితే ఇక జీవితాలకి అర్ధం వుండదని కాబోలు ఆశించినవి అందకుండా పోతూంటాయి. ఆశించనివి వచ్చి కౌగలించుకుంటాయి.

విశ్వం విషయంలోనూ అదే జరిగింది.

బ్రహ్మంగారిమీద అతడెంతో ఆశ పెట్టుకున్నాడు. గొర్రెకసాయివాడ్నే నమ్ముతుందట. పరమమోసగాడైన బ్రహ్మాన్ని నమ్మాడు విశ్వం.

నిజానికది అతడి తప్పూ కాదు. అతడి చుట్టూవున్న పరిస్థితులలాటివి. ఆఖరికి లంచం ఇవ్వడానిక్కూడా రికమండేషన్ కావాల్సిన పరిస్థితుల తద్నా పుచ్చులోకి లాక్కెళితే అతడు నిమిత్తమాత్రుడిగా వెళ్ళాడు. నమ్మాడు. మోసపోయాడు!

ఈనాడు నిరుద్యోగ రక్కసి పద ఘట్టనల క్రిందపడి నలిగిపోతూ ఆక్రోశిస్తోన్న లక్షలాది యువకుల్తో పాటు ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, లంచగొండితనం మూర్తీభవించిన నాయకులూ వుద్యోగులతోబాటు బ్రహ్మం లాంటి బ్రోకర్లూ వున్నారు ఈ దేశంలోని ప్రతి అంగుళంలోనూ.

నగలు బ్రోకర్లకంటే కొంచెం భిన్నమైన పోలిష్డ్ బ్రోకర్ బ్రహ్మంగారు. అంతా తనవాళ్ళే తనకు తెలిసున్న వాళ్ళే అన్చెప్పి పూరించి మోసగించడంలో అందెవేసిన చెయ్యి ఆయన. అలా అని అతడివల్ల ఏమీ కాదని కాదు. కొందరు ఆఫీసర్లు తెలుసు. కొందరు ఆఫీసర్లనీ వారి భార్యల్నీ కలిసి లంచాలిచ్చి పనిచేయిస్తాడు కూడా.

కాని చేసే పన్లు కొంచెం చెప్పుకునేది కొండంత, మెరిట్ వల్ల సెలక్టైనా తన గొప్పేనని డప్పాలు కొడతాడు. పనవ్వకపోతే మోసగించాడని అరుస్తాడు. హరికథలు చెబుతూ నిరుద్యోగుల్ని ఆకర్షిస్తూ ఆకట్టుకొంటూంటాడు.



20. పూలదండను ఫోటోలో చూపిన విధంగా కొప్పు చుట్టూ అలంకరించుకోవచ్చు.

అలా అతడి వలలోపడి మోసపోయిన వాళ్ళలో విశ్వం ఒకడు.

యున్సెఫ్‌సీలో టెస్ట్‌కీ ఇంటర్వ్యూకీ కూడా వెళ్ళాడు గాని సెలక్టవ్వలేదు!

"వీడేదో గొప్పవాడని చెప్పేడు, కాదంటే బాధపడతాడని మాట్లాడేనుగాని బ్రహ్మంగాడ్ని చూడగానే అనుకున్నాను బద్మాష్ అని" అని వాసు అంటోంటే "లేనిపోని తద్దినం మనకెందుకండీ అంటే విన్నారు కాదు. ఇప్పుడాసొమ్ము మనం తినేశామంటారో ఏమో ఖర్మ!" అని బుగ్గలు నొక్కుకుంటోంది పార్వతి!

బ్రహ్మం మోసం కన్నా వారి మాటలు విశ్వాన్నెక్కువగా కృంగ దీస్తున్నాయి. తనకు వుద్యోగం వచ్చే మార్గాలన్నీ మూసుకుపోయినట్లు బాధపడుతూ ఇంకిక్కడ వుండలేను ఇంటికొచ్చేస్తున్నానంటూ తండ్రికి వుత్తరం రాశాడు కూడా. కాని వుత్తచేతుల్తో వెళ్ళి తన మొఖం అందరికీ చూపించలేనన్పించి ఆగిపోయాడు.

డబ్బుకి కటకటలాడి పోతున్నాడు విశ్వం. ఏ లేబర్‌గానో కూలికెళదామనుకున్నాడుగాని గ్రాడ్యుయేట్ అయిన తను, తెల్లని దుస్తులు ధరించి తిరగే తను, శారీరక శ్రమ చేసి బ్రతికే శ్రామికుల్ని తక్కువగా చూసే సంఘంలో పెరిగిన తను ఆ పని చెయ్యలేనని మానేశాడు. అలా చెయ్యడం తన డిగ్రీకే అవమానకరం అని కూడా అన్పించకపోలేదు!

అటువంటి సందర్భంలో అనుకోకుండా ఒకానొక శుభోదయాన రాఘవయ్యగారూ వారి బావమరిది కోదండంగారూ రామచంద్రపురం వచ్చారు.

విశ్వం ఆశ్చర్యానికి హద్దులు లేకపోయాయి. చెప్పా పెట్టకుండా రావటమేగాక కోదండం మావయ్యని కూడా తీసుకొచ్చాడంటే రాజేశ్వరిని చేసుకోమని ఒప్పించడానిక్కాబోలనుకుని భయపడసాగాడు.

'మనం హైదరాబాదెళ్ళాలి. మీరంతా రెడీఅవ్వండి" అన్నారు రాఘవయ్య గారు వాసు, విశ్వం, పార్వతిల నుద్దేశించి.

టాక్సీలో వర్జ్యం లేకుండా చూసుకువెళ్ళారంతా హిమాయత్‌నగర్లోని ప్రకాశరావుగారింటికి.

ఆప్యాయంగా ఆహ్వానించి ఆర్భాటపు ఏర్పాట్లతో అతిథుల్ని సంతుష్టులు చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు ప్రకాశరావుగారూ వారి బంధుమిత్రులూనూ.

ప్రకాశరావుగారు స్టేట్ గవర్నమెంట్లో గెజిటెడ్ ఆఫీసరు గనుక ఆయనుంటోన్న డాబా, ఫర్నీచరూ, నౌకర్లూ అంతా డాబుగా దర్పంగా వుంది. అంతా నిశితంగా పరిశీలిస్తోన్న రాఘవయ్యగారు వాళ్ళు తమకంటే పై ఎత్తులో వాళ్ళే సుమా అనుకోకుండా వుండలేకపోయారు.

ప్రకాశరావు గారమ్మాయి తారాదేవిని— నిజానికి లక్ష్మీదేవిలా వుందా నగల్లో, బట్టల్లో— తీసుకొచ్చి సోఫాలో కూర్చోబెట్టిందొకావిడ.

విషయం ఆ ఇంట్లో అడుగు పెడుతూనే గ్రహించాడు గనుక విశ్వం ఆశ్చర్యపడలేదు. కాని తండ్రి ప్రవర్తనే విడ్డూరంగా వుందతడికి.

అమ్మాయిని లోపలికి తీసుకెళ్ళారు. విశ్వం వాళ్ళూ వరండాలోని కుర్చీల్లో బైఠాయించారు. పెద్దలు కట్నాల గురించీ పెట్టుపోతల గురించీ మాట్లాడుకున్నారు. మధ్యవర్తి చూచాయగా చెప్పి వున్నాడు గనుక వెంటనే ఒక ఒప్పందానికొచ్చేశారు.

"ఇంతకంటే ఎక్కువ కట్నాలిస్తామని వస్తున్నా మీ సంబంధానికొచ్చాము అంటే మీరు మంచి వుద్యోగం వేయిస్తారనే బావగారూ" అన్నారు రాఘవయ్యగారు.

"మా ఇంట్లో వుంచుకుని మా ఖర్చుతో వుద్యోగం వేయించే పూచీ నాది. వుద్యోగంవచ్చాకే ముహూర్తం పెట్టుకుందాం. అన్నీ కలిసొస్తే రెండు నెలల్లోనే వుద్యోగం పడటం ఖాయం. మీకింకేం అభ్యంతరం లేకపోతే ఎల్లుండి తాంబూలాలు పుచ్చేసుకుందాం"

"అలాగే కానిద్దాం. మీ అల్లుడయ్యాక ఇక వాడి బాధ్యతంతా మీదేగా" కోదండంగారన్నారు లేస్తూ.

తిరుగుముఖం పట్టారు కార్లో.

విశ్వం మాత్రం రగులుతున్న అగ్నిపర్వతంలా వున్నాడు. తనకి వేరే సంబంధం చూస్తున్నారన్న దానికన్నా తనతో మాట మాత్రంగానైనా చెప్పలేదన్నదే అతడ్నెక్కువగా బాధిస్తోంది.

"ఎంత పెద్దవాళ్ళైతే మాత్రం ఇంత అధికారమా? చూస్తాను. ఈ సంబంధం చేసుకోను పొమ్మంటే ఏం చేస్తారో అదీ చూస్తాను" అనుకుంటున్నాడు కసిగా.

ఇంటికి రాగానే పార్వతి నడిగాడు రాఘవయ్యగారు "నీకు పెళ్ళి కూతురు నచ్చిందా అమ్మాయ్"

"నచ్చకేం మావయ్యా. కట్నం ఏ మాత్రం ఇస్తున్నారేమిటీ" తారాదేవినీ ఆమె ఒంటిమీద బంగారాన్నీ వారి హోదానీ చూసినప్పట్నించి పార్వతి మొఖంలో కళ తప్పింది!

"తక్కువే అనుకో. అయినా కేష్‌గా ఇస్తానన్నారు. సంబంధం మనకి రాకూడదనుకో. నువ్వేం మాట్లాడవేం రా వాసూ"

"సంబంధం మంచిదిలానే వుంది. ఆలస్యం చెయ్యకుండా తాంబూలాలు పుచ్చేసుకోవడమే మంచిది" విశ్వం బరువు ఈ రకంగా తగ్గుతున్నందుకు సంతోషిస్తూ అన్నాడు వాసు. అదే సమయంలో తన ద్వారా వుద్యోగం రానందుకు ఆ క్రెడిట్ తనకి దక్కకుండా పోతున్నందుకు విచారంగా కూడా వుంది.

'నీకు నచ్చినట్లే కదురా విశ్వం' కోదండం గారడిగారు.

అదే తండ్రి అడిగివుంటే కయ్‌మని లేచేవాడేమోగాని మేనమామ అడిగే సరికి మౌనం వహించాడతడు.

"నచ్చకపోవడానికి ఆ అమ్మాయికి కాలొంకరా కన్నొంకరా. నిక్షేపంలా వుంది. పైగా వాళ్ళింట్లో వుంచుకుని వుద్యోగం వేయిస్తామంటున్నారు. అండా దండా లేకపోతే ఈ రోజుల్లో వుద్యోగాలు రావని తెలిపోయింది కదా. అందుకనే కొంచెం తొందరపడాల్సొచ్చింది. విశ్వం అర్థంచేసుకుంటాళ్ళే" అన్నారు రాఘవయ్య గారు.

విశ్వానికి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా వుద్యోగం రాకపోవడం, అంతకంతకీ వస్తోన్న పెళ్ళి సంబంధాలూ ఇస్తానంటోన్న కట్నాలరేట్లూ తగ్గిపోతూండటం రాఘవయ్య దంపతుల్ని బాగా కలవరపరుస్తోంది. కొడుకు వల్ల సంసారం ఒక ఒడ్డుకి చేరుతుందన్న ఆశ సన్నగిల్లుతోన్న సమయంలో ప్రకాశరావుగారి సంబంధం వచ్చింది. స్వంత ఖర్చుతో వుద్యోగంవేయిస్తామనీ కట్నం రొక్కంగా ఇస్తామనీ అనటంతో విశ్వం వుద్యోగ సమస్యా కూతురి పెళ్ళి సమస్యా కూడా తీరిపోతాయని ఎగిరిగంతేసి మరీ ఒప్పుకున్నారాయన.



21. మూడు ఉండలను వాటి చుట్టూ పూల దండ పెట్టి అలంకరించుకోవాలి.

తండ్రి ఆత్రుతకి కారణాలర్థమయ్యాయి విశ్వానికి.

ఏం చెయ్యాలి? అటూ? ఇటూ?

రాధ లేకపోయినా బ్రతకొచ్చుగాని వుద్యోగం లేకపోతే బ్రతకటం కష్టం అనుకున్నాడు. ఇదివరకు రాజేశ్వరి విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోయినా ఇప్పుడొచ్చేశాడు. ఈ మధ్య నేర్చిన అనుభవ పాఠాలే ఈ నిర్ణయం తీసుకోడానికతడ్ని ప్రోత్సహించాయ్!

రాధకి శాశ్వతంగా దూరమవ్వాలన్న ఆలోచన రావటం ఆలస్యం గుండెల్లో శతఘ్నులు పేలసాగాయ్. మెదళ్ళో రైరింజన్ల ఘోష అధికమవుతోంది. చెవుల్లో రాధ శాపాలూ పరివయస్తుల నవ్వులూ ప్రతిధ్వనిస్తున్నాయ్.

అతికష్టం మీద కన్నీళ్ళు బిగబెట్టి కసిగా క్రిందిపెదవి కొరుక్కుంటూ గొంతుక్కొన్నట్టుగా "మీ ఇష్టం" అనేసి ఇంట్లోంచి బయటపడ్డాడు.

నిస్పత్తువగా, నిర్వీర్యంగా, నిస్తేజంగా వుందతడికి.

ఘోరంగా ఓడిపోయిన సైనికుళ్ళా నడుస్తున్నాడు.

"నువ్వటోయ్. ఈ మధ్య బొత్తిగా

కన్పించడం మానేశావేమిటీ'' కామేశ్వ్రరావు గారు ఎదురై పలకరించారు.

''ఏం లేదండీ కొంచెం పనుండీ.''

''స్టేట్ గవర్నమెంట్లో ఈ మధ్య కొన్ని పోస్టులు ఫిలప్ చేస్తార్టోయ్. మన ఆఫీసరొకాయన చెప్పేడు. నీ గురించి గట్టిగా చెప్పేను. తప్పకుండా వేస్తానన్నాడీసారి. నువ్వుకూడా అప్పుడప్పుడూ కన్పిస్తూండు. అక్కడ ఖాళీలున్నాయ్ ఇక్కడ ఖాళీయున్నాయ్ అని పోరుతూంటే ఎలాంటి పనైనా చేసి పెడతాం'' ఇంతలో వాళ్ళిల్లు రావడంతో ''టీ తాగెళ్దువుగాని రావోయ్'' అన్నారు.

అనుసరించక తప్పలేదు విశ్వానికి.

కరుణకి రాధని ప్రేమిస్తున్న సంగతి చెప్పలేదు. ఇప్పుడిలా వుద్యోగార్థం అమ్ముడై పోతున్నట్లు తెలిస్తే తననెంతో వున్నంతగా భావిస్తోన్న ఆమె ఏమనుకుంటుందో! అలా అని తను చెప్పకపోయినా తేలికపోదు!

టీ త్రాగుతుంటే కామేశ్వ్రరావు గారి కోసం ఎవరో రావటంతో హడావిడిగా, వెళ్ళి పోయారాయన ఇప్పుడే వస్తానంటూ.

''అదోలా వున్నారేం?'' కరుణ అడిగింది గుచ్చిగుచ్చి చూస్తూ.

ఫేస్ ఈజ్ ద ఇండెక్స్ ఆఫ్ మైండ్ అన్నారందుకే కాబోలనుకుంటూ ''ఏంలేదు గాని ఈ మధ్యేం రాశారు'' అంటూ మాటమార్చాడు.

''మొన్నామధ్య మీకు చూపించిన నవలని ఒక వారపత్రికవారు సీరియల్‌గా ప్రచురించబోతున్నారు'' సంబరంగా చెప్పింది.

''వెరీగుడ్. అయితే మీరు ప్రముఖ రచయిత్రి అయిపోయినట్టే. మరి పార్టీ ఎప్పుడిస్తారు?''

''ఎప్పుడిమ్మంటారు?''

''వచ్చేం. సరే త్వరలోనే ఇవ్వాల్సిన రోజొస్తుంది. అప్పుడు చెబుతాను గాని ప్రస్తుతం ఏం రాస్తున్నారు''

''దేవుడు అన్న పేరుతో ఓ నవల రాద్దామని వుంది''

''బావుంది. ఆ మధ్య ప్రతి తెలుగు సినిమాలోనూ క్లైమాక్స్‌లో హీరోయిన్ లేక హీరో వాళ్ళ వాళ్ళకి సీరియస్‌గా వుంటే, ''మానవప్రయత్నం అంతా చేశాం. ఇక ఆ భగవంతుడే రక్షించాలి'' అని డాక్టర్లో డైలాగ్ వేసెయ్యగానే దేవుడిమీదోపాట పాడేసేవారు. పేషంట్ తపీమని లేచి కూర్చునేవాడు. అలాగా మీరు కూడా దేవుడి ఇన్‌స్టంట్ మహాత్యాలమీద రాయబోతున్నారా మేడమ్?''

''అబ్బే. ఆ దేవుడి గురించి కాదండీ. మనుషుల్లోని దేవుడి గురించి. నిరంతువులకి పునర్జన్మ ప్రసాదించే వాళ్ళు దేవుళ్ళు కాదా చెప్పండి?''

వులిక్కిపడ్డాడతడు. ఆమె జనరల్‌గా అడుగుతోందా లేక తనని దృష్టిలో వుంచుకుని అడుగుతోందా?

''మాట్లాడరేమండీ. వుండరంటారా?''

ఆమె కనుకొలకుల్లోంచి జారబోతోన్న రెండు కన్నీటి బొట్లు చూసి చలించిపోయాడు విశ్వం.

''ఎందుకుండరండీ వుంటారు. వున్నారు కూడానూ. ఇప్పుడేమిటి. వీరే శలింగంగారి కాలంనుండీ వున్నారు. ఇంకా వుంటారు''

ఆమె ముఖం పూర్తిగా విరిసిన పద్మంలా వికసించింది.

''నాకు తెలుసు మీరు నిజంగా దేవుడని''

అదిరిపడి చూశాడు. ఆ మాటల కర్థం తేలిలేదతడికి. తన మీదామె పిచ్చిగా ఆశలల్లుకోవడం లేదు కదా?

తన పెళ్ళి కుదిరిందనీ త్వరలోనే సిటీకి మకాం మార్చబోతున్నాననీ ఇక తరచూ కలుసుకోలేననీ చెప్పకుండానే వచ్చేశాడు విశ్వం.

18

నిశ్చయ తాంబూలాలు తీసుకున్న మర్నాడు ప్రకాశరావుగారింట్లోకి విశ్వం ప్రవేశించడంతో అతడి జీవితంలో ఒక క్రొత్త అధ్యాయం ప్రారంభమయ్యింది.

అతడాఇంటికి కాబోయే అల్లుడు గనుక అంతా ఎంతో ఆదరంగా గౌరవంగా చూస్తున్నారు. అతడికోగది కేటాయించి ప్రత్యేకంగా చూస్తోన్నా అతడి కేదిటో న్యూనతగా వుంది. ఇంట్లో అందరున్నా అతడు ఒంటరిగానే ఫీలవుతున్నాడు. ఒక్కొక్కరూ ఒక్కో రకమైన వాళ్ళు మరి.

ప్రకాశరావుగారు ఇంట్లో కూడా ఆఫీసర్లానే అజమాయిషీ హడావిడీ చేస్తుంటారు. ఆయన భార్య వంటింటికే అంకితం. బీయీ చదువుతున్న వారబ్బాయికి క్రికెట్ తప్ప ఇంకేదీ పట్టదు.

భర్త ఎక్కడో బీహార్లో రైల్వేలో వుద్యోగం చేస్తోన్నందున అక్కడి తిండీ వాతావరణం పడక పిల్లల్తో కలిసి ప్రకాశరావుగారి పెద్దమ్మాయి రత్నావతి కూడా ఆ ఇంట్లోనే వుంటోంది. అదేమీకాదు ఆవిడ నడత మంచిది కానందున పుట్టింటికి పంపేశాడు భర్త అని నమ్మేవాళ్ళూ లేక పోలేదు. ఏమైనా విశ్వం ఆలనా పాలనా ఆవిడే చూస్తుంటుంది. ఆవిడ గురించి విన్న పుకార్ల వల్ల ఆవిడతో జాగ్రత్తగా వుంటున్నాడు విశ్వం. నిప్పు లేకుండానే పొగ రావచ్చని అతడి భయం.

ఇక ఆ ఇంట్లో తనక్కావల్సిన ఏకైక వ్యక్తి తారాదేవితో ఇంతవరకూ ఒక్క మాట మాట్లాడకపోయినా ఆవిడని బాగానే పరిశీలించాడు విశ్వం.

ఆమె ఎక్కువగా ముభావంగా వుంటుంది. చదువంటే ప్రాణంలా వుంటుంది. అతడెదురైతే సిగ్గుపడి తప్పుకుపోతుంది. ఫస్టియర్ డిగ్రీ వెలగబెడుతోన్న నీకంత సిగ్గేమిటే అని అక్క అంటే మౌనం వహిస్తుంది తప్ప పెదవి విప్పదు. తనకన్నివిధాలా అనుకూలమైన పడతి అని సంతృప్తిపడుతున్నాడు తప్ప ఆమె కళ్ళల్లో దాగిన కమ్మని కలల్ని గాని ఆమె గుండెల్లో మ్రోగే సన్నాయి స్వరాల్ని గాని అతడు పసిగట్టలేకపోయాడు!

* * *

వాసు ఇంటి ఎడ్రస్సుకి వుత్తరాలొచ్చాయేమోనని రామచంద్రపురం వెళ్ళాడు విశ్వం.

అతడ్ని చూస్తూనే అంది పార్వతి ''మేం ఇన్నాళ్ళకి గుర్తొచ్చామా? అవున్లే ముందొచ్చిన చెవులకన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడంట''

''అది కాదొదినా. ఎప్పటికప్పుడు వద్దామనే చూశానుగానీ ఏవో పన్లవల్ల రాలేకపోయాను. వాసింకా డ్యూటీ నుంచి రాలేదా? బుజ్జీ బాబూ ఏం చేస్తున్నారూ? రోజూ కాన్వెంటు కెళుతున్నారా?''

''ఏం వెళ్ళడంలే. ఒకరోజెళితే నాల్రోజులు మానేస్తారు. ఇదివరకు నువ్వుండే వాడివి గనుక ఆలనా పాలనా చూసేవాడివి. ఇప్పుడు అత్తవారింట్లో తిష్ట వేశావాయె పెళ్ళికాకుండానే మేం గుర్తుండటమే గగనం మరి!''

ఆమె తన అదృష్టానికి ఈర్ష్య పడుతోందా? అయితే అదృష్టంలోని 'అ' ఎప్పుడెగిరిపోయి ఈ నిరుద్యోగ పర్వానికి మంగళం పాడుతుంది? ఇంకా ఎన్నాళ్ళీ నిరీక్షణ?

''ఏమైనా వుత్తరాలొచ్చాయా వదినా'' సాధ్యమైనంత గౌరవంగా అడిగాడు.

''ఏదో వచ్చింది. మాకేమో అనుకుని చదివేను. అది నీకని తర్వాత తెల్సింది గానీ నా ఐదో తరగతి చదువుకేం అర్థంకాలేదు. ఆ అమ్మాయెవరూ? నీకెందుకు రాసిందీ?'' చింపిన కవరు తెచ్చిస్తూ అడిగింది.

''రాధ గురించా నువ్వడుగుతున్నదీ. చంపావ్ ఫో— ఆమె ఆడది కాదు. మగవాడే. నా ఫ్రండ్‌లే. రాధాకృష్ణ వాడి పేరు. మేం రాధా అంటూంటాంలే''

అపనమ్మకంగా చూసిందామె.

''మరినే వస్తానొదినా'' వాసుతో వచ్చి వెళ్ళానని చెప్పు''


బయటికెళ్తోంటే ప్రక్కపోర్షన్లో ఆవిడ పలకరించింది. ఏంనాయనా ఇల్లరికం వెళ్ళావటగా. వుద్యోగం వచ్చిందా?''

''ఇంకా రాలేదండీ''



22. వెంట్రుకలు దువ్వి వాటిని పైకెత్తాలి. మధ్యలో చేయుంచి వాటిని మెలితిప్పాలి. నడుమ వదులుగా వుంచి చుట్టూరా వెంట్రుకల్ని పడి తిప్పాలి. వెంట్రుకలు పొడవుగా వుండేవారికి ఈ స్టైలు బాగా నప్పుతుంది.

కొప్పులో పువ్వు పెట్టుకోవచ్చు.



23. ముందుభాగంలో 'బఫెట్' చేసి ఆధారం వద్ద దారంతో బిగించాలి. చేయి సహాయంతో వెంట్రుకల్ని మెలితిప్పి వాటిని పై వైపుకు మార్చుకోవాలి. ఆ తర్వాత వదులుగా ఉండచుట్టి బిగుతుగా ఉండేట్టు పిన్నులు పెట్టాలి.

"సరిసరి. లోకంలో ఇందరికొస్తాంటే నీకింకా రాలేదంటావేమిటబ్బాయ్. నువ్వు మానుకోవాలిగానీ అవి వెతుక్కుంటూ నీదగ్గరకొస్తాయా? అన్నట్లబ్బాయ్— మీ వాసన్నయ్య ఏదో వుద్యోగం వేయిస్తానంటే వద్దని ఇల్లరికం వెళ్ళావుటగా— పార్వతి చెప్పింది తే. మరింకా ఏవీ రాలేదేం?"

సమాధానమివ్వకుండానే విస విసా నడిచాడు.

"అయ్యో నేనేమన్నాననీ అంత ఇదీ! వున్న మాటంటే వులుకెక్కువంట!" ఆమె ఏదేదో అంటోంది వెనకనుంచి.

విశ్వం తల గిర్రున తిరుగుతోంది. ఏమిటీ మనుషులు? ఏమిటి వీరి తత్వాలు? ఎందుకంత చిత్రంగా ప్రవర్తిస్తారు?

మెదళ్ళో సుళ్ళు తిరుగుతోన్న అశాంతిని బలవంతంగా అదిమిపట్టి రాధ వుత్తరం విప్పాడు..

"విశ్వానికి—

నీ పెళ్ళి నిశ్చయమయ్యిందని తెలిసింది. చాలా సంతోషం. మురళి వెళ్లొచ్చి నీకు చేస్తారని ఇదివరకేవో పుకార్లు విన్పించినా అవి నీ దాకా రాని నీటి మూటలనుకున్నాను గాని ఇప్పుడూ అలా ఏదో చెప్పకోవడం ఆత్మద్రోహమే అవుతుంది. ఈ విషయంలో నీకన్నా నీ అభిప్రాయాలకన్నా నీ పరిస్థితులే ప్రముఖపాత్ర వహించాయనీ. ఫలితం మనకి వ్యతిరేక........

మయ్యిందనీ నాకు తెలుసు. జరిగిపోయిందేదో జరిగిపోయింది. జరిగిందాన్ని మర్చిపోయి జరుగబోయేదాన్ని చక్కగా మలచుకోవడం విజ్ఞులు చెయ్యాల్సిన పనంటారు. ఆ గత నీడలు లేకుండా హాయిగా ఆనందంగా నువ్వు వుండాలని ఆశిస్తూ—

నీ స్నేహితురాలు రాధ

ఆ ఉత్తరంలో ఎక్కడా హృదయాన్ని తూట్లుపొడిచే అక్షరాల్లేవు కానీ అందులోని ప్రతి అక్షరం అతడ్ని చిత్రవధ చేస్తోంది. ఆమె అతడ్ని తిడితే, శపిస్తే మోసగాడని నిందిస్తే అతడంత బాధపడేవాడు కాదేమో కానీ అలా జరుగలేదు. అందుకే అంత బాధ!

తలని ఏ రాయినేసో కొట్టుకోవాలనీ ఏ హుస్సేన్‌సాగర్లోనో పడి ఎవరూ గుర్తించకుండా చావాలనీ అన్పించిందతనికి. అంతపిచ్చివాడ్ని చేసిందా వుత్తరం —కాదతడి మనస్సు!

ఏడ్చాడు. జుట్టు పీక్కున్నాడు. తనకీ తండ్రికీ వుద్యోగం ఇప్పించలేని అసమర్థ ప్రభుత్వాన్నీ విధినీ దైవాన్నీ అందర్నీ అన్నిట్నీ దూషించాడు. అయినా కసి తీరలేదు. ఎవర్నో ఏదో చేసెయ్యాలన్నంత కసి ! ఆవేదన!

బస్సొచ్చింది. ఎక్కాడు.

డబ్బులడిగిన కండక్టర్ మీద కయ్యిమని లేచాడు. డబ్బు ఎగ్గొడతాననుకున్నావా? అంటూ అంతా వింతగా చూశారు. తలదించుకున్నాడు. అరచేతుల్లో ముఖం దాచుకొని బావురుమన్నాడు.

నారాయణగూడా చౌరస్తాలో బస్సుదిగి పేలేస్తోన్న ఎండలో దహిస్తున్న ఆకల్తో ఆవేదనతో నిలువెల్లా మండిపోతూ నిరీక్షించలేక రాధ గురించే ఆలోచిస్తూ గుండెలు పగిలేలా రోదిస్తూ పెద్ద పెద్ద అంగలేస్తూ నడిచాడింటికి.

అతడి బట్టలు చెమటతో తడిసి ముద్దయ్యాయ్. జుట్టు రేగివుంది. ముఖం నల్లగా వాడివుంది. కళ్ళు అగ్నిగోళాల్లా వున్నాయ్.

అతడి రూపం చూసి తార బెదిరింది. నమ్మలేనట్లు చూసింది రత్నావతి. 'త్రాగుడలవాటున్నట్టుందిరా దేవుడా. ఎరక్క ఇరుక్కుపోయాం' చీర కొంగు నోట్లో కుక్కుకుంటూ అనుకుంది ప్రకాశరావుగారి భార్య.

విశ్వం ఎవరివంకా చూడకుండా గదిలోకెళ్లి తలుపు లేసేసుకున్నాడు. కొంచెం సేపటికి రత్నావతి వచ్చి భోజనానికి పిలవగా ఆకలిగా లేదన్నాడు.

ఓ గంట సేపటికొచ్చిన ప్రకాశరావుగారికి విషయమూ తన అనుమానమూ చెప్పి కళ్ళు తుడుచుకుందాయన భార్య.

ఆయనెళ్ళి విశ్వాన్ని పిలిచి మాట్లాడారు. మందు వాసన తగలకపోయేసరికి తృప్తిగా నిట్టూర్చారు.

'ఏవిటేదోలావున్నావ్? భోంచెయ్యలేదుట...'

'ఆకలిగా లేక... రామచంద్రపురం వెళ్ళేనండి. అక్కడేదో టిఫిన్ తిన్నాను. బస్సుల కోసం అవస్థ అయ్యింది. పైగా ఎండొకటి. అంచేత...'

'అంతేనా లేక ఇంటి మీద ధ్యాస మళ్ళిందా? పోనీ ఓసారెళ్ళిరా. మళ్ళీ జాబొస్తే వెంటనే లీవు పెట్టడం కుదర్దు'

'అలాగేనండి...'

'జాబింకా రాలేదనేం ఇదవ్వకు. మా డిపార్ట్‌మెంట్లోనే కొత్తగా కొన్ని పోస్టులు రాబోతున్నాయి వచ్చే నెల్లో.. అప్పుడు నీకోటి వేయిస్తున్నాను. ముందుందులో జేరేక తర్వాత ఏం బాకులోనో ట్రై చేద్దాం..'

తలాడించాడు.

'భోంచెయ్యనంటున్నావు గనుక టిఫినైనా పంపమంటానుండు' నిష్క్రమిస్తూ అన్నారాయన.

19

రాధ దగ్గర్నుంచి శుభలేక వచ్చింది. నీ స్నేహితురాలి పెళ్లికి తప్పకుండా వచ్చి ఆశీర్వదిస్తావని ఆశిస్తున్నానంటూ ఒక స్లిప్ కూడా జతపరిచింది.

ఆ వార్తకి షాక్ తిన్నాడు విశ్వం.

తన ప్రియాతి ప్రియమైన వస్తువునెవరో అన్యాయంగా లాక్కుంటున్నట్టు విలవిల్లాడాడు. వెర్రి ఆవేశం వచ్చింది. ఏదేదో చేసెయ్యాలన్పించింది. అంతలో తన అసమర్థత గుర్తొచ్చింది. ఆడపిల్లలా ఏడ్చాడు తన అప్రయోజకత్వానికి. తనకేదో చిన్న వుద్యోగమైనా వచ్చివుంటే ఇంతటి ఘోరం జరిగేది కాదుకదా అని బావురుమన్నాడు.

మొదట రాధ పెళ్ళికెళ్ళకూడదనే అనుకున్నాడు. రాధ పరాయిసొత్తైపోతుంటే కళ్ళప్పగించి చూళ్ళేననుకున్నాడు. తన వల్ల తమ ప్రేమకథ బయటపడి పెళ్లిలో గొడవ జరిగినా జరగొచ్చని భయపడ్డాడు. కానీ ప్రాణంలో ప్రాణమైన ఆమె పెళ్లికెళ్ళకుండా వుండటం సాధ్యంకాని పని అని వెంటనే గ్రహించి ప్రయాణం పెట్టుకున్నాడు.

రాధ తనకిచ్చిన వుంగరాన్ని తిరిగిచ్చేద్దామనుకున్నాడుగానీ అతడి దగ్గరలేదిప్పుడు. ఆ మధ్య స్టేట్‌బ్యాంక్ పి.ఓ. పోస్టుకి అప్లై చేస్తూ ఫీజుకోసం డబ్బై రూపాయలకి తాకట్టుపెట్టేడు దాన్ని. అప్పట్నించీ విడిపించడం కుదర్లేదు. ఇప్పుడు విడిపిద్దామంటే తన దగ్గర డబ్బు లేదు.

గాఢంగా నిట్టూర్చాడు విశ్వం.

* * *

విశ్వాన్ని చూసి ఇంటిల్లిపాదీ ఎంతో సంతోషించారు.

'వదినా అంతా బావున్నారా' అని చెల్లెలడిగితే 'అక్కడ నిన్ను బాగానే చూస్తున్నారు కదా' అని తల్లి అడిగింది.

వాటికి జవాబులిచ్చి 'నాన్నేరమ్మా. నీ ఆరోగ్యం బావుంటోంది కదా?' అనడిగాడు.

'ఏం బాగో ఏమోరా. ఈమధ్య ఏ కాస్త పనిచేసినా నిస్త్రాణగా వుంటోందనుకో. ఏమైనా వయస్సొచ్చేసింది. దీని పెళ్ళికాస్తా అయ్యిందన్పిస్తే ప్రాణానికింత నిశ్చింతగా వుండేది. నీరసంగా అన్నారావిడ.

'నువ్వెప్పుడూ ఇంతే' అనెళ్ళిపోయిందా అమ్మాయి.

వాళ్ళు కట్నం రొక్కంగా ఇస్తున్నారని చెప్పేరు నాన్న. దాంతో చెల్లెలి పెళ్లి చేసేద్దామమ్మా. వీలైన సంబంధముంటే చూడమను.'

విశ్వం మాటలకి పొంగిపోయిందావిడ. 'మా బాబే మా అమ్మే. ఎంత చల్లనిమాట చెప్పేవురా నాయనా. నాకు తెలుసురా నువ్వెంత వాళ్ళింట్లో వుంటున్నా కన్నవాళ్ళనీ తోడబుట్టిన వాళ్ళనీ మర్చిపోవనీ. వుండు కాఫీ పెడతాను' అంటూ వంటింట్లోకి నడిచింది.

అయితే వీళ్ళంతా తను ఇల్లరికం వెళ్ళిపోయినట్టూ వాళ్ళువాడ్నైపోయి నట్టూ భయపడుతున్నారన్న మాట! బాగానే వుంది. ఇటు వీళ్ళకీగాక అటు వాళ్ళకీగాక త్రిశంకుస్వర్గంలో వున్న ట్టుంది తన పరిస్థితి!

నీరసంగా నవ్వుకున్నాడు విశ్వం.

కాఫీ తెచ్చిస్తూ అంది తల్లి 'ఆ అమ్మాయెవరో మొన్నవచ్చింది రా. నిన్ను బాగా ఎరుగునట. నువ్వుం టున్న వాళ్ళిల్లూ అదీ చెప్పమంటూ వచ్చింది. ఆ అమ్మాయి పెళ్ళిట. ఏ మాటకామాటే చెప్పుకోవాలి. ఆ చేసుకోబోయే అదృష్టవంతుడెవరో గానీ లక్ష్మీదేవిలాంటి పిల్లనుకో. అన్న ట్టివాళ లక్ష్మీ వారంకదూ? పెళ్ళి. ఇవాళేరా. వెళతావా? మమ్మల్నీ పిలిచిం దనుకో..'

'నేను వెళతాన్లే'

'ఏరా ఎంత సేపయ్యిందిరా వచ్చీ' అప్పుడే వచ్చిన రాఘవయ్యగారన్నారు.

'ఇంతి క్రితమే నాన్నా'

'ఎలావుందక్కడ? బావుందా? ప్రయత్నాలెందాక వచ్చాయి?'

'అలాగే వున్నాయ్'

'ఇంకా అలాగే వుండటమేమిట్రా సంబంధం కుదుర్చుకొని నాలుగు నెల లవ్వలేదూ? ఇదివరకెందరికో సునా యసంగా వుద్యోగం వేయించాట్ట మరి నీకింకా వేయించలేకపోవడమేవి ట్రా?'

విశ్వం మౌనం వహించేసరికి అత డి తల్లి అంది 'అల్లుడు కదా. పెద్ద వుద్యోగం వేయిద్దామని చూస్తున్నా రేమో నండీ'

'ఏమోలే. ఏమైనా మనకే అదృష్ట ముండాలి!'

అంటే ఆయనుద్దేశ్యం తను దుర దృష్టవంతుడనా?

విసురుగా బయటికి నడిచాడు వి శ్వం.

ప్రకాశరావుగారు చేతిలో చక్కని వుద్యోగం అధికారం వుండి కూడా తనకెందుకు ఉద్యోగం వేయించలేక పోతున్నారో ఆయనకేం అడ్డంకులు న్నాయో లేక ఇంకెలా ఆలోచిస్తున్నా రో అనుకుంటూ పార్కు కెళ్ళాడు.

తనూ రాధా కూర్చునే చోటు కెళ్ళి కాస్సేపు దిగులుగా కూర్చుని గత స్మృతుల్ని నెమరేసుకున్నాడు.

రాధకిప్పుడానికి ప్రెజెంటేషన్ కొనాలని గుర్తొచ్చి గిఫ్ట్‌షాపుకెళ్ళా డు. చాలా తిరిగేసి కడకి గాజుతో చేసిన తాజ్‌మహల్ బొమ్మకొని పేక్ చేయించాడు.

పెళ్ళి రాత్రి పదిన్నరకి గనుక ఫస్ట్ షో చూస్తూ టైమ్‌పాస్ చెయ్యొచ్చని అటునడిచాడు.

ఇంతలో అతడి ప్రక్కనో రిక్షా ఆగింది. అందులోంచి రాజేశ్వరీ ఆమె భర్త దిగారు. ఆమె అతడ్ని గుర్తు పట్టినా పట్టనట్టే భర్తతో కబుర్లు చెబుతూ నవ్వుకుంటూ హాల్లో కెళ్ళి పోయింది.

ఒకనాడు తనని చూసి సిగ్గుపడి తలుపుచాటుదాక్కున్న రాజేశ్వరి గుర్తు కొచ్చిందతనికి.

ఎంతలో ఎంతమార్పు!

అయితే రేపురాధ కూడా ఇలాగే....

ఆ వూహ మింగుడుపడలేదత డికి.

* * *

అవాళా గుళ్ళో ఒకే ముహూర్తానికి సుమారు పాతిక ముప్పై పెళ్ళిళ్ళవు తున్నాయ్. గుడిలోనూ గుడి ఆవరణ లోనూ అంగుళం మేర ఖాళీలేకుండా జనం వున్నారు.

పట్టు చీరల పరపరలు పిల్లల ఏడ్పు లూ పెద్దవాళ్ళహడావిడీ పురోహితుల మంత్రాలు మంటపంలో కూర్చుని అన్ని పెళ్ళిళ్ళకీ కలిపి వుమ్మడిగానూ ఆగకుండానూ మ్రోగుతున్న డోలూ సన్నాయి— అంతా అదోరకం లోకంగా అనిపించింది విశ్వానికి.

'మూడువాళ్ళ ముచ్చట ఈ బ్రతుకూ..' అని పాడుతూ వాళ్ళ మధ్య నుంచేళ్ళాలనిపించింది. అంత లోనే తను మరీ పెసిమిస్టైపోతున్నాడీ మధ్య అని నిందించుకున్నాడు.

చాలా పెళ్ళిళ్ళల్లా రాధ పెళ్ళి కూడా గుంపులో గోవిందాగా జరుగు తున్నందుకు బాధపడ్తూ అందర్నీ తప్పించుకుని ఆ పెళ్ళి దగ్గరికెళ్ళి కాస్త ఎడంగా నిలబడ్డాడు విశ్వం.

పెళ్ళికొడుకూ పెళ్ళి కూతురూ పీటల మీద కూర్చున్నారు. ప్రత్యేక వేషంవల్ల పూలదండలవల్ల ఇద్దరూ స్పష్టంగా కన్పించడం లేదు.

మరొకరి ప్రక్కన కూర్చొనున్న రాధని చూసేసరికి ఎవరో తన గుండె ల్ని వుక్కుహస్తాలతో నలిపేస్తున్న ట్టుగా బాధపడ్డాడు. కళ్ళల్లో చిప్పిల్లిన కన్నీళ్ళని అతికష్టం మీద నిగ్రహించు కున్నాడు.

కాస్తముందుకెళ్ళి అక్షింతలు వేసి ఆశీర్వదిద్దామనుకునే సంకోచంతో ఆగి పోయాడు. ఎవరైనా తనని చూసి గుర్తిస్తే లేనిపోని సమస్యలు తలెత్తొచ్చిం చింది. ఇప్పటికే తనవల్ల ఆమెకెంతో అన్యాయం జరిగింది. ఇక చిన్నపాటి అపకారం కూడా జరుగడానికి వీల్లేదు.

తను దూరాన్నుంచే రాధ సుఖం గా వుండాలని ఆశీర్వదించడం తప్ప వేరే ఏమీ చెయ్యడు. చెయ్యకూడదు.

రాధ అతడ్నే చూసింది. ఆమె కళ్ళు మిలమిల మెరిశాయి. సభ్యత మరిచి పీటల మీంచి లేచి వచ్చి అతడికి నమస్కరించింది.

సంభ్రమంలో తన చేతిలోని పేకె ట్‌ని అందిచ్చాడు విశ్వం. ఏమిటన్నట్టు భృకుటి ముడివేసి చూసి పాకెట్ విప్పింది.

'సమాధిని బహూకరిస్తున్నావా వి శ్వం?'

'పొరబడుతున్నావు రాధా. తాజ్ సమాధికాదు. ముంతాజ్‌యెడ షాజ హాన్‌కున్న ప్రేమచిహ్నం అది'

'అయితే ఇది నీ ప్రేమచిహ్నమా? సంతోషంగా స్వీకరిస్తున్నాను విశ్వం. మరి నా ప్రేమచిహ్నం ఏది?' అతడి బోసివేళ్ళని చూపిస్తూ అడిగింది.

'సారీ రాధా. వ్రేలికి పెట్టుకుంటే ఆ వుంగరాన్నెవరైనా దొంగిలిస్తారేమో నని నా హృదయపు సేఫ్టీలాకర్లో భద్ర పరిచాను'

'నాకు తెలుసు విశ్వం నీగుండె ల్నిండా నేనే వున్నానని'

ఎవరో అతడ్ని రాసుకెళ్ళారు.

పెద్ద చప్పుడు.

తుళ్ళిపడి చూసాడు.

తాజ్ క్రిందపడి ముక్కలయ్యింది!

పిచ్చిగా చూశాడు వాడివంక. తనని రాసుకెళ్ళిన వాడి చెంప పగుల గొడదామని చూశాడు గానీ అతడెప్పు డో జనంలో కలిసిపోయాడు.

వంగి తన హృదయంలాగే ముక్క లైన తాజ్‌ని ప్రోగుచేశాడు.

గుండెలు మూగగా రోదిస్తోంటే పగిలిన తాజ్ జాలిగా బాధగా చూస్తోం టే ఇంకక్కడ వుండలేక తాజ్‌ని కౌగిటంలో చుట్టేసి వెనుదిరిగాడు.

చీకట్లో ఒంటరిగా నడిచెళ్ళి కాలువ వంతెన మీద కూర్చున్నాడు.

సంతోషంగా వున్నప్పుడూ, బాగా విచారంగా వున్నప్పుడూ అక్కడి కొచ్చి ప్రకృతినీ పారే కాలువనీ చూసి ఓదార్పుపొందుతాడు. కానిప్పుడు కాలువలో ఒక్క చుక్కాలేదు!

ఈ పాటికి రాధ మరొకరి సొత్తై పోయి వుంటుంది.

ఇది వరకు రాధ తలపులూ రాధ మాటలూ రాధ వుత్తరాలు ఎంతో ఓదార్పుగా పన్నీటి జల్లుల్లా వుండేవి. ఇంకవేమీ లభ్యం కావు. అయిదేళ్ళ నుండీ అవిచ్ఛిన్నంగా సాగుతూవచ్చిన తమ ప్రేమ ప్రవాహానికివాళ గట్టు వేయబడింది. ఇవాళ్టి నుండీ రాధెవరో తనెవరో!


అతడి గుండెల్నిండా విషాదం గూడుకట్టుకుంది.

20

ఇంటికెళ్ళొచ్చిన విశ్వం ఇదివర కెన్నడూ లేనంత దిగులుగా పర ధ్యానంగా వుండటం ప్రకాశరావు గారింట్లో వాళ్ళందరి వీపుల్నీతట్టి లేపి కూర్చోబెట్టి మరీ ఆలోచింప జేసింది.

ఇంకా వుద్యోగం రాలేదని వాళ్ళ వాళ్ళంతా ఏమన్నా అన్నారేమో! అల్లు డూ ఇంట్లో పెట్టుకుని నాలుగు నెలల వుతోన్నా ఏ గుడ్డూ రాకపోతే!

తొందరగా ఏదోటి చూడండీ అం



24. ముందువైపు వెంట్రుకలు కల్పి వెనక్కు దువ్వి 'బఫెట్' చేసుకోవాలి. వెంట్రుకల్ని ఒక పక్క చిన్నగా విడదీయాలి.



25. వదులుగా జడ వేసి తలలో ఒక పక్క పూలు పెట్టుకోవాలి.

మే వినరు. అదేదో వస్తేగానీ ఆ వాలుగక్షింతలూ వెయ్యడం పడదాయె. ఇవేం పెళ్ళిమాటలండీ అంతే నీకు తెలీదు వూరుకో అంటారు. లేకపోతే పెళ్ళి కాకుండానే ఇంట్లో పెట్టుకోవడం ఏవిటి విడ్డూరంగాకపోతే!' అనుకుంది ప్రకాశరావుగారి భార్య.

ఎన్నడూ దీక్షగా చూసేరగని తారకూడా అతన్లోని మార్పు పసిగట్టి భుజాలు తడుముకుంది.

వుద్యోగం రాకపోవడమేగాక మరేదో కారణముండే వుంటుంది అని పసిగట్టింది రత్నావతి. మరిదిగారేదో లావున్నారేం. ఉద్యోగం గురించా లేక..'

'అబ్బే అదేం కాదండీ...' ఇబ్బందిగా చూస్తూ అన్నాడు.

'మరేవిటి చెప్పండి...'

ఇన్నాళ్ళని లేకుండా మీ ఇంట్లో వుండి మీ మీద ఆధారపడ్డం... పైగా లోకులు....'

లోకులు పలుగాకుల్లెండి. ఇతరుల్లో లోపాలు వెదకడమే తప్ప, ఆత్మవిమర్శ చేసుకోవడం ఈ లోకులకి తెలీదు లెండి. అలాటివాళ్ళని మనం పట్టించుకోవడం అనవసరం'

ఆనాట్నించి హరి పరిచయం మరింత పెరిగింది. తరచూ కబుర్లేసు కూర్చుంటున్నారిద్దరూ.

ఈ పరిణామం చూసి బుగ్గలు నొక్కుకున్నారు. ఆపైన కంగారుపడసాగారు ఇంట్లోవాళ్ళు!

కుడితిలో పడ్డ ఎలుకలాగా వుంది. ప్రకాశరావుగారి పరిస్థితి.

తనకెంతో పలుకుబడి వుంది గనుక పది ఇరవైరోజుల్లో వుద్యోగం వేయించెయ్యొచ్చన్న ధీమాతో ఆ షరతు కొప్పుకుని ఇంట్లో పెట్టుకున్నారు. కానదంత సులభం కాదని వెంటనే తెలిసిపోయింది. పైగా పరోపకారార్థం ఇతరుల్ని అర్థించడానికీ స్వంత అల్లుడి గురించి అడుగడానికీమధ్య చాలా చాలా తేడావుందని గుర్తించక తప్పలేదు.

ఇంట్లో భార్యా పోరొకటి. విశ్వం తండ్రి వాళ్ళూ తనని అసమర్థుడనుకుంటున్నారేమో నన్న భయమొకటి. అందుకే తనకి తెలిసిన వారి ద్వారా బ్రోకర్ల ద్వారా లంచం ఇవ్వడానికి సిద్ధపడి అభిమానం చంపుకుని మరీ కృషి చేస్తున్నారు.

అవో కొలిక్కి రావడం లేదని ఇదైపోతోంటే రత్నావతి విశ్వంతో చనువుగా వుండటం మరీ కలత పెట్టిందాయన్ని. భర్తకి దూరంగా వుంటోన్న ఆడది. ఏ క్షణంలో ఏం బుద్ధి పుడుతుందోనని భయపడి 'నీ ట్రాన్స్‌ఫర్ ప్రయత్నాలెంత వరకూ వచ్చాయో వెంటనే తెలియజేయి ' అంటూ అల్లుడికి ఉత్తరంరాశాడు ప్రకాశరావుగారు!

* * *

ఒక ప్రైవేటు ఫర్మ్‌లో కెమిస్ట్ పోస్టుకి ఇంటర్వ్యూ వచ్చింది విశ్వానికి. అంతా ఎంతో సంతోషించారు. విశ్వం సరేసరి.

ప్రకాశరావుగారు చిన్నసైజు ఉపన్యాసం ఇచ్చారు.

'నువ్వేం కంగారుపడకు. ఏ మంత్రిగారిచేతో వాళ్ళకి ఫోన్ చేయిస్తాలే. అలాగని మన కృషిలోపం వుండకూడదు. వాళ్ళేం తయారుచేసేదీ లెటర్ హెడ్‌లోవుంది గనుక వాటి తయారీకి సంబంధించిన మేటరంతా బాగా చదువు. మార్కెట్ పొజిషన్ కూడా కనుక్కో. తెలిసిందా? రేపు ఇంటర్వ్యూలో ఏ ప్రశ్నలకైనా జవాబు తెలీకపోతే తెలీదని ఫ్రాంక్‌గా చెప్పెయ్ గానీ తెలిసీ తెలీనిదాన్ని చెప్పాలని ప్రయత్నించకు. ప్రైవేటు కంపెనీవాళ్ళు పెర్సనాలిటీకే ప్రాముఖ్యతిస్తుంటారు. రేపు టక్‌చేసి టైకట్టుకువెళ్ళు. టై కావాలిస్తే మావాడ్నడుగు ఇస్తాడు. మరిక చదువుకో..' అనెళ్ళిపోయారు.

ఈ జాబ్ తప్పకుండా వస్తుందని విశ్వసిస్తున్నాడు విశ్వం.

కెమిస్ట్ పోస్టుగనుక ఫైల్స్‌లో కూరుకుపోనక్కర్లేదనీ, తన చదువు సార్థకమవుతుందనీ ఎంతగానో ఆనందిస్తున్నాడు.

ఆ రాత్రి కెమిస్ట్రీనో పట్టు పట్టేడతడు.

మర్నాడు ఇన్‌షర్ట్ చేసి టై కట్టుకుని టిప్ టాప్‌గా తయారయ్యాడు. అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకుని ఆశ్చర్యపోయాడు తనేనా అనుకుని. ఇప్పుడు గ్రాడ్యుయేట్‌లా పెద్ద ఉద్యోగానికి తగిన అభ్యర్థిలా వున్నానన్పించి సంబర పడ్డాడు. ఇదివరకిలా వేషం వేసుకోనందున సెలక్ట్ కాలేదేమోనని అనుమాన పడ్డాడు.

అతడ్ని చూసి సంభ్రమంతో తన గదిలోకిపారిపోయి తలుపుసందులోంచి రెప్పార్పకుండా చూడసాగింది తార.తన స్వప్న సుందరుడులావున్న విశ్వాన్ని. రత్నావతి రెప్పవెయ్యడంమర్చిపోయింది.

'అల్లుడు గారు అందగాడే సుమా. తారా ఇద్దరూ చక్కని జోడీ సుమా' అనుకుందామె తల్లి.

అందరికీ చెప్పి ఆటోలో తిన్నగా ఆ కంపెనీ ఆఫీసుకెళ్ళాడు విశ్వం.

రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసుల్లా బూజు పట్టి శిథిల భవనంలాగా లేదు. చాలా అందంగా అధునాతనంగా గ్లాస్ డోర్స్‌తో డోర్ కర్టెన్స్‌తో ఆకర్షణీయంగా ఉంది.

డోర్ త్రోసుకుంటూ లోపలికెళ్ళాడు.

ప్యూన్ విష్ చేశాడతని వేషానికి.

లోపల పులి చర్మం ధరించినట్టున్న సోఫాలు. కాళ్ళకింద ఎర్రటి వాల్ టు వాల్ కార్పెట్లు. అన్ని వైపులా ఫోన్లు. గోడలకి రమణీయ చిత్రాలు. ఆ కంపెనీ తాలూకు ఫ్యాక్టరీలూ, వర్కింగ్ స్టైలూ, ఫంక్షన్ల ఫోటోల రూపం ధరించాయి.

ఆదివారమవడంవల్ల రిసెప్షనిస్ట్ తప్ప ఆఫీసు జీవులెవ్వరూ లేరు.

అతడి కన్నా ముందు వచ్చిన సుమారు పదిమంది అభ్యర్థుల్ని శల్య పరీక్షచేసి రిసెప్షనిస్ట్ దగ్గరి కెళ్ళాడు. సన్నగా పొడుగ్గా నాజూగ్గా పెదాలకి లిప్‌స్టిక్‌తో బొడ్డు కిందకట్టిన చీరతో రబ్బరు బొమ్మలావుంది. నైస్ గాళ్ అనుకుంటూ 'హలో' అన్నాడు.

తిరిగి విష్ చేసి అతడి పేరడిగి లిస్టులో టిక్ పెట్టుకుని 'ప్లీజ్ బీ సీటెడ్' అంది తీయగా.

సోఫా మీద దర్జాగా కూర్చున్నాడు. మెల్లగా ప్రక్కవారి చదువుల గురించి ఎంక్వైరీ చేశాడు.

కెమికల్ ఇంజనీర్స్, యమ్మెస్సీ కెమిస్ట్రీ వాళ్ళూ, అనుభవం ఉన్న వాళ్ళూ రావడం చూసి అదిరిపడ్డాడు. కేవలం ఎనిమిదొందల జీతానికి ఇంజనీర్లుకూడా వస్తున్నారంటే ఎంత చవకైపోయాయి డిగ్రీలు!

ఫోన్ మ్రోగింది. రిసెప్షనిస్ట్ రిసీవరెత్తి 'హలో...' అంది.

విశ్వమే కాదు మిగతా వాళ్ళూ అదిరిపడి తమ చెవుల్ని ఫోన్ మాటలకప్పజెప్పేశారు.

'ఎవరండీ? మంత్రిగారి పి.ఏనా? గుడ్ మార్నింగ్ సార్. వాట్ కెన్ ఐ డూ ఫర్యూసార్..? చెప్పమన్నారా? అలాగే సార్.. వాటీజ్ హిజ్‌నేమ్? యస్..యస్.. పెర్సనల్ మేనేజరు గారు రాగానే చెబుతున్నాన్. మీకు ఫోన్ చెయ్యమని కూడా చెప్పమన్నారా? ఓ.కె సార్. థాంక్యూ.

ఆమె అప్లికేషన్ ఫైల్లోంచి ఓ అప్లికేషన్ బయటికి తీసి ఓ స్లిప్ మీద ఏదో రాసి దానికి పిన్ చేసింది.

తన మామగారే తన గురించే ఫోన్ చేయించి ఉంటారనుకుని పొంగిపోయాడు విశ్వం. గర్వంగా అందరి ముఖాల్లోకే చూశాడు. తనకన్నా ఎక్కువ అర్హతలున్న వాళ్ళని చూసేసరికి మనసంతా చేదుగా అయిపోయింది.

ప్రేమలోనూ, యుద్ధంలోనే కాదు ఇంటర్వ్యూల్లో కూడా మోసం. అన్యాయం. ఫెయిర్‌గేమ్ లాటి మాటల కర్థం లేదని సమర్థించుకున్నాడు.

కాస్సేపటికి ఇంటర్వ్యూ మొదలైంది.

విశ్వాన్ని పిలిచారు. అతడు లోపలికెళ్ళబోతోంటే ఒకతను స్టైలుగా వచ్చి రిసెప్షనిస్ట్‌తో ఏదో చెప్పేడు. ఆమె కంగారుగా లేచొచ్చి విశ్వాన్ని ఆపి అతగాడ్ని లోపలికి పంపింది. ఇంటర్ కమ్‌లో లోపలి వాళ్ళతో కాబోలు మాట్లాడింది.

అతడు నాలుగు నిమిషాల్లోనే వచ్చేశాడు. అతడి వెంట ఇంటర్వ్యూ చేసే ఇద్దరెళ్ళి పోయారు.

విశ్వాన్ని పిలవగా లోపలికెళ్ళాడు. లోపల చీఫ్ కెమిస్ట్ ఒక్కరే వున్నారు. అసలు ఇంటర్వ్యూ అయి పోయిందనిపించింది. డీలా పడి పోయాడొక్క సారే.

ఏవో రెండు చిల్లర ప్రశ్నలేసి అన్నాడతడు 'మేం ఒకవేళ సెలక్ట్ చేసుకుంటే మా ఫార్మ్‌లోనే వుంటామని అయిదేళ్ళకి బాండు రాసి ఇవ్వాలి. మొదటి రెండేళ్ళు ట్రైనింగిస్తాం. అంటే మొదటి ఏడాది నెలకి అయిదొందలు, రెండో సంవత్సరం ఆరొందలూ చొప్పునిస్తాం. తర్వాత రెగ్యులర్ పేలో ఫిక్స్ చేస్తాం. మీ కిష్టమేనా?'

అవాక్కైపోయాడు.

ఆకర్షణీయమైన జీతమంటూ ప్రకటించి ఇప్పుడు ట్రైనింగ్, బాండు అనటం......

'సారీ' అని లేద్దామనుకునేసరికి తన సుదీర్ఘ నిరుద్యోగ పర్వం కళ్ళ ముందు కదిలింది.

'నాకిష్టమే సార్' అనేశాడు.

'మీరిక వెళ్ళొచ్చు. వేకన్సీలుంటే తెలియజేస్తాం'

థాంక్స్ చెప్పి బయటికి వచ్చాడు విశ్వం.

'ఇందాక లేటుగా వచ్చాడూ అతడు మినిస్టర్ కేండిడేట్ అట. అతడి మెళ్ళో ఉద్యోగహారం వేసి చక్కాబోయారు పెర్సనల్ మేనేజర్, ప్లాంట్ మేనేజరూ' అన్చెప్పేరొకరు.

ఆపై జరుగుతున్న తతంగమంతా హంబక్కేనని అర్థమై పోగా విసురుగా ఉక్రోషంతో బయటికి నడిచాడు.

* * *

"హలో" పలకరించాడు వర్మ. "ఏవిటంత స్పీడుగా వెళ్ళిపోతున్నారు"

"ఏం లేదు. మీరిక్కడ..." సెక్రటేరియట్లో పరిచయమైన అతడితో అన్నాడు.

"మా ఇల్లిక్కడికి దగ్గరే లెండి. మీకేదైనా జాబ్ వచ్చిందా?"

"అదొస్తే ఇలా రోడ్డుమీద ఎందుకుంటాను" నవ్వాలని ప్రయత్నిస్తూ అన్నాడు విశ్వం.

"నేనూ మీతో కలిశాన్లెండి"

"అదేం? సెక్రటేరియట్ జాబ్."

"అసెంబ్లీ సెషన్స్ జరుగుతున్నాయి గనుక పని ఎక్కువగా—

వుందని టెంపరరీగా వేసుకున్నారు. సెషన్స్ అయిపోయాయి. మమ్మల్ని కూడా ఇంటికెళ్ళమన్నారు.

'బాడ్‌లక్...'

'దానికేం లెండి, మీకో గుడ్ న్యూస్. నాకు మొన్ననే పెళ్ళి అయ్యింది. మీకు చెబుదామని చూశానుగాని అడ్రస్ తెలియదు. పైగా అనుకోకుండా హడావుడిగా అయిపోయింది. మంచం పట్టిన మా నాయనమ్మ నా పెళ్ళి చూడాలని పట్టుబట్టిందిలెండి...రండి మా ఇల్లు చూద్దురుగాని'

కాదన్లేక అనుసరించాడు

ఇల్లు నీట్‌గా సర్ది వుంది. ఇల్లాలి మహిమ అనుకోకుండా వుండలేకపోయాడు. మనస్సు ఎందుకో ఊరికే రోదించసాగింది. మరేం గుర్తుకొచ్చిందో! ఒక ప్లేట్‌లో అరిసెలు, సున్ని వుండలు, లడ్డూలు పెట్టి తీసుకొచ్చాడు వర్మ.

'నా మిసెస్‌ని పరిచయం చేద్దును గాని ఇప్పుడు ఆమె లేదు. బంధువుల ఇంటికి వెళ్ళింది ఇంతక్రితమే...'

'మరోసారి పరిచయం చేసుకుంటాన్లెండి'

'పెళ్ళి ఫోటోలు చూడండి' ఆల్బమ్ తెచ్చి ఇచ్చాడు. మొదటి ఫోటో చూసి మ్రాన్పడిపోయాడు. గబగబా తిరగేసి అర్జెంట్ పని వుందని చెప్పి పరుగులాంటి నడకతో వెళ్ళిపోయిన విశ్వాన్ని వింతగా చూస్తుండిపోయాడు వర్మ. ఆ ఫోటోలో వున్నది....రాధ!

21

కరుణని ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రిగా పేర్కొని ప్రచారం చేస్తున్నారు పత్రికల వాళ్ళు, పబ్లిషర్లూ. అతితక్కువ కాలంలో అపూర్వ పేరు ప్రతిష్ఠలు సంపాదించుకుంది ఆమె. చక్కని శైలితో సులభమైన వాక్యాలతో సున్నిత పదాలతో హృదయాన్ని హత్తుకునే సంఘటనలతో వేలాది పాఠకుల్ని ఆకట్టుకుంది. వారి అభిమాన రచయిత్రి అయ్యింది.

ప్రస్తుతం రెండు వార పత్రికల్లో ఆమె నవలలు సీరియల్‌గా ప్రచురించబడుతున్నాయి. ఆ మధ్య ఒక మాస పత్రికలో ప్రచురించబడ్డ నవలను, ఇంకో డైరెక్ట్ నవలను ప్రచురించాడు ఓ పబ్లిషర్. సీరియల్‌గా వస్తున్న వాటిల్లో ఒక నవలను ఒక ప్రముఖ నిర్మాత సినిమాగా తీస్తూవుండడంతో ఆమె పేరు మార్మోగిపోతోందని చెప్పాలి.

ఆమె కలం నుండి వెలువడ్డ ప్రతి రచనా విశ్వం చదువుతున్నాడు. ప్రతి రచనా ఒక మహోన్నత వ్యక్తిని దృష్టిలో వుంచుకుని రాస్తున్నట్లు ఆ వ్యక్తి తనే అయినా ఆశ్చర్యపడనక్కర్లేదని అనుకున్నాడు. కథానాయకుడు తన ఛాయలా సర్వగుణ సంపన్నుడిగా ఆమె చిత్రిస్తూ వుండడం చూసి ఆమె కలల్లో విహరిస్తోందని అనుకున్నాడు. ఎంతటివాడైనా పరిస్థితుల చేతుల్లో బానిసేనని ఆఖరికి దేవుడు మనిషిగా పుట్టినా అన్నేసి బాధలు భరించాల్సి రావడం పరిస్థితుల వల్లనేనని

వాస్తవాన్ని వివరిస్తూ ఆమెకు ఉత్తరం రాశాడు. ఆదర్శాల మార్గం పరిస్థితుల విషమ ప్రాబల్యంవల్ల కంటక ప్రాయమైనప్పుడు ఎంతటి ధీరోదాత్త హీరో అయినా వెనుకంజవేసి మరో సురక్షిత మార్గాన్ని ఎన్నుకుంటాడనీ ఆ విషయం. ఆమె రచనలో ప్రతిబింబించాల్సిన అవసరం వుందని కూడా పేర్కొన్నాడు.

మొదట ఉత్తరం రాయకుండా తనే వెళ్ళి ఆమెతో చర్చిద్దామనుకొన్నాడు గానీ ముఖం చెల్లక ఊరుకొన్నాడు.

తన పెళ్ళి ఒప్పందం గురించి ఈ పరికామెకి తెలిసే వుంటుంది. గనుక తన ఉత్తరాన్ని చూసి నవ్వుకుంటుందేమో అన్పించింది. గొప్ప పేరూ డబ్బూ గడిస్తోంది గనుక తనని మరచినా మరచిపోయి వుండొచ్చుననుకొనే సరికెందుకో గుండెలు మూల్గాయి!

ఆ మధ్య వెళ్ళిన ఇంటర్వ్యూ మీద అతడేమీ ఆశపెట్టుకోలేదు. ఆవేళే మరొకర్ని సెలక్ట్ చేసుకొన్నారని తెలీడం వల్ల ఆ సంగతి మర్చిపోయాడు కూడా.

కాని ప్రకాశరావుగారోరోజన్నారు 'మొన్న ఇంటర్వ్యూ బాగా చెయ్యలేదటగా, అందువల్లే పోస్టింగివ్వలేకపోయాం సారీ అన్నారు ఫోన్ చేస్తే'

దిమ్మెర బోయాడు.

'ఇంటర్వ్యూ సరిగ్గా చెయ్యకపోవడమేమిటి? వాళ్ళు పెర్సనల్ విషయాలే చూడడిగారు. చెప్పేను. సబ్జెక్ట్‌ని టచ్ చెయ్యందే!'

'ఏమో మరి, అలా అన్నారు.'

'ఎవరో మంత్రి గారు ఫోన్ చేశారండి మేముండగానే. ఆయన అభ్యర్థిని సెలక్ట్ చేసినట్లు చెప్పేరప్పుడే ఇంకేవంకా దొరక్క అలా అంటారు'

'ఏమైనా మన లోపం వుండకూడదోయ్ అన్నట్టు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి దగ్గర ఒక్కోసారి అప్పటికప్పుడు అక్కడున్న వాళ్ళని పిలిచి టెంపరరీ పోస్టులకి పంపిస్తుంటారు. అప్పుడప్పుడూ వెళ్తొస్తూ వుండు'

తలూపేడు.

మర్నాటి నుంచి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికెళ్ళిరావడం అతడి దినచర్యలో ఒక భాగమయ్యింది.



26. వెంట్రుకల్ని మూడు భాగాలుగా విడదీయాలి. మొదటి, మూడవ భాగాల్ని వదిలి రెండో భాగాన్ని తిరిగి రెండుగా విడదీసి వాటితో రెండు ఉండలు చేయాలి. పిన్నులు కుచ్చి వాటిని బిగుతు చేయాలి.

ఆ తర్వాత మిగతా రెండు భాగాల్ని కుడివైపు తీసుకుని వాటిని పైన మెలి తిప్పాలి. అదే పద్ధతిలో తిరిగి ఎడం వైపు తీసుకుని మెలితిప్పాలి. ఆ విధంగా చేసేప్పుడు కింది భాగాన్ని పూర్తిగా కప్పాలి. పిన్నులు పెట్టి ఆ తర్వాత మొదటి ఉండపై పువ్వులు అలంకరించాలి.

అవేళాయాళీ పే నిరుద్యోగి జీవితం లా శిథిల గోల్కొండకన్నా అధ్వాన్నంగా వుంటుంది. దానిముందు ఎండలో చెమటలు క్రక్కుతూన్న గంటల కొద్దీ నిలబడే నిరుద్యోగుల్నీ వారి సహనాన్నీ చూస్తే శాశ్వతస్త ఋషులేమో అన్పిస్తూంటుంది.

వారి కళ్ళల్లో మిణుకుమిణుకుమని వెలిగే ఆశాజ్యోతి ఆరిపోయినవాడే మవుతారని వెర్రిగా ప్రశ్నించుకుంటూంటాడు విశ్వం అప్పుడప్పుడూ

చదువుకున్న వాళ్ళేగాక చదువు లేని నిరుద్యోగులు కూడా తీర్థప్రజల్లా వచ్చి వాళ్ళిచ్చే కార్డుల కోసం ఎండలో ఆకుల్లేని చెట్ల నీడల్లో ఆదామగా పడుతోన్న పాట్లు చూస్తాంటే ఇదా నా దేశం అన్పిస్తుందెవరికైనా.

రోజూలానే అనంతమైనక్యూలో రెన్యూవల్స్ కోసం నిరీక్షిస్తోన్న నిర్భాగ్య సహోదరుల్ని కళ్ళతోనే పరీక్షించి లోపలికెళ్ళబోతోంటే వర్మా అతడితో బాటు రాధా ఎదురొచ్చారు.

ఎవరినైతే మరచిపోవాలనుకుంటున్నాడో ఎవరినైతే తప్పించుకు తిరగాలనుకుంటున్నాడో వారే ఎదురయ్యేసరికి ప్రతిభుడయ్యాడు, తత్తరపడ్డాడు.



27. వెంట్రుకల్ని దువ్వి వాటిని పైకి ఎత్తాలి. తర్వాత వాటిని పై నొకటి కిందొక ఉండేట్టు రెండు భాగాలుగా విడదీయాలి. పై దాన్ని మెలి పెట్టాలి. కింది భాగాన్ని ఉండగా చుట్టాలి. తర్వాత వాటిని పిన్నులతో బిగుతు చేయాలి. కొప్పులో ఓ పక్కగా పువ్వులు పెట్టుకోవచ్చు.

'హల్లో విశ్వం. ఈ మధ్యసలు దర్శనాలు లేవేం? అన్నట్టేమె నా మిసెస్ రాధా. మొన్ననే డిగ్రీ పాసయ్యింది. జాబ్ చేద్దామని ఎంప్లాయిమెంట్లో రిజిస్ట్రేషన్ కోసం తీసుకొచ్చాను. ఇతను విశ్వం నా ఫ్రెండ్'.

'భలేవారే. విశ్వం నాకు తెలీకపోవడమేమిటి. ఏం విశ్వం, అప్పుడే మర్చిపోయావా?'

'అబ్బే... అది కాదు... మరేవిటంటే..'' నీళ్ళు నమిలాడు.

'అయితే మీ ఇద్దరికీ ఇదివరకే పరిచయాలూ గట్రా వున్నాయన్న మాట. కొంపతీసి ఒకే ఊరువాళ్ళు కాదు కదా?'' వర్మా అన్నాడు నవ్వుతూ..

'కొంప తియ్యాల్సిందే. ఒకే ఊరు ఒకే కాలేజీ ఒకే వీధిన అని ఆగి ' మా పెళ్ళికి తప్పకుండా వస్తాననుకొన్నాము. అన్నది.

'వద్దామనే ప్రయత్నించాను కానీ.' అన్నాడు గుర్తొచ్చింది వర్మాకి అనాళ రాధ ఫోటోని చూసి పరుగెత్తిన సంగతి. బహుశా రాధని మూగగా ప్రేమించి వుంటాడు. ఆమెకి పెళ్లైపోయిందని తెలిసి భరించలేక .. సానుభూతిగా చూశాడు వర్మ మిత్రుడివంక.

'మా ఇంటికిరా విశ్వం. తీరిగ్గా అన్ని విషయాలూ మాట్లాడుకుందాం'

'అలాగలాగే' ఎవరో తరుముతున్నట్టు శలవు తీసుకొని వేగంగా అడుగు వేశాడు.

22

'మీతో అత్యవసరంగా మాట్లాడాలి. ఓ సారి రావాల్సిందిగా కోరుతున్నాను' అంటూ కరుణ ఉత్తరం రాసింది.

తను వెయ్యాల్సినవేమీ లేదు. గోళ్ళు గిల్లుకుంటూ ఇంట్లో కూర్చుంటే ఇది వరకట్లా అల్లుడని గౌరవంగా చూట్టం లేదు. నిరుద్యోగి అల్లుడని ఎత్తిపొడుస్తూన్నారు. అంచేత వెంటనే బయల్దేరాడు విశ్వం.

ఆత్మీయంగా ఆహ్వానించింది కరుణ

'ఇన్నాళ్ళకి దయ కలిగినందుకు సంతోషం'

'కానీ నా పరిస్థితి...

''తెలుసుగనుకే తప్పు పట్టటం లేదు. ఉత్తరంలో ఏదేదో రాశారేమిటీ'' ఫలహారం ప్లేటుతెచ్చి ఎదురుగుండా వున్న టీపాయ్ మీద పెడుతూ అంది.

'రాయడం వరకే నా బాధ్యత దానికి వివరణ ఇవ్వడానికి నేను రచయితను కాదు'

'కాని మీరు రైటర్ మేకర్'

'అదేమోగాని నేను మీ అభిమాన పాఠకుడ్ని. మీ రచనాపాటవం నన్ను బాగా ఆకట్టుకొంది కరుణా. నువ్వీ రోజున పాఠకుల అభిమాన రచయిత్రిగా ఖ్యాతినార్జించినందుకు నిజంగా నాకెంతో సంతోషంగా వుంది. అనామకంగా పడివున్న ఒక విత్తనాన్ని భూమిలో పాతి ఇన్నినీళ్ళు పోశానంతే. ఇవాళక్కడ పుష్పఫల భరితమైన మహావృక్షం వుంది. అందుకు చాలా ఆనందంగా గర్వంగావుంది. ఆయామ్ రియల్లీ ప్రౌడ్ ఆఫ్ యూ ఇదివరకట్లా ఆమెని పరాయి దానిలా చూడలేకపోతున్నాడు. మధ్య మధ్య ఏకవచనంతో సంభోదిస్తున్నాడు కూడా.

'ఇంకా చెప్పండి. వెన్నెల సోనల్లాంటి మీ తీయని మాటలు వింటూ ఎప్పుడూ ఇలాగే వుండి పోవాలన్పిస్తోంది''

ఆమె మొఖంవంకే చూస్తుండి పోయాడు కొన్ని క్షణాలపాటు.

ఆమె రెప్పలు బరువుగా సిగ్గుతో వాలిపోయాయి.

'ఏవిటలా చూస్తున్నారు అపరిచితని చూసినట్లు?

'కళామఖంలో శోభాచిహ్నం లేదే అని' ఆమె తలవంచుకుంది. కళ్ళు సజలమయ్యాయి.

''నవలల్లో అన్నేసి ఆదర్శాలు వల్లించే నువ్వెందుకు వాటిని పాటించవు కరుణా? బొట్టునెందుకు ధరించ కూడదు చెప్పు? నిన్నిలా చూస్తే పాఠకులేమనుకుంటారో తెలుసా?'

'అందుకే బయటికెక్కడికీ వెళ్ళటం లేదు'

'కాని అది పరిష్కారం కాదు'.

''నా దేవుడు స్వయంగా నా నుదుట తిలకాన్నలంకరించే వరకూ అలంకరించుకోదలచలేదు''

'అంటే? వాట్యూమీన్?'

'నేనంటున్నది నిజమేనండీ. మీరే నా దేవుడు. పాశవలూ ఎత్తిపొడుపులూ తప్ప అనుభూతులూ ఆనందాలూ లేని మోడులాంటి నా జీవిత వనంలో వసంతంలా మీరు ప్రవేశించారు. మూగబోయిన హృదయవీణ తీగల్ని సరిచేసి అనురాగపు ప్రేళ్ళతో మీటి మధురగీతం ఆలాపించారు. నా జీవనకావ్యానికో అర్థాన్నీ ప్రత్యేకతనీ సమకూర్చి నాకు పునర్జన్మ ప్రసాదించారు. అలాంటి మీరు తప్ప నాకింకెవరు దేవుడు? అందుకే మిమ్మల్ని చేతులెత్తి అర్థిస్తున్నాను. మీరు నాబాధ్యత వహించక్కర్లేదు. శారీరక సుఖాలివ్వక్కర్లేదు తాళికట్టక్కర్లేదు. కేవలంగా నుదుట కుంకుమ దిద్ది మానసికంగా మీ భార్యని కానివ్వండి చాలు. ఆ తృప్తినీ ఆనందాన్నీ నాకివ్వండి చాలు. ప్లీజ్.. అంతకంటే మిమ్మల్నేమీ కోరను... అర్థించను'

'కన్నీరు కారుస్తూ జాలిగా అంటోన్న కరుణని చూసేసరికతడి గుండెలు ద్రవించాయి. ఆమెని గాఢంగా హృదయాన్ని హత్తుకోవాలన్న ఆవేశం కలిగింది. కాని వెంటనే నిగ్రహించుకొన్నాడు.

'నీకు తెలీదు కరుణా. నా గురించిన నిజాలు నీకు తెలిస్తే నన్ను దేవుడు కాదు పరమ రాక్షసుడినంటావ్'

''శూర్పణఖ ముక్కుచెవులు కోయించినంత మాత్రాన, క్షుద్రకుడ్ని దారుణంగా వధించినంత మాత్రాన, వాలిని ధర్మవిరుద్ధంగా నేలకూల్చినంత మాత్రాన రాముడు దేవుడుకాక పోయాడా నా దేవుడు కాకపోవడానికి?'

''నీకెలా చెప్పాలో తెలీడంలేదు కరుణా. నేను దుర్మార్గుడ్ని! ప్రేమించిన పడతిని మోసంచేసి పవిత్రమైన పెళ్ళిని వ్యాపారంగా మార్చిన పాపిని దుష్టుడ్ని! అలాటి నేను నీనుదుటెలా తిలకం దిద్దగలను? అద్దంలాంటి నీ హృదయంలో నా నీడ ఎలాపడనివ్వగలను? నన్ను క్షమించు కరుణా నేను మనిషిని. నిర్భాగ్య నికృష్ట మనిషిని తప్ప
దేవుడ్నికాదు. నన్ను క్షమించు కరుణా క్షమించు...

విసవిసా బయటికి నడిచినవాడల్లా గేటు దాటబోతూ ఆగి వెనుతిరిగి చూశాడు.

విషాదమూర్తిలా వుంది కరుణ!

ఒక్కక్షణం ఆలోచించాడు.

ఒక స్థిర నిశ్చయానికొచ్చాడు.

గబగబా ఆ అపక్కనున్న మల్లె పొదని సమీపించి మల్లెమొగ్గలో పది కోసుకెళ్ళి 'కరుణా —కుంకుమ తీసుకొస్తావా?' అన్నాడు. స్నిగ్ధంగా చూస్తూ.

ఆమె కన్నీళ్ళు ఆనంద భాష్పాలుగా మారిపోయాయి. సంభ్రమంతో సంబరంతో పరుగునెళ్ళి దేవుడి పూజా మందిరం ముందున్న కుంకుమ భరిణె తెచ్చింది.

ఆమెనుదుట కుంకుమ రేఖను దిద్ది తలలో రెండు పూలు గుచ్చి మిగిలినవి తలంబ్రాలుగా పోశాడామె తలపైన.

ఆమె పొంగిపోయింది. పరవశించి పోయింది.

కోటికోయిలలు గళాలిప్పినట్టూ జగమంతా నందనవనమై పూలపరిమళాలతో నిండిపోయినట్టు దేవదుంధుభీలు మ్రోగినట్టూ నింగిలోని దేవతలంతా పూలజల్లులు కురిపించినట్టూ అనుభూతి చెందింది కరుణ.

వెంటనే అతడి పాదాలకి నమస్కరించింది.

'స్త్రీస్థానం పురుషుడి పాదాల దగ్గర కాదు కరుణా హృదయంలో'

'అది మనుషుల విషయంలో కాని దేవుడి విషయంలో కాదు. దేవుడి పాదాలనే కదా మనం పూజించేది! ఆమె వంక జాలి, బాధ, ఆనందం, అభిమానం అన్నీ మిళితమైన చూపుల్తో చూసి చిన్నగా నిట్టూర్చి 'మరినే వస్తాను కరుణా' అన్నాడు.

'మంచిది కాని మీ ఈ కరుణని మర్చిపోరుకదూ? మీకే అవసరమొచ్చినా మీకేబాధ కలిగినా ఏ వేళనైనా సరే వస్తారు కదూ? మీ దర్శనం కోసం ఓ పిచ్చిభక్తురాలు అహరహం తపిస్తుంటుందని జ్ఞప్తిలో వుంచుకుంటారు కదూ?

అతడి కళ్ళు చెమ్మగిల్లాయి.

ప్రేమగా చూస్తూ తలూపి.. 'వస్తాను కరుణా' అంటూ ముందుకి నడిచాడు విశ్వం.

అతడు కన్పించేంత వరకూ ఆరాధనగా చూస్తుండి పోయిందామె!

23

బాలానగర్లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కి వెళ్ళి ఏమైనా ఖాళీలున్నాయేమోనని కొన్ని పరిశ్రమల వాళ్ళనడిగి అడిగి నిరాశతో వెనుదిరిగాడు విశ్వం. వర్మ కన్పించి బలవంతంగా వాళ్ళింటికి లాక్కుపోయాడు.

రాధ కూడా ఎంతో సంతోషించి భోజనం ఏర్పాట్లు చేసిందిక్షణాల్లో.

విశ్వానికి మాత్రం ఆమె తననెక్కడ నిలదీస్తుందోనని చాలా గాభరాగా వుంది. ఉద్యోగం కోసం పెళ్ళికుదుర్చుకున్నావుగా మరింకా రాలేదేమని ఎత్తిపొడుస్తుందని భయంగా వుంది.

ఆమె ముఖంలోకి చూడలేక ఏదో చెయ్యరాని తప్పు చేసినవాళ్ళా తలొంచుకొని కూర్చున్నాడతడు.

కాని రాధ ఒక స్నేహితుడితో మాట్లాడినట్టుగానే సంకోచరహితంగా మాట్లాడి ఆశ్చర్యాంబుధిలో ముంచేసిందతడ్ని.

'ఇక మేం ఉద్యోగాల వేట విరమించుకుందామనుకుంటున్నాం. బ్యాంకులో సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీము క్రిందో, గ్రామోదయ పథకం క్రిందో అప్పు తీసుకొని టైపు ఇన్‌స్టిట్యూట్ గాని, జీరాక్స్ సెంటర్‌గాని లేక రెండు గాని తెరుద్దామనుకుంటున్నాం'' అన్నాడు వర్మ.

'బ్యాంకు ఎంతిస్తుందేమిటి?'

మనం పదిశాతం పెట్టుకుంటే మిగతాది బ్యాంకిస్తుంది. ఓ ఇద్దరు పెద్ద మనుష్యులచేత జామీనిప్పించాలి''

''అయితే అవి నీలాటి వాడిక్కానీ పైసా ఆస్తిలేని నాలాటి వాడిక్కాదన్న మాట..

'నం టైనట్లుంది. రెండు నిమిషాల్లో వస్తాను మాట్లాడుతుండండి' వర్మ అన్నాడు షోక్కా ధరిస్తూ.

''ఇప్పుడెందుకండీ...''

''స్వీట్లు కిళ్ళీలు తెద్దామనీ..'' అంటూ బయటికి నడిచాడు.

''ఏదో తప్పు చేసినట్లు నా ముందు కూడా ఫీలవుతావేం విశ్వం'' బాధగా జాలిగాచూస్తూ అందామె.

''నిజంగానే తప్పు చేశాను గనుక''

''అది నువ్వు చెయ్యాలని చేసింది కాదుగా''

''ఏమైనా ఫలితం ఒకటేగా..''

''అయితే గతాన్ని మర్చిపోలేవా?''

''అదంత సులభమా? పోనీ నువ్వు మర్చిపోగలవా?''

ఆమె మౌనం వహించింది.

''జీవితం హాయిగా గడపటం కోసం కొన్ని కొన్ని ప్రియమైన వాటినీ అప్రియమైన వాటినీ కూడా మరచిపోవాలి. మరచిపోతాం కూడా. కాని కొన్నిట్లని మరవడం అసాధ్యమవుతుంది. అలాటి వాటిలో చేరతాయి ప్రేమా ద్రోహమూనూ. ఆ రెండిట్లతోనూ నాకు సంబంధం వుంది. ఇంకెలా వాటిని మరచి ఏమీ జరగనట్టూ, నేనూ లోకమూ హాయిగా వున్నట్టూ ఎలా భ్రమపడగలను?''

ఓ క్షణానంతరం అందామె ''ఏమైనా నువ్వుమారాలి విశ్వం. కనీసం పరిస్థితుల కనుగుణంగా మారినట్లు కన్పించనైనా కన్పించాలి. నీ కోసం కాకపోయినా కాబోయే నీభార్య కోసమైనా తప్పదు''.

''భార్యా! అవును అయితే గియితే ఆమె నాభార్య అవుతుంది. గానీ అర్ధాంగి కాలేదు''

''విశ్వం!''

విస్మయంగా జాలిగా ప్రేమగా అతడ్ని చూస్తూండిపోయిందామె.

మౌనం రాజ్యమేలింది కాసేపు.

''మూగదేవుళ్ళా కూర్చున్నారేమిటి'' అంటూ వచ్చాడు వర్మా.

భోజనాలయ్యాక కొంచెం సేపు కబుర్లు చెప్పుకొన్నాక వెళ్తానంటూ లేచాడు విశ్వం.

అతడ్ని సాగనంపడానికి వీధిలోకొచ్చిన రాధ ''నీకేమైనా డబ్బవసరమైతే నిస్సంకోచంగా మమ్మల్నడుగు. మేం నీ స్నేహితులమని మర్చిపోకు.. అనేసి వెళ్ళిపోయింది.

అతడి కళ్ళు చెమ్మగిల్లాయి తనెంతటి గొప్ప హృదయాన్ని పోగొట్టుకొన్నాడో మరోసారి అర్థమయ్యే సరికి!

తను డబ్బు ఇబ్బందుల్లో వున్నమాట నిజమే. అత్తవారిస్తార్లే అని తండ్రి డబ్బు సరిగ్గా పంపించటం లేదు. ఇంట్లో పెట్టుకొని ఊరికే మేపటంగాక ఖర్చులు కూడా ఇవ్వాలేమిటీ అనుకొన్నారో ఏమో తప్పించుకు తిరుగుతున్నారు అత్తవారు.

ఎవరి ప్రేమకీ నోచుకోక ఎవర్నీ అడగలేక అడకత్తెరలో పోకలా నలిగిపోతున్నాడతడు!

ఆ సంగతామె ఇట్టే గ్రహించింది. ఆమె ముందుచూపుకి జోహార్లర్పించకుండా వుండలేకపోయాడు విశ్వం.

* * *

ఏమీ తోచక పబ్లిక్‌గార్డెన్స్‌కెళ్ళి చుట్టూ తిరుగుతోన్న విశ్వం నాంపల్లి స్టేషన్ వైపు నుంచి ఏవో కేకలు గోల విన్పించడంతో ఏం జరిగిందోనని అటు వెళ్ళాడు.

'రైలుపట్టాల దగ్గర పెద్ద గుంపు! పోలీసులు! హడావిడి!

''ఏం జరిగిందండీ?'' ఎవర్నో అడిగాడు.

''ఎవరో పూర్ ఫెలో మర్ గయా'' అనేసి వెళ్లిపోయాడు.

రెండంగల్లో గుంపుని సమీపించి లోపలికి చూశాడు. కాళ్ళూ ఫాంటూ మాత్రం కన్పించాయి. ఆతృత పెరిగి లోపలికి చొచ్చుకుపో ప్రయత్నించాడు గానీ ఓ పోలీసు అతడ్ని గెంటేశాడు.

''నిరుద్యోగిట'' ఒకతను ప్రక్కతన్తో అన్నాడు.

''నిజమాండీ?''

''అవునట. అతడి జేబులో ఉత్తరం దొరికిందిట. నా చావుకెవరూ కారణం కాదంటూ ఉద్యోగం రానందువల్ల విరక్తికలిగి ఇందుకు తెగించానని రాశాట్ట''


నిర్ఘాంతపోయాడు.

గుండెల్లో బ్రద్దలవుతోన్న అగ్ని పర్వతాలు!

అప్పుడెప్పుడో విజయవాడ లాడ్జిలో ఒళ్ళమ్ముకుంటున్న అమ్మాయి గుర్తొచ్చింది.



28. వెంట్రుకలు పైకెత్తి పై భాగాన ఉండచుట్టాలి. మిగతా వెంట్రుకల్ని దాని చుట్టూరా చుట్టాలి. తల్లో ఒక పక్కగా పువ్వు తురుము కోవచ్చు.



29. వెంట్రుకలు పైకెత్తి వాటిని రెండు భాగాలుగా విడదీయాలి. కుడి వైపు ఓ ఉండ వేయాలి. ఎడమ వైపు వెంట్రుకల్ని కుడివైపు తీసుకొని ఇంకో ఉండ చుట్టాలి. బిగుతుగా ఉండేట్లు పిన్నులు పెట్టాలి.

ఇప్పుడు...

ఇంకా తను చూసిన అనేక వేల మంది అభాగ్యనిరుద్యోగులు కళ్ళ ముందు కదిలారు.

కళ్ళు ముసుకున్నాడు బాధగా.

జనం దూరంగా జరగటంతో ఖండఖండాలుగా నరకబడి చితికి పోయిన తలతో ఎర్రని రక్తాన్ని పులుముకున్న అతడి 'శరీరం' విశ్వం కళ్ళల్లో పడింది.

ఒళ్ళు గగుర్పొడిచింది. "మైగాడ్! ఘోరం!" అనుకొని కర్చీఫ్‌తో మొఖం కప్పేసుకొని వెనుదిరిగాడు.

ఏకధారగా వర్షిస్తున్నాయి. కళ్ళు.

పెనంమీద నీటి బొట్టులా ఉడికి పోతోంది మనస్సు.

ఆత్మహత్యతప్ప వేరేమార్గం లేదా?

అంతకంటే నిష్కృతి లేదా?

అదే ఆలోచన అతడి బుర్ర నిండా

ఒక వేళ తన పరిస్థితి ఇంకా దిగజారి ఉద్యోగం రాదని ఖాయంగా తెలిసినప్పుడు తను...

భయంతో చలిజ్వరం వచ్చిన వాళ్ళా వణికిపోయాడా . ఘోర దృశ్యాన్ని ఊహించుకొని విశ్వం!

24

అది వున్న ప్రతిదానికి అంతం వుంటుంది.

అలాగే విశ్వం నిరీక్షణకి కూడా.

అతడు సుమారు అయిదున్నర సంవత్సరాలు నిరీక్షించాడు. ఉద్యోగార్థం. అయినా ఫలితం కన్పించలేదు. ఆశపక్షి ఎగిరిపోయింది! నిరాశా నిస్పృహల పంజరం మిగిలిపోయింది!

దానికి తోడు ఇంట్లో వారి ప్రవర్తన కూడా విపరీతంగానే వుంటోంది. ముట్టులా వచ్చి దెయ్యమై మార్చున్నట్టు చూస్తున్నారంతా!

ఇక అతడి తల్లిదండ్రుల సంగతి చెప్పేదేముంది. కొడుకు అంది వచ్చాడూ కష్టాలూ గట్టెక్కుతాయి. అని ఎదురుచూసి చూసి నిట్టూర్పు లు విడుస్తున్నారు. 'కర్మ —తలరాత' అనుకుంటూ.

"నిరుద్యోగమే నేను నక్సలైటుగా మారడానిక్కారణం" అంటూ ఓ విప్లవకారుడు కోర్టులో ఇచ్చిన స్టేట్‌మెంట్ పేపర్లో చదివి అతడాశ్చర్య పడలేదు. నిరుద్యోగబాధ భరించేకన్నా ఎలామారినా ఏమైనా ఎందులో పడి ఆత్మహత్య చేసుకొన్నా మంచిదే అనే ట్టున్నాడు. అడిగితే!

మరో విశేషమేమిటంటే ఇంకొద్ది నెల్లో ఉద్యోగంరాకపోతే అతడి వయస్సు ఇరవై ఎనిమిది సంవత్సరాలు దాటుతుంది. అప్పుడిహ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకి అనర్హుడవుతాడు!

ప్రభుత్వానికి మేధావివర్గం మీదున్న శ్రద్ధకు నిదర్శనం ఈ సీలింగు!

అతడికి తెలిసిన మరోసంగతి ప్రకాశరావుగారి ఆలోచన.

ఆయనాఫీసులోనే పనిచేస్తోన్న ఒక సూపరిండెంటుగారబ్బాయికీ మధ్యే ఆరాక్‌లేబ్స్‌లో మంచి ఉద్యోగం వచ్చింది. పాతిక ముప్ఫయివేల కట్నానికి ఒప్పుకొనేట్టున్నారు గనుక విశ్వాన్నెలాగోలా వదిలించుకొని ఆ సంబంధం ఖాయపర్చుకోవాలనుకుంటున్నా రాయన.

తను 'పో' అన్చెప్పి అతణ్ని పంపించెయ్యగలడు గాని నలుగుర్లో నవ్వుల పాలవుతానేమోనని భయపడుతూ వాళ్ళంతటవాళ్ళే సంబంధం వదులుకొనేట్టు చెయ్యడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారాయన!

రాధా వర్మల నిర్ణయం గురించి బాగా ఆలోచించిన మీదట విశ్వం కూడా

ఓ నిశ్చయానికొచ్చాడు. ఉద్యోగం కోసం ఇంకా అభిమానం చంపుకొని ఎవరెవర్నో దేబిరించేకన్నా స్వంత కాళ్ళమీద నిలబడటం మంచిదనుకొన్నాడు.

తార 'ఒప్పుకొంటే ప్రకాశరావు గారిచ్చే కట్నం డబ్బుతో తన వూరెళ్ళి ఏ మెడికల్ షాపో మరోటో పెట్టుకుందామనుకొన్నాడు.

వుమెన్స్‌కాలేజీ దగ్గరికెళ్ళికాలేజీ నుంచొస్తోన్న తారతో 'కొంచెం మాట్లాడాలి' అన్చెప్పి ఫిరోజ్‌గాంధీ పార్కులోకి దారితీశాడు.

ఇన్నాళ్ళ నుండీ ఒకే ఇంట్లో వుంటోన్నా ఇద్దరూ పట్టుమని పదినిమిషాలు కలిసి కూర్చోలేదు. పది మాటలు మాట్లాడుకోలేదు. కలిసి పది అడుగులెయ్యలేదు.

బిడియంగా అనుసరించిందామె.

"ఒక ముఖ్యవిషయం చెప్పాలను కుంటున్నాను. నీ వుద్దేశ్యం దాచకుండా చెప్పాలి.

ఏమిటన్నట్లు చూసిందామె ఏమీ అర్థంగాక తననెవరైనా కొలీగ్స్ చూస్తారేమోనని కంగారుగా వుందామెకి.

"నా ఉద్యోగాన్వేషణ ఫలించేట్లు కన్పించడం లేదు. ఇక ఆ ప్రయత్నాలు కట్టిపెట్టేసి మా వూళ్ళోనో అక్కడి ఏ చిన్నటౌన్లోనో బిజినెస్ చేస్తే బావుంటుందనుకొంటున్నాను. నీ అభిప్రాయం ఏమిటి?"

"అమ్మో! సిటీని వదిలెయ్యడమే!? నాతరం కాదు బాబూ" గుండెల మీద చేతులుంచుకునంది తార.

"ఏం?"

ఏంలేదండీ మరేమో... ఎక్కడికో వెళ్ళి ఏదోచేసేకన్నా ఇక్కడేవుండి మరింత పట్టుదలతో కృషిచేస్తే బావుంటుంది కదా. మొన్ననే మా స్నేహితురాలి అన్నయ్య ఏదో బ్యాంకులో ఆఫీసర్‌గా సెలక్టయ్యాడు. అలాగే మీకూ ఏదో ఆఫీసర్ ర్యాంక్ పోస్టు రాకపోదు సిటీలో అయితే హాయిగా దర్జాగా వుంటుంది. చిన్నటౌన్లో అయితే ఉబిసిపోదూ ఊపిరాడదూ. ఆ రోడ్లూ ఆ బజార్లూ ఆ డొక్కు సినిమాహాళ్ళు. ఆ వాతావరణం అబ్బే ఒక్కక్షణం కూడా వుండలేను బాబూ"

ఆమె ఏమంటారన్నట్టు చూసి తిపిమ్మట తలొంచుకుంది అతడి భావాలతో సంబంధం లేదన్నట్టుగా.

ఆమె అభిప్రాయాలూ భావాలూ కలలు కల్పనలు మెల్లిగా అతడికర్థమవసాగాయి. ఆమె పుట్టింది. మధ్యతరగతి లోనైనా ఆమె తండ్రి ఆఫీసర్‌కావడంవల్లనో సిటీ ప్రభావంవల్లనో హైసొసైటీ జీవితాన్ని వాంఛిస్తోందామె.

అది దక్కనప్పుడామె కాపురం నిట్టూర్పుల మయమవడం ఖాయం!

అటువంటి కలలు కళ్ళనిండానూ కోరికలు మనస్సు నిండానూ నింపుకొన్న ఆమెకి నచ్చచెప్పటం సాధ్యంకాని పని. బలవంతాన సాధ్యపడినా క్షేమకరం కాదన్పించి 'ఆల్‌రైట్, పద' అంటూ లేచాడు.

ఆమెని బస్సెక్కించి తను మాత్రం రామచంద్రపురం బస్సెక్కేడు.

ఇన్నాళ్ళూ జరిగిందేదో జరిగిపోయింది. ఇంకే సంకోచాలు ఒప్పందాలు మొఖమాటాలు తనని బంధించలేవు. ఇన్నాళ్ళూ పరిస్థితులాడించినట్లు ఆడాడు. ఇక నుంచి పరిస్థితుల్ని తన కనుకూలంగా మలచాలకుంటాడు. తన జీవితపథాన్ని తనే నిర్దేశిస్తాడు.

తనతో పెళ్ళికరుణ కిష్టమే. ఆమె తండ్రికి ముందే ఇష్టం. వాళ్ళ వైపు నుంచెలాంటి అభ్యంతరాలూ వుండబోవు. తనవైపు నుంచి ఎలాంటి ఆటంకాలు ఎదురుకావు. ఎదురైనా లెక్కచెయ్యడు. ఎన్నో ఆటుపోటుల్లో చిక్కుకున్నవాడికి ఆ చిరుకెరటాల లో లెక్కా?

రచయిత్రిగా కరుణ కొంత డబ్బు సంపాదించింది. గనుక తను అడగకుండానే ఆ డబ్బు ఇస్తుంది. గనుక దాంతో ఏ వ్యాపారమో మొదలుపెట్టాలి. ప్రింటింగ్ మెషీన్ కొని ప్రింటింగ్ అండ్ పబ్లిషింగ్ ప్రారంభిస్తే బావుంటుంది. కరుణ కథల్నీ, నవలల్నీ తామే స్వంతంగా ప్రచురించుకోవచ్చు. ఎంత లేదన్నా నవలకి అయిదారు వేలు మిగుల్తుందని ఓ ప్రచురణ సంస్థలో పని చేస్తోన్న మిత్రుడు చెప్పాడామధ్య. ఆ లావాదేవీలు అలవాటయ్యే వరకూ

పుస్తక విక్రేతల ఏజెంట్లు, అడ్రెసుల చిరునామాలు సంపాదించి వారితో సంబంధాలేర్పరచుకొనే వరకు అతడి సహాయం కోరవచ్చు.

మొత్తానికెలా అయితేనేం ఈ నిరుద్యోగ జీవితానికి స్వస్తిపలికి ఇకనైనా సంపూర్ణ మానవుడిగా ఆత్మాభిమానంగల వాడిగా బ్రతకాలి. జీవితాన్ని నిండుగా పరిపూర్ణంగా అనుభవించాలి. బ్రతుకుని తృప్తితో పండించుకోవాలి.

తన గుండెల్లో రాధవున్న మాట నిజమే. అయినా కరుణకందులో సాఫ్ట్ కార్నర్ లేకపోలేదు. స్నేహితుడి భార్య అయిన రాధ ఇప్పుడు తనకి కేవలం స్నేహితురాలు. అంతకుమించి అంగుళం అధికంగా ఆలోచించినా పాపమే అవుతుంది. ఇక తనకి కొత్తజీవితాన్నిచ్చిన కరుణని ఆజన్మాంతం ప్రేమిస్తూనే వుంటాడు. ఆరాధిస్తూనే వుంటాడు.

ఆలోచనా ప్రవాహంలో కొట్టుకుపోతున్నాడు విశ్వం.

బస్సుదిగి కరుణా వాళ్ళింటికెళ్ళాడు.

లోపల కామేశ్వరరావు గారొక్కరే వున్నారు. అతణ్ణి చూస్తూనే "నువ్వటోయ్ రా రా ఏమిటీమధ్యసలు బొత్తిగా రావడం మానేశావ్? నీకు తెలుసో లేదో మా అమ్మాయి పెద్ద రచయిత్రోయ్. వచ్చేనెల పద్దెనిమిదిన రిలీజవబోతోందే. 'జీవితంలో వసంతం' సినిమా కథ మా అమ్మాయి రాసిందే. పత్రికలవాళ్ళు పబ్లిషర్లూ మాకో నవల రాసివ్వండంటే మాకోటిరాసివ్వండంటూ పీకేస్తున్నారనుకో..." అంటూ ఓ లెక్చరందుకొన్నారు.

"కరుణ లేదాండీ?"

"అదే చెబుతున్నా. సిటీలో వున్న ప్రతి సాంస్కృతిక సంస్థా మా అమ్మాయిని సన్మానిస్తామంటూ ఒకటే ప్రతిమాలుతున్నారనుకో. కొందరు వక్తగా, అతిథిగా రమ్మంటూ ఆహ్వానిస్తున్నారు కూడా. కాని అమ్మాయికి ఆడంబరాలు నచ్చక ఒప్పుకోవటం లేదు. అయినా విడవకుండా సభలకో సమావేశాలకో పిలుస్తూనే వున్నారు మరీ తప్పని వాట్లకి వెళ్తోంది. ఇవాళ రవీంద్ర భారతిలో జరగబోతున్న ఒక సాంస్కృతిక ప్రదర్శనకి ముఖ్య అతిథిగా తీసుకెళ్లారు కార్లో ఇంతక్రితమే. ఒక మంత్రిగారా సభకి అధ్యక్షత వహించ బోతున్నారనుకో నే వెళ్తున్నాను. నువ్వు కూడా రాకూడదూ?

"పనుందండీ.."

పనులకేం రోజూ వుంటూనే వుంటాయ్. కాని సభలూ అవీ రోజూ వుండవుగా. అన్నట్టు నీ పెళ్ళెంత వరకూ వచ్చింది పాపం?"

తన పెళ్ళి గురించతడు జాలి ప్రదర్శించేసరికి విశ్వం తల భూమిలో కూరుకుపోయింది. ఇలాంటి ఘోర పరిస్థితి పగవాడిక్కూడా రాకూడదనిపించింది. భూమి రెండుగా చీలి తనని కడుపులో దాచేసుకుంటే బాగుణ్ననిపించింది. కాని తనకంత అదృష్టమా!?!

"అవున్లే మనచేతిలో ఏ వుంది గానీ అంతెందుకూ మా కరుణ పెళ్ళి విషయమే తీసుకో ఇదివరకు మళ్ళీ పెళ్ళిచేద్దామనెంత ప్రయత్నించినా ఆఖరికి తలమాసిన వెధవ కూడా పెద్ద కట్నం డిమాండ్ చేశాడు. ఇప్పుడు మేం చేసుకుంటాం మేం చేసుకుంటామనొస్తున్నారు డాక్టర్లూ, ఇంజనీర్లూ కూడా. రారు మరీ? చెరువు నిండితే కప్పలకు లోటా? అమ్మాయి రెండు చేతులా సంపాదిస్తోందికదా కానీ కట్నం అక్కర్లేదంటూ ప్రతీ అణాకానీ వెధవా వస్తున్నాడిప్పుడు. అలాటి వేషాల్ని సాగనివ్వన్లే. ఎవరో ఉద్ధరించాల్సిన స్థితిలో లేదిప్పుడు కరుణ: తనే మరొకర్ని ఉద్ధరించగలదు. ఊరేగించగలదు. ఒక పెద్ద సంబంధం నా దృష్టిలో వుందిలే త్వరలోనే నీకు శుభలేఖ పంపుతాంలే. మరైతే టైమవుతోంది. నువ్వు వస్తున్నట్టా రానట్టా?

"నేను బస్సులో వెళ్తానండీ" అన్యాపదేశంగా ఆయన తన గురించే అన్నాడని గ్రహించాడు. ఇప్పుడు కరుణ కోసం ఆశపడటం తనదే తప్పనుకున్నాడు విశ్వం.

"నేనూ వస్తానన్నాడు"

కోఠీలో బస్సు దిగి నాలుగడుగులేశాడో లేదో జీపులో వెళ్తున్న ప్రకాశరావుగారు విశ్వాన్ని పిలిచి 'ఎక్కడికెళ్ళేవు. నీ గురించి ప్రొద్దుట్నుంచి చూస్తున్నాం. నీతో కొంచెం పనుంది జీపెక్కు" అని అతణ్ణి తన స్నేహితుడింటికి తీసుకెళ్ళారు.

కాఫీలయ్యాక ఇప్పుడే వస్తానంటూ వెళ్ళిపోయారు ప్రకాశరావుగారు.

తననెందుకు తీసుకొచ్చిందీ అర్థంకాలేదు. ఉద్యోగం కోసం కాదని తెలుస్తూనే వుంది. మరిదేని గురించి.

'పాపం నీకింకా ఉద్యోగం రాలేదట కదా, ప్రకాశరావు నీ గురించి చాలా కృషి చేశాడోయ్' ప్రకాశరావు గారి మిత్రుడు అన్నాడు.

అందులో ప్రశ్న లేకపోవడంతో బదులివ్వలేదు విశ్వం. కాని ఉపోద్ఘాతం ఏ విద్యుద్ఘాతం తగిలించడానికో అని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

'ఏమాట కామాటే చెప్పుకోవాలి, ప్రకాశరావు నీ కోసం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నాడో నీకు తెలుసు కదా. ఇన్నాళ్ళయినా ఉద్యోగం వేయించలేదంటూ మీ నాన్న గారు ఉత్తరం రాశారంట. ఎంత మగపెళ్ళి వారైనా అంత ఇది పనికి రాదోయ్. ఆ లెటర్ చదివినప్పటి నుంచి ప్రకాశరావు ఏడుస్తున్నంత పని చేస్తున్నాడంటే నమ్ము. పైగా చాలా మంది దగ్గర మీ వాళ్ళు ఆయన్ను విమర్శిస్తున్నట్లు కూడా తెలిసి మరీ..'

'మీ ఉద్దేశమేమిటో సూటిగా చెబితే బావుంటుంది, మధ్యలో మా వాళ్ళ మీద అభాండాలు వెయ్యడం ఎందుకు చెప్పండి?' కాస్త తీవ్రంగానే అన్నాడు విశ్వం.

కంగారు పడ్డాాయన—'అహ అది కాదు...కాని...'

'మా సంబంధం వదులుకోవాలని ప్రకాశరావు గారు అనుకుంటూ మిమ్మల్ని అడగమన్నారు, అంతే కదండీ?'

'మరీ అంత మోటుగా అనకు మరి...'

'మోటుగా అన్నా నీటుగా అన్నా ఉద్దేశం అదే కనుక అలాగే క్లావివ్వండి' అంటూ విసురుగా వచ్చేశాడు.

అప్పటికే చీకటిపడిపోయింది. పైగా అది మెయిన్ రోడ్డు కాదేమో ఇంచుమించు నిర్మానుష్యంగా, ప్రశాంతంగా వుంది.

జీవన సమరంలో అలసిపోయిన వాడిలా నడుస్తున్నాడు విశ్వం. అతని కూడా విడవకుండా వస్తోంది అతని నీడ. నవ్వులు—బ్రహ్మాండం బ్రద్దలయ్యేటంత బిగ్గరగా నవ్వులు వినిపించాయి.

అదిరిపోయి తలెత్తి చూశాడు. కళ్ళ ముందెన్నో మొఖాలు—నెగెటివ్ ఫిల్ములోలా వున్న మొఖాలు—ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీల ముందరి క్యూల్లా వరసగా....

'ఎవరు మీరు?' అరిచాడు విశ్వం. మళ్ళీ నవ్వులు—భూనభోంతరాలు దద్దరిల్లేటట్లు!

మళ్ళీ ప్రశ్నించాడు.

ఇంకా అర్థంకాలేదా అన్నట్లు జాలిగా బాధగా వేదనగా ప్రేమగా చూశారు. ఇక ఇలా లాభం లేదనుకుని కాబోలు కోరస్‌గా ఒక పాట అందుకున్నారు వికృత స్వరంతో—

'మేం మేం మేం
మాతుల్లో గోతుల్లో
నదుల్లో నట్టేట్లో
మేం మేం మేం
ఎంప్లాయ్‌మెంట్ ఎదుట ఎండలో
ఇంటర్వ్యూబోర్డు ముందు వణకుతూ
మేం మేం మేం
లంచాల మంచంకోళ్ళ కింద
పైరవీల పెనుకోరల మధ్య
మేం మేం మేం
రైలు కింద బస్సు కింద
అర్థాంతరంగా చిరిగిన పత్రికల తపుటల్లో
మేం మేం మేం
హీనులం దీనులం నిర్భాగ్యులం
నిరాశలం నిట్టూర్పులం కన్నీళ్ళం
మేం మేం మేం
బ్రతికున్న శవాలం
ఉరితీయబడ్డ ఆశలం
మేం మేం మేం....'

'ఏమిటి మీరు పాడుతున్నది?'



30. ఫోటోలో చూపినట్లు పూలదండను కూడా కొప్పులో అలంకరించుకోవచ్చు.



31. వెంట్రుకల్ని పైకెత్తి వాటిని రెండు భాగాలుగా ఒకటి పైనా రెండోది కిందా వుండేట్టు విడదీయాలి. పై భాగాన్ని తిన్నటి ఉండచేసి కింది భాగాన్ని వర్తులపు వుండ చేసి పిన్నులు పెట్టాలి.

'విషాదభారతంలో నిరుద్యోగి గావాప్లి కీర్తిస్తున్నాం'

వాళ్ళను చూశాడు. కళ్ళు చిట్లించి మరీ చూశాడు. వాళ్ళలో చాలామందిని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల్లోనూ, పరీక్షల్లోనూ, ఇంటర్వ్యూల్లోనూ చూశాడు. నిరుద్యోగ కారణంగా నక్సలైట్ అయినవాడూ, రైలు కింద అభాగ్యుడూ ఒళ్ళమ్ముకుంటున్న సోదరి, పిచ్చెక్కిన సోదరుడూ కూడా వున్నారు!

ఆశ్చర్యం!

ఆఖరికి వాళ్ళలో తను కూడా వున్నాడు!

ఇదేమిటి? ఇదెలా సంభవించింది?

మీరంతా—కాదు మనమంతా నిరుద్యోగులమా? జీవచ్ఛవాలమా? సముద్రాల పాలవుతున్న నదీ జలాలమా? ఈ దేశానికి అక్కర్లేని మేధావులమా?

మళ్ళీ నవ్వులు—ఏడ్పులాంటి నవ్వులు—నవ్వులాంటి ఏడ్పులు!

నిద్రపోతున్న జాతి వీపువరచి లేపే నవ్వులు—కాదు హాహాకారాలు!

ఈ జనారణ్యం నుంచి తప్పించుకుని ఎక్కడికో పారిపోవాలని నిర్ణయించుకున్నాడు విశ్వం. ఎక్కడికన్నది ప్రశ్నకాదు ఎక్కడికైనాసరే ఇంటికి తప్ప!

వృద్ధ తల్లిదండ్రులకు కొడుకుగా, పెళ్ళికెదిగిన చెల్లికి అన్నగా, బాల్యంలో వున్న తమ్ముడి బాధ్యత వహించాల్సిన పెద్ద సోదరుడిగా తనేం చెయ్యలేదు. ఏం చేయలేదు కూడా. ఎందుచేతనంటే తన జీవితమే చుక్కాని లేని నావలా వుంది.

తన సమస్యకు ఇది పరిష్కారం కాకపోవచ్చు. తన పరిస్థితుల శర పంజరంలో ఇది తప్ప మనకింకో మార్గాంతరం కనిపించడంలేదు. ఇక వాళ్ళ బతుకులా? ఎవరి కథలకెవ్వరు కర్తలు? ఎలా జరిగితే అలా జరుగుతుంది. తమ వాళ్ళ ఎదుట పనికిరాని ముసలెద్దులా పడివుండలేదు, వుండకూడదు. ఈ భూమ్మీద ఉపయోగం లేనిదంటూ ఏమీ లేదన్నాడు ఓ పెద్ద మనిషి. నిరుద్యోగుల సంగతి తెలియదు పాపం అతనికి!

ప్రకాశరావు గారింటికి వెళ్ళి తన బాగ్ సర్దుకుంటూవుంటే రత్నావతి వచ్చింది.

'ఇంటికెళుతున్నారా మరిది గారూ?'

'......'

'అరె...అదోలా వున్నారేం? ఎవరైనా ఏమైనా అన్నారా?'

ఓసారి తలెత్తి ఆమె కళ్ళలోకి చూసి తలదించుకున్నాడు.

'నిరుద్యోగుల గురించి ఎవరైనా ఏమైనా అనొచ్చు, నవ్వవచ్చు, తిట్టొచ్చు, ముష్టివాణ్ణి విదిలించినట్లు విదిలించెయ్యవచ్చు అని ఎంప్లాయ్‌మెంట్ ఈజ్ పచ్ ఎ పూర్ ఫెలో...'

'చాలా అప్‌సెట్ అయినట్లువున్నారు. ఎందుకో ఏమిటో నాకు చెప్పకూడదా?'

ఆమె కంఠంలో ధ్వనించిన ఆప్యాయతకు కరిగిపోయాడు.

'వెళ్ళిపోతున్నానండీ'

'ఎక్కడికి'

'తెలీదు'

'కారణం?'

'నిరుద్యోగం'

'అంతేనా లేక మా వాళ్ళు ఎవరైనా నొప్పించారా?'

'గజ్జి కుక్క, కుష్ఠు భిక్షగాడిలాంటి వాడండీ నిరుద్యోగి. ఏమన్నా నోరెత్తకుండా భరించాల్సిన హీనుడు నికృష్టుడు...'

'విశ్వం గారూ'

'సారీ...మీ నాన్న గారు తన స్నేహితునితో మర్మంగా చెప్పించేకన్నా నాతో సూటిగా మన ఒప్పందం రద్దు చేసుకుందామంటే సంతోషంగా ఒప్పుకునేవాడ్ని...

అర్థమైందిలెండి. ఇలాంటిదేదో జరుగుతుందని ముందే ఊహించాను. మనుషుల ఆర్థిక స్థితిగతుల్నిబట్టి విలువ అంచనా వేసేవాళ్ళు అనురాగాలకీ, ఆప్యాయతలకూ ఏం విలువనిస్తారు. ఇలా అడుగుతున్నానని ఏమీ అనుకోకండి. మీ దగ్గర దారి ఖర్చులకు డబ్బుందా?'

......

'ఇప్పుడే వస్తాను..'

లోపలకు వెళ్ళి వచ్చి మూడు పది రూపాయల నోట్లు ఇచ్చింది చెమ్మగిల్లిన నయనాలతో చూశాడు ఆమె వంక ఆర్తిగా.

'తీసుకో తమ్ముడూ, నిన్ను చూసినప్పటి నుంచి నా తమ్ముడిగానే భావిస్తూ వచ్చాను. ఎప్పటికీ అలాగే గుర్తుంచుకుంటాను'

'అక్కా...' అతని గుండెలు కార్చిన కన్నీళ్ళు కళ్ళ నుంచి రాలిపడ్డాయ్. మరికొద్ది సేపటికి బాగ్‌తో సిద్ధమయ్యాడు విశ్వం. కన్నీటితో వీడ్కోలు ఇచ్చింది రత్నావతి. ఆటో నాంపల్లి స్టేషన్ వైపు పరుగులు తీస్తోంది. విశ్వం తన సుదీర్ఘ నిరుద్యోగ జీవితాన్ని సమీక్షించుకుంటూ ఆ మహానగరం వస్తూ తను కట్టుకున్న గాలిమేడల గురించి భాగ్యనగరం నేర్పిన అనుభవాల గురించి తలపోస్తూవుంటే అతని గుండె గదిలోని ఓ సాఫ్ట్ కార్నర్ బాధగా మూలిగింది కరుణ గుర్తుకొచ్చి.

స్టేషన్ ముందు ఆటో పూర్తిగా ఆగకుండానే ఆటోవాడికి డబ్బులిచ్చి బాగ్ పట్టుకుని స్టేషన్‌లోకి పరిగెత్తాడు. అతను ప్లాట్‌ఫారం మీద అడుగు పెట్టేసరికి రైలు చివరి బోగీ ప్లాట్‌ఫాంని వదిలేసింది.

'ఆఖరికి ఇక్కడ కూడా ఓటమే' దుఃఖం పొంగుకొస్తూవుంటే డీలా పడిపోయి ఖాళీ పట్టాల వైపు పిచ్చిగా చూడసాగాడు. అతనిలో పిచ్చి పిచ్చి ఊహాకెరటాలు వువ్వెత్తున లేచి పడుతున్నాయి. మెదడులో తుఫాను సృష్టిస్తున్నాయ్. ఇంతలో అతని భుజం మీద చల్లని హస్తం పడింది. ఉలిక్కిపడి వెనుదిరిగాడు.

కరుణ!

ఆశ్చర్యానందాలతో 'నువ్వా' అన్నట్లు చూశాడు. నీళ్ళు పోసి ఆర్పిన మంటల్లా చప్పగా చల్లారి ప్రశాంతత ఆవరించిందతని మనస్సులో.

'నేనే' అన్నట్లు కనురెప్పలు వాల్చి నవ్వింది.

అతని గురించి తండ్రి చెప్పకపోతే వారి సంభాషణ గురించి తను తరచి అడక్కపోతే ఫంక్షన్ మధ్యలో ప్రకాశరావు గారింటికి వెళ్ళకపోతే అతనికి రైలు తప్పిపోకపోతే అతను జీవితంలో తనకు లభ్యమయ్యేవాడు కాదన్న ఊహరాగా అతని చెయ్యి గట్టిగా పట్టుకుంది.

'రండి' అంది అనురాగపూరిత స్వరంతో.

ఎక్కడికన్నట్లు చూశాడు

'రండి' అంటూ ముందుకడుగేసింది అతని చెయ్యి వదలకుండానే. ఆమె భావం అర్థమైంది. అతని గుండెలు ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంటే...'కరుణా' అన్నాడు ఆర్ద్రంగా.

'రండి' అంది స్నిగ్ధంగా నవ్వుతూ అతని చేతిని తన భుజం మీద వేసుకుంటూ. ఇద్దరూ అడుగులో అడుగు వేసుకుంటూ ఆనందభాష్పాలు రాలుస్తూ నడుస్తున్నారు బతుకుబాట మీద జంటగా. అప్పుడే ఉదయించిన శుక్లపక్ష చంద్రుడు వారిని చూసి తృప్తిగా నవ్వుకున్నాడు.




25

అభిరుచి

ఈ నెల కానుక:

'రసా'నుభూతి:



మహిళా సోదరీమణులకో
గమనిక:

మీ కోసం మీ 'జ్యోతి' ప్రతి నెలా ఒక అపురూప కానుకను అందచేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈనెల 'పళ్ళ రసాలు—పానీయాల రకరకాలు' మొదటి భాగాన్ని ప్రచురిస్తున్నాం. మొత్తం మూడు భాగాలను

***

ప్రతి నెలా నెల కత్తిరించుకుని మరో పుస్తకంగా తయారు చేసుకుంటే, వచ్చే వేసవి కాలంలో మీరూ, మీ అతిథులూ పూర్తిగా 'రస కందాయం'లో పడినట్టే లెక్క. 'పళ్ళ రసాల' విషయమై మీకేమైనా సందేహాలుంటే మాకు తెలియచేయండి.

సమర్పణ:
కొత్త శేషాద్రి
శేఖరం



32. శిగను దండతో కాని పూలతోకాని అలంకరించుకోవచ్చు.

'రసా'ను భూతిలోకి...

కాలానుగుణంగా వచ్చేవి—కూరగాయలు, ఫలాలు, పువ్వులు వచ్చేవి మార్కెట్టుల్లో తామర తంపరలుగా కనిపించవచ్చు. రేపు అదృశ్యంకావచ్చు. అంటే కావాల్సినవి కావాల్సినప్పుడు కావాల్సిన ధరకు దొరకవు—ఏవో 'ఏర్పాట్లు' చేసుకుంటే తప్ప, ఆ 'ఏర్పాట్లు' గురించిన పుస్తకమే ఇది.

విదేశాలలో అయితే పళ్ళను నెలల తరబడి 'కోల్డు—రూములలో' నిలవచేసి (పెద్ద సైజు ఫ్రిజ్ అనుకోవచ్చు) ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్కెట్టులోకి తెస్తుంటారు. అలాంటి పద్ధతులు మనకు తగినంతగా ఆచరణలోకి రాలేదు. అందుకని కాలం దాటిన తర్వాత ఆ కాలంలో పండే కూరగాయలు, పళ్ళు కావాలంటే ఎక్కువ ఖర్చు పెట్టవల్సివస్తుంది. ఖర్చు సంగతి అటుంచి ఇష్టానిష్టాల సంగతి మరొకటి ఉంది. ఇష్టపడినవి దొరకనప్పుడు కష్టం కలుగుతుంది కదా.

పుష్కలంగా దొరికే పళ్లను మనకు అందుబాటులో వున్న పద్ధతులతోనే ప్రాసెస్ చేసి నిల్వ చేసుకోవచ్చు. పళ్లను పళ్ల రూపేనా కాకపోయినా వాటితో రసాలు, గుజ్జు, జామ్, జెల్లి, లాంటివి తయారు చేసుకుని కావాల్సినప్పుడు ఉపయోగించుకోవచ్చు. వీటినే బజారులో కొనాలంటే చాలా ధర చెల్లించవల్సి వుంటుంది. ఇళ్లలో అయితే మరింత ఆరోగ్యకరంగాను, చౌకగాను తయారు చేసుకోవచ్చు, కొత్త రుచులు సృష్టించుకోవచ్చు, మనకు అనుగుణంగా మలుచుకోవచ్చు. అందుకే ఈ పుస్తకం. ఈ పుస్తకంలోని పద్ధతులు ప్రతి గృహిణికి అర్థం కావాలనే ఉద్దేశంతో చాలావరకు తేలిక చేసి చెప్పబడ్డాయి.

పళ్ళు—ఫలాలు చెడిపోకుండాదాము కునే ప్రయత్నం చేసే ముందు అవి అసలు ఎందుకు చెడిపోతాయో, చెడిపోకుండా ఎలా దాచుకోవాలో తెలుసుకుంటే మంచిది.

నీరుచేరిన పదార్థాలన్నీ చెడిపోవడానికి ఆస్కారం వుంది. అంటే వాటిని చెడగొట్టేది నీళ్లని చెప్పలేం. చెడిపోవడానికి నీళ్లు అనుకూల పరిస్థితులు కలుగజేస్తాయి. అందుకని పదార్థాలను చెడకుండా ఉంచాలంటే రెండు పద్ధతులు ఆచరించాలి.— ఒకటి: వాటి లోని నీటిని పూర్తిగా తొలగించడం (అంటే ఎండబెట్టటం), రెండు: నీటిని అలాగే ఉంచి, దానికి అదనంగా రసాయనిక పదార్థాలను (ప్రిజర్వేటివ్‌లు) కలపడం.

నీళ్ళ తర్వాత 'చెడగొట్టే' మరొక పదార్థం పంచదార. తడిలో ఉన్నప్పుడు పంచదార మూలాన ఏ పదార్థమైనా చెడిపోతుంది.

నీళ్ళు, పంచదార, పదార్థాలను పరోక్షంగా చెడగొడతాయి. ప్రత్యక్షంగా చెడగొట్టేది సూక్ష్మజీవులు. సూక్ష్మజీవులు గాలిలోనూ, నేలలోనూ, నీటిలోనూ, నోటిలోనూ—ఇలా ఎక్కడ చూస్తే అక్కడ ఉంటాయి. పళ్లమీద కూడా ఉంటాయి. సూక్ష్మంగా ఉంటాయి కాబట్టి మైక్రోస్కోపు ద్వారా చూస్తేనే కనబడతాయి.

ఇవి పెరగడానికి కావాల్సిన వాటిలో నీళ్ళు, పంచదార (లేక ఇతర చక్కెరలు) ముఖ్యమైనవి. ఇవి గనుక కావాల్సిన రీతిలో దొరికితే సూక్ష్మజీవులు రోజుకు లక్షలు—కోట్లు అవుతాయి. అవి పెరిగితే మనకేమీ నష్టమని అడగవచ్చు. పళ్ల మీద పెరిగేవి ఊరికే ఉండవు. 'పీల్చి—పిప్పి చేస్తాయి' రకరకాల పదార్థాలను తయారు చేసి విడుస్తాయి. వాటిలో కొన్ని మనకు హాని కలిగించేవి. అందుకని వాటిని పెరగకుండా చేయాలి.

తడి తగిలినప్పుడు బ్రెడ్ మీద పచ్చ ళ్ళ మీద బూజు పట్టడం చూసే ఉంటారు. ఈ బూజు కూడా సూక్ష్మజీవులకు సంబంధించినవే.

ఈ సూక్ష్మజీవులు తక్కువ ఉష్ణోగ్రత వద్ద అంత తొందరగా వ్యాపించవు అందుకనే తినే పదార్థాలను ఫ్రిజ్‌లో పెట్టుకునేది.

గాలి—నీరు ఇవి వ్యాపిస్తాయి. కాబట్టి తయారు చేసిన ఆహార పదార్థాలను గాలి—నీరు చొరని డబ్బాలు—సీసాలలో పెట్టి నిల్వ చేసుకోవాలి.

ఎక్కువ ఉష్ణోగ్రతకు ఇవి చచ్చిపోతాయి. ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద వీటిని చంపటాన్ని 'స్టెరిలైజేషన్' అంటారు. అంటే తయారైన ఆహారాన్ని స్టెరిలైజు చేసి (అంటే దానితో వున్న సూక్ష్మ జీవులను చంపి) బయట నుండి గాలి—నీరు చొరకుండా దాచితే (అంటే క్యానులు, సీసాలలో) దాని లోపల సూక్ష్మజీవులు లేవు కాబట్టి, బయట నుండి రాలేవు కాబట్టి, ఆ పదార్థం చెడిపోకుండా ఎన్ని సంవత్సరాలైనా ఉంటుంది. వగైరా సీసాలను, డబ్బాలను ఆహార పదార్థాలతో నింపి ప్రెషర్ కుక్కర్‌లో పెట్టి 20 నిమిషాల పాటు వేడిచేస్తే స్టెరిలైజేషన్ పూర్తవుతుంది. పదార్థాల గుణాలను బట్టి, ఉష్ణోగ్రత, పీడనము మారుతారు.—ఇదే ఫుడ్ సైన్స్, టెక్నాలజీకి మూల సూత్రం.

తక్కువ వేడిలోనే ఉంచి వెంటనే చల్లబర్చడం మరొక పద్ధతి. దీనిని పాశ్చరైజేషన్ అంటారు. పాలకు ఈ పద్ధతి వాడుతారు.

సూక్ష్మజీవులు పెరగకుండా నిరోధించడానికి కొన్ని రసాయనిక పదార్థాలు వాడుతారు. వీటిని 'ప్రిజర్వేటివ్' అని అంటారు. సోడియం బెంజోయేటు, పొటాషియం, మెటా బై సల్ఫైటు, ఇలాంటివే. వీటిని చాలా తక్కువ పరిమాణంలో కలిపినా బాగా పనిచేస్తాయి. సూక్ష్మజీవులను పెరగనీయకుండా చేసి, తద్వారా ఆహార పదార్థాలను చెడిపోకుండా జాగ్రత్తపరుస్తాయి. ఏయే పదార్థాలకు ఏయే ప్రిజర్వేటివ్‌లు వాడాలి, ఎంతెంత కలపాలనేది ఆయా పదార్థాల గుణాలను బట్టి నిర్ధారిస్తారు. ఇళ్ళల్లోకి ఈ పద్ధతి అనుకూలమైనది. రసాయనిక పదార్థాలనే కాకుండా ఉప్పు, వినిగర్, పసుపు, కారం, మిరియాలు, ధనియాలు వంటి సుగంధ ద్రవ్యాలు కూడా కొంతవరకు ప్రిజర్వేటివ్‌ల లాగానే పనిచేస్తాయి.

మరొక్క విషయం: వంట అనేది శాస్త్రమే కాదు, కళ కూడా. ఈ పుస్తకంలో శాస్త్రీయమైన వివరాలు ఇవ్వబడ్డాయి. వీటికి 'కళ'ను జోడించి రుచులను సృష్టించుకోవడం మీ వంతు.

2. నిమ్మ, నారింజ

(ఎ) స్క్వాష్

మరీ నిలువ చేయనివి, బాగా ఉన్న పళ్ళను ఏరుకోవాలి. కడిగిన తర్వాత వాటిని స్టీలుకత్తితో రెండు భాగాలుగా కోయాలి. వాటిని పిండి, రసంతో పాటు గింజలు, పిప్పి రాకుండా బట్ట ద్వారా వడపోయాలి. తర్వాత ఈ క్రింది పాళ్లలో కలపాలి.

రసం: 2 కిలోలు
పంచదార: 2.5 కిలోలు
నీళ్ళు: 1.5 కిలోలు
రంగు: కావల్సినంత రంగువచ్చేటంత (పసుపువచ్చనిరంగుమాత్రమే)

వీటిని బాగా కలిపి వడపోయాలి. చెడిపోకుండా ఉండే నిమిత్తం కిలోకు కొంచెం అటు—ఇటుగా అర్ధగ్రాము పొటాషియం మెటా బై సల్ఫైటును కలపాలి. ఇది పొడిగా వుంటుంది కాబట్టి సరిగా కలవడానికై ముందుగా కొద్ది రసంలో కలిపి పేస్టులా చేసి, ఆ తర్వాత మిగిలిన దానిలో కలపాలి.

శుభ్రంగా పొడిగా వున్న సీసాలకు పట్టించి నిమ్మ లేక నారింజ స్క్వాష్‌ను నిలవచేసుకోవచ్చు.

2) నిమ్మ రసంతో కార్డియల్:

ముందుగా చెప్పినట్లే నిమ్మకాయల్ని పిండి రసం తీసుకోవాలి. చెడిపోకుండా ఉండేందుకుగాను దీనికి పొటాషియం మెటాబై సల్ఫైటును కిలో రసానికి ఒకటిన్నర గ్రాముల చొప్పున కలపాలి. దీనిని ఒకనెల రోజుల పాటు గాజు సీసాలోగానీ లేక పెద్ద పాత్రలోగానీ నిల్వ చేయాలి. రసంలో కొంత అడుక్కి చేరగా స్వచ్ఛంగా కనిపించే మరి కొంత పైకి చేరుకుంటుంది. పైన వున్న రసాన్ని వేరుచేసి వడపోయాలి. దీనికి ఈ క్రింది పాళ్లలో కలపాలి.

రసం: 1 కిలో

పంచదార: 1.25 కిలో (ఒకటిం బావు కిలో)
నీళ్లు: 1 కిలో

వీటిని కలిపిన తర్వాత అవసరమని పిస్తే కొద్దిగా వేడి చేయాలి. పలచటి బట్ట ద్వారా వడపోయాలి.

దీనికి పొటాషియం మెటాబై సల్ఫైటును కిలో కార్డియల్‌కు—గ్రాములో మూడవ వంతు చొప్పున కలపాలి.

శుభ్రమైన సీసాలకు పట్టించి నిలవ చేసుకోవాలి.

(3) నిమ్మతో బార్లీ నీళ్లు:

నిమ్మ రసం తీసి పల్చటి బట్ట ద్వారా వడపోయాలి. ముద్దలా చేయాలి. ఈ ముద్దకు కొంచెం కొంచెం చొప్పున మొత్తం ఒక కిలో నీళ్లు కలపాలి. దీనిని కొంతసేపు మరగబెట్టిన తర్వాత చల్లార్చి, వడబోయాలి. ఆ తర్వాత ఈ క్రింది పాళ్లలో కలపాలి.

బార్లీ నీళ్లు: 1 కిలో
నిమ్మ రసం: 1 కిలో
పంచదార. 2.5 కిలోలు

వీటిని కొద్దికొద్దిగా వేడిచేస్తూ కలపాలి. పొటాషియం మెటా బై సల్ఫైటును అర్ధగ్రాముకు కొంచెం పైగా (అంటే 600 మిల్లీ గ్రాములు) కలపాలి. సీసాలలో పోసి నిలవ చేసుకోవచ్చు.

(* వెయ్యి మిల్లీ గ్రాములు ఒక గ్రాము అవుతుంది)

(4) నారింజ స్క్వాష్:

నాణ్యమైన పళ్లను ఏరి, కడగాలి. కమలాలైనైతే తోలు ఒలిచి తొనల నుండి రసాన్ని తియ్యాలి. నారింజ, బత్తాయిలను రెండు భాగాలుగా కోసి రసం పిండాలి. గింజలు, తొక్క రాకుండా పల్చటి బట్టతో వడబోయాలి. ఆ తర్వాత ఈ క్రింది పాళ్లలో కలపాలి.

రసం: 2 కిలోలు
పంచదార: 2.5 కిలోలు
నీళ్లు: 1.5 కిలోలు
సిట్రిక్ యాసిడ్: 90 గ్రాములు (నిమ్మ ఉప్పు)
రంగు: కావల్సినంత రంగువచ్చేటంత (ఫుడ్‌గ్రేడ్ రంగు మాత్రమే)
వాసన: తొక్కలను పిండగా వచ్చే నూనెను కలిపితే స్క్వాష్ తాగేటప్పుడు-

'అసలైన' నారింజ వాసన, కమ్మదనం కనిపిస్తుంది. పండ పళ్ళ నుండి రసం తీసినట్లయితే దాంట్లో రెండు—మూడు పళ్ళ తొక్కలను పిండాలి. మరీ ఎక్కువ కూడా కాకూడదు.

వీటన్నిటినీ బాగా కలిపి, పల్చటి బట్ట ద్వారా వడపోయాలి. దీనికి పొటాషియం మెటా బైసల్ఫైటును అర్ధగ్రాము కంటే కొంచెం ఎక్కువ (600 మిల్లీ గ్రాములు) కలపాలి.

శుభ్రమైన గాజు సీసాలలో నింపితే నిలవ ఉంటుంది.

(5) నారింజ మార్మలేడు:

మంచి పళ్లను ఏరుకుని, తొక్కలు ఒలిచి, తొనలను వేరుచేయాలి. ఈ తొనలను ముక్కలు చేసి కొద్దిగా నీళ్లు ఉన్న పాత్రలో వేసి పది నిమిషాలసేపు ఉడకబెట్టాలి. ఈ నీటిని వేరుచేసి, ఉడకబెట్టిన ముక్కలకు మరికొంత నీటిని కలిపి ఉడకబెట్టాలి. అప్పుడప్పుడు తెడ్డుతో కలియబెట్టాలి. ఇలా రెండు—మూడు సార్లుచేసి, వేరు చేసిన రసాన్ని ఒక పాత్రలోకి తీసుకోవాలి. దీనిని ఒక రాత్రంతా కదల్చకుండా ఉంచాలి. ఇది క్రమక్రమంగా తేరుకుంటూ ఉంటుంది. తేరుకున్న పైభాగం నుండి మార్మలేడు తయారవుతుంది.

ఈ విధంగా తయారైన ద్రావికి ఒక కప్పుకు అరకప్పు పంచదార చొప్పున కలిపి 10—15 నిమిషాల సేపు వండాలి. ఉడికేటప్పుడు దానిని చెమ్చాతో తీసి జార్చితే పొరలుగా జారి లేక ముక్కలుగా కాని పడాలి. అంటే అంతసేపు వండాలన్న మాట. దీనితో మార్మలేడు చేయడం పూర్తయినట్లే.

శుభ్రమైన సీసాలకు వేడివేడి మార్మలేడును పోసి, చల్లారిన తర్వాత మూతలు గట్టిగా బిగిస్తే నిల్వ ఉంటుంది.

3. మామిడి

(1) మామిడి గుజ్జు (పల్పు):

మంచి మంచి పండ్లను ఏరి, కడిగిన తర్వాత మెత్తబడేదాకా చేత్తో వత్తాలి. ఈ పండ్లనుండి రసం పిండి పలచటి బట్టద్వారా వడపోయాలి. దీనితో పాటు, సన్నటి ముక్కలు నిలిచిపోతాయి. ఈ విధంగా తయారు చేసే గుజ్జునుండి చాలా రకాలు తయారు చేసుకోవచ్చు.

3.2 మామిడి స్క్వాష్:

ముందు చెప్పినట్లుగా తయారు చేసిన గుజ్జుకు ఈ విధంగా కలపాలి.

గుజ్జు 1 కిలో
నీళ్ళు 1 కిలో
పంచదార 1 కిలో
సిట్రిక్ యాసిడ్ 30 గ్రాములు

రంగు పసుపుపచ్చని, హాని కలిగించని, ఫుడ్‌గ్రేడు తగినంత. వీటన్నిటిని బాగా కలియబెట్టాలి. వేడిచేయ నవసరం లేదు. చేస్తే వాసన తగ్గుతుంది. దీన్ని చెడిపోకుండా నిల్వచేసేందుకు కిలోకు స్క్వాష్‌కు అర్ధగ్రాముకంటే కొంచెం ఎక్కువగా (600 మిల్లీ గ్రాము) పొటాషియం మెటా బైసల్ఫైట్‌ను కలపాలి. శుభ్రమైన సీసాకు పట్టిస్తే నిల్వ ఉంటుంది.

3.3 మ్యాంగో ప్రిజర్వ్:

రసం తక్కువగా ఉండి దోరగా ఉండే పండ్లతో దీనిని తయారు చేయాలి.

పై తొక్క తీసి వేసిన తర్వాత పండ్లను కాస్త పదురుగా కనిపించేటంత ముక్కలుగా కొయ్యాలి. కోసిన తర్వాత అలాగే ఉంచితే నల్లబడతాయి. రంగు మారకుండా ఉండేటందుకు వీటిని కోసిన వెంటనే ఉప్పునీటిలో వేయాలి. (ఉప్పునీరు తయారు చేయటం: లీటరు నీటిలో 20—25 గ్రాముల ఉప్పు కలపాలి)

మామిడి ముక్కలను ఉప్పునీటి నుండి బయటకు తీసి పలచటి బట్టతో తుడ్చి, మరిగే నీళ్ళలో 5—10 నిమిషాల పాటు ఉంచాలి. దీనివలన ముక్క మెత్తబడుతుంది. వేడి నీటినుండి తీసిన తర్వాత ముక్కలను బట్టమీద ఆరబోసి సన్నటి సూదితో బెజ్జాలు పొడవాలి. (దీనివలన ఆ తర్వాత పోయబోయే పంచదారపాకం ముక్క లోపలకు బాగా దిగుతుంది)

ఇలా తయారైన మామిడి ముక్కలు ఎంత బరువున్నాయో తూచుకోవాలి. అంతే బరువుగల పంచదారను తీసుకుని పాకం పట్టాలి. (ఒకవంతు పంచదారకు మూడు వంతుల నీళ్ళు కలిపి వేడి చేస్తే పంచదార పాకం తయారవుతుంది) దీనికి సిట్రిక్ యాసిడ్ కలపాలి. కిలో పంచదారకు 1.5 నుండి 2 గ్రాముల సిట్రిక్ యాసిడ్ అవసరం.

తయారైన పంచదార పాకంలో ముందుగా చేసి పెట్టుకున్న మామిడి ముక్కలను వేసి, మూత బెట్టి వేడి చేయాలి. పాకాన్ని రెండు వేళ్ళ మధ్య తీసుకొని సాగదీస్తే మూడు నాలుగు దారాలులాగా రావాలి. అందాక వేడిచేసి తర్వాత దింపేయాలి.

శుభ్రమైన సీసాలలో పట్టిస్తే నిలవ ఉంటాయి.

3.4 మామిడి తాండ్ర:

తెలుగుదేశానికి మామిడి తాండ్ర ఎంత పరిచయమే. బయిలే మార్కెట్టులో కనిపించే తాండ్ర మంచి రంగులో ఉండదు. ఆరోగ్యకరమైన పరిస్థితులలో తయారయి ఉండక పోవచ్చు. అందు కని మామిడి పండ్లు బాగా దొరికే రోజుల్లో తాండ్రను ఇళ్ళవద్దే తయారు చేసుకోవచ్చు.

బాగా పక్వానికి వచ్చిన మామిడి పండ్లను తీసుకోవాలి. మిగలముగ్గిన పండ్లను తీసుకోవటం అంత మంచిది కాదు. వీటి వలన తాండ్ర వాసన చెడి పోతుంది.

ఇంతకు ముందు చెప్పినట్లుగా మామిడి గుజ్జును తయారు చేసుకోవాలి. పలచటి బట్టద్వారా వడపోసి గట్టి భాగమేమైనా ఉంటే వేరుచేయాలి.



33. వెంట్రుకలు దువ్వి ఆరు భాగాల క్రింద వాటిని విడదీయాలి. పై భాగాన్ని మెలిపెట్టి కొంచెం ఏటవాలుగా ఉండేట్టు ఉండచేయాలి. తర్వాత ఇంకో ఉండచేసి మొదటి దానికి సమీపంలో ఉంచాలి. ఆ తర్వాత మిగతా ఉండల్ని దాని చుట్టూ అమర్చాలి. పూలు తురుము కోవచ్చు.



34. ముందుగా వెం(ట్రు కల్పి ఒక చోటచేర్చి తర్వాత పై నొకటి కిందొకటి ఉండే ట్టు వాటిని రెండు భాగాలుగా విడదీయాలి. పైనో ఉండ చేసి రెండో భాగాన్ని అడుగు న ఉండచేయాలి. పిన్నులు పెట్టిం తర్వాత సైడ్స్‌లో పూ లు కాని, దండకాని అలంక రించుకోవచ్చు.

(మిసితా వచ్చే వంచికలో)

లోతు తక్కువగా ఉండి కింద వదరంగా ఉండే పళ్ళెన్ని తీసుకుని దాని లోపల వెన్నగాని నూనెగానిపూయాలి. దానిలోకి మామిడి గుజ్జు కొంత పోసి పైన పలచటి బట్టగాని, దోమతెర బట్టగాని కప్పి ఎండబెట్టాలి. ఎండ బెట్టేటపుడు ఇలా బట్టకప్పటం వలన దుమ్ము ధూళి మామిడి గుజ్జులోకి చేరే ప్రమాదం తప్పుతుంది.

గుజ్జు ఎండిన తర్వాత దానిమీదే మరికొంత గుజ్జును ఇంతకుముందు పోసినట్లుగా పోసి ఎండబెట్టాలి. కావల సిన మందం వచ్చేదాక ఇలా పొరలపై పొరలు పోసుకుంటూ పోవాలి. 100–150 పేజీల పుస్తకమంత లావుగా చేస్తే బాగుంటుంది.

ఈవిధంగా తయారైన తాండ్రను అలాగే ఉంచితే క్రమ క్రమంగా రంగు తగ్గుతుంది. ఆకర్షణ తగ్గుతుంది. దీని నుంచి కాపాడాలంటే ఒక పద్ధతిఉంది. తయారైన తాండ్రను మూత ఉన్న ఒక టిన్ను లో పెట్టి (బిస్కెట్ టిన్ను లాంటిది) దానిలోపల గంధకాన్ని కొంచెం మండించి పొగపెట్టాలి. గంధకం పొగ బెట్టిన తాండ్ర రంగు నిలుస్తుంది.

ఆ తర్వాత తాండ్రను తీసి కావలసిన సైజుకు ముక్కలుగా కోసి బట్టర్ పేపర్ లేక సెల్లోఫేన్ పేపరుతో చుట్టి సీసాల్లో దాస్తే చాలా రోజులు నిలవ ఉంటుంది.

3.5 మామిడి చట్నీ:

బాగా కనిపించే దోర మామిడి కాయల్ని తీసుకోవాలి. కడిగి, శుభ్రమైన కత్తితో తోలును పల్చగా తీసి వేయాలి. ఆ తర్వాత కాయని చిన్నచిన్న ముక్కలుగా కోయాలి. ఈ ముక్కల్ని ఉప్పు ద్రావణంలో (లీటరు నీటికి 60 గ్రాముల ఉప్పు కలిపింది) పడేసి ఉంచితే అయిదారు నెలల దాకా చెడిపోకుండా పనికి వచ్చేలా ఉంటాయి. ఆ తరువాత ఎప్పుడు కావాలంటే అప్పుడు వీటి నుండి ముక్కల్ని తీసి చట్నీ చేసుకోవచ్చు. కావాల్సిన పాళ్ళు.

మామిడి చెక్కలు: 1 కిలో
పంచదార: 1 కిలో
ఉప్పు: 50 గ్రాములు
యాలకులు, దాల్చిన
చెక్క వగైరాలు: 30 గ్రాములు
పండు మిరపకాయలు: 15 గ్రాములు
అల్లం: 15 గ్రాములు
పెద్ద ఉల్లిపాయ ముక్కలు: 60 గ్రా.
వెల్లుల్లి ముక్కలు: 15 గ్రాములు
వినిగర్: 180 గ్రాములు.

మామిడి ముక్కలు మరీ గట్టిగా ఉన్నట్లయితే కాసిని నీళ్లలో వేసి కొద్దిగా ఉడకబెట్టాలి: ఆ తర్వాత ముక్కలకు పైన ఇచ్చిన పాళ్లలో పంచదార, ఉప్పు కలపాలి. ముక్కల నుంచి ఊరే రసంలో ఉప్పు, పంచదార బాగా కరగాలి.

దీనిని పొయ్యి మీద పెట్టి సుగంధ ద్రవ్యాలను (యాలకులు నుండి వెల్లుల్లి దాకా) పల్చటి బట్టలో కట్టి మామిడి ముక్కలున్న రసంలో మునిగేలా ఉంచాలి. కాస్త చిక్కబడే దాకా అప్పుడప్పుడు కలియబెడుతూ ఉంచాలి. మూటలో వున్న సుగంధ ద్రవ్యాల సారం మామిడి రసంలోకి బాగా దిగిందనుకున్న తర్వాత బాగా పిండి మూటను తీసి వేయాలి.

ఈ దశలో దీనికి వినిగర్‌ను కలిపి మొత్తం జామ్ మాదిరిగా అయ్యేటంతవరకు పొయ్యి మీదే ఉంచాలి.

కాస్త చల్లబడిన తర్వాత వేడి నీటితో శుభ్రంగా కడిగిన సీసాలకు పట్టించి గాలి చొరబడకుండా గట్టిగా మూతపెడితే నిల్వ ఉంటుంది.

3.6 ఎండు ముక్కలు (మామిడి).

పచ్చి మామిడి కాయల్ని ఏదో విధంగా వాడుకోవాలనుకునేటప్పుడు చేయవల్సిన పద్ధతి ఇది.

నదురుగా కనిపించే పచ్చి మామిడి కాయలను శుభ్రంగా కడిగి స్టీలు కత్తితో సన్నని ముక్కలుగా (చిక్కుడు కాయ మందంలో) కోయాలి.

పదిశాతం ఉప్పు ద్రావణం (అంటే లీటరు నీటికి 100 గ్రాములు ఉప్పు) తయారు చేసుకోవాలి.

పది కిలోల ముక్కలకు కనీసం 6 కిలోల ఉప్పు ద్రావణం అవసరమవుతుంది.

కోసిన ముక్కలను ఉప్పు ద్రావణంలో మునిగేలా వేసి, ఒక వారం రోజుల పాటు వదిలి వేయాలి.

ఆ తర్వాత ముక్కల్ని మరో పాత్రలోకి వడకట్టి, 15 గ్రాముల పొటాషియం మెటా బై సల్ఫైట్‌ను కలిపి ఒక రాత్రల్లా ఉంచాలి. ద్రవాన్నుంచి ముక్కల్ని వేరుచేసిఎండబెట్టాలి. ఎండ బెట్టేటప్పుడు ముక్కలపై పల్చటి బట్ట కప్పితే మంచిది.

ఇలా ఉప్పులో ఊరవేసిన ముక్కలు తొందరగా చెడిపోవు. అవసరాన్ని బట్టి వీటిని పచ్చడి చేసుకొనడానికి లేక కూరల్లోకి—ఎలా కావాలంటే అలా, ఎప్పుడు కావాలంటే అప్పుడు వాడుకోవచ్చు.

4) టొమేటో

(i) టొమేటో రసం:

బాగా పండి నిండు రంగుతో ఉన్న టొమేటోలను ఏరుకోవాలి. కడిగిన తర్వాత టొమేటోలలో పండని భాగాలేవైనా ఉన్నట్లయితే కోసి వేరు చేయాలి. మిగిలిన కాయల్ని ముక్కలు చేయాలి.

ముక్కలను స్టీలు పాత్రలో వేసి తెడ్డుతో చిదమాలి. పొయ్యి మీద పెట్టి అయిదు నిమిషాల పాటు ఉంచాలి. వండేటప్పుడు తెడ్డుతో కలియబెడుతూ మెత్తగా చేయాలి. పలచటి బట్ట ద్వారా వడపోయాలి. ఈ పాళ్లలో కలుపుకోవాలి.

టొమేటో గుజ్జు: 10 కిలోలు
ఉప్పు: 100 గ్రాములు
పంచదార: 100 గ్రాములు

వీటిని బాగా కలిపి సీసాలలోకి పోయాలి. దీనికిగాను సీసాలను శుభ్రంగా కడిగి ఉంచుకోవాలి. మసిలే నీటిలో ఒక అరగంటసేపైనా ఉంచాలి. ఈ సీసాలలోకి టొమేటో రసాన్ని వేడి వేడిగా ఉన్నప్పుడే పోయాలి. వెంటనే సీసాల మూతలు బిగించి ఒక అరగంట సేపు ఉంచాలి. వేడినీటి నుండి తీసిన సీసాలను తుడిచి శుభ్రమైన చోట ఉంచితే చాలా రోజులు ఉంటాయి.

టొమేటో చట్నీ

మంచి రంగుతో ఉన్న టొమేటోలను ఏరుకుని చన్నీటిలో కడిగి తొక్కలు వలిచేయాలి.

టొమేటోలను వేడి నీళ్ళలో ఒక్కసారిగా పడవేసి మూడు నిమిషాలుంచి వెంటనే ఆలస్యం లేకుండా చన్నీళ్ళలో పడవేస్తే తొక్కలు వాటంతటవే పగిలి వేరవుతాయి. తొక్కలు తీసిన టొమేటోలను బాగా చిదమాలి.

ఈ పాళ్ళలో కావాలి
టొమేటోలు 3కిలోలు
ఉల్లిపాయలు 2 కిలోలు
పంచదార 2 కిలోలు
ఉప్పు 100 గ్రాములు
అల్లం 15 గ్రాములు
మిరపకాయలు 10 గ్రాములు
వినిగర్ 1 లీటరు

వీటిలో వినిగర్ తప్ప మిగిలిన వాటి నన్నిటిని ఒక పాత్రలో వేసి బాగా గట్టి బడేదాకా సెగమీద ఉంచాలి. ఆతర్వాత దీనికి వినిగర్ కలిపి మరల పదినిమిషాలపాటు సెగమీద ఉంచాలి.

వేడిగా ఉండగానే ఈ తయారైన చట్నీని వెడల్పాటి మూత ఉన్న సీసాలలోకి నింపాలి. పోసే ముందు ఖాళీ సీసాలను అరగంటసేపు వేడినీటిలో ఉంచి, బయటకు తీసిన తర్వాత శుభ్రంగా తుడవాలి.

(రెండో భాగం వచ్చేనెల)



సత్యనారాయణ పురం రైలుగేటు దగ్గర సైటైం ది రావ్‌మోహన్ బస్ సర్వీసు వారి మూడవ నెంబరు బస్సు.

"అదిగో వస్తోంది" అన్నాయి దానికోసం కాచుకూర్చున్న శాల్తీలు-శాల్తీల తాలూకు ఆడ గొంతుకలు, మగ గొంతుకలు.

పొగ రెక్కిన ఆంబోతు తలవంచి, కొమ్ములు గురెట్టి పరిగెట్టుకొచ్చినట్టు దడదడ మంటూ దుడుగ్గా దూకుడుగా వచ్చేసింది మూడో నెంబరు బస్సు. సందుమొగదాకా శరీరాన్ని చేరవేసిన షావుకారు ఇక లాభం లేదని దున్నపోతు తరుము కొచ్చినట్టు పరిగెట్టుకొచ్చి బస్సు మీద పడి ఆగాడు. బస్సు సందులోంచి మళ్లీ గేటు ముఖంగా తిరుగుతోంది. ఆలస్యం చేస్తే లాభం లేదు- సీటు దొరకదు. నలభై ఆరంగుళాల ఛాతీ కింద యాభై ఆరంగుళాలకు పెరిగిన పదుంను (పదుమా లేక బొజ్జా?) అరగంటపాటు బస్సులో మొయ్యలేవు పాపం కాళ్ళు! కూర్చోడం విధి. ధర్మం. అందు గ్గాను ప్రాణాలకు తెగించక తప్పదు. బస్సు తిరుగు తున్నా లెక్కచెయ్యకుండా కడ్డీ పట్టుకువేళ్ళాడాలని ప్రయత్నం.

గేటు దగ్గర సీట్లో కూర్చున్నతను క్లీనరో, అతని అన్నో, అన్న బావమరిదో అయ్యుంటాడు, "బస్సు తిరగనియ్యండి- వదలండి" అంటూ వేళ్లమీద గిల్లేస్తున్నాడు. వీరోచితంగా, మహాభారత యుద్ధాన కురుక్షేత్రంలో పలువురేకమైనా వీరత్వం వదలని కర్ణుడిలా కడ్డీ వదలక వేళ్లాడారు షావుకారు గారు. వారి తెల్లని లాల్చీ నలిగి నల్లనైంది. నుదుట నామాలు చెరిగాయి. కాని పట్టుదల వదలని విక్రమార్కునిలా వారి చేతి పట్టు సడలలేదు.

"గిల్లకయ్యా అని చెపుదామంటే ఆయాసం తో నోరు పెగలలేదు. షావుకార్ని ఎక్కకుండా మా డాలన్న తాపత్రయంతో బిలబిలా లోపలికి దూకే సిన వేరు జనాన్ని గమనించలేదు క్లీనరో, అతని అన్నో, అన్న బావమరిదో అయిన వాడు.

కిళ్లీ షాపు ముందు బస్ ఆగేసరికి మగాళ్ల సీట్లు నిండిపోయాయి. కాసేపు ఆయాసం తీర్చుకుని లోపలికి ఎక్కారు షావుకారుగారు.

"జరగండి బాబూ, కాస్త కూర్చోనియ్యండి" అంటూ రొప్పారు వారు.

"చోటేదండీ" అని నిముక్కున్నారు ఆసీనులైన వారు. అంటూ కాస్త ఇటూ అటూ జరిగారు. షావుకారు గారు కూర్చుని పరీకొంచెం జరిపారు.

"అమ్మయ్య! ఎదవ బస్సు" అన్నారు వారు.

"దిక్కుమాలిన బస్సు" అన్నారు మరోరు.

"డొక్కు బస్సు. బుడుబుడుక్కు బస్సు" అని విసిరారు వేరొకరు.

"ఉష్షు, కాస్త జరగండి" అన్నారు కొత్తగా ఒకరొచ్చి.

"చోటేదండీ" అన్నారు షావుకారు గారు.

"నింపుందురు స్వామీ!" అన్నారు మరొకా యన.

"కాస్త జరుగుదురూ, మార్కెట్ దాకా పోవా లి" మొహమాటపెట్టారు వారు.

"మేం పోయేది మాత్రం గేటు దగ్గరికిటండీ" అంటూ కాస్త జరిగారాయన. మిగిలిన పని వారు కూర్చుని పూర్తిచేశారు.

మొదట కూర్చున్నది పదిమంది. నెమ్మదిగా పదిహేను మందయ్యారు. ఇరవై అయ్యే వరకూ సాగింది ఈ క్రమం. ఆపైన ఇరవై ఒకటవ వారు అలాగే మొహమాటపెడ్దామని చూశారు. కుదర లేదు. తొడలు కలిపి కుట్టేసినట్లు కూర్చున్నారు పాపం! కొత్తగా ఎక్కిన వారు డ్రైవరు కాబిన్ దాకా ఉన్న స్త్రీల బెర్తుమీద కూలబడ్డారు. వారిని చూసి

సీయస్సీ.మురళి



కథేమైంది?

మరో పదుగురు ధైర్యం చేశారు. కాబిన్ నుండి తలుపు మొగకు కూర్చున్న వీరులలో ఓ గెడ్డం ధారి, ఒక మీసం ధారి, ఒక పొడుగు ముక్కాయన, ఒక గుంట కళ్లాయన, ఓ నాజూకు కుర్రాడు ఉన్నారు. ఇక అటునుంచి ఇటు ముగ్గురే ముగ్గురు స్త్రీలు ఎక్కారు. ఓ గంగాభవానీ సమాని మగవాళ్ల నుండి ఓ గజం దూరం వదిలి కూలబడింది. ఆవిడ పక్కన ఓ పంకజాక్షి! చక్కని విగ్రహం. వామనధాయ. ఆ మాత్రం పొడుగు. ఈ మాత్రం ఒడ్డు. మృదువైన మొహం. మేఘంలేని ఆకాశంలో మెరిసే చురుకైన రెండు చక్రాల్లాంటి నయనాలు. ఆ మొహంలో అవే ప్రత్యేకత. పాయంత్రపు ఎండ పడి మెరిసే సీట్లో చేపలు మిలమిల లాడుతూ ఈదుతుంటే తోచే అందం ఆ మీనాక్షి వదనంలో దోబూచులాడుతోంది. తెల్లని మల్లెపూవులాంటి చీర సింగారించి, నల్లని టెర్రీకాట్ జాకెట్టు అలంకరించిందావిడ. తలంటు పోసుకున్నట్టుంది. జుట్టు వాజగ్గా, వదులుగా దువ్వి జడవేసింది. సముద్రంమీది అలలాడినట్లు ముంగురులు నాట్యం ముద్రలేస్తున్నాయి నుదురుమీద. చూడాల్సిన అందం. అందానికి జడకుట్టి పూలెట్టినట్టున్న అందం.

పంకజాక్షిగారి ప్రక్కన మరో అతివ కూర్చుని ఉంది. గేటువానుకుని ఉండే సీటున ఓ రెండు పుంజీల మంది ఇమిడారు. నడవాలో మరో ఇరవై మంది పైగా నిలబడి వేలాడుతున్నారు. గోడలు పట్టుకుని, చూరుతీగ పట్టుకుని. ముప్ఫయిమంది ఎక్కాల్సిన దాంట్లో తేలిగ్గా అరవైమందున్నారు.

"రైట్" అంటూ అరిచాడు గేటు పక్కనున్న ఆసామీ.

అంబోతు ఓ తుమ్ము తుమ్మి, ఓ మారు ఆవలించి కాళ్లు సవరించింది. ఇంతలో 'ఆగువాయనా' అంటూ ఓ ముసిలాయన, ఆ ముసలాయనతో ఓ పడుచు పిల్లా ఎక్కారు. మామ్మగారు కాస్త జరిగింది. ఆవిడకీ, పంకజాక్షిగారి మధ్యన చేరింది ఈ కేశవర్ధని. ఈ అమ్మాయికి రెండు బారల జడ. ఆమ్మాయి ఒక బార కూడా లేదు. (అతిశయోక్తి క్షమార్హం!).

అమ్మాయికి మాట తొందర ఎక్కువ. తల ఎక్కువగా తిప్పుతూ మాట్లాడుతోంది. ఇది క్రమంగా అర్థమైంది.

అంబోతు మళ్లీ ప్రారంభించింది పరుగు. గేటుదాకా పరుగెత్తి వచ్చి ఆగాక, అక్కడ మరో పుంజీ మంది సవారీ మీద ఎక్కారు.

మామ్మగారు మరికొంచెం జరిగింది. కొత్తగా ఎక్కిన ఒక కోమలి సర్దుకుంది.

అటు కుర్రాడు లేచాడు. ముసిలాయన చివర కొచ్చారు మరో అతివకు చోటు కావలసి వచ్చింది.

ప్రక్కన కుర్రాడున్నంత వరకూ బామ్మగారు జరిగింది. కాని ఇప్పుడు తాతగారొకరు ప్రక్కకొచ్చి మిగిలారు.

"నేను జరగను" అంది బామ్మగారు.

"నేను లేవను" అన్నారు తాతగారు కొంటెగా!

బామ్మగారు తాతగారికి సమీపంగా జరగలేదు. కొత్తగా వచ్చిన కుసుమాంగి ఆ మధ్యలో కూర్చుంది తాతగారే కదాని మధ్యలో ఆరంగుళాల రక్షణ స్థలం వదిలి.

చేపకనుల చంచలాక్షి గారు కొత్తగా వచ్చిన 'జ్యోతి' తీసి చదువుదామని ప్రయత్నిస్తోంది.

పంకజాక్షిగారు చదువుతున్న కథ ఏమిటని చెప్పడగండి! ఆ 'జ్యోతి' ఈ నెలదే! అందులో నా కథా ఉంది మరి! అదే ఆవిడ చదువుతోంది.

ఆవిడ ముఖ కవళికలు చదువుతున్నాను నేను. నేనే కాదు చాలామంది చదువుతున్నారు. కొందరు కళ్ళద్దాల్లోంచి, మరికొందరు మధ్యలో నిలబడ్డ జనం వదిలిన సందుల్లోంచి.

ఆవిడ మాత్రం కథలో మునగాలని కోర్తున్నట్లుంది.

కథెంత వరకు వచ్చింది?

• • •

"రాజా! ఇంత తొందర్లోనే మీరిలా మారిపోతారనుకోలేదు"

"నేనేం మారలేదు నళినీ! నువ్వంటే నాలో ప్రేమ విశ్వలంగానే ఉంది. కానీ కంటి ముందు కనపడే నిజాన్ని కాదని ఎలా అనమంటావ్? మన వివాహం కోసం నే చేసిన త్యాగం అంతా ఇలా ఉప్పుటేర్లో పోసిన గంగాజలంలా అయిపోతుందని నేనేనాడూ ఊహించలేకపోయాను. నీ మీద ప్రేమ ఆ సంగతి మర్చిపోమంటోంది. మనిషిగా నా భార్యలో నేను కోరే పవిత్రత నీలో కరువైందని అనిపిస్తుంటే ఎలా మర్చిపోను?" అన్నాడు రాజా.

"ఏమిటి రాజా! ఏమిటా అపవిత్రత? కొత్తగా నీకు ఏం తెలిసింది! నేను వివాహితనన్న సంగతి నీకు ముందే తెలుసుగదా! అంతకంటే దాచుకోనేందుకు నాకు ఈ జీవితంలో రహస్యాలేం లేవే?"

• • •

ఉత్కంఠ కుళాయిలోంచొచ్చే నీళ్లలా తన్నుకొస్తోంది పంకజాక్షికి. మొహంలో, ముక్కులో స్పష్టంగా తెలుస్తోంది ఆ వ్యవహారం.

ఇంతలో ప్రక్కన కూర్చున్న కేశవర్ధని మెడ సారించి పుస్తకంలోకి తొంగిచూస్తోంది కంగారుగా.

పంకజాక్షి గారికి కేశవర్ధని తల అడ్డం వచ్చింది. పుస్తకం మూసింది ఆవిడ. కేశవర్ధనిగారికేసి చూసింది.

"ఈ కథ ఏమౌతుందంటారు?" అంది రెండు ఒకటేని. ఒకటి ఏడులా చూసింది రెండు కేసి.

రెండు బెణక లేదు, తొణకలేదు. తొమ్మిదై ధైర్యంగా పుస్తకం అందుకోబోయింది.

ఒకటి వాలుగై వారించింది.

"తెలీటం లేదండి. కథ చాలా బిగువుగా ఉంది."

బామ్మగారు ఆశ్చర్యంగా చూసింది.

"అవునమ్మా! ఆ జాకెట్టు మరీ బిగువుగా ఉంది కదూ!" అంది కోమలాంగి కేసి చూపిస్తూ.

"జాకెట్టు బిగువుగానే ఉండాలి లెండి బామ్మగారూ!" అంది కేశవర్ధని.

"మేం మాట్లాడేది జాకెట్టు బిగుతుగురించి కాదండి. కథ మంచి బిగువుగా ఉందన్నాను" అంది పంకజాక్షిగారు. అని భుజంమీదికి కొంగు తిప్పుకొని కప్పుకుంది.

"కథ బిగువుగా ఉందంటారా? ఏం కథమ్మా అది?" అంది బామ్మగారు నవ్వుతూ.

"ఏదో లెండి" అంది పంకజాక్షి విసుగ్గా.

"ఈ కాలపు చదువుకున్న ఆడపిల్లలకు విసుగెక్కువైపోయింది" అని మొహం తిప్పుకుంది బామ్మగారు.

తాతగారు సామభూతిగా నవ్వుతూ ఆవిడ కేసి చూశారు.

"వయసెక్కువైనా తుంటరితనం పోదు" అని విసుక్కుని, తల అటు తిప్పుకుంది బామ్మగారు.

కోపంగా చూసింది కేశవర్ధని.

"ఛూ!" అని తల ఎదురుగా తిప్పుకుంది

బామ్మగారు. పంకజాక్షి గారు పుస్తకం తెరవబోయింది.

"నేనడిగిన ప్రశ్నకి జవాబే చెప్పలేదు. కథేమౌతుందంటారు?"

"ఏమో! నేనేం చెప్పనండి!"

కథ మధ్యలో ఆపి ఏమౌతుందా అని ఆలోచించడం నాకు మాత్రం సరదా. పోయిన వారం 'గాజులచేతులు' అనే కథ మధ్యలో ఆపి ఆలోచించాను. జ్ఞాపకం ఉందిగా! అందులో ఓ పెద్ద మనిషి 'ఫాల్కీ' సినిమా కెళ్తాడు. అతని ప్రక్కన బురఖా తొడుక్కుని ఓ వ్యక్తి కూర్చుని ఉంటుంది. ఆ వ్యక్తి గాజుల చేతులు ఈయన మీద పడతాయి. ఈయన వళ్ళు పులకరిస్తుంది. అంత వరకూ చదివి ఏమౌతుందా అని ఆలోచించాను. బహుశా బురఖాలో ఉన్న వ్యక్తి మగాడేమో, ఈ పెద్దమనిషిని ఫూల్ చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడేమో అనిపించింది."

"కథ పూర్తిగా చదివే సరికి ఏమైంది?" అని అడిగింది పంకజాక్షిగారు.

"సినిమా ఆట చివరకొస్తుంటే సీల్ల ఆట కూడా చాలా ముందుకి సాగిపోతోంది. ఆ వ్యవహారం అంతా చాలా గమ్మత్తుగా వ్రాశాల్లెండి రచయిత. చివర్లో ఈ ముసుగు పిల్ల- పిల్ల అని పాఠకుకు తెలిసిందంటే ఆ వ్యక్తి గొంతులో స్త్రీ గొంతులోని మాధుర్యం బడిగంటలా మోగిందట. ఓ ఇంటి నెంబరు ఇచ్చి రాత్రి రెండవ ఝాముకక్కడికి రండి అంటుంది. ఆ ఆసామి అలా హోటల్లోనూ, అక్కడా తిరిగేసరికి రెండవ ఝాము అవుతుంది. ఆయాసంగా, ఆశగా ఆ ఇంటి నెంబరు వెతుక్కుంటూ వెళ్తాడు. నెంబరు చూసి ఆశ్చర్యపోతాడు. 'లక్ష్మీసదనం' అనే గుర్తు పెట్టుకున్నాడు గాని, ఆ ఇంటే నెంబరు- ఆ నెంబరు తన ఇంటి నెంబరని ఏనాడో మర్చిపోయాడు. గేటు తలుపు తీసేసరికి తోట ప్రక్కనుంచి ఎదురైన భార్యను చూసి గొంతు పిడచ కట్టుకుపోతుంది. 'రండి మహారాజా! పూలరంగా' అంటూ భార్య గొంతుకారిపోయిన ఆ మనిషి తల నేలలోకి దించుకుపోయేట్టు వెటకారం చేస్తుంది"

"మీరనుకున్నట్టు కథ ఎప్పుడైనా ముగిసిందా? అని అడిగింది పంకజాక్షి.

"లేదనే చెప్పాలి".

"అయినా మీ వృత్తి మీరు మానలేదు" అంది పంకజాక్షి.

"మీ వెటకారం నాకర్థం అయింది. అయినా ఓ సారి అన్నం చిమిడిందని వంట మానేస్తామా? ఓ చోట తెగిందని చెప్పపారేస్తామా?" అని ప్రశ్నించింది కేశవర్ధని

ఈ లోపల టేకిని మహల్ వచ్చింది. అంబోతు ఆగింది. ఓ రెండు టిక్కెట్లు దిగాయి. అయిదు టిక్కెట్లు ఎక్కాయి.

"ఎన్ని దిగాయ్" అన్నాడు బావమరిది.

"రెండు" అన్నాడు చక్రవర్తి.

"అయిదెక్కాయ్" అన్నాడు బావమరిది.

'రైట్' అన్నాడు అతనే.

వ్యవహర్తగారు అనగా కండక్టరు టిక్కెట్లు కోశాడు. చక్రవర్తి రెండుసార్లు అంబోతుని కుదించాడు. కొత్తగా ఎక్కిన పిప్పళ్ళు సర్దుకున్నాయి బస్తాలో. మళ్లీ పరుగెత్తుకుంది రథం. పుస్తకం తెరిచింది పంకజాక్షి.

నోరు తెరిచింది కేశవర్ధని.

"మీకు సాధారణంగా ఎవరు వ్రాసిన కథలంటే ఇష్టం?"

"ఒకప్పుడు రంగనాయకమ్మంటే చెవికోసుకునే దాన్ని"

"అవును- నేనూ అన్నం మానేసేదాన్ని! తర్వాత"

"ఆండాళ్ళమ్మగారు, పేకమేడలు, బలిపీఠం వరకూ బాగానే ఉన్నాయనిపించింది. ఆ తర్వాతర్వాత. ఆవిడకో పరిధి ఏర్పడిపోయింది. రచనలో అహంభావం కొట్టొచ్చినట్టుండేది.

ఏదో పార్టీ ప్రచారం లాగా ఆవిడ ధోరణులు, నమ్మకాలు, విమర్శలు ప్రచారం చేసుకోవడం కోసం వ్రాస్తుందా అనిపించేది"

"ఈ భావాలన్నీ చాలామంది వ్యక్తీకరించగా విన్నాను. నాకిప్పటికీ ఆవిడ రచనలంటే మా ఊరు వేగోగిల్లా కమ్మగా ఉంటాయి" అన్నది కేశవర్ధని ఉపమానానికి ముచ్చటగా ముగ్ధురాలౌతూ!

"పోనీ ఇంకెవరంటే ఇష్టం?"

"కావల్య అంటే ఇష్టంలేదు. ద్వివేదుల పర్వాలేదు. ఆదివిష్ణువాళ్లూ ఒకప్పుడు బాగా వ్రాసేవారు..ఇంక ఈ లోటస్-వీరు మగో, ఆడో తెలీదు కాని బాగానే వ్రాస్తున్నారనిపిస్తోంది".

పంకజాక్షిగారి అభిమానానికి కాలరు గర్వంగా సర్దుకున్నాను నేను.

"నాకు ఈ లోటస్ ఇంకా నచ్చటంలేదు"

కేశవర్ధని కేసి తీక్షణంగా చూశాను. గుంట కళ్లున్నట్టు అనుమానం వచ్చింది. నచ్చకపోతే ధమ్మడ్ని' అని నచ్చచెప్పుకున్నాను. సర్దుకున్న కాలర్నలాగే ఉంచాను.

"ఇంతకీ ఈ కథ ఏమైందో?" అంది పంకజాక్షిగారు.

పుస్తకం తెరిచింది ఆవిడ.

ఇంతకీ ఆ కథ ఏమైందో నాకేగుర్తు లేదు. ఎప్పుడో రెండేళ్ల క్రితం వ్రాసింది. మన పత్రికలు కొంచెం లేటుగా. ఓ రెండేళ్ల తర్వాత ప్రచురింపబడింది. మరయితే ఇందాక ఆవిడ చదివిన విషయం ఎలా చెప్పావ్ అని నిలదీస్తారేమో! వంగి నేను చదివాను. ప్రక్కనున్న కేశవర్ధని పైకే చదివింది మరి!

అంబోతు గాంధీనగర్ చేరింది.

"హోల్డ్' అన్నాడు వ్యవహర్త.

బ్రేక్ వేశాడు చక్రవర్తి.

కుదుపుతో ఆగింది రథం. ఒకళ్ల వళ్లో ఒకళ్లు పడ్డారు జనం. ఎవళ్లమీదా పడే వీలులేని వాళ్ళు కింద పడ్డారు.

కోమలి పంకజాక్షి మీదా, పంకజాక్షి కేశవర్ధని మీదా, ఆవిడ బామ్మగారి మీదా, బామ్మగారు యువతి మీదా, యువతి యువకుడి చొక్కా అంచు మీదా పడ్డారు. వెనక్కి మరో కుదుపు కుదిపే సరికి ఎవరి ముద్రలోకి వాళ్లు వచ్చారు తిరిగి. కొత్తగా ఒక ఇద్దరు ఆడవాళ్లు ఎక్కారు. మోకాళ్లకు కొంచెం కింద వరకూ మోటురంగు మాలుకోకలు కట్టారు. నదులుగా రవికలు ధరించి ముళ్ళు వేశారు. కొప్పులు చిప్పల్లా చుట్టారు. ఇద్దరూ చెరో గంప తెచ్చారు. గంపల సాయంతో జనాన్ని తప్పించుకుంటూ కొసకి చేరారు.

పంకజాక్షిగారు పుస్తకం మళ్లీ తెరిచింది.

• • •

"నువ్వు వివాహితవని తెలుసు నళినీ! ఆ విషయం నేను మాట్లాడటం లేదు"

"మరే విషయం మాట్లాడుతున్నావ్ రాజా" ప్రాధేయపడింది నళిని...

• • •

"నే లేననమ్మా! ఇక్కడ మధ్య ఇంత చోటుండగా నేం లేస్తేకాని కూర్చోకూడదా!" అంటున్నారు స్త్రీల సీట్లో కూర్చున్న ఓ మీసాలతను. మధ్య వయస్కుడు. పంచెకట్టి మోకాలుపైకి లాక్కుని కూర్చున్నాడు. పోయిన స్టాపులో దిగ్గా మిగిలిన స్త్రీల సీటుపై ఉన్న మగాళ్లలో ఈయనొకడు. తాతగారు, పడుచుపిల్ల, బామ్మగారు దిగేపోయారు.

కొత్తగా వచ్చిన గంప ఆడంగులు పక్కన మగాడుండగా కూర్చోం అంటున్నారు. పంచకట్టు పురుషేంగుడు లేనంటున్నాడు. వారు జరిగారు. ప్రక్కనున్న వారిని జరిపారు. డ్రైవర్ కాబిన్ కానుకుని ఉన్న కుర్రాడ్ని గోడకు గట్టిగా నత్తేశారు.

"మీ అన్నగారు వస్తే పక్కన కూర్చోరా?" అన్నాడు పంచ.

"నువ్వు మా అన్నవా? లెగవయ్యా!" అన్నాయి గంపలు.

"అన్ననుకుని కూర్చోకూడదా?" అన్నాడు పంచ.

"అన్నవా? లెగవయ్యా!" అన్నాయి గంపలు.

"ఈ ఆడాళ్ల మరీని- మగాళ్ల సీట్లో కూర్చోమంటే ఎనకాముందూ చూడరు. ఆళ్ల సీట్లు మాత్రం కాళీగా ఉంచాలి. దొరసానులు?"

"ఏయ్! దొరసానులా గిరసానులా అని కుయ్యకు"

"లెగవకయ్యా" అని ఒకరు.

"పోనీ లెగరాదో" అని ఒకరు.

"ఈదేశం బాగుపడదండి. వెధవ దేశం, మగాడి గాలి తగిల్తే మునిగినట్లు ఏనిటా గొడవ" అనొకరు.

మాటమీద మాట- మాట వెనుక మాట. మాట ప్రక్కన మాట, మాట క్రింద మాట

'జ్యోతి' సంక్రాంతి సినిమా పాటలపోటీ

లో చాలామంది యువ పాఠకులు పాల్గొన్నారు. వారందరికీ అభినందనలు. ఎక్కువమంది పాఠకులు తమకు ఆ 'పాట' ఎందుకు నచ్చిందో చక్కగా రాసి పంపారు. అందువల్ల అందరి అభిప్రాయాలను స్థలాభావం వల్ల ప్రచురించలేకపోతున్నాం. ఉత్తమ అభిప్రాయాలను రాసిన పాఠకుల పేర్లను కిందనిస్తున్నాం. వారికి బహుమతి పోస్టులో పంపడం జరుగుతుంది.

1. ఎం.భానుమూర్తి, హైద్రాబాద్
2. వై.ఆదిశేషయ్య, నెల్లూరు
3. ఎం.రాజశేఖర్, తిరుపతి
4. జి.విశాలి, విద్యానగర్
5. ఎ.వి.సుబ్బారావు, పుత్తూరు
6. జి.ద్వారకానాథ్, కోట
7. మరో ఛార్లెస్, విజయవాడ

హేమమాలిని 'నృత్యయాత్ర'

మనదేశంలోని నాట్యాలు, పూర్వ కాలపు గుడులు, గోపురాల ఆధారంగా రూపొందించబడిన 'నృత్యయాత్ర' సీరియల్ త్వరలో టి.వి ప్రేక్షకుల్ని అలరించబోతోంది. హేమమాలిని, అలోక్‌నాథ్ ఈ చిత్రంలో ముఖ్య భూమికల్ని నిర్వహిస్తున్నారు. మనోజ్ఞమైన శాస్త్రీయ నృత్యాల్ని, ప్రఖ్యాత భారతీయ గుళ్ళూ గోపురాల కమనీయ దృశ్యాల్ని ప్రేక్షకులు ఈ చిత్రంలో తనివితీరా చూడవచ్చు. పాశ్చాత్య టీ.వి ప్రేక్షకుల కోసం ఈ సీరియల్ అంతర్జాతీయ టీ.వి నెట్‌వర్క్ ద్వారా కూడా ప్రసారం కాబోతోంది.

మొత్తం పదమూడు భాగాలుగా తయారైన 'నృత్యయాత్ర' సీరియల్ కు రచన, దర్శకత్వం, నిర్మాత అన్నీ హేమమాలిని.

వినబడుతున్నాయి. అందరికీ అన్ని మాటలూ, అంతా వినబడటం లేదు. కొందరికి కొన్ని కొన్నవి కొంతే వినబడుతున్నాయ్"

పంకజాక్షి గారు విసుగ్గా పుస్తకం మూసేసింది.

కేశవర్ధని చురుగ్గా పుస్తకం అందుకుంది. పుస్తకం తెరిచి పట్టుకుని గంపలకేసి, పంచకేసి, పంట్లాములకేసి చూస్తోంది సోద్యంగా.

పంచ లేవలేదు. గంపలు కూర్చోలేదు.

గంపలు పంచల్ని చెరిగేస్తున్నాయి.

పంచలు, పాంట్లు చీరల్నీ, కొప్పుల్నీ దంపి జల్లిస్తున్నాయ్.

నవ్వే వాళ్లు నవ్వుతున్నారు. పిడికిళ్లు బిగించే వాళ్లు బిగిస్తున్నారు. ముక్కుపుటాలు ఎగరేసే వాళ్లు ఎగరేస్తున్నారు.

పంకజాక్షి గారు చిరాగ్గానే ఉంచింది మొహం.

కేశవర్ధని తెరిచే ఉంచింది పుస్తకం.

"కథేమైందో-" పంకజాక్షిగారు ఆందోళన పడింది.

కణతలు గట్టిగా గిల్లుకున్నాను నేను. జ్ఞాపకం సుఖంగా నిద్రపోయింది.

"ఆడోళ్లు ఆడోళ్లంటూ తెగవాగుతున్నారు. ఆడోళ్లు లేకుండా ఈళ్లెక్కడ్నుంచి ఊడి పడ్డారో" అందో గంప.

"ఏంటమ్మా ఈళ్ల మగతనం. ఆడోళ్లని ఏడిపించడమేనా? ఈళ్లేనా పౌరుషం ఉన్న మగాళ్లు. ఆడోళ్లమీద పడి ఏడవటం ఎందుకో! దేశం ఏలలేక ఆడదానికి కట్టబెట్టినోరు- ఎందుకో ఈ గీర్వాణం!" అంది మరోగంప.

"మాకూ ఉన్నారు ఆడంగులు. మీ అన్న నుకుని కూర్చోకూడదా?"

"ఏంటయ్యా! మీకూ ఉన్నారా ఆడంగులు. ప్రపంచంలో మీకే ఉన్నారా ఆడంగులు. ఉంటే ఆళ్లని అందరి పక్కలా కూకోబెట్టి తిప్పు. అన్న నంటావేటి మాటమాటకి. నువ్వు మా అన్నేటి?"

"ఆడంగులున్నారంట పెద్ద మగోడు"

"ఆడంగులున్నారట ఆడంగులు"

"సిగ్గులేదు చెప్పుకునేందుకు"

"ఏటో ఈ మగోళ్ల గొప్ప. మావోళ్లు సదువు కోటంలేదా! ఉద్యోగాలు చేస్తున్నారు. ఊళ్లేలుతున్నారు...అసలు ఆడోళ్లు లేకుండా ఈ మగోళ్లు ఎక్కడ్నించి వచ్చారంట?" అంది గంప మళ్లీ.

"చేశార్లే ఉద్యోగాలు. ఏలార్లే దేశాలు. ఎహె! ఊర్కోవమ్మా"

"మాటాడలేకయ్యా నువ్వు..."

గాంధీనగర్ దగ్గర ఎక్కిన గంపలు కన్ను ఆస్పత్రి దగ్గర దిగేవరకూ ఆడా మగా యుద్ధం హోరా హోరీ సాగింది. కన్ను ఆస్పత్రి దగ్గర గంపలు రెండూ, పంచా దిగిపోయాయి. కొన్ని నవ్వులూ, కొన్ని రోషాలూ మిగిలాయి బస్సులో.

"మీ అన్ననుకొని..." అంటూ ఏదో అంటున్నాడు పంచనడుస్తూ.

"పో ఎహె" అంటున్నాయ్ గంపలు.

వినబడుతూన్న మాటల్ని దూరం చేస్తూ బస్సు కదిలిపోయింది.

పంకజాక్షిగారూ- చిరాకూ- అలాగే ఉన్నాయ్.

కేశవర్ధని మొహం తెరిచి ఉన్న స్థితిలో ఉంది.

"రైటు, హోల్డ్"- రెండు టికెట్లు దిగాయ్. మూడెక్కింయు అంటున్నారు చక్రవర్తి, వ్యవహర్త క్లీనరు బావమరిదో మొ. వారు.

మార్కెట్ వచ్చింది.

గబగబా దిగిపోయింది పంకజాక్షిగారు. బస్సు లోంచి వెలుగు నడిచివెళ్లిపోయింది.

చాలామంది దిగారు బస్సులోంచి.

కేశవర్ధని కూడా దిగిపోయింది.

"రైట్"

రథం కదిలింది చిట్టినగర్ వైపు.

పంకజాక్షిగారు జన సముద్రంలో, అనంతంలో కలిసిపోయినట్టున్నారు. దృష్టికానలేదు.

ఉస్సూరంటూ కూలబడ్డాను నేను.

ఆ కథలో ఏమైందో జ్ఞాపకం వచ్చింది.

• • •

చివర్లో రాజూ, నళినీ ఒకర్నొకరు పట్టుకుని విరగబడి నవ్వుతారు.

"ఎంత భయపెట్టావ్ రాజూ" అంటూ నళిని రాజు విశాలమైన ఛాతీమీద తలవాలుస్తుంది.

• • •

ఎదుటి సీటుమీద ఏదో కనబడింది.

"జ్యోతి"- నా కథ పడ్డ "జ్యోతి"

అయ్యో! పంకజాక్షి- "జ్యోతి"

"కథేమైందో" అంది కేశవర్ధని.

పుస్తకం తెరిచింది పంకజాక్షి.

"ఊహ చెదిరిపోయింది నాకు.

• • •

నాలుగు నెలల వరకు అదే బస్సులో, అదే టైములో, అదే 'జ్యోతి' పట్టుకుని తిరిగాను. కాని ఫలితం శూన్యం. మరోసారి పంకజాక్షి (గారు) కనిపించలేదు.

"కథేమైందో తెలిసిందా పంకజాక్షిగారూ! రాజూ, నళినీ విడిపోయారనుకుంటున్నారా? లేదు పంకజాక్షీ! లేదు. అటువంటి ఆలోచన వద్దు. రాజు నాటకం ఆడాడు సీరియస్‌గా. అంతే పంకజాక్షీ!"

"ఎంత కష్టపడ్డావు పంకజాక్షీ చదవాలని" అని మూలగడం,

"ఏమైందో పంకజాక్షి" అని అనుకోడం మాత్రం మిగిలింది నాకు.

చివరలో నోటు:

పంకజాక్షి గారికి!

మీ 'జ్యోతి' నా దగ్గరే క్షేమంగా ఉంది. కాలవ కవతల ప్రక్కన ఓ చిన్న ఇంట్లో ఉంటున్నా. కావాలంటే వచ్చి పట్టుకెళ్లండి. ఒకవేళ మీరు వివాహితులైతే ఈ 'జ్యోతి' సంగతి మర్చిపోయి నా దగ్గరే ఉండనీండి.

ఇట్లు
లోటస్

పిల్లలనిచ్చే చల్లని దేవుడు

దేవతలు లోకాన్ని సుభిక్షంగా వుంచేందుకు మన మదిలోని కోర్కెలు తీర్చేందుకు అవతరించినట్టు ప్రతి పవిత్ర మత గ్రంథాలు చెప్తున్నాయి.



కాగా మళ్ళీ ఎవరి శాఖలు వారు నిర్వహిస్తున్నట్టు పురాణాలు ఘోషిస్తున్నాయి. లక్ష్మీదేవి సంపదలివ్వడానికి, సరస్వతి చదువులు ప్రసాదించడానికీ సర్వమంగళ మంగళకరమైన ఐదోతనం సంరక్షించడానికని వెలిశారు. అది వేరే విషయం.

కానీ, రాయచూరు జిల్లా సింధనూరు తాలూకాలో ఆశేవుశేన్ అను బాబా దర్గా వుంది. ఈ దైవం ఈ ప్రాంతంలో కేవలం పిల్లలు లేనివారికి పిల్లలు ప్రసాదించే వాడిగా ప్రసిద్ధికెక్కాడు. ఈ మహ్మదీయదేవుడు ఆ వినూరు అను గ్రామంలో వున్నందున ఇక్కడి కన్నడిగులు ఈతనని అవినూరు ఆశేవుశేన్ అని పిలుస్తారు. ఎంతో కాలంగా వంధత్వ బాధలు అనుభవించిన దంపతులకు సైతం ఈ దేవుడిని కొలువగానే పిల్లలు పుడుతున్నారని ఇక్కడి భక్తుల కథనం.

అయితే ఆ దేవుడు వారికి సంతానాన్ని ప్రసాదిస్తే ప్రతిగా భక్తులు వరప్రసాదమైన ఆ పిల్లలు ఐదేళ్ళో- పదేళ్ళో వచ్చే వరకు ప్రతి ఏట ఉర్సు సందర్భంగా ఆ పిల్లల తూకం చక్కెరను ముడుపుగా దేవుడికిస్తారు. అంటే తక్కెడలో ఆ బాలుడనో— బాలికనో కూర్చోబెట్టి అందుకు సరిపడ చక్కెర ఇస్తారు. అలా పోగైన చక్కెరను దేవస్థానంవారు తీసి జొన్నరొట్టెలను గారెలుగా చేయించి భక్తులకు ప్రసాదంగా పంచుతారు. పంచగా మిగిలిన చక్కెరను వేలం వేస్తే దేవస్థాన కమిటీకి ఎంతో డబ్బు వస్తుందట. జాతర సందర్భంగా వేలాది భక్తులు తమ వింత మొక్కుబడులు చెల్లించడంతో టన్నుల కొద్ది చక్కెర వస్తున్నందువల్లే వేలం వేయడం జరుగుతుందని చెబుతారు.

పిల్లలు లేని వారికి వరప్రసాదమైన ఈ దేవుడిని రాయచూరు, బళ్ళారి, దార్వాడ జిల్లాల భక్తులు ఎక్కువగా కొలుస్తారు. పిల్లలు లేని వారేగాక అంతా ఆడుసంతానమే కలిగిన వారు కూడా ఈతడిని వేడి పుత్రప్రాప్తి పొందినవారు కోకొల్లలట.

అందుకే ఈ ప్రాంతంలో ఈ దేవుడిని అంతా పిల్లల దేవుడు అంటారు. అంతేకాదు ఈ మహ్మదీయ దేవుడిని అన్ని మతాలవారు ఆరాధించడం విశేషంగా చెప్పుకుంటారు.

సంతానార్థమై వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతునే వుందట. కాని తరగడం లేదట. వేలు ఖర్చు పెట్టి ఆసుపత్రులు తిరిగి వేసారిన వారికి పుట్టే పిల్లలతో చక్కెర తులాభారం చేస్తామని భక్తితో మదిలో అనుకోగానే పిల్లలు పుడుతున్నారని ఇక్కడివారు అంటున్నారు. కొందరికి ఆచరణీయమైనవి మరికొందరికి ఆశ్చర్య జనితాలౌతాయి కదూ—

—సంగంబండ జగన్నాథరెడ్డి

అబ్బాస్ 'ఆకాంక్ష'

'రాధా ఔర్ సీతా', 'కాల్‌గర్ల్', 'షరాఫ్' చిత్రాలు నిర్మించిన దర్శక నిర్మాత విజయ్ కపూర్ దూరదర్శన్ కోసం నిర్మిస్తున్న "ఆకాంక్ష" టీ.వి సీరియల్ పూర్తయింది. స్వర్గీయ కె.ఎ. అబ్బాస్ కథ ఆధారంగా రూపొందించిన ఈ చిత్రం పక్షవాతానికి లోనైన ఓ బాలుడి మనోవైకల్యాన్ని, మానసిక స్థితిని తెలియజేస్తుంది. ఈ పాత్రను అభినవ్ చతుర్వేది పోషించాడు. అశోక్ కుమార్, సయిద్ జాఫ్రీ, త్రిలోక్ కుమార్‌లు ఈ చిత్రంలో ఇతర ముఖ్య పాత్రల్ని పోషించారు.

పాటలు హస్రత్ జైపురి, సంగీతం ఉషాఖన్నా, కెమెరా తారుదత్. టీ.వి లో తొందరలోనే ప్రారంభం కాబోతున్న ఈ చిత్రం బహుశా రాత్రుళ్ళు ప్రసారం కావచ్చు.

టీ.వి తెరపై చాప్లిన్ బాల్యం

ఎంతో కఠినంగా గడచిన చార్లీ చాప్లిన్ బాల్యజీవితం కథావస్తువుగా బ్రిటన్‌కు చెందిన థేమ్స్ టెలివిజన్ సంస్థవారు 'చార్లీ' ది కిడ్' పేరుతో నిర్మించబోతున్నారు. 1907లో హాస్యనటుల 'ఫ్రెడ్‌కార్నో' ట్రూప్‌లో చేరడం అదే సంవత్సరం మొదటిసారిగా ప్రధాన హాస్యనాటకం 'ది ఫుట్‌బాల్ మ్యాచ్'లో నటించడం వరకు చాప్లిన్ బాల్యజీవితాన్ని ఈ సీరియల్ ద్వారా అందిస్తారు.

చాప్లిన్ తల్లిదండ్రులు వృత్తిపరంగా సంచార సంగీత కళాకారులు. వారి అంతకుముందు వివాహాలవల్ల తమకు కలిగిన పిల్లల పోషణార్థం ఎక్కడ ఏ చిన్న 'మ్యూజిక్ హాల్'లో అవకాశం వచ్చినా వారు వెళ్ళి ప్రదర్శనలిచ్చేవారు. అట్లాంటి దయనీయమైన పరిస్థితుల్లో, దుర్భర దారిద్ర్యంలో వారికి పుట్టిన బిడ్డ చాప్లిన్.



నిన్నటి చరిత్ర నేపథ్యంగా
నేటి బతుకు నైవేద్యంగా

కె.ఎన్.వై. పతంజలి

రాస్తున్న మరో జన శాస్త్రం

జంతరు నాటి అలమండ

సీరియల్ ప్రారంభం
అతి త్వరలో.....

టి.వి. మహాభారతం

పోటీకి చాలామంది ఎందుకు వచ్చిందో, ఎందుకు వచ్చలేదో వివరంగా చెప్పలేకపోయారు. వచ్చిన చాలా ఎంట్రీల్లో రెండింటిని ఎంపిక చేసి ప్రచురిస్తున్నాం

'మహాభారతం' వచ్చింది అని చెప్పే ముందు మనం ఒక సామెత గుర్తు చేసుకోవాలి. 'మహాభారతం' టైటిల్ సాంగ్ కమ్మని గానం వీనుల విందుగా వినసొంపుగా వుంది. ప్రతి పాత్ర, పాత్రధారణ చాలా బాగుంది. ముఖ్యంగా 'కృష్ణ' పాత్ర ధారికి బాల్యం నుండి పెరిగే వయసుకు తగినట్లు పాత్రధారులను ఎన్నుకోవటం చక్కగా వుంది. 'కంసుడు' పాత్ర ధరించిన గోగాకపూర్ అత్యద్భుతంగా నటిస్తున్నారు. ఈ సీరియల్‌లో ప్రముఖంగా చెప్పదగినది ఫోటోగ్రఫీ. దృశ్యాలన్నీ కనులకు ఇంపుగా, ఒక గొప్ప కళాఖండం చూస్తున్నాం అనిపించే విధంగా చిత్రీకరించారు. ఇందులో నటిస్తున్న నటులు చాలా మంది ఎవరికీ తెలియని వారే అయినా ఈ సీరియల్‌తో వాళ్ళు మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించుకొంటారు.

కాకరపర్తి సుబ్రమణ్యం,
తెనాలి.

''అమవసనిశి'' లా మారిన తెలుగు దూరదర్శన్ కార్యక్రమాల స్థితిని కాంతివంతం చేస్తున్న 'రాకాశశి' 'మహాభారతం' సీరియల్. 'మహాభారతం' కథ అందరికీ సువిదితమే అయినా దర్శకుడు బి.ఆర్.చోప్రా స్క్రీన్ ప్లే రచయిత డా. రహీ మసూమ్ రజా గార్లు చిత్రకథను తీర్చిదిద్దిన విధానము, ఆబాలగోపాలానికి ఆకర్షణీయంగా వుండే రీతిగా 'బుల్లి తెర' కనువదించిన తీరు 'మహాభారత్' సీరియల్ కార్యక్రమానికి విశేష ప్రాచుర్యాన్ని చేకూర్చుటకు ప్రధాన కారణమైనది. బి.ఆర్.చోప్రా గారి అశేష శేముషికి విశేష దర్పణం, సినిమాటోగ్రఫీ కూర్చిన 'ధరమ్ చోప్రా' అమోఘ ప్రతిభకు 'మాగ్నిఫైయింగ్ గ్లాస్' ఈ 'మహాభారత్' కార్యక్రమం!

—జి.భోగేశ్వరం,
కోట

JYOTHI WEEKLY



JYOTHI WEEKLY

'జ్యోతి' ఇంటింటి మాసపత్రిక సంస్థ నుంచి అతి త్వరలో 'జ్యోతి' వారపత్రిక. విలక్షణత్వం ఊపిరిగా, సమగ్ర వార్తా వేదికగా ఉండే 'జ్యోతి' వారపత్రికలో ఎలాంటి విషయాలు ఉండాలనుకుంటున్నారో మీరు సూచించండి. ఎంత ధర ఉండాలో, ఎన్ని పేజీలుండాలో, ఎన్ని సీరియల్స్ ఉండాలో, ఎన్ని కథలుండాలో ఏఏ ఇతర శీర్షికలుంటే మీకు నచ్చుతుందో తెలియజేయండి.

మీ సూచనలు అక్షరాలా పాటిస్తాం. మంచి సూచనలు చేసిన పాఠకులకు ఏజెంట్లకు అపురూపమైన కానుక అందిస్తాం. ఆ కానుక ఏమిటో మీ సూచనలు మాకు వచ్చాక మీకే తెలుస్తుంది.

మా చిరునామా:
ఎడిటర్
'జ్యోతి' వారపత్రిక
చిక్కడపల్లి, హైదరాబాద్—20

సాహితీ మిత్రులకు, ఏజెంట్లకు, పాఠకులకో గమనిక: గత నెలలో 'వీక్లీ సర్వే'కి సంబంధించి మీరు పంపిన సూచనలన్నీ అందాయి. మా పరిశీలనలో ఉన్నాయి. అభిమానంతో ఎన్నో సూచనలు చేసిన మీకు మా ధన్యవాదాలు

—ఎడిటర్

JYOTHI WEEKLY



JYOTHI WEEKLY

హాయ్! హాయ్

పూనమ్

పూనమ్'ని చూడగానే 'నూరీ' మనకు జ్ఞాపకం వస్తుంది. విరిసీ విరియని మొగ్గలాంటి 'పూనమ్' 'నూరీ' తర్వాత ఎన్నెన్నో చిత్రాల్లో నటిం



చింది. నటుల్ని ప్రేమించింది. చాలా జీవిత విషయాల్ని తెలుసుకుంది. ఆ అనుభవసారమే ఏమో ఓ సినిమా తియ్యాలని తెగ ఆరాటపడుతోందట.. పూనమ్ ఇటీవల ఓ మంచి కథ కోసం పుస్తకాలను తెగ వెదుకుతుంది. స్త్రీ పురుష సంబంధాలపై తానో మంచి సినిమాను నిర్మించదలిచానని దాని కోసమే ఈ కథల వేట అని ఆమె అంటోంది. సంసార జీవితం విజయవంతం కావడానికి స్త్రీ పురుషుల మధ్య సంబంధం ఎలా ఉండాలో చెప్పడానికి ఈ చిత్రం నిర్మించ పూనుకున్నట్టు పూనమ్ తెలుపుతోంది. దీంతో మరో తార నిర్మాతగా మారబోతుందన్న మాట. నిజం అని 'స్త్రీ పురుష సంబంధాలు' ఎలా ఉండాలో ఎందుకు చెప్పాలనుకుంటోందో?

—ఉమ

విస్మరించేదీ లేదు

మూడు తరాలు ఫెమి

జనవరి 'జ్యోతి'లో మీరు మగవాడిని విస్మరిస్తున్నారు! అంటూ వెలువడిన 'న్యూస్ షాక్' చదివి నిజంగా షాక్ కాక తప్పలేదు. ఇది న్యూసూ కాదూ, న్యూసెన్సూ కాదూ అంతా నాన్సెన్స్. వాక్య నిర్మాణంకూడా తెలీని భావ సమన్వయం అసలేలేని ఈ రాత అసమర్థ విమర్శ దుగ్దకిచ్చిన అసంబద్ధ అక్షర రూపంగా నన్ను సరిపుచ్చుకొన్నాను. లేదా ఏ అష్టావక్రుడో ఏ కలల మడిగుండాల్లోనో చిక్కుకొని అర్ధరాత్రి నిద్రలో నడిచి నడిచి, కలవరంతో అరిచి, అరిచి రాసుకొన్న పిచ్చి వాడి డైరీ కావచ్చనుకొన్నాను.

'మూడు తరాలు' పుస్తకం కవర్‌పేజీ ప్రచురించారు గనుక రచయితా, అనువాదకుల మరియు ప్రచురణ కర్తలను ప్రస్తావించారు గనుక ఇది పుస్తక సమీక్షేమో అనుకొంటే పప్పులో కాలేసినట్టే. ఇది వ్యాసమూ కాదూ, సమీక్షా కాదు, విమర్శా కాదూ ఒకానొక దురవస్థలో మృణ్మయ మస్తిష్కంలో తొలిచిన కుమ్మరి పురుగు రొద మాత్రమేనని అవగతమవుతుంది.

ఇంతకీ ఈ 'కృష్ణుడు ఏ ద్వారకా నగరపు వాడో, ఏ దారుకా వనపువాడో తెలీక, తిడుతున్నాడో, పొగుడుతున్నాడో తెలీక ఈ మకతికలేమిటో, ఈ ద్వంద్వ ప్రమాణాలేమిటో, ఈ విరోధాభాసాలేమిటో తనే ప్రశ్నలేసుకొని సమాధానాలు చెప్పకోడమేమిటో, ఈ స్వయం తృప్తి పద్ధతులేమిటో అన్నీ ఏకంగా చీకాకు పరుస్తాయి.

ఈ రాతలో కన్పించేది స్త్రీ పట్ల సానుభూతియా లేక పగా, కక్షా, ద్వేషమా, అసూయా? ఈయనకు అర్థం కాని భయాల్ని సందేహాల్ని, సంగతుల్నీ మన ముందుంచి సమాధానాలడుగుతున్నాడా! ఈ రాతకున్న శీర్షిక ను బట్టి ప్రశ్నలు ఫెమినిస్టులకేమో అన్పిస్తుంది. కాదూ సమాజానికేమో అన్పిస్తుంది. అదీ కాదూ తనకు తానే వేసుకుంటున్నాడు అని తేలుతుంది. ఇంటర్నేషనల్ ఫెమినిస్టులకు ఫ్రీలాన్స్ అడ్వయిజరేమో అన్పించి ఫాఫాఇలువంటి కంగాళీ సలహాలివ్వ ఫెమినిస్ట్‌లెలా ఉంటారన్న 'ఊహాచ్చి ఏమో ఈ రాతగాడు పెరివార్క్ లాంటి ట్యాబ్‌లెట్స్‌కు సేల్స్ రిప్రజెంటేటివేమో అని భయం కలుగుతుంది. ఆధారాలు ఏమిటంటే 'మనం' స్త్రీలని అవినీతి పరురాలుగా ప్రచారం చేయొచ్చా, విమర్శించవచ్చా అనే పరిశోధనలో రంధ్రాన్వేషణంలో మొదలవుతుంది రాతలోని మొదటి వాక్యం. కాసేపు మనం అంటాడు. కాసేపు సమాజం అంటాడు. ఆ సమాజంలో తనూ ఒకడై మాట్లాడుతున్నాడనే అర్థం చేసుకోవాలి. ఈయన సేకరించుకొన్న సాధన సంపత్తి ఏమిటూ, ఏ ఆయుధాలతో ఈ యుద్ధానికొస్తున్నాడా, ఫెమినిస్ట్‌ల గూర్చిగానీ మూడు తరాలు గూర్చిగానే ఈయనకు తెలిసిందీ ఏమిటూ, అంటే ఈయన వద్ద వున్న 'స్వేచ్ఛ' 'లైంగిక స్వేచ్ఛ', 'వ్యక్తిగత' సామాజిక, నీతి, పెట్టుబడిదారీ, భూస్వామ్య లాంటి కొన్ని ఏరుకు తెచ్చుకొన్న పడికట్టు పదాల తొక్కుడు బిళ్ళలున్నాయి. మూడు తరాలు పుస్తకాన్నొకసారి చదివిన దాఖలాలున్నాయి. ఆ పుస్తకానువాదకురాలినీయన ఎరుగునన్న ప్రమాణాలున్నాయి. తన అజ్ఞానాన్ని అందరికీ పంచాలన్న ఆకాంక్ష ఉన్నాయి. కాసేపు ఆ మూడు తరాలు కథని సంక్షిప్తంగా చెప్పాడు. సీరియల్ నవల నదో భాగానికిగానూ 'ఇంతవరకూ జరిగిన కథ' అంటూ వ్రాసే అనుభవమేదో ఉందనిపిస్తుంది. మళ్ళీ ఆ కథ ఈయన 'కర్తమయిందని మనమెక్కడ భ్రమ పడతామోనని ప్రశ్నల్లో పడతాడు. 'పిల్లి మెడలో ఏ ఎలుక గంట కట్టింది, గంట కట్టే సమయంలో తీరా ఆ పిల్లి గుడ్డిదని తెలిసిన ఆ ఎల్టెలుక ఏం చేసింది? లాంటి ప్రశ్నల పరంపర తరువాత వచ్చే 'వెండితెరపై చూడండి' అన్న ప్రకటన లాగు ఈయన కథ చెప్పడాన్ని ముగించేస్తాడు. కథపై అభిప్రాయాలు చెబుతాడు. ఒక తరం వారిని మరోతరం అర్థం చేసుకోకపోడమనే విషయం కూడా చిత్రించారు అంటాడు. కథే అర్థం కాని ఈ రాతగారికి అందులో పాత్రలూ, వారి స్వభావాలు, వారు జీవించిన కాలంలో అక్కడి సామాజిక స్థితి గతులు, వారి సమాజ విధులూ, బాధ్యతలూ, వాళ్ళ మధ్య ఏర్పడ్డ అగాధాలూ వారిలో కలిగిన వేగమైన మార్పులూ, వాటిని నడిపించిన శక్తులూ, సూత్రాలు ఏమీ అర్థం కాకపోవడంలో ఆశ్చర్యం లేశమైనా లేదు. పోనీలే అని ఇక్కడితో ఊరుకుందామంటే తన కెలాగూ అర్థం కాదనుకొన్న కథను గత విషయాల్ని కథనీ గాలికొదిలేస్తాడు అంతటితో విశ్రమిస్తే పేచీ లేదు. ఈయన కూడా గాలిలోకి లేచి దుమ్ముతో యుద్ధం, గాలిలో సాముగారడీలు చేస్తూ స్త్రీ సమస్యలు స్త్రీలూ అంటూ అస్పష్టంగా అరుస్తుంటాడు. స్త్రీలంటే జాలేస్తోందంటాడు. ఫెమినిస్ట్ స్టడీసర్కిల్లో చేరి పోవాలన్పిస్తుందంటాడు. మళ్ళీ మూడు తరాలు పుస్తకం మదిలో మెదిలి ఈ పుస్తకం చాలా నచ్చి ఓల్గా గారు అనువదించారంటాడు. ఇది నిరర్థక వాక్యం. మనం మాట్లాడుకొనే పుస్తకం అనువాద గ్రంథమైతే సమాచారంకోసం మాత్రమే అనువాదకులు ఫలానా అని ప్రస్తావించాలి. లేదా అనువాద సమస్యల గురించి అనువాదంలోని భాషావిషయాల్ని గూర్చి చర్చిస్తూనే అవసరమైతే అనువాదకులు పేరు ప్రస్తావించవచ్చు. అనువాదకుడు డబ్బు కోసం అనువదించారా నచ్చి అనువదించారా లాంటివి అసందర్భాలు.

ఇక ఫెమినిస్టుల నుద్దేశించి ప్రశ్నలూ, వ్యాఖ్యలూ, సలహాలూ, విమర్శలూ తన అంతరంగ మదనలూ అన్నీ వ్యక్తం చేయడం మొదలవుతుంది.

కాగా, సమాజంలోనూ, కుటుంబంలోనూ స్త్రీ అణిచివేతను గుర్తించి, ఉనికిలో ఉన్న పితృస్వామ్యాన్ని అవగాహన చేసుకొని ఈ పితృస్వామ్యాన్ని, అణచివేతనూ వ్యతిరేకిస్తూ వాటిని అంతం చేయడం కోసం స్త్రీలూ పురుషులూ కలిసి చేసే కార్యక్రమం ఫెమినిజం అని కనీసంగా ఈ రాతగారు తెలుసుకోడం అవసరం. పురుషుడినే విస్మరించాక ఫెమినిస్ట్ కాగలిగేదే లేదు. ఈ పుస్తక ప్రచురణ లెందుకూ, స్టడీ సర్కిళ్ళ నిర్వహణలెందుకు 'విస్మరిస్తున్నారు' అని ఎలా అనగలిగాడీయన. ఫెమినిస్టుల పోరాటమంతా ఈ పితృస్వామ్యంతోనే ననీ, పురుషాధిక్యతతోనేననీ, పితృస్వామ్యం నుండీ స్త్రీ పురుషులిరువురినీ విముక్తి చేసి, స్త్రీ పురుషులిరువురి వికాసానికి సౌఖ్యాలకీ, అభివృద్ధికీ, స్వేచ్ఛకీ అవకాశమిచ్చే సమాజాన్ని నిర్మించుకోడమే ఫెమినిస్టుల ధ్యేయమని ఈయనెప్పుడూ తెలిసికొంటాడు. ఏ అధికారముందని ఏ విషయంపైబడితే ఆ విషయంపై రాతలు రాయడం. వాక్యాలకేం వాయనా! అల లొచ్చిన ప్రతివాడూ పేర్చగలడు, సవాలక్ష,

స్త్రీ' విజ్ఞానసర్వస్వమా?

సంక్షిప్త వాక్యాల్ని కూర్చగలరు. అర్థాలు కావాలి గదా. అందులో పదార్థం ఉండాలి గదా, నీ అంతరంగ రంగస్థలంలో నీవెన్ని ఏకపాత్రాభినయాల రిహార్సల్స్ చేసినా మాకేమీ ధ్వని కాలుష్యాల ఇబ్బంది ఉండదు గనీ మరి ఇలా పబ్లిగ్గా వటయ్యా నీ పదోన్మాదాల ప్రదర్శన.

“...సమాజం, వాళ్ళని అసహ్యించుకొని ఆత్మహత్యకు పురిగొల్పేలా చేస్తుందని ముందు మాటలో ఆవేదన చెందారు” (ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్ వారని మనం అన్వయించుకొని) అంటాడు. వెంటనే 'ఆ ఆవేదన నిజమే నని విశాల హృదయంతో సర్టిఫై చేస్తాడు. ఎవరో ఒకరిద్దరు స్త్రీలు మానసికంగా చాలా ఎదిగి తమ పద్ధతి ప్రకారం తాము జీవిస్తుంటే సమాజానికేం సంబంధం అని కోప్పడతాడు సమాజాన్ని. చాలా ఎదగడమంటే ఏమిటో అని ఆలోచించబోతాము. ఇంతలో ఈయనే అందుకొని తను కోప్పడటంతో సమాజం తన బాధ్యతను ఎక్కడ విస్మరించి మిన్నకుంటుందోనని సమాజం ఇప్పుడున్న స్థితిలోకంటే ఒక పది మెట్లు ముందున్న వాళ్ళు ఒకరిద్దరుంటారు. వాళ్ళ పద్ధతిలో వాళ్ళు జీవిస్తారు. ఇష్ట ప్రకారం జీవించడమనేది వ్యక్తిగత సమస్యేగానీ సమాజ సమస్య కాదు అని కొస్త సవరిస్తారు. వ్యక్తికీ, సమాజానికీ మధ్య కృత్రిమ పోటీని సృష్టించబోతాడు. “సమాజాన్ని వేలెత్తి చూపుతున్న ఈ స్త్రీలకు వ్యక్తిగత హద్దులే సామాజిక హోదాలు” అని తన పరిశోధనా మూలాంశాన్ని బయట పెడతాడు. సమాజాన్ని వీళ్లు వేలెత్తి ఎందుకు చూపుతున్నారో ఆలోచించు. సమాజం వీళ్ళపై రాళ్ళేస్తుంటే, సమాజమే ముందుగా వీళ్ళపై వేలెత్తో కాలెత్తో కవ్విస్తుంటేనని తెలుసుకోమందు. నీ వన్నట్టు ఈ గొడవంతా ఒకరిద్దరిదే అయితే ఈ సంఘాలు, ఇజాలు, ఉద్యమాలు, పుస్తక ప్రచురణలు నీకూ నాకూ చర్చలూ ఏమాత్రం నడవకపోను. నీవే వారిని చాలా ఎరిగినవారనీ ఒక పదిమెట్లు ముందున్న వారని ప్రకటిస్తూంటే ఇంక నీ విమర్శ అంతా ఎటు పోతోందో ఆలోచించు.

“వ్యక్తిగత సమస్యలను సామాజిక సమస్యలుగా ముందుకు తేవడం అనవసరం అంటే రాస్తావు. వ్యక్తిగత సమస్యలు సామాజిక సమస్యలు, వ్యక్తి సమాజాల మధ్య సంబంధ వైరుధ్యాల పట్ల నీకున్న విజ్ఞానాన్ని ఏదో విధంగా కాసేపు భరించవచ్చుగానీ 'అనవసరం' అన్న ఆ పదాన్ని మాత్రం సహించలేం. ఎవరేనా ఏదైనా చేస్తున్నప్పుడు పెద్ద తత్వవేత్తల్లా మీరంతా ఫోజుతో అనవసరమూ, ఇప్పుడనవసరమూ లాంటి ప్రకటనలు చేయడమంటే ప్రతి విషయానికీ మేమే నిర్ణయకులము, ఏమైనా చేస్తే మేమే చేయాలి, మేం చేయంది ఎవరు చేసినా, మేం చేసే దానికి భిన్నంగా ఎవరు చేసినా అదంతా అనవసరం అని అనుకోడమంటే అంతకన్నా దురహంకారమూ, ఆధిపత్యభావమూ మరొకటి ఉండదు. ఇదే నియంతృత్వ లక్షణాలకు బీజం. ఈ భావం వ్యక్తుల్లో ఉన్నా, సంఘాల్లో ఉన్నా పార్టీల్లో ఉన్నా ప్రజాస్వామిక వాదులంతా ఖండించి తీరాలి.

స్వేచ్ఛ అనే సూత్రం పట్ల ఏమాత్రం చైతన్యంలేని స్త్రీలు సెక్స్ స్వేచ్ఛను పాటించినట్లయితే ఎవరికి నష్టం”

అంటూ ఎవరిని ప్రశ్నిస్తున్నావు. సమాజాన్నా? ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్‌నా? ఏ స్వేచ్ఛయినా సూత్రాల పట్ల చైతన్యంతోనూ, అర్థాలు తెలిసికోడంతోనూ, వాదనలతోనూ రాదు. అది ఆచరణతో వస్తుంది. అనుభవించడంతో వస్తుంది. అనుభవంలోకి రానిదేదీ స్వేచ్ఛకాదు. అయినా నీ స్వేచ్ఛా సూత్రమేమిటో వివరించావు కాదు. నీవు స్వేచ్ఛ అనగానే అదీ స్త్రీ స్వేచ్ఛ అనగానే లైంగిక స్వేచ్ఛ అనుకుంటున్నావు. స్త్రీలనగానే అవయవాలే తప్ప హృదయాలు, వ్యక్తిత్వాలూ గుర్తుకురాని ప్రతివాడూ ఇలాగే అనుకుంటాడు. స్త్రీని లైంగిక వివక్షతో తప్ప ఒక పరిపూర్ణ వ్యక్తిగా గుర్తించ లేనితనమే నీ పురుషబుద్ధికి సహజం. పైగా స్త్రీ సమస్య పై చర్చవంతా లైంగిక స్వేచ్ఛ వైపు ఫెమినిస్టులే మళ్ళిస్తున్నారా? అంటూ ఓ ప్రశ్నకూడా వేస్తున్నావు, ఏ ఆధారంతో ఈ ప్రశ్న జనిస్తోంది. 'మూడు తరాలు' కథ ఫెమినిస్టు విజ్ఞానసర్వస్వమని నీకేమైనా కలొచ్చిందా?

“ఇది నా స్వేచ్ఛ అని స్త్రీలే వాదించుకొనేప్పుడు... అంటూ వ్రాస్తున్నావు. స్త్రీలు కూడా ఈ పితృస్వామ్య భావ జాలంలో బందీలేనని ముందుగా గుర్తించాలి నీవు. స్త్రీలంతా ఫెమినిస్టులు కాదని గ్రహించాలి నీవు. “పురుషుడిని విస్మరించి వాదులాడుకుంటే ఎలా ? వాడి నీచత్వాన్ని, వాడి దౌర్జన్యాలనూ ..” అంటూ నీవు పురుషుల్ని నీ జేబులోంచి తీసి ఫెమినిస్టులకు చూపించబోతున్నావు. పురుషత్వాన్ని వాడి నీచత్వాన్ని సవాలక్ష అవలక్షణాల్ని నీవు వివరిస్తే తప్ప ఫెమినిస్టులకు తెలీదేమో నన్నంత అజ్ఞానంతో ఎందుకున్నావు.

చివరికొచ్చి నీవు రాసిందాన్ని నీవే పక్కకు బెడుతూ 'ఇదంతా పక్కకుబెడితే అతిగా వాదించడం కూడా అవసరమే అంటావేమిటీ! ఫెమినిస్టుల ముందునీ విషయాన్నిలా ప్రదర్శించుకుంటే తప్ప వాళ్ళు 'కృష్ణుడు కూడా మంచి బాలుడే' అని ఎక్కడ అనకుండా పోతారేమోనని భయమా!

చివరిగా ఫెమినిస్టుల తరపున నేనుహామీ ఇస్తున్నాను. నీ భయాల్నీ, సందేహాల్నీ, ఆవేదనల్నీ వీడి నిన్ను సంపూర్ణ ఆరోగ్యవంతుడివి కమ్మని ఆశీర్వదిస్తున్నాను. ఫెమినిస్టులు పురుషుణ్ణీ, పూరీ శంకరుల్నీ, మనువుల్నీ, మత ధర్మాల్నీ, భూస్వామ్య నిరంకుశత్వాన్నీ, పెట్టుబడిదారీ, వ్యాపార దోపిడీని మొత్తంగా పితృస్వామ్యాన్ని దేన్నీ విస్మరించేది లేదనీ, పితృస్వామ్యమూ, పురుషాధిపత్య భావాలు అంతరించే వరకూ ఫెమినిజం విశ్రమించేది లేదనీ నేను హామీ ఇస్తున్నాను. విస్మరించారనుకున్న నీ తప్పుల తడకల అభిప్రాయాల్నీ, నీ వెలుబుచ్చిన సవాలక్షా సందేహాల్నీ, నీ రచనా దుగ్ధనీ సరిదిద్దుకొమ్మనీ, సమాధానించుకొమ్మనీ, సంతృప్తి పరచుకొమ్మనీ సలహా ఇస్తున్నాను. గంతకు తగ్గ బొంత అన్నట్టు నీరాతకు తోడుగా ప్రచురింపబడ్డ అభ్యంతరకరమైన చిత్రాల్ని నిరసిస్తున్నాను. ఇంకా వివరణలూ, సమాధానాలూ కావలసిన వాళ్ళకిదే అవకాశమని ఆహ్వానిస్తున్నాను. మూడుతరాలు కథకు సంబంధించిగానీ, ఫెమినిజానికి సంబంధించిగానీ తత్సంబంధమైన ఏదో ఒక నిర్దిష్ట అంశానికి సంబంధించిగానీ పరిమితమై చర్చించుకొంటే తీసుకొన్న కోణాన్ని సమగ్రంగా దర్శించుకోగలమని ఆశిస్తూ..

విశ్రమించేది లేదు

కమల్ చేసిన 'విలన్'

సినీ హీరోలుసాధారణంగా ఇతర కళాకారులు పైకి రాకుండా శాయశక్తులా ప్రయత్నిస్తారు. అయితే కమల్‌హాసన్ మాత్రం దీనికి విరుద్ధంగా ప్రతిభ ఉన్న వారికి తగిన ప్రోత్సాహం అందజేస్తాడు.



మద్రాస్‌లోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్లో కృష్ణమూర్తి అనే వెయిటర్ ఉండేవాడు. కమల్ అతని ప్రతిభను గుర్తించి సినిమాల్లో అవకాశం కల్పించాడు. కృష్ణమూర్తికి సినీ రచయితగా స్థిరపడాలని ఆశ ఉండేది. ఓ రోజు కృష్ణమూర్తి ధైర్యంచేసి తనకు సినిమా రంగంపట్ల ఆసక్తిఉందని, తన తమిళ రచనలను కొన్నింటిని చూపి సినిమాల్లో తనకు అవకాశమివ్వమని కోరాడు. కమల్ అతన్ని పరీక్షగా చూసి విలన్‌గా నీవు చాలా పైకి వస్తావ్ అని తాను నిర్మిస్తున్న 'సత్య' సినిమాలో ప్రధాన విలన్ పాత్రనిచ్చాడు. హిందీ అర్జున్ ఆధారంగా తమిళంలో నిర్మించిన 'సత్య' సూపర్ హిట్ అయింది. దాంతో కృష్ణమూర్తి 'స్టార్‌విలన్'గా మారాడు.

—ఉమ

'' విజ్ఞాన సర్వస్వమా?

సంక్షిప్త వాక్యాల్ని కూర్చగలరు. అర్థాలు కావాలి గదా. అందులో పదార్థం ఉండాలి గదా, నీ అంతరంగ రంగస్థలంలో నీవెన్ని ఏకపాత్రాభిన యాం రిహార్సల్స్ చేసినా మాకేమీ ధ్వని కాలు ష్యాం ఇబ్బంది ఉండదు గానీ మరి ఇలా పబ్లిగ్గా నటుయ్యా నీ పదోన్మాదాల ప్రదర్శన.

"...సమాజం, వాళ్ళని అసహ్యించుకొని ఆత్మహత్యకు పురిగొల్పేలా చేస్తుందని ముందు మాటలో ఆవేదన చెందారు" (ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్ వారని మనం అన్వయించుకొని) అంటాడు. వెంటనే 'ఆ ఆవేదన నిజమే నని విశాల హృదయంతో సర్టిఫై చేస్తాడు. ఎవరో ఒకరిద్దరు స్త్రీలు మానసికంగా చాలా ఎదిగి తమ పద్ధతి ప్రకారం తాము జీవిస్తుంటే సమాజానికేం సంబంధం అని కోప్పడతాడు సమాజాన్ని. చాలా ఎదగడమంటే ఏమిటో అని ఆలోచించబోతాము. ఇంతలో ఈయనే అం దుకొని తను కోప్పడటంతో సమాజం తన బాధ్యతను ఎక్కడ విస్మరించి మిన్నకుంటుం దోనని సమాజం ఇప్పుడున్న స్థితిలోకంటే ఒక పది మెట్లు ముందున్న వాళ్ళు ఒకరిద్దరుం టారు. వాళ్ళ పద్ధతిలో వాళ్లు జీవిస్తారు. ఇష్ట ప్రకారం జీవించడమనేది వ్యక్తిగత సమస్యేగానీ సమాజ సమస్య కాదు అని కొత్త సవరిస్తారు. వ్యక్తికీ, సమాజానికీ మధ్య కృత్రిమ పోటీని సృష్టించబోతాడు. "సమాజాన్ని వేలెత్తి చూపుతున్న ఈ స్త్రీలకు వ్యక్తిగత హద్దు లే సామాజిక హోదాలు" అని తన పరిశోధనా మూలాంశాన్ని బయట పెడతాడు. సమా జాన్ని వీళ్లు వేలెత్తి ఎందుకు చూపుతున్నారో ఆలోచించు. సమాజం వీళ్ళపై రాళ్ళేస్తుంటే, సమాజమే ముందుగా వీళ్ళపై వేలెత్తో కాలెత్తో కవ్విస్తుంటేనని తెలుసుకోముందు. నీ వన్న ట్టు ఈ గొడవంతా ఒకరిద్దరిదే అయితే ఈ సంఘాలు, ఇజాలు, ఉద్యమాలు, పుస్తక ప్రచురణలు నీకూ నాకూ చర్చలూ ఏమాత్రం సడనకపోను. నీవే వారిని చాలా ఎరిగినవారనీ ఒక పదిమెట్లు ముందున్న వారని ప్రకటి స్తూంటే ఇంక నీ విమర్శ అంతా ఎటు పోతోందో ఆలోచించు.

"వ్యక్తిగత సమస్యలను సామాజిక సమ స్యలుగా ముందుకు తేవడం అనవసరం అంటే రాస్తావు. వ్యక్తిగత సమస్యలు సామాజిక సమస్యలు, వ్యక్తి, సమాజాల మధ్య సంబంధ వైరుధ్యాల పట్ల నీకున్న విజ్ఞానాన్ని ఏదో విధంగా కాసేపు భరించవచ్చుగానీ 'అనవసరం' అన్న ఆ పదాన్ని మాత్రం సహిం చలేం. ఎవరేనా ఏదైనా చేస్తున్నప్పుడు పెద్ద తత్వవేత్తల్లా మీరంతా ఫోజుతో అనవసరమూ, ఇప్పుడనవసరమూ లాంటి ప్రకటనలు చేయడ మంటే ప్రతి విషయానికీ మేమే నిర్ణయుకు లము, ఏమైనా చేస్తే మేమే చేయాలి, మేం చేయంది ఎవరు చేసినా, మేం చేసే దానికి భిన్నంగా ఎవరు చేసినా అదంతా అనవసరం అని అనుకోడమంటే అంతకన్నా దురహంకా రమూ, ఆధిపత్యభావమూ మరొకటి ఉండ దు. ఇదే నియంతృత్వ లక్షణాలకు బీజం. ఈ భావం వ్యక్తుల్లో ఉన్నా, సంఘాల్లో ఉన్నా పార్టీల్లో ఉన్నా ప్రజాస్వామిక వాదులంతా ఖండించి తీరాలి.

స్వేచ్ఛా అనే సూత్రం పట్ల ఏమాత్రం చైతన్యంలేని స్త్రీలు సెక్స్ స్వేచ్ఛను పాటించినట్లయితే ఎవరికి నష్టం"

అంటూ ఎవరిని ప్రశ్నిస్తున్నావు. సమా జాన్నా? ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్‌నా? ఏ స్వేచ్ఛ యినా సూత్రాల పట్ల చైతన్యంతోనూ, అర్థాలు తెలిసికోడంతోనూ, వాదనలతోనూ రాదు. అది ఆచరణతో వస్తుంది. అను భవించడంతో వస్తుంది. అనుభవంలోకి రాని దేదీ స్వేచ్ఛకాదు. అయినా నీ స్వేచ్ఛా సూత్ర మేమిటో వివరించావు కాదు. నీవు స్వేచ్ఛ అనగానే అదీ స్త్రీ స్వేచ్ఛ అనగానే లైంగిక స్వేచ్ఛ అనుకుంటున్నావు. స్త్రీలనగానే అవ యవాలే తప్ప హృదయాలు, వ్యక్తిత్వాలూ గుర్తు కురాని ప్రతివాడూ ఇలాగే అనుకుంటాడు. స్త్రీని లైంగిక విషయంతో తప్ప ఒక పరిపూర్ణ వ్యక్తిగా గుర్తించ లేనితనమే నీ పురుషబుద్ధికి సహజం. పైగా స్త్రీ సమస్య పై చర్చనంతా లైంగిక స్వేచ్ఛ వైపు ఫెమినిస్ట్‌లే మళ్ళిస్తున్నారా? అంటూ ఓ ప్రశ్నకూడా వేస్తున్నావు, ఏ ఆధారంతో ఈ ప్రశ్న జనిస్తోంది. 'మూడు తరాలు' కథ ఫెమినిస్టు విజ్ఞానసర్వస్వమని నీకేమైనా కలొచ్చిందా?

"ఇది నా స్వేచ్ఛ అని స్త్రీలే నాదంటుకొ నేప్పుడు... అంటూ వ్రాస్తున్నావు. స్త్రీలు కూడా ఈ పితృస్వామ్య భావ జాలంలో బందీలేనని ముందుగా గుర్తించాలి నీవు. స్త్రీ లంతా ఫెమినిస్ట్‌లు కాదని గ్రహించాలి నీవు. "పురుషుడిని విస్మరించి వాదులాడుకుంటే ఎలా ? వాడి నీచత్వాన్ని, వాడి దౌర్జన్యాలనూ .." అంటూ నీవు పురుషుల్ని నీ జేబులోంచి తీసి ఫెమినిస్ట్‌లకు చూపించబోతున్నావు. పురు షత్వాన్ని వాడి నీచత్వాన్ని సవాలక్ష అవలక్షణాల్ని నీవు వివరిస్తే తప్ప ఫెమినిస్ట్‌లకు తెలీదేమో నన్నంత అజ్ఞానంతో ఎందుకున్నావు.


చివరికొచ్చి నీవు రాసిందాన్ని నీవే పక్కకు పెడుతూ 'ఇదంతా పక్కకుపెడితే అతిగా వాదించడం కూడా అవసరమే అంటా వేమిటీ! ఫెమినిస్ట్‌ల ముందునీ వినయాన్నిఅలా ప్రదర్శించుకుంటే తప్ప వాళ్ళు 'కృష్ణుడు కూడా మంచి బాలుడే' అని ఎక్కడ అనకుండా పోతారేమోనని భయమా!

చివరిగా ఫెమినిస్ట్‌ల తరపున నేనుహామీ ఇస్తున్నాను. నీ భయాల్ని, సందేహాల్ని, ఆవేదన ల్ని వీడి నిన్ను సంపూర్ణ ఆరోగ్యవంతుడిని కమ్మని ఆశీర్వదిస్తున్నాను. ఫెమినిస్ట్‌లు పురు షుణ్ణి, పూరీ శంకరుల్ని, మనువుల్ని, మత ధర్మాల్ని, భూస్వామ్య నిరంకుశత్వాన్ని, పెట్టు బడిదారీ, వ్యాపార దోపిడీని మొత్తంగా పితృ స్వామ్యాన్ని దేన్నీ విస్మరించేది లేదనీ, పితృ స్వామ్యమూ, పురుషాధిపత్యభావాలు అంతరిం చే వరకూ ఫెమినిజం విశ్రమించేది లేదనీ నేను హామీ ఇస్తున్నాను. విస్మరించారనుకున్న నీ తప్పుల తడకల అభిప్రాయాల్నీ, నీ వెలిబుచ్చిన సవాలక్షా సందేహాల్నీ, నీ రచనా దుగ్ధనీ పరిదిద్దు కొమ్మనీ, సమాధానించుకొమ్మనీ, సంతృప్తి పరచుకొమ్మనీ సలహా ఇస్తున్నాను. గంతకు తగ్గ బొంత అన్నట్టు నీరాతకు తోడుగా ప్రచురింపబడ్డ అభ్యంతరకరమైన చిత్రాల్ని నిరసిస్తున్నాను. ఇంకా వివరణలూ, సమా ధానాలూ కావలసిన వాళ్ళకిదే అవకాశమని ఆహ్వానిస్తున్నాను. మూడుతరాలు కథకు సంబంధించిగానీ, ఫెమినిజానికి సంబంధించి గానీ తత్సంబంధమైన ఏదో ఒక నిర్దిష్ట అంశానికి సంబంధించిగానీ పరిమితమై వర్తించుకొంటే తీసుకొన్న కోణాన్ని సమ గ్రంగా దర్శించుకోగలమని ఆశిస్తూ..

విశ్రమించేది లేదు

కమల్ చేసిన 'విలన్'

సినీ హీరోలుసాధారణంగా ఇతర కళా కారులు పైకి రాకుండా శాయశక్తులా ప్రయత్నిస్తారు. అయితే కమల్‌హాసన్ మాత్రం దీనికి విరుద్ధంగా ప్రతిభ ఉన్న వారికి తగిన ప్రోత్సాహం అంద



జేస్తాడు. మద్రాస్‌లోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్లో కృష్ణమూర్తి అనే వెయిటర్ ఉండేవాడు. కమల్ అతని ప్రతిభను గుర్తించి సినిమాల్లో అవకాశం కల్పిం చాడు. కృష్ణమూర్తికి సినీ రచయితగా స్థిరపడాలని ఆశ ఉండేది. ఓ రోజు కృష్ణమూర్తి ధైర్యంచేసి తనకు సినిమా రంగంపట్ల ఆసక్తిఉందని, తన తమిళ రచనలను కొన్నింటిని చూపి సినిమా ల్లో తనకు అవకాశమివ్వమని కోరాడు. కమల్ అతన్ని పరీక్షగా చూసి విలన్‌గా నీవు చాలా పైకి వస్తావ్ అని తాను నిర్మిస్తున్న 'సత్య' సినిమాలో ప్రధాన విలన్ పాత్రనిచ్చాడు. హిందీ అర్జున్ ఆధారంగా తమిళంలో నిర్మించిన 'సత్య' సూపర్ హిట్ అయింది. దాం తో కృష్ణమూర్తి 'స్టార్‌విలన్'గా మారాడు.

— ఉమ

నాటికీ, నేటికీ యువతరం కలల వెన్నెల జలతారు



యద్దనపూడి సులోచనారాణి 'యువత' కోసం రాస్తున్న ఫీచర్ త్వరలో..

తెలుగులో తొలి జానపద చిత్రం 'బాలనాగమ్మ' జానపద చిత్రం అనిపించుకోడానికి అసలైన అర్హత ఏమిటో తెలుసా! పురాణాలు, చరిత్రలు, కవ్యాలు కాకుండా వేరేరూపంలో ఆ కథ ప్రచారంలో ఉండటం. 'బాలనాగమ్మ' కథ జంగం కథగా —అంటే బుర్రకథగా అప్పటికే ప్రజల మధ్యకు వెళ్లింది.

ఇక అసలు విషయానికి వద్దాం 'బాలనాగమ్మ' చిత్రం 1942లో విడుదలైంది. అంటే రెండో ప్రపంచ యుద్ధం మధ్యకాలమన్న మాట. యుద్ధంరోజుల్లో ఫిల్ముమీద కంట్రోలు ఉండేది. ఎవరుపడితేవాళ్లు సినిమాతీసే వెసులుబాటులేదు అంతకుముందు వరుసగా సినిమాలు తీస్తున్నవారే సినిమాలు తీయాలి. ముడి ఫిల్ముకూ సినిమా నిడివికీ కూడా 'పరిమితి' ఉండేది. ఆ సందర్భంలోనే చక్కని సినిమాలు రావడం మరో విశేషం. బి.యన్.రెడ్డిగారు తాన 'స్వర్గసీమ' సినిమాను కేవలం 12 రీళ్లతోనే నిర్మించానని ఒక సందర్భంలో ఈ వ్యాసరచయితతో గర్వంగానే చెప్పారు. ఇటాలియన్ నియోరియలిస్టిక్ దర్శక నిర్మాత రోసెలినీ చిన్నచిన్న ఫిల్ము ముక్కలతోనే మొత్తం సినిమా తీయడం కూడా ప్రపంచ సినిమా చరిత్రలో అద్భుత ఘట్టమే.. అదీ ఆ కాలంలోనే .

బాలనాగమ్మ' కథానాయిక పాత్రధారిణి కాంచనమాల. అది ఆమె ఆఖరి చిత్రం. కనకవర్షం కురిసింది ఆ చిత్రానికి. మరి అది కాంచనమాలకు ఆఖరుచిత్రమెలా అయింది? నిర్మాత వాసన్‌కూ, కాంచనమాలకూ రకరకాలుగా స్పర్థలేర్పడ్డాయి. వాసన్‌కు ఆమె రాసిచ్చిన బాండ్ ప్రకారం తర్వాత చిత్రాల్లో నటించడానికి అవకాశం 'లభించలేదు' పెట్టుబడిదారీ వ్యవస్థలో కళాకారులకుండే స్వేచ్ఛను గురించి ఉపన్యసించే వారంతా కాంచనమాల కథనూ, జగదేకసుందరి మార్లిన్ మన్రో కథనూ చదవడం మంచిది. అంతెందుకూ! 3, 4 సంవత్సరాల క్రితం టెలివిజన్‌లో ప్రదర్శితమైన 'లూసీషో' కథానాయిక పాత్రధారిణిని —లూసిలీ బాల్ —1950 ప్రాంతాల్లో కమ్యూనిస్టు వ్యతిరేక మెకార్థీ విధానం పుణ్యాన హాలీవుడ్ బహిష్కరించింది. అదీ పెట్టుబడిదారీ విధానపు లక్షణమే.

'బాలనాగమ్మ' అనేక రకాలుగా ఆకర్షణీయమైన చిత్రం. ప్రస్తుతం హిందీ చలనచిత్రసీమలో ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్న రేఖ తెలుసుగదా? ఆమె తల్లి పుష్పవల్లి 'బాలనాగమ్మ'లో ప్రతినాయకుని అంటే విలన్— ప్రియురాలుగా నటించింది. ఆమె పాడిన "నా సొగసేకని మరుడే దాసుడుకాడా దాసుడుకాడా... నా బానిస కాడా' అన్నపాట ఎంతో ప్రాచుర్యం పొందింది.

కాంచనమాల ప్రక్కన కథానాయకుడుగా నటించిన ప్రఖ్యాత స్టేజి నటుడు బందా కనకలింగేశ్వరరావు. (గుత్తి వంకాయకూరోయ్ బావా అని ఆయన ప్రైవేటుగా రికార్డు ఇచ్చిన పాట పెద్ద హిట్) డాక్టర్ గోవిందరాజుల సుబ్బారావు నటించిన మాయల మరాఠీ పాత్ర అనేక రకాలుగా స్మరణీయం. జగదేకసుందరి 'బాలనాగమ్మ' వద్దకు ఏ రూపంలో వెళితే బాగుంటుందో అని రకరకాల ఆహార్యాలలో తన రూపాన్ని మాసుకునే దృశ్యం ఇప్పటికీ అద్భుతమై దృశ్యమే. బహుశా రావణుడు సీత వద్దకు వచ్చే ముందు మాత్రమే అంత కష్టపడి వుంటాడు.

'బాలనాగమ్మ' కథలో అనేక మానవీయాంశాలున్నాయి. చిన్నపిల్లలను మారుటితల్లి అవస్థలు పెట్టడం, మరణించిన తల్లి— భూలక్ష్మిదేవి అడుగడుగునా వారిని రక్షించుకోవడం, ఆ తర్వాత ఆ పిల్లలు పెరిగి పెరిగి మేనమామ బిడ్డల్నే భర్తలుగా పొందడం అన్నీ అనుకూలంగా ఉన్న సమయాన మాయల మరాఠీ బాలనాగమ్మ అందరిలోనూ చిన్నదినూ అపహరించడం, అతన్ని ఓడించడానికి వెళ్లిన వీరాధివీరులను మాంత్రికశక్తితో రాళ్లుగా మార్చడం, పెరిగి పెద్దవాడైన 'బాలనాగమ్మ' కొడుకు బాలవర్ధిరాజు అనేక కష్టాలుపడి అనేక సాహసకృత్యాలు కావించి... అందర్నీ విముక్తుల్ని చేయడం ఈలోపు ఇద్దరు ముగ్గురు భార్యలను కూడా సంపాదించడం.. అన్నీ ప్రేక్షకుల ఉత్కంఠను పెంచేవే..

చిత్రాల



మరో రకంగా చెప్పాలంటే బాలవర్ధిరాజు పాత్రపై సానుభూతి, ప్రశంసాపూర్వకమైన దృష్టి.. ఏక కాలంలో కలుగుతాయి. 'బాలనాగమ్మ' చిత్రంలో తలారి రాముడు పాత్ర ధరించిన రేలంగి తిరిగి 23 సంవత్సరాల తర్వాత తయారైన 'బాలనాగమ్మ' లో కూడా నటించడం ఒక విశేషమే. సైగల్ నటించిన 'దేవదాసు' లో ఆఖరుదృశ్యంలో బండివాని పాత్ర ధరించిన నటుడే బిమన్‌రాయ్ 'దేవదాస్'లో కూడా అదే పాత్ర ధరించాడు.

ఆ తర్వాతి కాలంలో సినిమాలలో నటించడానికి వీలుకాక, వీలులేక కాంచనమాలకు మతిభ్రమించింది. ఇంచుమించు రెండు దశాబ్దాల తర్వాత 'నర్తనశాల'లో ఒక దృశ్యంలో మాత్రం ఆమె కనబడింది. సుమారు 12



'రాక్సీలో' నార్మా షేరర్
బ్రాడ్వేలో కాంచనమాల
ఎటకేగుటో సమస్యగా
మిగిలిందొక విద్యార్థికి'
అన్నాడు కదా శ్రీశ్రీ! అన్నట్టు
'రోమియో అండ్ జూలియట్'
లో నటించిన నార్మా షేరర్,
కాంచనమాల... ఇద్దరూ ఒక
సంవత్సరంలోనే మరణించడం
విచిత్రమే!
—తెలుగు సినిమాలలో 'ముద్దు'
దృశ్యంలో నటించింది పుష్పవల్లి
కాగా హిందీ సినిమాలలో మొద
టిగా నటించింది రేఖ కావడం
కూడా విశేమే!

సంవత్సరాల క్రితం మరణించింది. కాంచనమాల పేరు ప్రేక్షకులనేకాక రచయితలనూ, కవులనూ ఎంతో ఉత్తేజ పరిచేది. పాత 'ఆనందవాణి' పత్రికలలో కాంచనమాలపై రాసిన పద్యాలు అనేకం అచ్చయ్యాయి. అంతెందుకు శ్రీశ్రీ ఎప్పటికీ తీరని ఒక ప్రాస క్రీడ చెప్పాడు.

తెలుగు సినీ పరిశ్రమకు
కళాకాంతులెప్పుడు?
శ్రీమతి కాంచనమాలకు
పిచ్చికుదిరినప్పుడు!

కాంచనమాల పిచ్చికుదిరిందో లేదో కానీ మరణించింది. తెలుగు సినిమాకు మాత్రం నిజంగా పిచ్చి పట్టింది. 'మళ్లీపెళ్లి', 'సుమంగళి', 'మాలపిల్ల', 'విప్రనారాయణ' మొదలైన చిత్రాలను చూసిన ఆనాటి యువతకు ఆమె ఒక స్వప్నసుందరి. ఒక ఆరని కోరిక.

అయితే మహాప్రస్థానానికి 'యోగ్యతా పత్రం' రాసిన చలంగారు మాత్రం ఈ కీచుగొంతు కాంచనమాలను ఆంధ్రులెలా భరిస్తున్నారో అని చిరాకు పడ్డారు.

బాలనాగమ్మకు ముందు వాసన్ అనేక చిత్రాలు తీసాడు. 'మంగమ్మ శపథం' లాంటి జానపద చిత్రాల్ని తమిళంలో నిర్మించాడు. కానీ 'బాలనాగమ్మ' చిత్రం సాధించిన అఖండ విజయం..బహుశా 'చంద్రలేఖ' లాంటి బృహత్తర చిత్ర నిర్మాణానికి పురికొల్పి ఉండవచ్చు. అంటే 'బాలనాగమ్మ'కు అన్ని డైమన్షన్స్ ఉన్నాయన్న మాట. అన్నట్టు అదే సంవత్సరం మరో 'బాలనాగమ్మ' శాంతావారిది కూడా విడుదలైంది. కొడవటిగంటి కుటుంబరావుగారి సహకారం కూడా దాన్ని రక్షించలేకపోయింది.

బాలనాగమ్మ దర్శకుడు సి.పుల్లయ్యగారు కాగా, సంగీతం రాజేశ్వరరావుది. పుల్లయ్యగారు మన తెలుగు దర్శకులలో తొలి తరానికి చెందిన వారు. నిజానికి ఆయన మూకీచిత్రాల నాటినుంచీ సినిమామనిషి. ఆయన సినిమా థియేటర్ల నిర్మాణాన్ని ఒక ఉద్యమంగా చేయాలనుకున్న దీర్ఘదర్శి. సినిమాను ఒట్టికథారూపంగా స్పష్టంగా చెప్పిన వైతాళికుడాయన. (ఇటీవల టెలివిజన్‌లో వేదాంతం రాఘవయ్యగారిని వైతాళికుడనడం అజ్ఞాన భరితం) అయితే అత్యాధునికమైన సినిమా కళ ఇంకా తెలుగువారికి పట్టుపడలేదు. అదలా ఉంచుదాం.

'బాలనాగమ్మ' తర్వాత 'ముగ్గురు మరాఠీలు' 'మాయలోకం' 'బాలరాజు' 'కీలుగుర్రం' మొదలైన శుద్ధ జానపద చిత్రాలు వచ్చాయి. ఇంకా చాలా చాలా వచ్చాయి.

అయితే జానపద చిత్రాలలో కల్పన ప్రవేశమైంది ఒక చిత్రంతో దీని పేరు చెప్పండి...

చిత్రల 'హరి'

పోటీలో చాలా ఎక్కువ మంది పాఠకులు పాల్గొన్నారు. మేం పెట్టినగడువు నాటికి మాకందిన వాటిలో 'ఇద్దరు పాఠకులు' మాత్రమే సరైన జవాబులు రాశారు. వారి పేర్లను కిందనిస్తున్నాం.
1. శోభన్, అమ్మపాలెం 2. పి.సత్యశ్రీనివాసరావు, విశాఖ. వీరికి బహుమతులు పోస్టు ద్వారా పంపుతున్నాం.

చైనా టీవీలో ఇండియా 'యౌవనం'

హిందీ యువనటి సోనమ్‌ని చూడగానే ఎవరికైనా 'యౌవనం' యౌవనంలో జలపాతంలా ప్రవహించే లావణ్యం గుర్తుకొస్తుంది. చిన్నగాక చిన్న



తెరకెక్కిన 'సోనమ్' చైనా టీవీలో దర్శనమిస్తోందంటే ఆశ్చర్యమే మరి!" చైనా టెలివిజన్‌లో కనిపించే మొదటి భారతీయ తారగా హిందీ నటి సోనమ్‌కు అవకాశం లభించింది. చైనా టీవీలో ఇంతవరకు ఏ భారతీయ సినీనటిని, నటుల్ని చూపలేదు. సోనమ్ నటిస్తున్న 'త్రివేది' సినిమా షూటింగ్ సమయంలో చైనా టెలివిజన్ బృందం భారతీయ సినిమా అంశంపై నిర్మిస్తున్న టెలిఫిలం కోసం దానిని కవర్ చేశారు. దీనిని త్వరలోనే చైనా టెలివిజన్‌లో ప్రదర్శించనున్నారు.

—ఉమ

బుక్ షెల్ఫ్



ఈ సంకలనంలో పదిహేను కథలున్నాయి. ఏ రైటర్ రైట్స్ బట్ వన్ స్టోరీ (ఒక రచయిత ఎన్ని రాసినా వాట్లో మూలసూత్రం ఒకటే అయ్యుంటుంది) అనే పాశ్చాత్య వాక్యం ఈ కథా సంకలనానికి వర్తించదు. ఏ— రైటర్ అంటే ఒక్క రచయిత కనుక వర్తించక పోవచ్చునని—

ఎందుకంటే ఈ సంకలన రచయితలు ఇద్దరనీ అనుకొంటే అదే సరిపోదు. రెండు వేర్వేరు చిరునామాలు, వృత్తులుగల ఈ ఇద్దరు రచయితలు జంటగా రాసిన ఈ పదిహేను కథల్లో కనీసం ఎనిమిది విభిన్న జీవితానుభవాలకు సంబంధించినవి, అదీనీ కొసమెరుపు కులాసా కథ మంచి విప్లవం, తిరుగుబాటూ ప్రబోధించే కథ వరకూ రకరకాల జీవిత దృక్కోణాల పరిశీలనకు సంబంధించిన కథలు కావడం విశేషం.

పాజిటివ్ ఫోటో, పూలమ్మిన ఛోటు, అశ్లేష, వాళ్ళు ముగ్గురు అనే నాలుగు కథలు టీనేజ్ లవ్‌కి సంబంధించినవిగా చెప్పవచ్చు. ఈ నాలుగు కథల్లోను ప్రేమలో ఇన్‌వాల్వ్ అయిన పాత్రలు ఆయా పరిస్థితుల కారణంగా తమ ప్రేమలు వివాహానికి దారితీయక విషాద పాత్రలుగా మిగిలిపోయాయి. ఐతే ఈ పాత్రల ద్వారా చిత్రితమైన ప్రేమ అలనాటి పిచ్చిప్రేమ కాదు. మధ్యకాలం నాటి త్యాగప్రేమ కాదు. చాలా ప్రాపంచిక జ్ఞానంతో హేతువాదంతో నడిచి చదువరులలో సానుభూతి కలిగించి ఆలోచనను రేకెత్తించేదిగా ఉంది. ఈ నాలుగు కథల్లో వచ్చే పాత్రల్లో అశ్లేష చాలా ఔన్నత్యం కలది.


దేవుడు షామియానా వాన అనే మూడు కథలు సమకాలీన జీవితంలోని విషాదానికి అద్దం పట్టే కథలు. దేవుడు కథలో పేదరికం నిర్దయల వెనుక షామియానా కథలో డ్యూటీకి, బంధుత్వానికి మధ్య కలిగిన అంతర్మథనం వెనుక, వాన కథలో కరువు రక్కసి కసికి బలి అయిన అపేక్ష వెనుక అనంత వైవిధ్యం కల మానవధర్మ సూత్రాలు తొంగిచూస్తాయి.

మిగిలిన కథలు వేటికవే...

'కల్పన' కథలో విశ్వనాధరావు హారర్ కథలూ, థ్రిల్ సాహిత్యం చదివి కొత్త పెళ్లాం కల్పనని కోటిపల్లి తీసుకువెళితే అక్కడ ఒళ్ళు గగుర్పొడిచే కథ వినడం సంభవిస్తుంది. తీరా ఉత్కంఠ అంతా పోగుపడి సాహసం ప్రదర్శించవలసిన తరుణంలో ఆ అవకాశం అవసరం విశ్వనాధరావుకి కాక కల్పనకే దొరకడం ఆశ్చర్యకరమైన నిజం.

'చీరకట్టుమాడు' నవ్వు తెప్పించే కొసమెరుపు కథ. అయితే అందులో కళాకారుడు ముకుందరావు గత జీవితం గురించి ఉన్న హ్యూమన్ టచ్ పాఠకుల గుండెను తాకుతుంది.

'రోదించిన రుధిర కణాలు ..... 'కపి 'బే ఆఫ్ బెంగాల్', 'భయం' మానవత్వం మొగ్గ తొడిగింది.. ఈ కథల్లో మరికొన్ని జీవిత శకలాలను పరిణతి



కొస్తున్న సామర్థ్యంతో వివరించారు రచయితలు. వీటన్నిటిలో గమ్యానికి అవసరమైన 'జస్టిఫికేషన్' ఇంకా నిశితంగా ఉండాలని తోస్తుంది.

అన్నిటికీ మకుటాయమానం, ఈ సంకలనం టైటిల్ కథ 'స్వాతంత్రం చిగురేసింది' ఈ కథలో అప్పలకొండ, సింహాచలనం, రామచంద్రన్‌తో సహా అన్నీ సజీవపాత్రలు. ఈ కథల్లోని సంఘటనలు తేదీల్లేని చరిత్ర శకలాలు. ఇందులోని సందేశం అజరామరం.

కాలక్షేపానికి కాక, మన చుట్టూ జరుగుతున్న సాధారణం అనిపించే సంఘటనల్ని విశ్లేషణాత్మకంగా పరిశీలించడమెలాగా అని ఆలోచిస్తూ చదవవలసిన కథలు ఇవి.

భరాగో

(కథా సంకలనం: రచయితలు — శ్రీయుతులు వై. రాంబాబు & శాయి, ప్రచురణ: దేశీ బుక్ హౌస్, నారాయణగుడా, హైదరాబాద్— 29 ; క్రౌన్ 1/8 పుటలు 264: వెల: రు. 25)

'ఖండ'కళల

నసీరుద్దీన్

నసీరుద్దీన్ షా కళాత్మక చిత్రాలతో తన సినీజీవితాన్ని ప్రారంభించాడు. కళాత్మక చిత్రాల్లో నటించినందుకు సమీక్షకులు అతన్ని ప్రశంసించేవారు. అయితే అతనికి మాత్రం అంతగా డబ్బులు లభించేవి కావు. దాని వల్ల అతనికి చాలా బాధకలిగేది.



'కర్మ' సినిమా ద్వారా నసీరుద్దీన్ వ్యాపారత్మక చిత్రాల్లో నటించడం ప్రారంభించాడు. అయితే కర్మలో నసీరుద్దీన్ ఒక్కడే హీరో కాదు. అనిల్ కపూర్, జాకీష్రాఫ్‌కూడా నటించారు. అందువల్ల 'కర్మ' జయాపజయాల ప్రభావం అతనిపై పడలేదు. నసీరుద్దీన్ మొదటి వ్యాపారాత్మక చిత్రం 'జల్వా'గా చెప్పవచ్చు. ఈ సినిమాలో నసీరుద్దీన్ ఒక్కడే హీరో. 'జల్వా' వ్యాపారాత్మకంగా విజయవంతం కావడంతో ఇతర నిర్మాతలు కూడా నసీరుద్దీన్‌తో సినిమాలు తీయడానికి ముందుకు వచ్చారు. 'హీరో హీరాలాల్', 'మాలామాల్' చిత్రాలు బాగానే నడిచాయి. క్రమక్రమంగా అతను కళాత్మక చిత్రాలకు దూరమవుతున్నట్టు అనిపిస్తోంది.

—ఉమ

నేను గూడ ఆల్ల సుంటోణ్నే



సీకటి ముసురుతున్నది. దీపాలు ఒకదాని వంటి ఒకటి కండ్లు దెరుస్తున్నాయి. గా చౌరస్తాల ఎప్పటి లెక్కనె సడక్ వంటి మోటార్లు బోతున్నాయి. ట్రాఫిక్ పోలీసు తప్పులేకున్నా స్కూటర్లను రోకాయించి పైసల్ వసూల్ జేస్తున్నడు. గీత దాటిన సైకిల్ల గాలి దీస్తున్నడు. సినిమా టికెట్ కోసం జెనం ఒగల్ల మీద ఒగల్లు బడుతున్నరు. టికెట్ దొర్కనోల్లు బిలాక్ల గొంటున్నరు. సినిమా తేటర్ ముంగట బండి మీద మిర్చి బజ్జీలు గోలిస్తున్నరు. కొంత మంది పాన్ షాపు కాడ పాన్ నములుకుంట నిలబడ్డరు. కొంత మంది పోరగాల్లు సడక్ వంటి బోతున్న పోరిలకు లైను గొడ్తున్నరు. నట్టనడిమి సడక్ మీద కొన్ని బర్రెలు బస్సులకడ్డం నిలబడ్డయి. ఇద్దరు కాలేజి పోరగాల్లు ఏదాని మీదనో లావుగ మాట్లాడుకుంట బోతున్నరు. కొంత మంది ఏ సినిమాకు బోతె బాగుంటదని సిగిరేటు దాక్కుంట సోచాయిస్తున్నరు. బార్‌కు బోయెతందుకు పైసలు తక్వబడ్తె ఎవ్వల్ని బదులడుగుదామా అని కొంతమంది జూస్తున్నరు. స్టేజిల ఆగని బస్సుకోసం కొందరు ఉర్కుతున్నరు. ఉర్క శాతగానోల్లు బస్సు దేవర్‌ను దిట్టుకుంటున్నరు. అరిటె పండు పొట్టుమీద ఒగాయిన కాలుబెట్టి జారిపడ్డడు. కింద బడ్డ గాయినను జూసి కొంతమంది నవ్వబట్టిండ్రు.

గప్పుడు నేను మా దోస్తు ఇంటి కాడికెల్లి సైకిల్ మీద ఒస్తున్న. గా చౌరస్త కాడ్కి రాంగనె నా సైకిల్ పంచరయ్యింది. పంచర్ జుడాయించెతందుకు సైకిల్ ఇచ్చి ఎదురుంగ ఉన్న ఓటల్ల బోయి గూసున్న. ఏక్ చాయ్ లావ్ అని అన్న. ముందుగాల్ల సర్వర్ ఐదారు గిలాసల నీల్లు దెచ్చి టేబుల్ మీద బెట్టిండు. దూపగాకున్నా అదు యాడ నా రాజ్ అయితదోనని ఒక గిలాస నీల్లు దాగిన. ఓటల్ జెనంతోని గడ్‌బడ్డున్నది. గప్పుడే సన్నగ సలి షురువైంది. కొంతమంది పోరగాల్లు చాయ్ దాక్కుంట సినిమాల గురించి మాట్లాడుకుంటున్నరు. వచ్చే ఎలచ్చన్ల కాంగ్రెస్ గెలుస్తదని, లేదు జనతాదల్ గెలుస్తదని కొంత మంది బైస్ జేస్తున్నరు. రాంరావ్ ప్రధాన మంత్రి అయితడని కొందరు బెట్ గడుతున్నరు. కొంతమంది చాయ్‌మీద చాయ్ దాక్కుంట పెండ్లి సంబంధాల గురించి మాట్లాడుకుంటున్నరు. కొందరు కాలేజి పోరగాల్లు కిరికెట్ గురించి మాట్లాడుకుంటున్నరు. నడ్మనడ్మ ఒగల్లనొగలు బనాయించుకుంట నవ్వుకుంటున్నరు. గల్లమీద గూసున్న ఓటల్ సేటు ఊదు బత్తులు ముట్టించి దేవుని పొటోకు గుచ్చిండు. బిల్లును దీస్కొని చిల్లర పైసలు ఇస్తుండు. నడ్మ నడ్మ 'అరే గీ టేబుల్ సాఫ్ జెయ్యి. గీ టేబుల్ మీద నీల్లు బెట్టు' అని గాయిన బల్కుతుండు.

సర్వర్ చాయ్ దెచ్చి టేబుల్ మీద ఉంచిండు. చాయ్ గరముంటే సాసర్ల బోస్కున్న. చాయ్ జెర సల్లగైనంక దాక్కుంట గూసున్న. చాయ్ దాగినంక ఓటల్లకెల్లి ఇవుతలకు ఒచ్చిన. ఓటల్ ముంగట సోల్పుత సైకిల్లు, స్కూటర్లు ఉన్నయి. ఓటల్ మెట్ల కాడ ఒక ముసలి బిచ్చపామె గూసోని పైసలు అడుక్కుంటున్నది. గామె పెయిముడ్తలు బడి ఉన్నది. గామె ముంగట ఒక చిప్ప ఉన్నది. గాదాంట్ల ఒక్క పైస గూడ లేదు. గామె తల్కాయల పట్టి పట్టి జూసినా ఒక్క నల్లి ఎంటిక గూడ కండ్లబడ్త లేదు. గామె పక్క వంటి ఒక కట్టె ఉన్నది. గామె కండ్లల్ల చిమ్మని సీకటి ఉన్నది. కడ్పుల ఆకలి ఉన్నది.

గా ముసలి బిచ్చపామె ఎదురుంగనే ఒక వైసుపోరి నిలబడి ఓటల్‌కు వచ్చె పోయెటోల్లను పైసలడుక్కుంటున్నది. గా పోరి తెల్లగున్న లంగ, జాకిటు దొడుక్కున్నా సూడ సక్కగున్నది. ఓటల్‌కు ఒచ్చె పోయెటోల్లు గా పోరిదిక్కే సూస్తున్నరు. గా పోరికే పైసలేస్తున్నరు. ముసలి బిచ్చపామె దిక్కు ఎవలు జూస్తలేరు. పైస లేస్త లేరు.

పాన్‌షాప్ కాడ్కిబోయి సిగిరేటు దాక్కుంట నిలబడ్డ. "రెండు దినాల సంది ఏం దినలేదు. ఒక్క పది పైసలెయ్యుండ్రి. మీ బాంచెనైత" అని ఓటల్ కొచ్చె పోయెటోల్లను ముసలి బిచ్చపామె అడుగుతున్నది.

ఎవ్వలు గామెకు పైసలెయ్యక పోంగ మీదికెల్లి గామెకు ఎదురుంగ నిలబడ్డ వైసు పోరికే పైసలేస్తున్నరు. దాంతోని ముసలి బిచ్చపామెకు వైసు పోరి మీద బగ్గ కోపమొచ్చింది.

"లంజె పోరి ఈడ్కెల్లి బోతవా లేదా" అని వైసు పోరిని ముసలి బిచ్చపామె దిట్టింది.

"గీ జాగ నీ తాత జాగీరనుకుంటున్నవా" అని వైసు పోరి ముసలి బిచ్చపామెను అడిగింది.

"నా తాత జాగీరు గాదు. నీ అయ్యెని జాగీరు గాదు. గాని ఎప్పట్నుంచో గీడనే నేను బిచ్చ మడుక్కుంటున్న. ఇయ్యాల నువొచ్చి నా కడ్పు గొడ్తావే లంజె" అని ముసలి బిచ్చపామె దిట్టింది.

వైసు పోరికి గూడ కోపమొచ్చింది.

"ముసల్ లంజె ఏమనవెస్తున్నది" అని గాపోరి దిట్టింది.

"నన్ను దిడ్తావె. నీ నోట్ల మన్ను బొయ్య. నీ ఇంట్ల పీన్గెల్ల" అని ముసలి బిచ్చపామె దిట్టింది.

"బరాబర్ దిడ్త. నువ్వు జావ. నీ రౌడర్ దగ్గర బడ" అని వైసు పోరి దిట్టింది.

"లంజే కావర మెక్కిందా" అని ముసలి బిచ్చపామె లావుగ దిట్టింది.

"ముసల్దాన నువ్వు లావుగ దిడ్తె నేను బుగులు బడ్త ననుకుంటున్నవా" అని వైసు పోరి అన్నది.

"ఊరంత పిండెగాల్లు ఉండంగ నీకేం బుగులే" అని ముసలి బిచ్చపామె అన్నది.

"ఇగో ఊకున్న కొద్ది ఎక్వతక్వ మాట్లాడుతున్నవు" అని వైసుపోరి అన్నది.

"ఊకోకుంటే ఏం జేస్తవే లంజెదానా. నీ నోట్ల నా..." అని ముసలి బిచ్చపామె దిట్టంగానె వైసుపోరికి కుత్కెందాంక కోపమొచ్చింది. గా పోరి ముసలామె మీద్కి బోయింది.

"ఏమె మీది మీద్కి ఒస్తున్నవ్. కొట్టవా ఏంది" అని ముసలి బిచ్చ పామె అడిగింది.

"అవ్" అని వైసుపోరి అనంగానె ముసలి బిచ్చపామె కట్టెదీసి గుంజుకొని ఉర్కింది. ముసల్ది లెవ్వబోయింది. గాని శాతగాక ఉన్న తాన్నే కూలబడి మొత్తుకో బట్టింది.

అందరు తమాష జూస్కుంట నిలబడ్డరు. ఓటల్లకు ఒచ్చె పోయెటోల్ల మీద నాకు కోపమొచ్చింది. అల్లు ముసలి బిచ్చపామెకు పైసలేస్తె బాగుండునని అనుకున్న. నువ్వు గూడ అల్లసుంటోనివే అని మనసుల కెల్లి ఎవ్వల్లో అన్నట్టు అనిపిచ్చింది. నిజమే. ఎందుకంటే-

మా అమ్మ నాయినలకు నేనొక్కన్నే కొడ్కును. గాల్లు మా ఊర్లె ఉంటున్నరు. మొన్న మా నాయినకాడి నుంచి కారటొచ్చింది. మా అమ్మకు సుస్తి జేసిందని ఇలాజ్‌కు పైసలు బంపుమని మా నాయిన రాసిండు. ఇగ నా పెండ్లామేమొ కొత్త సీర గొనియ్యుమన్నది. నా పెండ్లానికి కొత్త సీర గొనిచ్చిన గాని మా నాయినకు నేను పైసలు బంపియ్య లేదు.

గా ముసలి బిచ్చపామెల మా అమ్మ గండ్లబడి నవ్వుతున్నట్టు గొట్టంగానె మనసు కలకలమన్నది.

-తెలిదేవర భానుమూర్తి

● 'మాండలిక' కథలకు ఆహ్వానం

మీ 'జ్యోతి' ప్రతినెలా వివిధ మాండలికాల కథలను ప్రచురించాలని నిర్ణయించింది. మీ నుంచి మంచి మంచి కథలను ఆహ్వానిస్తోంది. కథకు ఏ 'సబ్జెక్టు' తీసుకున్నా ఫర్వాలేదు. మీ మాండలికం సొగసు అందులో కనిపిస్తే చాలు. అదే తెలుగుకథకు మీరిచ్చే కానుక!

* కథ నాలుగు పేజీలకు మించకుండా ఉండాలి.

మీ కథల్ని పంపాల్సిన చిరునామా:
ఎడిటర్, (మాండలిక కథ)
జ్యోతి (ఇంటింటి మాసపత్రిక)
చిక్కడపల్లి
హైదరాబాద్—20

అతడు + ఆమె = మనిషి



సీరియల్ ఈ సత్తినారాయణ

(గత సంచిక తరువాయి)

"లాస్ట్ ఫ్లోర్ గార్డెన్‌లో ఏమైనా ప్రోగ్రాంలు జరుగుతున్నాయా?"

" ఈ రోజు ఏమీ లేవు, ఏం ఎందుకలా అడిగారు? గార్డెన్‌లో కూర్చుంటారా?"

అవునన్నట్లు తలూపాడు హరీష్.

బ్యారర్ బిల్లు తీసుకొచ్చి టేబుల్ మీద పెట్టాడు.

కార్తీకా, హరీష్‌లు ఇద్దరూ తీసుకున్నారు. ఒకపక్క ఒకరి చేతిలో మరో ప్రక్క ఒకరి చేతిలో గాలిలో నిలిచిపోయింది బిల్లు. రెండుక్షణాలు ఇరువురి చూపులు కలుసుకున్నాయి. మూడో క్షణంలో బిల్లు ఇద్దరి చేతుల్ని తప్పించుకు పోవడంతో వారు చూపుల్ని మరల్చుకున్నారు. అప్పటికే కిషోర్ బిల్లు తీసుకుని బేరర్‌కి ఇచ్చాడు. అతను చేసిన దానికి తన అయిష్టతను వ్యక్త పరిచాడు హరీష్.

'రండి గార్డెన్‌లోకి వెళదాం' ముందుకు దారి తీశాడు కిషోర్. లిఫ్ట్‌లో కిషోర్ మరో ప్రక్క లిఫ్ట్‌బాయ్ వుండటం వలన తప్పనిసరిగా కార్తీకా, హరీష్‌లు ఇద్దరూ పక్కపక్కనే నిలబడవలసి వచ్చింది. లిఫ్ట్‌లో వచ్చే చిన్న చిన్న కుదుపులకు కార్తీకకు హరీష్ భుజాలు అప్రయత్నంగా తగలడం జరిగింది. ఆ స్పర్శకు ఆమె అనిర్వచనీయమైన అనుభవాలకు లోనయింది. వారి కోసం కుర్చీలు వేయించి 'మీ కేదయినా అవసరమైతే ఈ బటన్ నొక్కండి అని తనకు క్రిందపని ఉందని చెప్పి వెళ్ళిపోయాడు కిషోర్.

గార్డెన్‌లో వీరు తప్ప ఎవరూ లేరు. ఏం మాట్లాడాలో ఇద్దరిలో ఏ ఒక్కరికీ బోధపడడం లేదు.

సిగరెట్ కాలుస్తూ కుర్చీలో కూర్చున్నాడు హరీష్. కార్తీక గార్డెన్ చివర గోడదగ్గర నుంచొని పరిసరాల్ని గమనిస్తోంది. రోడ్డు మీద పోయే వాహనాలు చిన్నవిగా కనిపిస్తున్నాయి. దూరంగా గాంధీహిల్స్, దుర్గగుడి, కృష్ణానది. రైలు బ్రిడ్జ్ మీద రైలు నిదానంగా నడుస్తున్నట్లు కనపడుతున్నాయి. సిమెంటు ఫ్యాక్టరీ పెద్ద గొట్టం ద్వారా పొగని బయటికి వదుల్తూ కృత్రిమ మేఘాల్ని సృష్టిస్తున్నది. ఊరంతా లైట్లు వెలుగుతున్నాయి.

గులాబీ రెక్కలు ఆమె చేతి వేళ్ళలో నలిగి పోతున్నాయి. అనుల్లాగానే ఆమె హృదయం కూడా ఆలోచనలతో నలిగిపోతోంది.

మొక్కల్లో ఉన్న కీచురాయి ఉండి ఉండి అరుస్తోంది. కూర్చుని ఉన్న హరీష్ ఆమె ప్రక్కగా వెళ్ళి నిల్చున్నాడు.

ఇద్దరి చూపులు ఒకే పని చేస్తున్నాయి అది పరిసరాల్ని వీక్షించడం.

కొద్ది సెకండ్ల తర్వాతం కళ్ళి విడిపోయాయోసారి ఇరువురి చూపులు. సంభాషణ ఎక్కడ్నించి మొదలుపెట్టాలా? అని ఆలోచిస్తున్నాడు. తన మహత్తరమైన వాగ్ధాటితో ప్రత్యర్థుల్ని చిత్తుచేయగల అతను ఇక్కడ మాటలు పేర్చుకుంటున్నాడు.

ఉపోద్ఘాతంలా "ఊ... బి.ఎస్.సి లో బాటనీనా మీ మేన్ సబ్జెక్ట్" అడిగాడు.

తలపంకించింది కార్తిక.

....

'మిస్... కార్తిక' అన్న పదాలు హరీష్ కంఠం నుండి స్థిరంగా వెలువడ్డాయి.

కార్తీక అతని వైపు తిరిగింది.

హరీష్ ఫ్యాంటు ప్యాకెట్స్‌లో చేతులుంచుకొని నిటారుగా నిలబడి ఉన్నాడు.

"మీ పిన్ని గారు చెప్పారు" మీరు నన్ను తప్ప ఎవర్ని చేసుకోనని అంటున్నారని "మీకేదేం చాదస్తం పోగడ ఓసారి మిమ్మల్ని నాకిచ్చే విషయమై మీవాళ్ళు నన్నడిగారు. అప్పటినిర్ణయమే ఇప్పుడు కూడాను. మార్పుంటూ ఏమీలేదు. చదువు, అందం ఆస్తి ఉన్న మిమ్మల్ని చేసుకోవడానికి ఎవ్వరైనా ముందుకు వస్తారు. నాయందు మీ మనస్సు లగ్నం కావడానికి ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని నేను దోహదం అయినట్లయితే నన్ను క్షమించండి. మీరు నాకు గురుపుత్రిక. ఓ తరుణంలో నా మాటలు వింటున్నారా? అన్నట్లు ఓక్షణం కార్తిక వంక చూసి మళ్ళీ చెప్పసాగాడు.

మీతో నాకు చనువుగానీ అంతకు మించి మీ మీద మరో అభిప్రాయం కాని నాకు లేదు. నాకు అస్సలు పెళ్ళి మీద ఆసక్తి లేదు.

కొద్ది సెకండ్ల విరామం తర్వాత.

ఆలోచించండి పెళ్ళి మీద ఆసక్తిలేని నన్ను చేసుకొని మీరు పొందే అనుభూతి ఏమిటి?

"మీరసలు పెళ్ళి చేసుకోరా?"

కార్తిక సూటి ప్రశ్న హరీష్‌ని సందిగ్ధంలో పెట్టింది.

"చేసుకుంటాను. కానీ ఇప్పట్లో కాదు. పెళ్ళి మీద ఆసక్తి కలిగినప్పుడు అని చెప్పాడు. ఏదో రకంగా తప్పుకుందాం అన్నట్లుంది అతని సమాధానం"

"అప్పటిదాకా నేను ఆగుతాను"

సమస్య మళ్ళీ మొదటికే వచ్చింది.

నన్నే చేసుకోవాలనేనిర్ణయాన్ని ఎందుకు తీసుకున్నారు? మీ అంతస్తుకి, మీ రూపానికి నా కన్నా అన్ని విధాలా -ఉన్నతమైన





వ్యక్తే మీకు లభిస్తాడు. ఆలోచించండి. ఆలోచించి మీ నిర్ణయాన్ని మార్చుకోండి. అలా చేసినందువల్ల మీ భవిష్యత్ చాలా ఉన్నతంగా ఉంటుంది. అతని మాటల్లో అభ్యర్థన! అభిప్రాయం సమపాళ్ళలో ఉన్నాయి.

హరీష్ సలహా కార్తీక వ్యక్తిత్వాన్ని సవాల్ చేసింది. ఆమె ముఖంలో కోపపు ఛాయలు ప్రతిబింబిస్తున్నాయి.

చివాలున తలెత్తి ''నన్నే ఎందుకు చేసుకోవాలని అడిగితే ఏ అమ్మాయి సమాధానం చెప్పలేదు. చెప్పేంత మానసిక స్థితికి ఈ కాలపు ఆడపిల్ల ఎదగలేదు. అసలు ఫలానా వాళ్ళని పెళ్ళి చేసుకుంటాను అని ఎంతమంది ఆడపిల్లలు తమ తల్లితండ్రులకు చెపుతారు? అలా చెప్పడానికి మన సమాజంలో ఎంతమందికి అవకాశాలున్నాయి. ఆలోచించండి. నేను మనసా వాచా మిమ్మల్నే కోరుకున్నాను. దానికి కారణం ఖచ్చితంగా ఇది అని చెప్పలేను. కానీ మీరంటే అభిమానం, ఇష్టం. ఆ ఇష్టమే మీరు కావాలనే కోరిక. అది మూడు సంవత్సరాలనాడే నాలో నాటుకుపోయింది.

ఒకసారి వీరిలా అన్నారు

75 శాతం నిరక్షరాస్యులమీద 25 శాతం అక్షరాస్యులూ, 90 శాతం దరిద్రుల మీద 10 శాతం ధనవంతులూ పరిపాలన సాగిస్తున్న వ్యవస్థ మనది. ఇదే ప్రజాస్వామ్యం అనుకోవడమంత సిగ్గుచేటు ఇంకోటి ఉండదు. ఈ వ్యవస్థను మార్చాలని ఉద్బోధించడంకన్నా ఇంకో ఉత్కృష్ట ధర్మం ఏ సాహిత్యపరుడికైనా ఎలావుంటుందో నేనూహించలేను. మరి ఈ వ్యవస్థకి రకరకాలుగా కొమ్ముకాసే రాతగాళ్ళంతా నాదృష్టిలో ప్రజాద్రోహులే. ఈ వ్యాసంలో ఇకమీద ఎం్రవాసినా విప్లవసాహిత్యంమీదనె్రవాయవలసివుంటుంది. వి.ర.సం. గ్రంథాలను నిషేధిస్తూ, వి.ర.సం. రచయితలను నిర్బంధిస్తూ విప్లవసాహిత్యాన్ని ప్రదర్శించే వీరయ్యలమీద కూడా దాడి చేస్తూ ఈ ప్రభుత్వం ఎలా సామ్యవాదాన్ని స్థాపించగలదో నాకర్థంకాదు. ఒకటి మాత్రం నిశ్చయం. యువతరం బేషరతుగా విప్లవాన్ని ఆహ్వానిస్తోంది. ఆతరానికి మన పాలకవర్గం దూరమై ఆకాశహర్మ్యాల్లో నివసిస్తుంది. యువతరం విజృంభించడం, దాని ఫలితంగా పాలకవర్గం పతనంకావడం త్వరలోనే తప్పనిసరి అని చెప్పడానికి ఏ మీనమేషాలను గుణించనక్కరలేదు.

● శ్రీశ్రీ.

కార్తీక మాటల్లో మొదట్లో కోపంగా బింకంగా ఉన్నా చివరలో ఆమె గొంతు బొంగురుపోయి ఆవేదనగా మారి ఆ ఆవేదన కదిలి కరిగి కంటి చివర ప్రత్యక్షమవుతుంది.

సూటిగా హారీష్ వంక చూస్తూనే మాట్లాడుతుంది. అసలు నన్ను చేసుకోవాలని లేకపోతే చెప్పేయండి. నా భవిష్యత్‌ని నేను నిర్ణయించుకోగలను.

సుడిగాలిలో చిక్కుకున్నంత ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు హారీష్. కార్తీక మాటలు అతన్ని ఆలోచనలోకి తీసుకెళ్ళాయి. స్త్రీలు పెళ్ళి విషయంలో తమ ఇష్టాన్ని ఖచ్చితంగా చెపుతారని అతను ఊహించలేదు. ఏదోవిధంగా పెళ్ళికి నచ్చ చెప్పి నప్పించవచ్చని అనుకున్నాడు. సమస్య తను అనుకున్న దానికి విరుద్ధంగా జరగడంతోచింది. "ఇప్పుడేం చేయాలి ఈమెకు ఏ రకంగా చెప్పాలి?" సిగరెట్ వెలిగించుకున్నాడు.

'ఛయ్..'మని శబ్దం చేస్తూ చాలా తక్కువ ఎత్తులో విమానం పోతూంది. విమానం దూరమయినా దాని లైట్లు మినుకుమినుకు మంటూ కనిపిస్తూనే ఉన్నాయి. లైట్లు కనిపించేంత వరకూ వాటి వంకే చూస్తూ కూర్చున్నాడు. అతని ఆలోచనలు గజిబిజిగా అల్లుకుంటున్నాయి. ఇప్పుడేం చేయాలి? అన్న ప్రశ్నే మెదడు పదేపదే సూచిస్తోంది. అతనో నిర్ణయానికి వచ్చాడు.

కార్తీక ముఖంలో ఇంకా కోపపు ఛాయలు పోలేదు.

కార్తీకను అనునయిస్తున్న ధోరణిలో నిదానంగా "మిస్ కార్తీకా నా సమాధానం మీకు బాధ కలిగించినట్లయితే...

మధ్యలోనే అతని మాటల్ని అందుకుని "సారీ చెపుతున్నారు అంతేనా"? అంది.

తన మాటలు ఆమె నోట నుంచే రావడంతో యస్... అంతే ఐయామ్ వెరీసారీ మీ కింతకంటే మరేం చెప్పలేను.

ఇద్దరి మధ్య ఉన్న ముభావాన్ని చెదర గొట్టడానికన్నట్లు చిరునవ్వు నవ్వుతూ మీకో విషయం చెప్పనా నా కున్న ముఖ్య స్నేహితుల్లో ఒకరు మీరు అన్నాడు.

"నేను స్నేహితురాల్నా" ఆశ్చర్యంగా అతని వైపు చూసింది.

అవునన్నట్లు తలూపుతూ "మిస్ కార్తీక! మనం ఏవిషయమైతే మాట్లాడుకోవడానికి వచ్చామో దాన్ని ఇక్కడే వదిలేద్దాం. స్నేహం తప్ప మరో కోరిక లేని మంచి మిత్రులులా ఇక్కడి నుంచి వెళదాం. అందుకు మీకు అభ్యంతరం లేదనుకుంటాను.

మౌనమే సమాధానం కార్తీకను ఆమె ఆలోచనల్లో నిస్పృహ, నిరుత్సాహ [illegible]శలు చోటుచేసుకున్నాయి.

"నేను ఆశించింది పొందలేక పోయాను. ఇతని రూపాన్ని తుడిచి వేయలేను. నేను కోరింది కాదంటున్నాడు కేవలం స్నేహితులుగా మిగిలి పోదామంటున్నాడు ఎందుకు?"

కార్తీక ఆలోచనల్ని గ్రహించడానికి ప్రయత్నించి విఫలుడయ్యాడు హారీష్.

"ఏడవుతూంది. ఇక వెళదామంటారా?"

కార్తీక హారీష్ వంక చూసింది. ఆమె నయనాల ప్రక్కగా ఆరిపోయిన కన్నీటి చారలు కనిపిస్తున్నాయి. ఆమె ఆలోచనలు ఇంకా తెగలేదు.

వెళదామన్నట్లు ముందుకి కదిలింది.

మిస్ కార్తీక! కొంచెం ముఖం కడుక్కోండి.

గ్రహించిన కార్తీక వాష్ బేషిన్ వైపు వెళ్ళింది. చేతిగుడ్డని హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టుకుంటూ హారీష్ దగ్గరకు వచ్చింది. ఇద్దరూ లిఫ్ట్‌లో క్రిందకు చేరుకున్నారు.

రిసిప్షన్‌లో ఉన్న కిషోర్ వీరిని చూసి దగ్గరకు వచ్చాడు. వెళుతున్నట్లు చెప్పి అతని వద్ద శెలవు తీసుకున్నారు.

కార్తీకకు చీరలు కొనాలనిపించలేదు. అసలు వేటి మీదా ఆసక్తిలేక వెంటనే ఇంటికి వెళ్ళాలనే ఉద్దేశ్యంతో కారుని వచ్చిన వైపుకి తిప్పింది.

ఇది గమనించిన హారీష్ "మిస్ కార్తీక వచ్చిన పని కాకుండా ఇంటికి మళ్ళా ఎందుకు?"

"ఇప్పుడు కొనాలని లేదు. మరోసారి వచ్చి కొనుక్కుంటాను"

ఆమె మాటలు చాలా పొడిగా ఉన్నాయి. రోడ్డు మీదకు చూస్తూ అంటోంది ఆమె.

హారీష్ స్టీరింగు మీద చెయ్యి వెయ్యడంతో "ఏమిటి?" అన్నట్లు అతని వైపు చూసింది.

"కొంచెం పక్కకి తీసి ఆపండి". కారు ఆగింది.

"మిస్ కార్తీక మిమ్మల్ని చాలా నొప్పించాను. అందుకు క్షమించండి. అందుకు నా మీద ఏ మాత్రం గౌరవం ఉన్నా కారును వెనక్కి తిప్పండి. అలా కానిపక్షంలో నేనిక్కడేదిగి పోతాను. అలా జరిగితే మీరు నన్ను అవమానించినట్లే అనుకోవలసి వస్తుంది.

అతని మాటల్లో అభ్యర్థన, పౌరుషం రెండూ సమపాళ్ళలో ఉన్నాయి. అవి గమనించిన కార్తీక అతని వంక ఓమారు చూసి కారుని వెనక్కు తిప్పింది.

కారు మహిళా మండలి ముందు ఆగింది. ఇద్దరూ గేటు దాటి లోపలకు వెళుతుండగా "ఏయ్ కార్తీ అన్న పిలుపుతో అటుగా చూసింది కార్తీక.

ఇంచుమించు కార్తీక వయస్సున్న ఇద్దరమ్మాయిలు మాట్లాడుకుంటూ కార్తీకవైపు వచ్చారు.

వాళ్ళను గమనించి హారీష్ ముందుకు వెళ్ళి సిగరెట్ వెలిగించుకొని నించున్నాడు.

"ఏవే చీరలు కొనుక్కోవడానికి నేను వస్తాను ఇంటికి రండి అని నువ్వు వచ్చేస్తావా? మేము మీ ఇంటికి వెళ్ళాం. మీ పిన్నిగారు తెలిసిన వాళ్ళు వస్తే వెళ్ళిందని చెప్పారు. మమ్మల్ని రమ్మని నువ్వు చేసేది ఇదా?" ఆ ఇద్దరిలో ఓ అమ్మాయి నిష్ఠూరంగా పోట్లాడే ధోరణిలో అంది.

మరో అమ్మాయి నీతో పాటు వచ్చింది ఎవరు? ఎప్పుడో వచ్చారట ఇంతసేపూ ఎక్కడున్నారే? మేం నీ కోసం అంతా వెతికాం. కనబడక పోతే బట్టలు కొనుక్కుని వెళ్ళిపోయి ఉంటావు అనుకున్నాం.

ఆ ఇద్దరూ గలగలా మాట్లాడుతున్నారు. శారీ ఎగ్జిబిషన్ అంతా సందడిగా ఉంది. ఈ ముగ్గురూ ఒక ప్రక్కగా బాతాకానీలో పడ్డారు. రకరకాలైన లైట్లు వెలుగుతున్నాయి.

హారీష్ ఆ ప్రక్కనే ఉన్నాడేమోనని చూసింది కార్తీక. అతనక్కడ ఆమెకు కనిపించలేదు.

హారీష్‌కి వీళ్ళ మాటలు విన్పిస్తూనే ఉన్నాయి. ప్రక్కగా చెట్టు నానుకుని నించున్నాడు. అతనికి క్రూటన్స్ అడ్డుగా ఉండటం మూలంగా అవి దాటి ముందుకు వెళితేగాని అతను కనిపించడు.

"ఏమిటే అలావున్నావు"?

"ఎలా ఉన్నాను? కొద్దిగా తలనెప్పిగా ఉంది. తనలోని మార్పుని వాళ్ళు గమనించకుండా ఉండటం కోసం చిన్న అబద్ధం ఆడింది.

వాళ్ళిద్దరూ కార్తీక క్లాస్‌మేట్స్. ఒకరు రాధిక, మరొకరు నిర్మల. నిర్మల కార్తీకకు చాలా సన్నిహితురాలు.

"మీరు బట్టలు తీసేసుకున్నారా?" అంది వాళ్ళ చేతుల్లో

ప్యాకెట్స్‌ని చూస్తూ.

"ఇపుడే తీసుకున్నాం. నీతోపాటు వచ్చిందెవరు? హరీష్ గారా? తన సంశయాన్ని వెలిబుచ్చింది నిర్మల.

అవునన్నట్లు తలూపింది కార్తీక.

"ఇంతకుముందు నేను సరిగ్గా చూడలేదు. అతన్ని అందుకే తొందరగా గుర్తుపట్టలేకపోయాను."

"హరీష్ అంటే ఎవరు?" రాధిక ప్రశ్న.

"కార్తీకకు కాబోయే శ్రీవారు" నిర్మల అంది.

"అయ్యబాబోయ్! కాబోయే శ్రీవార్ని... అంటూ ఇంకేదో మాట్లాడబోతున్న రాధిక నోటిని చటుక్కున అరచేతితో మూసి" నువ్వు మరీ కోతివి వారిని ఆటపట్టించకు. మందలించింది కార్తీక.

"అపుడే వెనకేసుకొస్తుంది చూడవే నిర్మలా."

"అదిగో అదే వద్దంటున్నా"

ఈ శుభసందర్భంగా మాకు పార్టీ ఇవ్వాల్సిందే" రాధిక డిమాండ్.

"ఎల్లుండి దాని పుట్టినరోజు అవుతుందిలే" నవ్వుతెప్పింది నిర్మల.

"ఎం.ఎస్.సికి ఫీజుకూడా కట్టావు. అదంతా దండగేనా? అంది రాధిక.

"దండగ దేనికి యూనివర్సిటీలో చేరిపోవడమే."

"మరి పెళ్ళి?"

"ప్రస్తుతం వాయిదా పడిందిలే. లోపలికి వెళ్దాం పదండి."

ఇంచుమించు వాళ్ళ మాటలన్నీ స్పష్టంగానే విన్నాడు హరీష్.

వీళ్ళమూలంగా చేతినిండా పనితగిలింది సేల్స్‌మాన్‌కు. కార్తీకకు ఏమి నచ్చడంలేదు. సేల్స్‌మాన్ మరిన్నిరకాలు చూపిస్తున్నాడు.

క్యాష్ కౌంటర్ దగ్గర నుంచున్నాడు హరీష్.

"ఈ రకాలు నాకేమీ నచ్చడంలేదే నిమ్మూ"

"వేరే ఎక్కడన్నా తీసుకుంటావా?"

"నువ్వేమి తీసుకున్నావో ఇటివ్వు చూద్దాం"

నిర్మల చేతిలో కవరు చింపి చూసింది.

కార్తీక కళ్ళు మెరిశాయి. 'అబ్బ ఎంత మంచి చీర సెలక్ట్ చేసుకున్నావే!'

"నా సెలక్షన్ కాదు రాధికది"

"ఇలాంటిది ఇంకొకటి ఉంటే ఇవ్వండి"

"సారీ మేడమ్ అదే లాస్ట్‌శారీ."

"మళ్ళీ ఇప్పట్లో రావా?"

"వస్తే రెండురోజుల్లో రావచ్చు"

పోనీ కార్తీ ఇది నువ్వు తీసుకో నేను వేరే తీసుకుంటాను"

"వద్దు నువ్వే ఉంచుకో"

కాదు నువ్వే తీసుకో నీ పుట్టినరోజు కదా" నిర్మల బలవంతంగా ఇవ్వడానికి ప్రయత్నిస్తోంది.

"వద్దు నిమ్మూ ఇంట్లో కొత్తచీరలు నాలుగున్నాయి. వాటిలో ఏదో ఒకటి కట్టుకుంటానులే ఈసారికి" ఒప్పించింది కార్తీక.

"రేపే వస్తాయంటున్నారుగా అపుడు నేను తీసుకుంటాను ఇది నువ్వుతీసుకో నిర్మల మాటల్లో అభ్యర్థన ఉంది.

నిర్మలది మధ్యతరగతి కుటుంబం. ఆర్థికంగా ఎప్పుడూ ఒడుదుడుకులతో నడుస్తుంటుంది. నిర్మల ఒక చీర తీసుకుంది. అంటే దానివెనుక ఎంత శ్రమవుందో కార్తీకకి తెలుసు. అందుకే ఇష్టపడ్డ చీర మళ్ళీదొరక్కపోవచ్చు. అందుకని దాన్ని తీసుకోవడానికి తిరస్కరించింది కార్తీక.

"దీంట్లో బ్లౌజ్‌పీస్ కూడా ఉందా?"

"ఉందే"

"రేపు తప్పకుండా రావచ్చు. ఒకసారి రండి మేడమ్. సేల్స్‌మాన్ కోరిక.

"రాధికా నువ్వు కొనుక్కోలేదే?"

"మా నాన్నగారు మొన్న బెంగుళూరునుండి తెచ్చారు"

"అయితే వెళ్ళిపోదాం పదండి"

తన స్నేహితులంటూ ఆ ఇద్దర్నీ హరీష్‌కి పరిచయం చేసింది. కారుదగ్గరకు వెళ్తుండగా "మేము బస్సులో వెళ్తామే అంది నిర్మల.

"ఫర్వాలేదు రండి అందరం కలిసే వెళ్దాం" అన్నాడు హరీష్.

కారు నిదానంగా వెళుతూంది.

"నిర్మలా రేపు గుంటూరు వెళదాం వస్తావా?"

"కారులో అయితే నేను వస్తా, బస్సులో రాను" రాధిక నవ్వుతూ బదులుచెప్పింది.

"బస్‌కే వెళ్ళేది. నువ్వూ వస్తావా?"

"నన్ను రమ్మనలేదుగా నేను వస్తానంటే రమ్మంటున్నావు" పోట్లాటధోరణిలో అంది రాధిక.

"అయ్యో! ఎక్కడికొచ్చినా నీతో గొడవే. నువ్వు ఇల్లు వదిలి ఎక్కడికీ రావుకదా! అందుకే నన్ను రమ్మంది, గొడవ చెయ్యక అంది బతిమాలుతున్నట్లు నిర్మల.

వెనుక హరీష్ ఉన్నాడనే సంశయం కూడా లేకుండా రాధిక గొడవచెయ్యడం నిర్మలకి నచ్చలేదు.

"నేను ఎటూరాను. ఎందుకు వెళ్తున్నారో చెప్పండి సస్పెన్స్ భరించలేను" అంది నిర్మల.

"మా మామ్మగారు గుంటూరులో మా అత్తయ్యగారింట్లో ఉన్నారు. నెక్స్ట్‌వీక్‌లో యూనివర్సిటీకి వెళ్తే ఇప్పట్లోరావడం కుదరదు. అందువల్ల ఒకసారి వెళ్ళివద్దామనుకుంటున్నా!"

రాధికను వాళ్ళ ఇంటిదగ్గర దిగబెడుతూ "ఎల్లుండి నిర్మలతో కలిసిరా" కార్తీక మాటలకు వస్తాలే అని తలూపింది రాధిక.

నిర్మలను మరుసటిరోజు ఉదయం తొమ్మిది గంటలకు ఇంటికి రమ్మని చెప్పి హరీష్‌తో ఇంటికి చేరింది.

హరీష్ గుమ్మంముందు దిగిపోయాడు. కార్తీక కారును షెడ్‌వైపుకు పోనిచ్చింది.

పిల్లలతో ఇల్లంతా గొడవగావుంది.

లోపలికి వచ్చి కూర్చోమన్న కృష్ణమోహన్‌గారి భార్య కోరికను కాదని "మరోసారి వస్తానని ఆమె మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా స్కూటర్‌ని స్టార్టుచేశాడు."

స్కూటర్ ముందుకు కదులుతూ ఉండగా కార్తీక ఎదురు వచ్చింది. ఇద్దరి చూపులు కలుసుకొని విడిపోయాయి. స్కూటర్ గేటుదాటి రోడ్డుమీదకు వచ్చేసింది.

ఎదురుగా వచ్చిన తన పిన్నిని పలకరించకుండా గదిలోకి వెళ్ళి, మంచంమీద కూర్చుంది. కార్తీకలోని మార్పును గమనించిన ఆమె ఆ వెనక రూమ్‌లోకి వెళ్ళింది. ఆమెతోపాటే పిల్లలు బిలబిలమంటూ గదిలోకి వెళ్ళారు.

"కార్తీ! ఏమిటే ఏమైంది అలా వున్నావు?"

"తలనొప్పిగావుంది పిన్ని" మరోసారి అబద్ధమాడింది.

(మిగతా వచ్చే సంచికలో)

ఒకసారి వీరిలా అన్నారు

కవిత్వము చందస్సులోనే వ్రాయవలయును. అట్లు రాయనిచో కవిత్వము కాదు. ఈ చందస్సున్న శబ్దము రెండు ధాతువులనుండి పుట్టుచున్నది. 'ఛంద్-ఆహ్లదనే?' రెండవ ధాతువు 'ఛది-ఆఛ్ఛాదనే'. ఒకటి ఆహ్లాదనము చేయుచున్నది కనుక; రెండవది కప్పుచున్నదిగనుక. అందుకని వేదమునకు చందస్సని పేరు .వేదము పాడబడినది.జీవునియొక్క మాయను కప్పుచున్నది.

• • • •

మరి రెండవ విషయము- కవిత్వము నాలుగువిధములు. ప్రబంధకవిత్వము, ఆశుకవిత్వము, బంధకవిత్వము,చాటుకవిత్వము చాటుకవిత్వానికి అనాదినుండి తక్కువ వెల; ప్రబంధకవిత్వానికి ఎక్కువ వెల. ఈ ఇంగ్లీషు చదువులో 'Minor poetry' వృద్ధి పొందినది. ఖండికలు వచ్చినవి. అవి కవిత్వం కావటం మొదలు పెట్టింది. కావ్యము, శిల్పము, మహాపద్యరచనా శిల్పము,పాత్రపోషణము ,అనంతవిజ్ఞానము ఒక జ్ఞానభాండారముగా నగుచున్న మహాకావ్యము, కవియొక్కఅనంతశక్తి-మొదలైన వన్నియు ఉప్పునీళ్ళు చల్లుకొని పోయినవి.

● _విశ్వనాథ సత్యనారాయణ.



శ్రీ కోట్ల వెలువరించిన కావ్యం ముఖచిత్రం




శ్వాసన

అంతటా దాని పాదముద్రలే
నిత్యం తాండవిస్తున్నాయి
అందరి ముఖాల మీద
దాని రాక్షస నవ్వే ప్రతిఫలిస్తోంది!
అడవిలో రగులుతున్న అగ్నిజ్వాలల్ని కూడా
అది టీ కప్పులో తుఫాన్ అంటోంది
దాని అంతం చూడాలనుకునే అన్నలనే
పెద్దరికం నెత్తినేసుకుని చర్చలకు రమ్మంటోంది!
అనేకానేక హెచ్చు తగ్గుల మధ్య కూడా
మనం భుజాలమీద చేతులేసుకుని
వీధెంట నడుస్తున్నప్పుడు
అది చిన్నగా మన చెరో చేతికి
చెరో జెండానిస్తోంది
మిగిలిన మన చేతులకి ఏ కత్తో ఏ బాంబో ఇస్తోంది
ఇక అంతే!
నిన్న కరచాలనం చేసుకున్న చేతులే
నిన్న ఆత్మానుబంధంతో కౌగలించుకున్న చేతులే
ఆ వీధిలోనే పరస్పరం రక్తాన్ని కళ్ళ చూసుకుంటాయి!
కుర్చీమించి అంగుళం కూడా పైకి లేవకుండానే
అది కంట తడిపెడుతోంది!
రెండురకాల జెండాల అధినేతల ఖండన మండనల మధ్య

● కవులకో గమనిక: —

'జ్యోతి' ఇంటింటి మాసపత్రిక మీ కవితలను ఆహ్వానిస్తోంది. మీ కవితతో పాటు, మీ ఫోటో సంక్షిప్తంగా మీపరిచయం. మీ ముద్రిత రచనల్లో ఏదైనా ఒక కావ్యం ముఖచిత్రం ఫోటో పంపండి. ప్రచురిస్తాం. మీ చిరునామా తప్పనిసరి.






రాత్రి వేళ

మన ఆత్మలు శాంతిస్తూ ఉంటాయి
అక్కడ ఆ రాత్రే కడు సంబరంగా
ఆ రెండు జెండాలు ఖాళీ పెగ్గుల్తో
'గుడ్ నైట్' చెప్పుకుంటాయి
మళ్ళీ సూర్యోదయాన్నే
ఆ రాజకీయ రాబందు
రాజహంస రెక్కల్తో
అధికార దర్పంతో
మన సమస్త మానవ సంబంధాల్ని
శాసిస్తూనే ఉంటుంది!
దీని మరణ వార్తే
మనకు పునర్జన్మ మాత్ర!

కోట్ల వెంకటేశ్వర రెడ్డి



పరిచయం:—గ్రంథా పాలకుడుగా ఉద్యోగం. మొదటి కవితా సంపుటి 'గుండెకింద తడి'. చదివింది చదివేది కవిత్వమే. రాసింది రాసేది కూడ కవిత్వమే!

చిరునామా:—కోట్ల వెంకటేశ్వరరెడ్డి
బ్రాంచి లైబ్రరీ,
కోస్గి—509339
జిల్లా: మహబూబ్‌నగర్


CHANDRA

ఓ పరమాత్మ కథ 'సాక్షి'



ఆగస్ట్ 23,
ఇవాళ నా పుట్టినరోజని చెప్పింది అమ్మ.

"పుట్టినరోజే నీవు చచ్చిపోయావు" అంది నా దెయ్యం.

షేక్స్‌పియర్‌ది, గురజాడదీ పుట్టినరోజూ, చనిపోయిన రోజూ ఒకటేనట. అసలు వాళ్ళకి చావు లేదు. జననమే.. వాళ్ళు అమరులు.. నేనూ వాళ్ళ లాంటి వాడినేనా?

"వాళ్ళు బ్రతికారు. బ్రతుకుతున్నారు. బతుకుతారు. నువ్వు బతికిందెక్కడ?" అంది దెయ్యం.

"మరైతే ఇప్పుడు నేనెవర్ని?"

"నువ్వు ఎవరివో కాదు. నువ్వు-నేనే"

"అంటే.. అంటే.. నేను దయ్యాన్నా?" అన్నాను భయంతో ఒణికిపోతూ.

దయ్యం నవ్వింది. "ఇంకా అనుమానంగా వుందా" అని అడిగింది. చటుక్కున నేను నా కాళ్ళూ చేతులూ చూసుకున్నాను. కాళ్ళు వెనక్కి తిరిగి లేవు. చేతులు వంకర తిరిగిలేవు. నేను నేను లాగానే వున్నాను. 'హమ్మయ్య' అని నిశ్చింతగా అనుకొని భారంగా నిట్టూర్చాను.

దెయ్యం పకపకా నవ్వింది. కడుపు చేత్తో పట్టుకొని బలవంతంగా నవ్వుని దిగమింగుకోడానికి ప్రయత్నిస్తూ "నువ్వు.. నువ్వు.. యింకా మామూలుగానే వున్నాననుకుంటున్నావా" అని అడిగింది.

"ఏం నాకేమైంది"

"ఒక్క కాళ్ళూ చేతులేం కర్మ. మొత్తం మనిషినే వంకర తిరిగిపోయావ్. అలాంటప్పుడు నీకు నువ్వు సక్రమంగానే కన్పిస్తావ్" అంది దెయ్యం.

నా వెన్నుపూస లోంచి భయం ఒక్కసారిగా నా వొళ్ళంతా పాకిపోయింది. నిలువునా ఒణికిపోయాను. నువ్వన్నట్లు నేను నిజంగా పూర్తిగా వంకర తిరిగిపోయి వుంటే నాకు ఈ లోకంలో వాళ్ళు అంతా అడ్డదిడ్డంగా కనిపించాలి కదా! నాకు ఎవరూ అలా కనిపించడంలేదు"

ఎలా కన్పిస్తారు. వాళ్ళు మనుషులైతే కదా అలా కన్పించేది. వాళ్ళంతా కూడా దయ్యాలే" అంది దయ్యం.

ఇది కలో నిజమో నాకర్థం కాలేదు. మండుతున్న చితులమధ్య, నిర్మానుష్యమైన శ్మశానం నడుమా నేను లేను. నా చుట్టూ పొగమంచు లాంటి ఆకారాలూ కదలటం లేదు. అతి శ్రద్ధగా అందంగా ఆధునాతనంగా తీర్చిదిద్దిన నా పడగదిలో మంచం మీద ముసుగుతన్ని పడుకొని వున్నాను. అంచేత ఇది నిస్సందేహంగా కలేననుకొన్నాను.

"పిచ్చివాడా! ఇంకా నీకు అనుమానంగా వుందా" అంది దయ్యం. "ఇది అబద్ధం. పచ్చి అబద్ధం. నేను నా అంతటివాణ్ణి దెయ్యం రావడం ఏమిటి? నేను నమ్మను" అని గట్టిగా కేకలువేస్తూ లేచిపోయి నన్ను నేను గిల్లుకొని చూసుకున్నాను. మంట పుట్టింది. నే చచ్చిపోతే, నేను దయ్యాన్నైతే నాకెందుకు మంట పుడుతుంది.

నా అరుపులు విని అమ్మలేచి "ఏం నాన్నా ఏమైనా పీడకల వచ్చిందా" అని అడిగింది.

"అబ్బే లేదమ్మా... ఏం లేదు" అన్నాను కంగారుపడుతూ.

పకాల్న నవ్వింది దయ్యం. మూర్ఖుడా ఇప్పుడు నువ్వు నిజంగా బతికుండి వుంటే ఇలా మీ అమ్మకి అబద్ధం ఎందుకు చెప్పేవాడివి' అంది వెటకారంగా.

దెయ్యానికేమీ సమాధానం చెప్పకుండా మొహం కడుక్కోవడానికి బయటికి నడిచాను.

దెయ్యం నాతోపాటూ మొహం కడుక్కొంది. నే చేసిన ప్రతిపనీ అదికూడా చేసింది. కాఫీ తాగుతుంటే కాఫీ కప్పులో కత్తిలా కన్పించి వెక్కిరించింది. 'ఇంకా అనుమానంగా వుందా"

కోపంతో కప్పు గిరాటువేశాను. 'ఏమైందిరా?' అంటూ వచ్చింది అమ్మ.

"ఏం కాలేదు కప్పు జారిపోయింది"

"చూడు చూడు. నువ్వు జీవించి వుంటే ఇలా చెప్పేవాడివికావు' అంది దెయ్యం.

"షటప్" అన్నాను.

అమ్మ నాకు పిచ్చిపట్టిందేమోనన్నట్టుగా నాకేసి భయంభయంగా చూస్తూ పగిలిన గాజు ముక్కల్ని ఏరసాగింది.

ఆఫీస్ రూములోకెళ్ళి ఆ రోజు వున్న కేసుల తాలూకు ఫైళ్ళు తిరగెయ్యసాగాను. ఫైళ్ళు తిరగేస్తున్నాననుమాటేగాని నా దృష్టి అంతా దెయ్యం అన్న మాటల మీదే వుంది. "నేను నిజంగానే చచ్చిపోయానా! ఇదంతా మనుషులు నివసిస్తున్న ప్రపంచం కాదా! దయ్యాలూ, భూతాలూ ఉండేలోకమా! అని తరచితరచి నన్ను నేను ప్రశ్నించుకుంటున్నాను. నా ఆలోచనల్ని చదివేసినట్టుగా.

"ఇవ్వాల్టి రోజు నిన్ను నీవు గమనిస్తే చాలు నువ్వు మిగల్లేదని తేలిపోతుంది. ఏమంటావు" అని అడిగింది దెయ్యం.

"సరే అలాగే చేద్దాం" అన్నాను.

అమ్మ ఏదో స్వీట్ తయారుచేసి బయటునుండి కేకులు తెప్పించింది. నీ ఫ్రెండ్స్‌ని పిలవరా" అంది.

"ఎందుకూ" అన్నాను.

"ఇవాళ నీ పుట్టిన రోజు కదా! ఫైళ్ళు ముందేసుకుని ఒళ్ళు మర్చి పోతే ఎలారా!"

"ఇవాళ నువ్వు చచ్చిన రోజు" అంది దెయ్యం.

"నాకిష్టం లేదమ్మా"

"మరి ఇవన్నీ ఎవరికోసం చేసినట్లు"

ఒకసారి వీరిలా అన్నారు



కళాకారుడిలో హాస్యాన్ని కోరం. అసలు 'హాస్యం' కళాజీవికి విరుద్ధమైన లక్షణంగా ఎంచే సంప్రదాయం లేకపోలేదు. నా చిన్నప్పుడు కళాకారుడిని గురించి ఒక అభిప్రాయం ప్రచారంలో ఉండేది. అతను సీరియస్‌గా ఏదో బాధతో కుంగిపోయిన వాడిలా విషాదంతో, బరువుతో, పరధ్యానంతో ఉన్నట్లు కనపడాలి. జుట్టు బాగా ఎదిగి మెడ వెనక గిరజాలు జారాలి. క్రాపింగ్ దువ్వుకో కూడదు. ఓవేళ దువ్వుకున్నా కాస్త రేపేసుకోవాలి. మతిమరుపు అతని ప్రధాన లక్షణం, వ్యవహార జ్ఞానం ఉండకూడదు. సరిగ్గా తిండి తినడు. మరో జగత్తులో విహరించాలి. వార్ధక్యం ఏమిటో తెలియక ముందే ఆత్మహత్య చేసుకోవాలి కోరిన ప్రేయసిని పొందలేక.. ఇలాంటి భావాలుండేవి... ఇదొక వెర్రి...

—బుచ్చిబాబు

"నిన్ను ఎవరు వేయమన్నారు"

అమ్మ కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"బొత్తిగా పెద్దంతరం చిన్నంతరం లేకుండా పోతోంది" అంటూ లోపలికి వెళ్ళి పోయింది.

ఏమిటో ఈ రోజంతా అదోలా వుంది. మధ్యన ఈ దయ్యం గొడవ ఒకటి. ఈ దెయ్యం నిజంగానే వుంటే దాని మాటలు అమ్మక్కూడా వినిపించాలి కదా!

"నువ్వే దయ్యానివని చెబితే అర్థం కావడం లేదు" అని కసురుకుంది దయ్యం.

"ఆ సంగతేదో సాయంత్రానికికల్లా తేల్చుకుందాం" అని లేచి కోర్టుకు వెళ్ళడానికి తయారు కాసాగేను. స్నానం చేసి తల దువ్వుకొని పౌడర్ వేసుకుంటుండగా అద్దంలో దెయ్యం కనిపించి "నువ్వు నువ్వుగా వుండడానికి పౌడర్ లెందుకు" అని అడిగింది. పౌడర్ అద్దిన ముఖం పొగతో కప్పబడినట్లుగా కన్పించింది. చటుక్కున అద్దం కిందపెట్టి తుండు తీసుకుని నా మొహం తుడుచుకున్నాను.

దెయ్యం నామీద తన మొదటి విజయం ప్రకటించి వికటాట్టహాసం చేసింది. ఏ పరిస్థితుల్లోనూ నేను ఓడిపోను. ఓడిపోను కాక ఓడిపోను అనుకుంటూ కోర్టుకు బయలుదేరాను.

హాస్పిటల్ గేట్ దగ్గర సూర్యారావు కన్పించాడు. ఎవరో టాక్సీ వాళ్ళతో బేరం చేస్తున్నాడు" హలో సూర్యారావ్! బాగున్నావా?" అని పలకరించాను.

"బాగున్నాను-బాగున్నాను.." అన్నాడు సూర్యారావు.

"హాస్పిటల్‌కి వచ్చిన వాణ్ణి పట్టుకొని బాగున్నావా" అని అనడమేమిటి. బాగుంటే హాస్పిటల్‌కి ఎందుకు వస్తాడు. వెధవ పలకరింపు నువ్వూ. ఏదో కాజువల్‌గా పలకరించాలని పలకరించడం తప్ప నీకు అతని బాగోగులతో ఏ మాత్రం పట్టింపు లేదు" అంది దెయ్యం.

చటుక్కున వెనక్కు వెళ్ళి "ఏమిటోయ్ సూర్యారావ్ ఇక్కడున్నావేమిటి" అని అడిగాను.

సూర్యారావు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. "మా అమ్మ పోయిందోయి" అన్నాడు. ఆ తరువాత అతను ఏదో చెప్పాలని ప్రయత్నం చేశాడు కానీ దుఃఖంతో అతని గొంతు పూడుకు పోవడంతో మాట్లాడ లేక పోయాడు.

"బతికున్న వాళ్ళు అంటూ ఎవరూ లేరు. అందుకని పోయిన వారిని గురించి బాధ పడొద్దని చెప్పు" అంది దెయ్యం.

"ఛీ! నోర్ముయ్. సమయమూ సందర్భమూ మంచీ చెడ్డా అంటూ ఏమి లేదా నీకు" అని విసుక్కున్నాను దెయ్యాన్ని.

కోర్ట్ హాల్లోకి ఇంకా జడ్జిగారు రాలేదు. హాలు పార్టీలతోటీ, ప్లీడర్లతోటీ కిటకిట లాడుతోంది. పదిన్నర కాగానే గంట మోగింది. బంట్రోతు కోర్ట్ హాల్లోకి సీరియస్‌గా వచ్చాడు. అతన్ని చూడగానే అతని వెనకే జడ్జిగారు వస్తున్నారనుకొని చటుక్కున లేచి యాంత్రికంగా దండం పెట్టాను. నేను అనుకొన్నట్టుగా బంట్రోతు వెనక జడ్జిగారు రాలేదు. అతనే ఏదో పనిమీద వచ్చి జడ్జిగారి టేబిల్ సర్దివెళ్ళాడు. అనవసరంగా జడ్జిగారనుకొని బంట్రోతుకు నమస్కారం పెట్టినందుకు సిగ్గుపడి నన్ను ఎవరైనా గమనించారేమోనని చుట్టూ చూశాను. మిగతా ప్లీడర్లు, వాళ్ళని చూసి పార్టీలు అదేపని చేసినట్టున్నారు. అంచేత మేమంతా ఒకర్ని చూసి ఒకరు సిగ్గుపడాల్సిన అవసరం లేదనుకొని దర్జాగా ధీమాగా కూర్చున్నాం.

"ఇప్పటికైనా అర్థం అయిందా? నువు ఒక్కడివే కాక మీరంతాకూడా దెయ్యాలేనన్న సంగతి" అంది దయ్యం.

"గొడవ చెయ్యకు. జడ్జిగారొస్తారు"

"రానీయ్! ఆయనా మీలాంటి దెయ్యమేకదా! నాకేం భయం" అందా దెయ్యం. ఇంతలో గౌను నిండా కప్పుకుంటూ రెక్కలు ముడుచుకున్న పింతపక్షిలా జడ్జిగారు కోర్టు హాల్లోకి అడుగు పెట్టారు.

మరోసారి నేనూ, నాతోపాటు మిగతా ప్లీడర్లంతా లేచి నిల్చొని ఆయనకి భక్తిశ్రద్ధలతో దండం పెట్టాం. ప్రతినమస్కారం చేసి కూర్చున్నారాయన.

ఇవాళ ఆయన దగ్గర నాకు ఒక మంచి కేసే వుంది. ఈ కేసు నా భవిష్యత్తునే మార్చెయ్యవచ్చు. ఎలాగైనా ఈ కేసులో మా పార్టీకి కావల్సిన ఆర్డర్ సంపాదించాలి. సంపాదిస్తానన్న విశ్వాసంకూడా నాకు వుంది. ఈ జడ్జిగారు నాకు బాగా తెలిసిన వారు. మార్నింగ్ వాక్‌కి వెళ్ళినప్పుడల్లా నాకు కలుస్తారు. ఆయనతోపాటు నడుస్తూ, ఆయనతోపాటు పరుగెత్తుతూ ఆయనతో అనేక విషయాలు మాట్లాడుతుంటాను. ఆయనకూ నాకూ ఏ విషయంలోనూ విభేదం లేదు. సుమారుగా అన్ని విషయాల్లోనూ ఇద్దరివీ ఒకటే అభిప్రాయాలు. నా ఆలోచనలకి బ్రేక్ వేస్తూ "నీకు తెలుసా" అని అడిగింది దెయ్యం.

"ఏ విషయం" అన్నాను.

"ఇదివరకు పదవిలో వున్న రిటైర్డ్ జడ్జి ఆదిశేషయ్యగారు గుర్తున్నారనుకుంటాను. అదే అప్పుడప్పుడూ నీవూ నీతోటి ప్లీడర్లు ఇద్దరు ముగ్గురు ఆయన మన్ననలు పొందడానికి ఆయనతోపాటు మార్నింగ్ వాక్ చేసేవారు. ఆయన ఇప్పుడు మార్నింగ్ వాక్ మానేశారు" అని చెప్పింది దెయ్యం.

"ఏం"

"ఇంకా ఏముంది. పదవి పోగానే సీరు ఆయనలో వాకింగ్, రన్నింగూ మానేశారు. ఇంకా ఇప్పుడు తెల్లరగట్ట ఇల్లు వదిలి బయటకి వెడితే వాటు-కుక్కలు వెంటబడుతున్నాయట" అంది దెయ్యం.

నా చెంప మీద ఎవరో ఛెళ్ళున చరిచినట్లైంది. ఈ దెయ్యం నన్నూ నా తోటి ప్లీడర్లని కుక్కలకంటే హీనం చేసింది. అయితే ఇది అన్న మాటల్లో పూర్తిగా అబద్ధం లేదు. అంతకు ముందున్న జడ్జిగారు మార్నింగ్ వాక్కి ఇందిరాపార్క్‌కి వస్తున్నారని తెలిసే నేను కూడా ఇందిరా పార్క్‌కి వెళ్ళి ఆయనతోపాటు మార్నింగ్ వాక్ చేసేవాణ్ణి. ఇప్పుడొచ్చిన ఈ కొత్త జడ్జిగారు టాంక్‌బండ్ మీద మార్నింగ్ వాక్ చేస్తున్నారని తెలిసి ఇందిరాపార్క్ నించి నా మార్నింగ్‌వాక్ టాంక్ బండ్ మీదికి మార్చేశాను.

"అంతేకాదు అపుడు ఆయనతో అన్ని విషయాల్లోనూ ఏకీభవించే వాడివి. ఇపుడు అందుకు పూర్తి భిన్నంగా మాట్లాడుతున్న ఈయనతో కూడా ఏకీభవిస్తున్నావ్" అంది దెయ్యం.

"ఏం చేస్తాం యథా జడ్జి తథా ప్లీడర్లూ అన్నట్టుగా వుంటే తప్ప మాకు నెగ్గదు కదా" అన్నాను.

"అందుకే నువు లేవు అంటున్నాను నేను" అని జెండా ఎగరేసింది దెయ్యం.

"ఎస్ మిస్టర్ రావ్" అన్నారు జడ్జి గారు నన్ను ఉద్దేశించి.

"అయామ్ సారీ మై లార్డ్" అంటూ కంగారుగా లేచి నిల్చొని నా ఫైల్ తెరిచి ఆర్గ్యుమెంట్ మొదలుపెట్టాను. మాటిమాటికీ మైలార్డ్, మైలార్డ్ అంటూ జడ్జి గార్ని తెగ ప్లీజ్ చేశాను. నా వాదన విన్న తరువాత జడ్జిగారు కేసు మర్నాటికి వాయిదా వేశారు.

కూర్చొని ఫైల్ మూసి తాడుతో కడుతుండగా "జడ్జిగార్ని మైలార్డ్ అనాల్సిన అవసరం లేకపోయినా నువ్వెందుకు అలా సంబోధించావ్" అని అడిగింది దెయ్యం.

"అందరూ అన్నప్పుడు నేను అనకపోతే బాగుండదని"

"అబద్ధం. మీరు మహాప్రభో, మహాప్రభో అదే మైలార్డ్‌కి తెలుగు మాట-అంటూ ఆయన కాళ్ళు కడిగినంత మర్యాద చేసి వీపుగోకి సంతానందం కలిగించి, ఆయన తల్లో పేలు తీసినంత మోహర్బానీ చేసి ఆయన్నాయన దేముడనుకునేలా చేసి మీకు అనుకూలమైన తీర్పులు పొందుతున్నారు. నిజానికాయన దేవుడు కాదుగదా పచ్చి నెత్తురు తాగే మీలాంటి దెయ్యమే" అంది దయ్యం ఆవేశంగా.

"నిజమే. ఈ జడ్జిలకి పార్టీల సుఖదుఃఖాలతో సంబంధం లేకుండా పోతోంది. న్యాయం, ధర్మం, చట్టం, ఉప్పూ, నిప్పూ లేకుండా పోయి వాళ్ళే సర్వజ్ఞులనుకునే దశకి వచ్చారు. అందుకనే ఇలా నాలాంటి ప్లీడర్లంతా జడ్జిలని ప్లీజ్ చెయ్యడమే లక్ష్యంగా పెట్టుకోవాల్సి వచ్చింది"

"కాదు మీరంతా సత్యాసత్యాంతో సంబంధం లేకుండా మీరు తీసుకున్న కేసు ఎలాగైనా గెలవాలను కుంటారు కాబట్టి జడ్జీలు అలా తయారవుతున్నా రు. ఇందులో ఇద్దరి పాత్రా వుంది అంది దయ్యం నా ఆలోచనలు చదివేసినట్టుగా దెబ్బమీద దెబ్బ కొట్టినట్టుగా. దెయ్యం చేతిలో నేను ఓడిపోతు న్నాను. సాయంత్రం ఇంటికొచ్చేసరికి ఇంట్లో చాలామంది క్లయింట్స్ వున్నారు.

"సుబ్బయ్యగారూ! ఇవాళ మీకేసులో బ్రహ్మాం డమైన ఆర్గ్యుమెంట్స్ జరిగాయి" అని అక్కడ వున్న ఒక క్లయింట్‌ని ఉద్దేశించి చెప్పాను.

"అయితే మనకి ఆర్డర్స్ వచ్చేసినట్లే రేపొద్దున కల్లా ఏ సంగతీ తేలిపోతుంది. మీరు ఏమీ కంగారు పడకండి" అని చెప్పాను. సుబ్బయ్యగారి మొహంలో ఆర్డర్స్ రాకపోయే ప్రమాదం కూడా వుంది కదా నన్న అనుమానం ద్యోతకమైంది.

సుబ్బయ్యగారు అనుమానంగానే లేచి "రేపు కలుస్తానండీ" అని చెప్పి వెళ్ళి పోయారు.

కొత్తగా వచ్చిన క్లయింట్‌లు నన్ను వీరుణ్ణి చూసినట్టుగా చూశారు.

"నే చెప్పలేదూ-మన ప్లీడరు గారికి తిరుగు లేదని" అన్నాడు రాఘవులు. రాఘవులు నాకు కేసు లు తెచ్చి కమీషన్ తీసుకుంటాడు.

ఏంటి రాఘవులు 'గారూ-బాగున్నారా చాన్నా ళ్ళైంది మిమ్మల్ని చూసి" అని పలకరించాను.

"బాగున్నాను సార్. మీరు బాగున్నారా.. ఏంటి బాబా విశేషాలు" అన్నాడతను.

"అన్నట్టు రాఘవులు గారూ దిబ్బలపాడు భూముల కేసు మన వేపు అయింది" అని చెప్పాను.

"కేసు మీరు పట్టాక అనుమానమేటండీ. ఏదో బీదముండాకొడుకులు మీ పేరు చెప్పుకుని భూమి మన్నుకు బ్రతుకుతారు" అని "చూశారా మన ప్లీడరు గారి ప్రతిభ అన్నట్టుగా ప్రక్కన వున్న కొత్త పార్టీల కేసి గర్వంగా చూశాడు రాఘవులు.

"దిబ్బలపాడు వూరే లేనప్పుడు ఆ వూరూ, దాని తాలూకు కేసు ఏమిటి? అంతా అబద్ధం. పచ్చి అబద్ధం ఫార్స్ డ్రామా" అని అరిచింది దెయ్యం.

"పత్ ఊరుకో. బ్రతుకుతెరువు కోసం నానా తంటాలు పడాలి. నా గొప్పతనం నే చాటుకోంటే తప్ప నా దగ్గరకి పార్టీలెవరూ రారు."

"అయితే లేని కేసులు కల్పించి పార్టీల్ని మధ్య పెట్టడమే నీ గొప్పదనమా" అంది దెయ్యం.

దెయ్యానికి నేను సమాధానం చెప్పదలుచుకోలే దు. దాని వాదన ప్రకారం నేను నేనుగా బ్రతకాలంటే సుబ్బయ్య గార్కి "నే చెయ్యాల్సింది చేసేశాను. ఆ పైన జడ్జిగారి ఇష్టం" అనాల్సింది. అలా అంటే సుబ్బయ్య గారి సంగతలా వుంచి ఏగతా పార్టీలు కూడా నాతో కేసులు చేయించుకోడం మానేస్తారు.

"ఇప్పటికైనా ఒప్పుకుంటావా" అంది దయ్యం.

"ఒప్పుకోను. ఇంకా టైం వుందిగా" అన్నాను.

రాఘవులు తీసుకొచ్చిన వాళ్ళు కేసునాకప్పగించి ఫీజులిచ్చి "బాబూ మమ్మల్ని నీట ముంచినా పాల ముంచినా అంతా మీదే భారం" అని కంట తడి పెట్టి కాళ్ళు పట్టుకున్నారు.

"మా వాడు తీసుకున్న కేసు ఇంతవరకూ పో లేదు. మీరేమీ భయపడకండి" అప్పుడే అక్కడికి వచ్చి నా బర్త్‌డే స్వీట్స్ అందరికీ పంచుతున్న మా అమ్మ కల్పించుకొని అంది.

"పిండాకూడు, పిండాకూడు" అంటూ గొణిగింది దయ్యం. అందరూ నన్ను అభినందించి నా అంత మంచివాడు లేడని నా అంతటివాణ్ణి నేనేనని పొగిడివెళ్ళారు.

ఆఫీసులో పనిపూర్తి చేసుకుని ఫోంచేసి ఏదో పుస్తకం తీసుకొని పడగ్గదిలోకి అడుగుపెట్టగానే "ఓడి పోయావు, చిత్తుగా ఓడి పోయావు. నీ పుత్త దయ్యానివి. పచ్చి నెత్తురు తాగే దయ్యానివి. నువ్వు నేనే" అని వికటాట్టహాసం చేసింది దయ్యం.

"అడుగడుగునా ఓడిపోతున్న నేను ఇంకా వున్నానా" అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను.

'పోయావు! భూమ్మీద పడ్డంతోటే పోయావ్' తిరిగి అంది దయ్యం. పగలంతా దెయ్యం నన్ను నిలువునా ఆవహించింది. అలసటతో నిద్రలోకి జారుకుంటున్నాను.

ఎవరో వచ్చి లేపినట్టుగా అకస్మాత్తుగా మెలకువ వచ్చింది. భయంతో నా గుండెలు దడ దడ కొట్టుకుంటున్నాయి. లేదు-నే చచ్చిపోలేదు. నే దయ్యాన్నై పోలేదు" అనుకొన్నాను.

దయ్యం వెక్కిరింతగా నవ్వింది. నేను దయ్యాన్న

యితే నాలో ఇంకా నేనేమిటి" అనుకున్నాను.

పగలంతా నీవు ఎక్కడున్నావ్ నీలోని ఆ నేను ఏమైంది. ఇంకా అనుమానంగా ఉంటే రేపు పొద్దున్నే నీకు నువ్వు ఎక్కడున్నావో చూసుకో" అంది దయ్యం.

నెమ్మదిగా నిద్రలోకి జారుకున్నాను.

తెల్లవారేసరికి మా కిటికీ క్రింద రోడ్డు మీద రొద పెడుతూ పరిగెడుతున్న వాహనాలు నా గుండెల్లో భయంకరమైన అలజడిని రేపేయి. అక్క డేదో మహానదిలో ఇనుము కరిగి సల సల కాగుతూ రెండు వేపులా ప్రవహిస్తున్నట్లు భీకరంగా శబ్దం చేస్తూ ప్రవహిస్తోంది రోడ్డు.


మొహం కడుక్కొని స్నానం చేసి కేసులు చూసుకొని నా దైనందిన జీవితాన్ని ప్రారంభించడా నికి క్రిందికి దిగాను. కింద నదిలోకి అడుగు పెట్టగానే నాకు తెలియకుండా విద్యుత్ శ్మశానానికి నన్ను నేను అర్పించుకొన్నట్టుగా నా కాళ్ళు చేతు లూ, నా మొహం , నా సమస్త అవయవాలూ కరిగి ప్రవహిస్తున్నాయి.


ఇదొక రాఖీ విషాదం

గుల్జార్‌ని వివాహం చేసుకోక ముందే 'రాఖీ' వివాహిత. అత్యంత పేద కుటుంబంలో పుట్టి, పెరిగి ఒం టరితనంతో మనస్సు విప్పి చెప్పుకునేం దుకు స్నేహితులు లేక ఆమె ఎప్పుడూ విచారంగా ఉండేది.

16 ఏళ్ళ వయస్సప్పుడే ఆమె అజయ్ బిస్వాస్‌ను వివాహం చేసుకొని ఇంట్లోంచి ఇవతలకి వచ్చింది. ఇం తగా ఆమె బాధపడినా అజయ్‌ని విడిచి వెళ్ళిపో అనుకోలేదట. అజయే తనని అతని నుంచి నిర్దాక్షిణ్యం గా త్రోసివేశాడని అంటుంది.

చేతిలో చిల్లిగవ్వ లేకుండా, ఒక్క సూట్ కేసుతో మాత్రమే ఇవతలకి వచ్చిన ఆమెకి శ్రీమతి చందా ఉస్ మాన్, ఆమె భర్త ఆశ్రయం ఇచ్చారు. శ్రీ సత్యన్ బోస్ 'జీవన్‌మృత్యు' అనే పిక్చర్‌లో అవకాశం ఇవ్వడంతో 'రాఖీ' నటి అయింది. ఆ తర్వాత ఆమె గుల్జార్‌ను రెండో వివాహం చేసు కుంది. గుల్జార్‌ను వివాహం చేసుకొనే నాటికే రాఖీ మంచినటిగా పేరు తెచ్చుకుంది. అయితే గుల్జార్ చెప్పి నట్టుగా తన నటనా జీవితానికి స్వస్తి చెప్పి అతనిని వివాహం చేసుకుంది. పెళ్ళిచేసుకున్నా అతను ఇష్టమైనప్పు డు ఇంటికి రావటం, కొంత సేపు ఉండటం చేయడంతో ఆమె మరల ఒంటరితనంతో బాధపడటం అది మానసికంగా, శారీరకంగా ఆమెని క్రుం గదీసింది. దాంతో వీరిద్దరి మధ్య మన స్పర్థలు మొదలై చిలికి చిలికి గాలివాన అయినట్లు వాళ్ళిద్దరూ విడిపోయే వరకు వచ్చింది. ఇప్పుడామె తన ఇంటి లో ఒకర్తే ఉంటుంది. ఆ ఇంటికి 'ముక్తాంగన్' (ముక్తిపొందిన స్త్రీ) అని పేరు పెట్టింది.





ఇమ్రాన్‌ఖాన్ నగ్న చిత్రం

సినీతారలతో క్రికెట్ ఆటగాళ్ళ ప్రేమాయణాలు, పెళ్ళి గాలి వార్తలు చాలా మామూలైపోయాయి. ఇట్లాం టి సమయంలో ఒక చిత్రకారిణిలో క్రికెట్ ఆటగాడు ఇమ్రాన్‌ఖాన్ నడి పిన ప్రేమవ్యవహారం బహుశా ఆయన అభిమానులకు కూడా అంతగా ఆసక్తిని రేకెత్తించి ఉండదు.

జీనత్ అమన్ తర్వాత ఇమ్రాన్‌ఖాన్ అంత సీరియస్‌గా వలచిన అమ్మాయి, పేరు ప్రతిభలు కల బ్రిటిష్ చిత్ర కారిణి ఎమ్మా సార్జెంట్. ఇమ్రాన్ ఖాన్ ఎమ్మాతో దాదాపు నాలుగు సంవత్సరాల పాటు కలిసి జీవించాడు. అందరూ వారి పెళ్ళి ఖాయంగా జరు గుతుందనుకున్నారు.

గత ఏడాది ప్రారంభంలో ఎమ్మా గీసిన చిత్రాల ప్రదర్శన కూడా వారి గాఢమైన ప్రేమకు సాక్ష్యంగా నిలి చింది. ఆ ప్రదర్శన పెద్దసంచలనాన్ని కలిగించింది. కారణం ఎగ్నివ్స్ గ్యాల రీలో ప్రదర్శనకు పెట్టిన చిత్రాల్లో పదమూడుకు పైగా ఇమ్రాన్‌ను వేసిన వేనట. అయితే వాటన్నిటికంటే భిన్న మైన ఇమ్రాన్ పెయింటింగ్ మాత్రం ఆ ప్రదర్శనలో కనిపించలేదు. అదే ఇమ్రాన్‌ఖాన్‌ను ఎమ్మా నగ్నంగా గీసిన చిత్రం.

అయితే ప్రదర్శనకు కొద్దిరోజుల ముందే అందరూ ఊహించడానికి భిన్నంగా (ఊహించనట్టుగా) వారి నాలుగుసంవత్సరాల పరిచయానికి ఫుల్‌స్టాప్ పడింది.

శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ

ముచ్చట్లు గుర్తుకొస్తాయి. విమర్శకులకు

ఆయన మృదువైన 'పలకరింపు' గుర్తు

అభిమానించే వాళ్ళందరికీ 'ఆంధ్రజ్యోతి'



Watch dogs of

ప్ర. సాహితీ ప్రక్రియలు వ్యాపారమయ్యాయా?

జః కొన్ని సాహితీ ప్రక్రియలు కొంతవరకు వ్యాపార పరమవడంవల్ల లాభం ఉంది. ఎందుకంటే మనకు కావలసిన రచనలను వాటి 'నీడలో' వేసుకోవచ్చు. వ్యాపార పరమవడం తప్పదు. దాన్ని నిరోధించలేం కూడా.

కొంచెం గతంలోకెళ్తే ఆంధ్రపత్రిక అప్పట్లో అయిదు వేల

పాలమ్మాలంటే ఇల్లిల్లూ తిరగాలి. కల్లు తాగాలంటే అందరూ అక్కడికే వెళ్ళాలి. వ్యాపార సాహిత్యానికి అది కాని దానికి తేడా ఇదే!

కాపీలమ్మేది. దానిక్కారణం సినిమా కవర్ పేజీ ఉండడమే అప్పటికది వ్యాపారం. మంచి రచనలు రావడానికి రచయితలు; ప్రచురణకర్తలు, వెరసి 'బుక్ మార్కెట్' మధ్య ఒక అవగాహన ఉండాలి. విలువలూ ఉండాలి. మనం బాగా ఆలోచిస్తే పాప్యులర్ లిటరేచర్, వ్యాపార సాహిత్యం, ఇది కానిదెప్పుడూ పర్సంటేజ్ తక్కువే. కబీర్ చెప్పినట్లుగా—

'పాలమ్మాలంటే ఇంటింటికీ తిరగాలి. కల్లు తాగాలంటే అందరూ అక్కడికే వెళ్ళాలి.'

ప్ర. వర్తమాన సాహిత్యంలో 'మంచి—చెడు'ల కొలబద్దకు మీ నిర్వచనం?

జః ఇది 'రిలేటివ్ టర్మ్' వర్గ ప్రయోజనాలను గురించి ఒకరికి మంచి అయింది. వేరొకరికి చెడు. పెట్టుబడీదారుడికి మంచి. కార్మికుడికి చెడు. సాహిత్యంలోకి మనం నిజంగా ప్రవేశించినపుడు, వాస్తవాలే పరగణించాలి కాని ఈ వర్గభేదాలు అంత సిన్సియర్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. అలా మంచీ చెడూ నిర్ణయంకావు. ఉదాహరణకు 'వసంతసేన' తీసుకోండి... అందులో చారుదత్తుడు మంచివాడే. అతను వ్యాపారం కూడా చేసేవాడు. రావిశాస్త్రిగారు చెప్పినట్లు 'ఏ చెడు ఏ మంచికి హాని చేస్తుందో, ఏ మంచి ఏ చెడుకి ఉపకారం చేస్తుందో'నన్న స్పృహ రచయితకు ప్రధానంగా ఉండాలి.

ప్ర: తెలుగు కవుల్లో స్తబ్దత ఉందని, ఆ స్తబ్దత కవిత్వంలో కూడా చోటుచేసుకుందని కొందరి వాదన....

జః కవిత్వంలో స్తబ్దత లేదు. తెలుగులో కవిత్వమే బాగుంది. అలాగే తెలుగు కవిత్వమ్మీద ఇతర దేశ, భాషల ఛాయల గురించి అంటారా.. దీనికి నేనోమాట చెప్పనా? 'మహాభారతం అనువాదమే కదా.. అందువల్ల అనుకరణ తప్పలేదు. ఆ అనుకరణ వల్ల మరో శ్రీశ్రీ, మరో కొడవటిగంటి, మరో కాళీపట్నం రామారావు లాంటివాళ్ళ వస్తారు. మనం వాళ్ళందర్నీ ప్రస్తుతం 'ఎన్టీఆర్'ని ఫాలో అయినట్టు ఫాలో అయిపోతాం....

ప్ర: పాప్యులర్ సాహిత్యమ్మీద, పాప్యులర్ రైటర్స్‌మీద మీ కామెంట్?

జః పాప్యులర్ రైటింగ్ కూడా కష్టమే. పెద్ద రచనలు చెయ్యడం చాలా కష్టంతో కూడుకున్న పని. ఒక మంచి రచన చెయ్యడానికి పట్టే సమయమే దానికీ పడుతుందండీ.. దానిక్కూడా ఎంతో సాధన అవసరం మరి... యద్దనపూడిగారు రాసిన "సెక్రటరీ"ని రాయమనండి చూద్దాం. అంచేత మనం "పాప్యులర్ రచయితల్ని చెడుగా చూడడం మానేయాలి. ఎందుకంటే మనం హోటల్‌కో, ఇంకో చోటుకో వెళ్లామనుకోండి. బిల్లిచ్చే వాడెవడండీ... అతడే పాప్యులర్ రైటర్... అంచేత వారిక్కూడా ఓ స్థానమివ్వాలి మరి...

ప్ర: పాప్యులారిటీకి, సాంఘిక ప్రయోజనానికి మధ్య సంబంధం

అనగానే రచయితలకు 'నీలి' కథ గుర్తుకొస్తుంది. సాహిత్యాభిమానులకు 'ఇల్లాలి'
'శ్రీ శ్రీ సిద్ధాంత వ్యాసమ్మీద' ఆయన విమర్శ గుర్తుకొస్తుంది. స్నేహితులకు
కొస్తుంది. శత్రువులకు ఆయన 'కలంపోటు' గుర్తుకొస్తుంది. వెరసి ఆయన్ని
వారపత్రిక గుర్తుకొస్తుంది— ఆ, మన 'పురాణం' గారితో కాసేపు....

ఉందంటారా?

జ: పాప్యులారిటీగానీ, సాంఘిక ప్రయోజనంగానీ విడిగా లేవండీ.. ఉండకూడదు కూడా...

అప్పట్లో మహాకవి గురజాడ అప్పారావు పంతులుగారు, కొడవటిగంటి కుటుంబరావుగారి గురువుగారు (వారి పేరు జ్ఞాపకం రావడం లేదండీ) ఒక పత్రిక పెట్టాలని తీవ్రంగా ఆలోచించారు. ఆ పత్రిక స్త్రీ బాల వృద్ధాదులకు ఉపకరించే విధంగా, వ్యావహారిక భాషలో ఉండాలని, కథలు, వ్యాసాలు, క్రీడలు విషయాల్తో పూర్తిగా, సమగ్రంగా ఉండాలని గురజాడ వారు అప్పుడే ప్లాన్ చేశారు. కానీ కుటుంబరావుగారి గురువుగారు దానిని వ్యతిరేకించారు. ఇదెందుకు చెప్తున్నానంటే పాప్యులారిటీ, సాంఘిక ప్రయోజనం విడిగా లేవని

తర్వాత మధ్య తరగతి ప్రజలకోసం, మధ్య తరగతి రచయితలు, ప్రతిభావంతులు రాశారు. రచయిత్రుల యుగం వచ్చింది. సుమారు ఇరవై ఐదు, ముప్పై ఏళ్ళవారు సాహిత్యంపై దాడి చేశారు. బాగా రాసినవారు నిలదొక్కుకున్నారు. రచయిత్రుల గురించి చెప్పుకోవా

ఇంటర్వ్యూ: దాట్ల నారాయణమూర్తిరాజు

లనుకుంటే పురుషులకు తెలియని విషయాలు, సందర్భాలు, కోణాలు నిర్భయంగా, నిర్మొహమాటంగా చెప్పారు. అయితే ఆ తర్వాత 'సెమీ లిటరేట్' పాఠకులు, రచయితలు ఏర్పడ్డారు. సాంసారిక ఇతివృత్తాలు ప్రపంచ సాహిత్యంలో పోషణ, ఆదరణ సంపాదించుకున్నాయి. ఆ 'సెమీ లిటరేచర్ (కాన్వెంట్ చదువుల వ్యవహారం)

Current Literature

చెప్పడానికే.

ప్ర: మారుతున్న విలువలపై సాహిత్య స్పందన గురించి తెలియజేస్తారా?

జ: జీవితం మారినంత వేగంగా సాహిత్యం మారదు. రాజకీయాలైనా అంతే. కమ్యూనిస్టుల సిద్ధాంతాలు మారవు. ఒక మార్పు కొంచెం స్థిరపడ్డాక అది సాహిత్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు ప్రస్తుతం వరకట్న సమస్య తీవ్రంగా ఉంది. సాహిత్యంలో ఆ సమస్య వచ్చిపోయింది. ఇలాగే అంతానూ. ఇదే పెద్ద ట్రాజెడీ.

ప్ర: ఇప్పుడొస్తున్న రచనలన్నీ 'కల్తీ'యే మేధావులంటున్నారు. నిజమేనా! ముఖ్యంగా నవలలు....?

జ: ఇటీవలి కాలంలో దాదాపు చాలా పత్రికలు (ఏవో కొన్ని మినహాయించి రచయితలు, కొత్తకోసం పరుగులెత్తి కల్తీ రచనలు చేస్తున్నారు. మాటవరుసకి సినిమా కథలన్నీ కల్తీయేకదా! పౌరాణికాలు, చారిత్రకాలు, అవీ కల్తీయే టీ.వీ కూడా కల్తీయే. (ఆ కల్తీని కొంతవరకు సహించాలి) అమెరికన్ వ్యాపార రచయితల నవలలు సినిమాలు చూసి, దానికి ఇన్వెస్టిగేటివ్ రచనలని ముసుగువేసి, వాటిని యధాయధంగానో, వంకరటింకరగానో, ఇంగ్లీషు పదాల్తో సహా ప్రయోగించి, కల్తీభాష రాస్తున్నారు. దీనికి పాఠకులు కూడా పెరుగుతున్నారు. ఇవి మేమే రాయిస్తున్నామని కొందరంటున్నారు. దీనికి పాఠకుల మద్దతు కూడా చాలా ఉంది. కారణం పాఠకుల స్థాయిలో మార్పు వచ్చింది. దీనినే 'దిగజారడం' అని కొందరంటారు. ఒకప్పుడు పండితుల్ని, కవుల్ని, సమకాలీన పెద్దల్ని, మెప్పించడానికి రాసేవారు.

స్వాతంత్ర్యానంతరం నలభై ఏళ్ళ తర్వాత మన ప్రజల్ని విపరీతంగా ఆవహించింది. ఆ కారణం చేత పాఠకుల అభిరుచిలో చాలా మార్పు వచ్చింది. అటువంటి రచనలు, 'సెమి లిటరేట్స్' కోసం 'సెమి లిటరేట్' రచయితలు రావడం అనివార్యమైంది.

చివరకు పేదలు, కష్టజీవులు కథలు రాస్తే, ఆ వర్గానికి చెందిన పాఠకులుకూడా ఈ 'మత్తుమందు'నే చదివే పరిస్థితి ఏర్పడింది.

పాప్యులర్ రైటింగ్ కూడా కష్టమే. చెడ్డ రచనలు చెయ్యడం చాలా కష్టంతో కూడుకున్న పని. దానికి చాలా సాధన అవసరం.

అందువల్ల అసలు సిసలైన రచనల జోలికి పోవడం లేదు.

చిరుతిండి తిన్నాక వారికి మంచి భోజనం తినిపించడం తలకొట్టి మహేష బంధనమే.

కాగా ఇంకో చెప్పుకోదగ్గ విషయమేమిటంటే ఇది తెలుగు కవిత్వాన్ని ఎక్కువగా ముట్టుకోలేకపోయింది. కవిత్వం ఇంకా పలుకుతూనే ఉంది. వచనం దగ్గరకొస్తే చాలా 'మణి ప్రవాళ' భాష ముఖ్యంగా సినిమా పద్ధతుల్ని ఎక్కువగా అనుకరించడం జరుగుతోంది. రచయిత లక్ష్యం నవల రాసి, అది సినిమాగా పనికొచ్చేలా

మాసుకోవడం వరకే ఉంది. రాజకీయ జీవితం, సాహిత్యం కూడా సినిమాలవల్ల ప్రభావితమైపోయి ఒక దుస్థితికి దిగజార్చేసింది.

ప్ర: సీరియస్ సాహిత్యం రావడం లేదా?

జ: అంతా ఇదే పరిస్థితి కాదనుకోండి. వామపక్ష రచయితలు, వామపక్ష ఉద్యమాలు అలాగే సంప్రదాయవాదులు, అందరూ తమ, తమ కోటల్ని కాపాడుకుందుకు వారి, వారి పద్ధతుల్లో నిజాయితీగా ఉద్యమిస్తున్నారు. మంచి కథలు, మంచి నవలలు వస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ కోల్ బెల్ట్ కథలు. నల్ల బంగారం. కేశవరెడ్డి, వివినమూర్తి, అల్లం రాజయ్య, ఇలా అతి తక్కువ మంది వాస్తవ జీవిత చిత్రణాన్ని, సమాజాన్ని ఆడించే శక్తుల్ని పట్టుకుని కొత్తరకంగా

కవిత్వంలో స్తబ్ధత లేదు. కవిత్వం ఇంకా పలుకుతూనే ఉంది. 'ఛాయ'ల గురించి ఆలోచిస్తే 'మహాభారతం' అనువాదమే కదా!

బాగా రాస్తున్నారు. మంచి సాహిత్యం వస్తోంది కానీ దాన్ని గుర్తుపట్టి మనం చదువుకోవాలి.

ప్ర: ప్రస్తుతం పొగడ్తలే విమర్శగా చలామణీ అవుతోందని నా అభిప్రాయం.. విమర్శమీద మీ అభిప్రాయం!

జ: విమర్శ గురించి మనం చెప్పుకుంటే, విశ్వవిద్యాలయాల్లో పండితులు, పెద్దలు తెలుగులో ఇది చాలా తక్కువస్థాయిలో ఉంది. బాగాలేదు 'అని విచారిస్తున్నారు. మనకి ఉన్న విమర్శనా సంప్రదాయం. అలంకార శాస్త్రాలు, సంస్కృత తెలుగు ప్రాచీన సాహిత్యకారులు చెప్పిన పద్ధతులున్నాయి. ఉదాహరణకు రస సిద్ధాంతం.

వాటితో ఆధునిక సాహిత్యాన్ని కొలవడం పూర్తిగా అనవసరం.

అయితే ఆధునిక సాహిత్యాన్ని మనం పాశ్చాత్యుల నుంచి అనుకరించి తెచ్చుకున్నట్లుగానే, వారి విమర్శనా ధోరణులు, పద్ధతులు, మన పెద్దలకు జీర్ణమయ్యాయి. వాటిని ప్రయోగించడం (Application) లో స్కాలర్స్‌కి, రచయితలకి పొంతన ఉండడం లేదు. అమెరికన్ ఆధునిక సాహిత్యంలో ఆంగ్ల సాహిత్యంలో, యూరోపియ, రష్యన్, ఫ్రెంచ్ సాహిత్యంలో, కథల్ని కవితల్ని, నవలల్ని ఎలా విశ్లేషించాలో విమర్శించాలో వారు పుస్తక రూపేణా కూడా సామాన్యులకు తెలుపుతున్నారు. సాహిత్యం ఉద్భవించడం ఏ ప్రాంతానికి చెందినప్పటికీ, విమర్శించడం, విశ్లేషించడం సామాన్యం.

ఇప్పుడు సాహిత్యం ఎవరి చేతుల్లో ఉందో వారికి విషయం తెలీదు.

వామపక్ష రచయితలు, ఉద్యమాలు సంప్రదాయ వాదులు, అందరూ తమ, కోటల్ని కాపాడుకుందుకు నిజాయితీగా ఉద్యమి స్తున్నారు.

విశ్వవిద్యాలయాల్లో ఇప్పుడొస్తున్నవి ఎక్కువగా దొంగ ఎమ్‌ఫిల్‌లు, దొంగ పిహెచ్‌డీలు.. వారికవిచ్చే వారు ఇంకా దొంగలై పోవడంవల్ల ఇవి నిజాయితీగా బాగా జరగడం లేదు. దానిక్కారణం కర్త... ఈ పరిస్థితిని 'స్కాలర్స్' విశ్లేషించాలి. ఆ 'స్కాలర్స్' కూడా యూనివర్సిటీల్లోనే ఉన్నారు. మనకు వెల్చేరు నారాయణరావులాగా విశ్లేషణచేయ గలిగిన వారు, విమర్శించే వారు లేరు.

అయితే విమర్శ ఎదగడానికి ఇంకా సమయం పడుతుంది. 'లెఫ్టిస్టు' విమర్శమాత్రం బాగానే ఉంది. అది బాగా డెవలప్ అయింది. రచయితల సంఘాలు 'Watch dogs of current literature'లా ఉండి, విశ్లేషించడానికి, విమర్శించడానికి, సామాజికతను నిర్ణయించడానికి పూనుకోవాలి.

కథ

బేబే

అంగర వెంకట శివప్రసాదరావు



'సార్ మీరో టిక్కెట్టు తీసుకోండి... 'మంగపతి నా టేబుల్ ముందు నిలబడి వినయంగా అడిగాడు. మంగపతి మా ఆఫీసులో గుమాస్తా.

'ఏదైనా చందానా....?' అడిగాను నేను.

'అలాంటిదే... అనుకోండి' అన్నాడు.

'లాంటిదే అంటే...' అంటూ అతని చేతిలో రసీదు పుస్తకం అందుకొన్నాను.

'మా పాలెంలో ఆంజనేయ స్వామి కోవెల కడుతున్నారు. డబ్బు లేక మధ్యలో ఆగిపోయింది' చెప్పాడు మంగపతి.

'అందుచేత లాటరీ పేరుతో టిక్కెట్లు అమ్ముతున్నారన్న మాట..' అన్నాను నేను.

'చందాలంటే డబ్బు పోగవడం కష్టం కదండీ...'

'దేవుడ్ని జూదంతో ముడి పెట్టారన్న మాట..'

'అబ్బే.. అదేం లేదండీ.. ఏదో ఎట్రాక్షన్ లేకపోతే జనాలు డబ్బు లివ్వరు కదండీ..'

రసీదు మీద సుజికీ మోటారు సైకిలుబొమ్మ కొట్టొచ్చినట్లు ప్రింటు చేశారు.

'సుజికీ మోటారు సైకిలు ఫస్టు ప్రైజండీ... మిగిలినవి వెనుక ప్రింటు చేశారు' నా చూపుల ప్రశ్నలకి జవాబు చెప్పాడు మంగపతి.

ఒక రసీదు మీద నా పేరు రాసి తీసుకొన్నాను. రెండ్రూపాయలు, రసీదు పుస్తకం తిరిగి మంగపతికి ఇచ్చేసాను.

'మిగిలిన ప్రైజులు కూడా చూడండి' అన్నాడు మంగపతి.

'ఆ... వస్తుందా.. వస్తుందా మీరొచ్చి అడిగారు కాబట్టి కొన్నాను' అంటూ టిక్కెట్టు జేబులో పెట్టేసుకున్నాను.

మంగపతి వెళ్లిపోయాడు మరో టేబుల్ దగ్గరకి.

సాయంత్రం ఏదో వెతుకుతుంటే జేబులోంచి ఆ రసీదు బైటికొచ్చింది. యధాలాపంగా వెనక్కి తిప్పి చూసాను.

మొదటి బహుమతి: ఇండో సుజికీ మోటారు సైకిలు
రెండవ బహుమతి: టేబుల్ ఫేను (ఉషా),
మూడవ బహుమతి: 12 లీటర్ల ప్రెస్టేజి కుక్కరు.
నాల్గవ బహుమతి: హెచ్.యం.టి. వాచీలు (ఇద్దరికి)
అయిదవ బహుమతి: హెచ్.ఇ.ఎస్ అలారం గడియారం(నలుగురికి)
100 టిక్కెట్లు కొన్న వారికి ప్రత్యేక (డాలో పోర్టబుల్ టి.వి. బహుమతి.

సుమారు ఇరవై వేల రూపాయల ప్రైజులు. ఆ పుస్తకం అమ్మేస్తే మంగపతి పేరు పోర్టబుల్ టి.వి. డ్రాలిస్టులో చేర్చబడుతుంది. అదృష్టం బావుంటే అతడికి ప్రైజు రావచ్చు.

మంగపతి ఏ పని చేసినా లాభం లేకుండా చెయ్యడు. వంద టిక్కెట్లు నూటఎనభై రూపాయలకే ఇచ్చివుంటారు ఆ ఆలయ కమిటీవారు.

ఏదైతేనేం దైవకార్యం.

డ్రా తేదీ రెండు నెలల తరవాత, ఆఫీసు డ్రాయర్లో పడేసాను ఆ రసీదు. రెండు నెలలు పోయేక ఆ విషయం గుర్తొచ్చి మంగపతిని అడిగాను.

'లేద్సార్... అనుకొన్న టార్గెట్ రీచవ లేదు. డ్రాడేటు పొడిగించారు. 'ఏదో తన వల్ల తప్పు జరిగినట్లు తెగ బాధపడిపోయాడు మంగపతి.

ఆ తరువాత మరో నెలకి నేను అడక్కుండానే మంగపతే చెప్పాడు.

'ఫస్టు ప్రైజు ఆ ఆలయం కట్టే కంట్రాక్టరుకే వచ్చింది సార్. మిగిలినవి కూడా ఎవరెవరికో వచ్చాయి. నా టిక్కెట్లలో ఎవరికీ ప్రైజు రాలేదండీ...!' అంటూ..

'ఆలయం పని చురుగ్గా సాగుతోందా?' అడిగాను నేను.

మంగపతి మొహం ఇబ్బందిగా పెట్టాడు.

'ప్రైజుల ఖర్చులు, రసీదు పుస్తకాల ఖర్చులు చిల్లర ఖర్చులు పోగా డబ్బేం ఎక్కువగా మిగల్లేదండీ...ఎక్కడ పని అక్కడే ఆగి పోయింది..' నెమ్మదిగా అన్నాడు మంగపతి.

ఈ మారు మంగపతి మొహంలో ఆంజనేయస్వామి ఏడుస్తూ కనిపించాడు నాకు.

మన మంచి 'ముందుమా

'కన్యాశుల్కం' నాటకానికి మహాకవి గురజాడ అప్పారావు రాసిన ముందుమాట.

విశాఖపట్టణం జిల్లాలో మూడేళ్ళ కాలంలో జరిగిన బ్రాహ్మణ శుల్క వివాహ వివరాల్ని తెలిపే ఒక జాబితా విజయనగరం మహారాజా వారి ఆజ్ఞానుసారం పదేళ్ళ క్రితం తయారుచేయబడింది. కన్యలను శుల్కానికి ఇచ్చినట్లు సహజంగా ఎవరూ అంగీకరించరు. అందువల్ల ఈ పట్టిక యే విధంగానూ సమగ్రమైనది కాదు. కాని ఉన్నంత వరకు ఇది ఆసక్తికర అమూల్యపత్రం. మూడేళ్ళలో ఏటా సరాసరి మూడు వందల నలభై నాలుగు చొప్పున ఒక వెయీ ముప్పై నాలుగు పెళ్ళిళ్లు జరిగినట్లు ఈ పత్రం దాఖలా చూపింది. అయిదు సంవత్సరాల ప్రాయం ఉన్న బాలికలు తొంభై తొమ్మండుగురికి, నాలుగేళ్ళ పిల్లలు నలభై నలుగురికి, మూడేళ్ళ ముక్కు పచ్చలారని ముప్పై ఆరుగురు పాపలకి, రెండేళ్ళ ఆరుగురు పసికందులకి ముగ్గురు ఏడాది బిడ్డలకి మూడు మూళ్ళూ పడ్డాయ్! ఇంత దాకా యెందుకు, ఒక్క మాటలో చెప్పాలంటే, పొత్తిళ్ళలో ఉన్న శిశువులకు తల ఒక్కొంటికి మూడువందల యాభై నుంచి నాలుగువందల దాకా ధర పలుకుతోంది. వింతనిపించవచ్చును కాని, వాస్తవానికి కడుపులో ఉన్న శిశువులను సైతం అప్పుడప్పుడు అడగవస్తున్నారు. పరువూ ప్రతిష్ఠా మంటగలిపే ఇలాంటి పరిస్థితులు తలెత్తడం సమాజానికే సిగ్గుచేటు. ఇటువంటి దురాగతాలను బహిర్గతం చేస్తూ ఉన్నత నైతిక భావాలను వ్యాప్తిచేయడం కంటే, మిన్న అయిన లక్ష్యమూ, ప్రయోజనమూ సాహిత్యానికి వేరొకటి లేదు. అయితే ఇలాంటి ఆరోగ్య దాయక ప్రభావాన్ని ప్రసరింపజేయడానికి ప్రజలలో పఠనాసక్తీ, అభ్యాసమూ కలిగే వరకు, మనం రంగభూమి వైపుకు దృష్టిని మళ్లించక తప్పదు. ఈ ఆలోచనలు నన్ను కన్యాశుల్క నాటక రచనకు ప్రోత్సహించాయి. వ్యావహారిక భాష, గ్రాంథిక భాషకంటే ప్రజాస్వామ్యానికి సులభ ద్యోతకమనే కాక, తెలుగు నాటక రచనకది సముచితశైలి అనే విశ్వాసంతో సైతం నేనీ నాటకాన్ని వాడుక భాషలో రచించాను. నాటక శైలి కొంతవరకు ప్రయోగప్రాచుర్యాన్ని బట్టి నిర్ధారిత మౌతున్న మాట నిస్సందేహమే; అయినా తెలుగున నిజమైన నాటక సాహిత్య విలువ్తత, తన భావ ప్రకటనకు అత్యంతార్థమైన శైలిని స్వీకరించే స్వాతంత్ర్యాన్ని రచయితకు ప్రసాదిస్తోంది. మిస్టర్ వార్డు చెప్పినట్లు నాటకానికి అత్యావశ్యకమైనది అవిచ్ఛిన్నత సంభాషణల సౌలభ్యం. ఇందులో దాని అసలు జీవం ఇమిడి ఉంది. తెలుగున ప్రయుక్తమౌతున్న ఛందస్సులు, అనుప్రాసాది నియమాలవల్ల భాషకీ, అవిచ్ఛిన్నతను సౌలభ్యాన్ని కలిగించలేకపోతున్నాయి. అలాగ కలిగించలేక పోతున్నాయి కదా అని నాటక శైలిలో నూతన పద్య రచనారీతులను ఎవరైనా కల్పించుకో ప్రయత్నించవచ్చును; కానీ ఈ ప్రయత్నం ప్రపంచమంతటా నాటక ప్రయోజనాల కోసం, వచనం ప్రాముఖ్యానికి వస్తున్న ఈ రోజుల్లో అనవసరం. కనీసం, హాస్య నాటకాలలో, మోదాంతకాలలో ఇది శుష్క దండుగ.

ఏ వాడుకభాషనైతే నీచార్థం కల్పించి, గ్రామ్యం అని తప్పుడు పేరు పెట్టి వ్యవహరిస్తున్నారో ఆ వాడుకభాషను ప్రయోగించడం వల్ల ఉత్తమ కావ్యాల కుండవలసిన గౌరవానికి కళంకం ఏర్పడుతుందని కొందరు అంటున్నారు. వ్యావహారిక భాషా ప్రయోగం వల్ల సాహిత్య గ్రంథాల స్థాయి దిగజారిపోతుందనే ఈ విమర్శను మనం ఖాతరు చెయ్యనక్కర్లేదు. ఎందువల్ల నంటే, కావ్యగుణాలను కావ్య ప్రయోజనాలను నిర్ధారించేవి పాతకాలపు వైయాకరణుల ఛాందసాలు కావు. భాషాశాస్త్రజ్ఞానం అమితంగా పురోగతి చెందిన ఈ కాలంలో ప్రాచీన వ్యాకరణ పండితుల సూత్రాల కంటే మిన్న అయిన ప్రమాణాలు ఉత్పన్నమయ్యాయి. ప్రస్తుతం పనికిరాని ప్రాచీన వ్యాకరణ సూత్రబద్ధ, సాధ్యరూపాలతో వ్యావహారిక భ్రష్ట, జటిల శబ్దజాలంతో, కేవలం కృతక వ్యాకరణ సూత్రాలు విధించిన ఆదేశాగమాది వికార సహిత ధాతువుల వివిధ రూపాలతో గ్రాంథిక భాష సమ్మిశ్రితమై ఉంది. ఈ విధంగా రూపు చెడిన కృతక శబ్ద రూపాలను, యమకాదుల కోసం పాద పూరణార్థమై తెచ్చి పెట్టుకున్న పద్య నియమాల ఛందస్సుల చట్రంలో ఒదగడం కోసం,

సాహితీమిత్రులకో గమనిక:

ఈనెల సంచిక నుంచి 'మన మంచి ముందు మాటలు' అనే సరికొత్త శీర్షికను ప్రారంభిస్తున్నాం. నాటి నుంచి నేటి వరకు, వివిధ గ్రంథాలకు ఆయా ప్రముఖ కవులు, రచయిత(త్రు)లు, విమర్శకులు రాసిన. రాసుకున్న 'ముందుమాట'ల్ని వరసగా ప్రచురిస్తాం. కాగా, మీ దృష్టిలో 'మంచి ముందు మాటలు' ఉన్న గ్రంథాన్ని మా దృష్టికి తెచ్చి, సహకరిస్తారని ఆశిస్తున్నాం. —ఎడిటర్

ఆశ్రయించవలసిన దుస్థితి కలుగుతోంది. సంస్కృత పదాలను ఎంతమేరకైనా తెలుగున ప్రయోగించవీలిచ్చే వ్యాకరణ సూత్రాల ఆమోదముద్ర వల్ల కొన్ని అవకాశాలు కలగడం నిస్సందేహమే. అయినా అవకాశం

దొరకడమే తరవాయిగా, పాండిత్య ప్రకర్షకోసం, నిఘంటువులను వెదక వలసిన దురవస్థను తెచ్చి పెడుతూ, పటాటోపంతో దీర్ఘవ్యర్థ సమాసాలను బిగించి, కవులు అసలే చచ్చి పడి ఉన్న గ్రాంథిక భాషను చావగొట్టి చెవులు మూశారు. భాషా సంస్కరణావశ్యకతను, పద్ధతులను గురించి ఎంతో విపులంగా ముచ్చటించవచ్చును గాని, అందుకీ పీఠికలో ఆస్కారం లేదు. కాని ఒక విషయం మాత్రం చెబితే చాలు. నాగరికతా సంపన్నమైనదిగా కావ్యభాషను పెంపొందించుకోవాలంటే గ్రాంథికంలో చొరబడిన వ్యవహార భ్రష్టపదాలను, తెనుగు సంప్రదాయ విరుద్ధ సంస్కృత శబ్ద రూపాలను పరిహరించి, వాడుక పదాలతో పుష్టివంతం చేసుకుని దాన్ని వ్యావహారిక భాషకు సన్నిహితంగా ఉండేటట్టు రూపొందించుకోవలసి ఉంటుంది. తెలుగుదేశపు వివిధ ప్రదేశాలలో వినబడుతున్న మాండలికాల భేదం అత్యల్పం. కనక శక్తి ఉన్న రచయితలు, సంకల్పబలంతో సరళమైన ఒక కొత్త కావ్యభాషను ఏర్పరచుకోవచ్చును.

ఈ మధ్యనే నేను రాయ్‌బహద్దూర్ వీరేశలింగం పంతులు గారు రచించిన బ్రాహ్మ వివాహమును చదవడం తటస్థించగా, మా ఇద్దరి నాటకాల్లోనూ సమాన పోలికలుగల వాక్య కదంబాలుండడం గమనించాను. ఆయన నాటకం బ్రాహ్మణ వివాహాలను సాకల్యంగా చర్చించే ఇతివృత్తంగా కలది కనక, మా నాటకాలలో ఈ తుల్యత ఉండడం సహజం. కాని మా రచనా పద్ధతి పూర్తిగా విభిన్నం కనుక ఈ రెండు నాటకాలలోను సమాన ధర్మం ఎంతమాత్రం ఒకటి కావనేది స్పష్టం. బ్రాహ్మ వివాహం ఆచార వ్యవహారాల అవహేళన ప్రధానంగా గల మోదాంత నాటకం. కన్యాశుల్కం అలా కాదు. స్వతంత్ర సంకీర్ణ ఇతివృత్త నిర్వహణకు, పాత్రీకరణకు, ఔచిత్య పోషణకు కన్యాశుల్కంలో ప్రయత్నించబడింది. ఈ ప్రయత్నం ఎంత వరకు జయప్రదంగా నెరవేరిందో నిర్ణయించవలసింది ప్రజాబాహుళ్యం.

టి'లు



జనరల్ ఆస్పత్రిలో.

ఎక్స్పైట్ ఎపెండ్ హైటిస్ పేషంటు పేరమ్మ పేరంటాల్లో కల్సిపోయింది! ఆవిడకు ఏండా పాతిక దాటక మునుపే మరేళ్ళు ఏండి పోయినయ్! ఆవిడకు అర ఎకరం భూమీ అరడుగు ఎత్తున గూనీ వున్నయ్.. సొంతూరు సొంతాపురంలో సాదా సీదా ఇల్లొకటి వుంది. తప్ప మరేమీ లేదు.. తల్లీ తండ్రీ అందరూ పోయినా మేనమామా వరస ముట్టమొకడున్నాడు. తప్ప మరెవ్వరు లేరు....!

మట్టం పేరు రంగులు! రంగులు టాక్సీని బేరమాడుతున్నాడు గంటనుంచీ..!

అయిదొందలు సవారికి .. మరో వంద వైటింగిమ్మ ఇస్తేనే తప్ప కుదరదన్నాడు టాక్సీవాలా అక్కడున్న ఆ నలుగురూ అంతే నన్నారు.

అయితే పోండి.. తెల్లార్నే నాటుబొండొ స్తాది ఊర్నించి.. ఆళ్ళేతీస్కుపోతారు అష్ మట్ట ముట్టించాడు రంగులు!

మరో ఐదునిముషాలు గుసగుసలాడుకుని వంద తగ్గించారు వాళ్ళు..

రెండొందలకు తగ్గమన్నాడు రంగులు!

టాక్సీవాళ్ళు వెళ్లిపోయారు నాటు రంగుల్ని నాటునాటుగా తిట్టి. వాళ్ళు వెళ్లిన ఐదు నిమిషాలకు వచ్చాడు సింహాచెలం! సింహాచెలం దూరాన్నించే అంతా గమనించేడు.

వాళ్ళొందరి .. తీస్కుపోతా.. అన్నాడు బీడీ ముట్టించి.

వద్దులే..నాటు బొండొస్తాది-

ఏయ్.. ఏవూరు మద్ది.. శవమనుకున్నావా.. సింతపండు మూటనుకున్నావా...

పోలీసోల్లు బొక్కల్తోస్తేగ్గాని....

రంగులు కొంచెం భయపడ్డాడు పోలీస్ శబ్దానికి! టాక్సీవోళ్ళు తగ్గుతారు కదా అని అబద్ధమాడేడు గాని నిజానికి పూర్నించి ఏ బండీరాదు.. ఓ వేళ వొచ్చిందనుకున్నా దాని





[illegible] [illegible]వాలంటే పోటీముంలో పెద్ద [illegible] [illegible]...

[illegible]-

[illegible]..

[illegible] ఓ క్షణం ఆలోచించాడు. [illegible] [illegible] పీటీ ఇయ్యి. మవ్వు రావడం [illegible] స్తే పెగ్ స్ట్రెట్ వందవ్వద్ది..

[illegible] ..వే వాకండావే. శవాన్ని ఒక్కటే [illegible]తావా.. ఆశ్చర్యపోయాడు.

[illegible] శవంగా మారి వస్తావంటే అబ్బెంత [illegible] [illegible].

[illegible] దదుముకున్నాడు. వాడి వా [illegible] తిట్టుకున్నాడు. రెండు నిముషాలా [illegible]. సరే.. రెండొందలిస్తా. శవం [illegible] ఇంటికి చేరిందంటే ఆ వందా ఇస్తా.

కుదర్దు.. ఫుల్ ఎమవుంట్ ఇప్పుడే ఇయ్యి! శవం జాగర్తగా ఇంటికి చేరుతుంది.

ఏమో.. మవ్వు పేర్పకపోతే-

పూద్నాయుడూ.. గొంతు సవరించుకు న్నాడు సింహాచెలం గట్టిగా దమ్ము లాగిమెల్లగా పొగ వదులుతూ.

ఈ శవం గురించి మువ్వింత ఇంట్రెస్టు చూప్నెక్కడివే ఇంతరాత్రేల పడుకున్నావంటే అక్కడే తెల్సిపోయింది. నీ కెంత బెనిఫిట్టుం దో... మరదంతా ఎల్తుర్లో కొప్పేసి పేపర్లో కెక్కేసినాదంటే... సాగదీసి అర్థోక్తితో ఆగిపో యాడు.

రంగులికర్థం కాలేదు.. ఎల్తురేంటో.. పేపరేమిటో..

ఈ గూవి గుంటకి కర్మకాండలన్నీ జరిపించేస్తే.. ఆ ఇల్లు ఎకరం భూమీ సొంతం చేసేసుకోవచ్చు.. మళ్ళీ ఈ ఛాన్సు ఎవరైనా కొట్టేస్తేనే తంటా.. ఆళ్లతోటి పేచీ... ఆ సంగతి మాత్రం గుర్తొచ్చి సింహాచెలంకు 'ఎవ్' కొట్టేడు.

సింహాచెలం బీడీవి వేలక్కొట్టి బండివి తెచ్చాడు.

రంగులు ఆశ్చర్యపోయాడు. ఏంటీ.. ఈ బండ్లోనా...

ఏం మవిసివయ్యా.. శవం సవారీకి మువ్వి చ్చే మూడొందలకి మూడు టయిర్ల బండి కాక ఆర్టయిర్ల బండీ.. వాలుగు టయిర్ల బండీ ఒస్తాదనుకున్నావా.. సాల్చాలే.. ఎళ్ళు.. ఎళ్లు పనిచూడు.. కసిరాడు సింహాచెలం.

మరో పది నిముషాలకి ఆటో ఎక్కింది శవం! శవానికి సీటుకు పైటకొంగు ముడే శాడు సింహాచెలం. ఎడ్రసు చీటీ ఇచ్చాడు రంగులు!

శవం కదిలింది.

ఆస్పత్రిలో ఖర్చు ఆరొందలు.. వార్డు బోయికీ.. శవాల గది మవిషికీ మరో వంద.. జమా ఖర్చులు గుణించుకుంటూ హైవే రోడ్డుకు దారి తీసాడు రంగులు ఏ లారీనో అందుకోవచ్చని!

●●●

సింహాచెలం అడ్డరోడ్డు జంక్షను దగ్గర చెట్టు చాటున బండి ఆపాడు. అక్కడ మినుకు మంటున్న ఓ పాకలో జోగుతున్న జోగుల్ని జెల్లకొట్టి లేపాడు. అక్కడ వెక్క అర శ దాక్కున్న రెండువ్వర సేకట్లను అందుకొని కొరికి అందులోనిది నోట్లో కుమ్మరించుకుని గుటక వేశాడు. జోగులు డబ్బు లడిగాడు.

సెల్ సియ్యాల.. ఇది గవర్నమెంట్ డిపో.. నీ సావుకారు ముండ గవరమ్మ సొంతయ్యారీదా గాడ్దికొడకా- కస్సుమన్నాడు సింహాచెలం.

సెల్.. ఈటికన్నా పిస్కుసోడా నయ్యం.. ఏటో ప్రెపంచంలో అన్నీ కల్తీలే...

స్పాట్ కిక్ ఇవ్వని సారామీద మండి పడిపోయాడు సింహాచెలం.

జోగులు వెనకనుంచి అరుస్తున్నాడు సింహాచెలం చెల్లెల్ని తిడుతూ.

అరువు పద్దెయ్‌రా ఆడాన్నా కొడగా అని తిట్టే ఇంకా సంతృప్తిపడక జోగులు తల్లి. చెల్లి శీలాల్ని పబ్లిక్ ప్రాపర్టీలో కలుపుతూ విశ్లే షించాడు.

●●●

బండి జోరుగుపోతోంది. సింహాచెలం కొంచెం బాధపడ్డాడు. జోగులు గాడిమీద తొందరపడి నింద వేసినందుకు. 'పరుకు' సురుకు సురుకు మంటున్నాదిప్పుడు- సింహా చెలం నాలుకనీ పెదాల్ని చప్పరించుకున్నాడు.

చిట్ట చీకటిని చీల్చుకుంటూ అరవైలో పరుగెడుతోంది బండి!

ఈ లెక్కన మరో సావుగంటలో వూరు చేరిపోద్ది బండి...' అనుకుంటున్న సింహాచెలం మదిలో తళుక్కున 'చెంద్రమ్మ' కదిలింది... వెల్సైవే గావాల అయింది చెంద్రమ్మని పరా మర్శించి.. రిటను జర్నీల దావింటికే బండి తిప్పాల.. లొట్టలేసి మళ్ళీ చప్పరించుకున్నా డు నాలుకనీ.. పెదాల్ని..!

ముంచుకొచ్చే నిద్రనీ.. జోకొట్టే కైపునీ అదుపుచేసుకుంటోన్న సింహాచెలం ఎందుకో ఉలిక్కి పడ్డాడు. గబాల్న వెనక్కి చూసేడు.

గుండె ఝం మంది.

వెనక సీటు ఖాళీ!

కైపు దిగిపోయింది. మత్తువదిలి పోయింది.

బండి వెనక్కి తిరిగింది. డబ్బయ్‌లో పరుగు తీసింది.

రోడ్డు మీదికి కళ్లు చిట్లించి చూస్తు న్నాడు సింహాచెలం. ఓ క్షణం నాచీవి చూ సేడు. సావు తక్కువ నాలుగు!

దూరంగా హెడ్ లైట్లు కళ్లలో చురు క్కు మన్నయ్...

ఆ వెల్తుర్లో .. అదేంటది.. అది .. అది.. ఓరయ్యో పెద్ద బండేలాగుంది. ఓర్నాయనో య్.. అరె ఏటా స్పీడు.. గుండె అదిరి ఆగిపోయింది సింహాచెలానికి. ఆ క్షణంలో ఏదో మెరుపు మెరిసినట్టూ.. పిడుగు పడినట్టూ.. తాను వస్తూ ఓ కేకపెట్టి నట్టూ అనుకున్నాడు సింహాచెలం! లారీ దూసుకు పోయింది..!!

చీకటి కమ్మిన కళ్లకి కొద్ది కొద్దిగా కనిపిస్తోంది.

రోడ్డు మీది ఆకారం స్పష్టమయ్యింది. అది నజ్జునజ్జుగా వుంది. భయంకరంగా వుం ది... చూస్తూనే చావుకేక పెట్టి భళ్లున వాంతి చేసుకున్నాడు సింహాచెలం!

ఓ క్షణం తెల్సింది కాదు ఏం చేయాలో.. తర్వాతిక్షణం తెల్సింది.. ఏం చేయాలో పది నిముషాల్లో లారీని ఓవర్‌టేక్ చేసింది ఆటో అప్పటికే లారీ ఆగివుంది రైల్వే క్రాసింగ్ గేట్ మూసివున్న కారణంగా.

అక్కడ ఆ లారీకి ముందు వైపున మరో రెండు లారీలు.. మరో రెండు కార్లూ ఆగి వున్నయ్ సింహాచెలం కళ్లెర్ర జేసాడు వెనుక లారీ డ్రైవరు పైన. లారీ నంబర్ రాసుకున్నా డు. ఆ డ్రైవరు ముందు గదమాయించినా మళ్లీ తన జైలు కథ గుర్తొచ్చి వణికి పోయాడు. దాన్ని పసికట్టి మరింత వణికిం చాడు. సింహాచెలం.

డ్రైవరు పులిరాజు మూడేళ్ళ కిందట ఒక ఓనర్ దగ్గర డ్రైవరు మాత్రమే. లైసెన్సు లేని ఓనరు కొడుక్కి ఓ రోజు సర్దా పుట్టి బండిని తోలాడు. కొత్త బండి ఇద్దరాడ కుర్రోళ్ళ బలితీసుకుంది. తండ్రి లబోదిబో మన్నాడు. కొడుకు జైలుకు పోతే నాలుగు లక్షల కట్నం పోతుంది. పులిరాజుతో బేరం పెట్టాడు. ఓనర్ తనకు బరువు చేటుగావున్న ఓ డొక్కుబండీ పులిరాజుకు ముట్ట చెప్పాడు. పులిరాజు జైలుకు పోయి ఆర్నెళ్ళ క్రితమే వచ్చాడు. బండి బాగు చేయించుకుని బతుకుతున్నాడు. మొన్ననే మద్రాసెల్లి లోడ్ అన్‌లోడ్ చేసి వస్తుండగా దార్లో ఎక్కిన ఓ బొర్ర కడుపు పాసెంజర్ దగ్గర పదివేలున్నట్టు పసికట్టి దోచుకున్నాడు. మద్రాసు సరిహద్దు దాటగానే ఒరిజినల్ నంబరు ప్లేటు తగిలించి వస్తుండగా మళ్లీ ఈ గండమూ...

రెండు వేలు వదిలించుకొని బయట పడ్డాడు పులిరాజు!

సింహాచెలం బండిని వెనక్కి తిప్పాడు.. అది సంగం దార్లో దారి మళ్లింది!

●●●

జెండా

— వారణాసి ప్రసాదరావు

ంద్రమ్మ పూళ్లోకి మొదట వచ్చిన 'దుసింహాచలం .. తర్వాత వచ్చినవాడు 'సూరినారాయణ' దేవుడు!

కళ్లాపి జల్లడానికొచ్చిన చెంద్రమ్మ వరస చెల్లి పరుగున వెళ్లి అక్కకు కితకిత పెట్టింది. లేచి లెంపకాయ కొట్టబోతున్న చెంద్రమ్మ చేతుల్ని సుతారంగా అడ్డుకున్నాడు అప్పుడే వచ్చిన సింహాచలం! నా పనయిపోయిందని వెళ్లిపోయింది చెల్లి.

చెంగ తుడిచి 'నిద్రమొకమ్మీద' ముద్దు పెట్టాడు సింహాచలం.. సీ.. ఎదవకంపు.. అనాలనుకున్న చెంద్రమ్మ నోరుమూత పడింది కళ్ళు సింహాచలం జోబీ కదుపుతో ఉండటం చూసి..!

చెంద్రమ్మ రయ్యిన లేచింది. మూడు పొయ్యిలు రాజేసింది. సురుకెండకు ముందే వేడినీళ్లు ఉప్మా పెసరట్టు బ్రూ కాఫీలు సిద్ధం చేసింది. మద్దేనేలకు గారెలు చేసింది. వంచుకు వల్లకోడి మెడ కోసింది. తీపికి పరవాణ్ణం వండింది.

జగ్గులు గాడికి కబురెట్టి రెండు సీసా కాయల్ని తెప్పించింది!

అన్నీ సిద్ధమయ్యాయి.. తొలినిద్దరా అయ్యింది.

చెంద్రమ్మతో తొలి 'తొలినిద్ర' చేసిన మగోడు ఎక్కడున్నాడో తెలీదు. సింహాచలం మాత్రం గతాన్నెల్ల నుంచీ ' మూడు నిద్రల మొగుడు'

రెండో నిద్దరకు నీలుగుతున్న సింహాచలం పైన చిరాకయి పోయింది. చంద్రమ్మ..

సీ.. సీ.. ఎప్పుడూ నిద్దరా.. నిద్దరే.. నిద్దరయితే తిండీ.. బుద్దీ.. సీ... సీ..

గాజులు తెస్తనన్న మగోడివేనా నువ్వు - ఛీత్కారించింది చెంద్రమ్మ.

సింహాచలం చింతపిక్కల దబ్బా కింద పడినట్టు నవ్వాడు.

ఎంరిదానా నువ్వనలు.. నువ్వనలు.. అని ఆ అనలేమిటో చెప్పకుండా మింగేసి మళ్లీ నవ్వి అన్నాడు. సీ. ఎవులేనా నిద్రమొకంలోనే మేకప్పు చేసుకుంటారా... రా.. రా.. ఇంకా బోల్డు పైనున్నాది.. చెయ్యిలాగి కన్నుగీటాడు.

సూరీడు సిగ్గుపడి కొండ చాటుకి పోయాడు. రాత్రి రెండో ఝాముపుతుండగా మూడోనిద్రకానిచ్చి వెగుచుక్క వేళకు బలవంతానలేచి బయటపడ్డాడు.

బయట పడబోతున్న సింహాచలాన్ని కసిగా గిచ్చింది చెంద్రమ్మ.

సీ..నీ బతుకింతే వందెట్టి సోదానికేనా వచ్చేది. కచ్చిగా కసురుకుంది. అని వెనకగా వినదుతున్నయ్ సింహాచలానికి కానీ మూతి తిప్పకుని చూపుడు వేలు తాటిస్తున్న చెంద్రమ్మ సింహాచలానికి కనబడలేదు.

హైరోడ్డు జంక్షన్ కొచ్చిన సింహాచలం మళ్లీ ఉలిక్కిపడ్డాడు. చెంద్రమ్మతో నిద్ర మత్తూసీసాలకైపూ ఒక్కసారిగా వదిలి పారిపోయినయ్. తడుముకుంటున్న చేతులకు బొత్తి తగలడం లేదు.

అమ్మ సెంద్రిముండా మొత్తానికే ఎసరెట్టావే. సీ తల్లి.. సింహాచలం గుండె లబ్ డబ్‌లకు బదులుగా మన్మథభాషనందుకున్నది. అప్రయత్నంగానే రయ్యిన ఆటో వెనుతిరగబోయింది. తిరగబోతూ సడెన్‌గా ఆగిపోయింది.

సింహాచలం గుండె ధడ్‌మని శబ్దం చేస్తూ ఆగిపోయింది. మళ్ళీ కొట్టుకున్నప్పుడు ఆ దృశ్యం.. స్పష్టమయింది. ఆ వచ్చేది...

నీలం జీపు. రాక్షసిలా ముందుకు దూసుకువచ్చేస్తోంది!

జీప్‌లోని వాళ్లను చూస్తూనే తన కొడుకులుగా దీవించాడు సింహాచలం. ఈళ్లిప్పుడియ్యాల ఇందంట ఎందుకు తిరుగుతున్నట్టో.. కొంపతీసి ఈళ్ల కప్పలెవ్వారం రట్టయిపోలేదు కదా సింహాచలం అప్రయత్నంగానే బండిని ఎదుటిరోడ్డు కేసి తిప్పబోయాడు. అలా తిరగనివ్వకుండా సింహాచలం దీవించిన వాళ్లు దిగి అడ్డుకున్నారు.

●●●

శవం కేసులో లాకప్పులో ఇరుకున్న సింహాచలంను కప్పం తీయించి విడిపించాడు సింహాచలం ఓనరు .. దయానిధయ్య..

కప్పంతీయించినందుకు ఐదొందలు. ఆరు రోజులు ఆటో తిరగనందుకు నష్టం మూడొందలు పోయినందుకు తనకు మూడు తిట్లు ఆరు తన్నులతో శుద్ధి చేయించి గానీ వదలడని భయపడ్డ సింహాచలం తేలిగ్గానే నిట్టూర్చాడు...

ఒరేయ్ సిమ్మా.. బుద్దిగా మనుసుల్నే టాన్స్‌పోర్ట్ చెయ్యిగాని. ఇట్టా శవాల్ని చెయ్యమాక అన్నహితవుతో తన భుజంతట్టి వందుకు.

ఆ రోజునే తను గతవారం తెప్పించుకున్న గంగాజలంలో కాస్తమిగిలివుంటే దాంతో ఆటోని శుద్ధి చేయించాడు దయానిధయ్య..

వారం గడిచాక సింహాచలం ఆటోని దయానిధయ్య పార్టీజెండా మైకూ ఆభరణాలయ్యాయి. ఆ కొన్నాళ్లకే దయానిధయ్య ముచ్చటగా మూడోసారి నెగ్గాడు ప్రజాసేవకు జరిగిన ఎన్నికల్లో...'

బాలతరం


హంస

యాజ్ఞవల్క్య

పిల్లలూ! మీకు హంస గురించి తెలుసా. హంస చాలా అందంగా ఉంటుంది చూడ్డానికి. చరిత్రలో దీనికి మంచి పేరు ఉంది. నలదయమంతులకి హంసే కదా రాయబారం చేసింది. ఆ ఇద్దరికి పెళ్లి జరిపించింది. హంస పాలని నీళ్ళని విడదీసి చూపిస్తుంది తెలుసా.

అనగా అనగా ఒక ఊరిలో ఒక హంస ఉంది. అది దక్షిణ దిశనుంచి ఉత్తరదిశగా ఆకాశంలో ఎగిరిపోతోంది. మందమందంగా అప్పుడు చల్లని గాలి వీస్తోంది. అది పచ్చని పొలాలని చూసింది. అలా ఎగురుకుంటూ ఎగురుకుంటూ సముద్రతీరానికి వచ్చింది. సముద్రం మీంచి ఎగురుకుంటూ ఎగురుకుంటూ పోతోంది. అది విశ్రాంతి తీసుకోలేదు. పగలైంది. రాత్రయింది. రెండో రోజు గడిచిపోయింది. మళ్ళీరాత్రి వచ్చింది. విశ్రాంతి అసలులేదు. ఆకాశంలో చందమామ తన ఒంటినుంచి వెన్నెలని కురిపిస్తున్నాడు. అది ఎంతో చల్లగా ఉంది.

హంస క్రిందికి చూసింది. నీళ్ళు చల్లగా ఉన్నట్టనిపించింది. అలిసిపోయింది. దానితో పాటు ఎగురుతున్న హంసలకి బాగా అలసట వచ్చేసింది. అయినా ఆగకుండా అవి ఎగురుతున్నాయి. ముసలి ముతక హంసలు, అందులో బలంలేనివి వయసులో ఉన్నవి ఉన్నాయి. ఒక దానితరువాత ఒకటి వరసగా ఎగురుతున్నాయి. ఆ వరసలో చివచివలాడుతున్న ఒక హంస ఆఖరిగా ఉంది. ఎంత శక్తిని ఉపయోగించినా ఎగరలేకపోతోంది. రెక్కల్ని వెడల్పు చేస్తోంది. ఒక్కసారి బాగా క్రిందికి వస్తోంది. నీళ్ళకి బాగా దగ్గరగా వచ్చేస్తోంది. మళ్ళీ పైకి ఎగురుతోంది. కిందకి వస్తోంది. అది అలా చేస్తూ ఉంటే మిగిలిన హంసలు దూరం అయిపోతున్నాయి. వెన్నెల్లో తెల్లతెల్ల మచ్చల్లా కనబడుతున్నాయి. నీళ్ళ వచ్చేప్పటికి రెక్కల్ని ముడుచుకు సముద్రతరంగాలు అక్కడ ఉన్న గుద్దుకుంటున్నాయి. ఆ దృశ్యం చాలా అందంగా కనబడుతోంది. అలా ప్రయాణం చేసి వెళుతు ఆకాశం మీద వెండిజరీ అంచు పెద్ద జరీ అంచు తివాసీలా కనబడ అవి ఆకాశంలో రెక్కలు శబ్దం చేస్తు వినడానికి ఎంతో సొంపుగా ఉంది. మిగిలిన హంసలనుంచి దూరమైన మెడని వెనక్కు వాల్చింది. కళ్ళు మ ది. దానిలో కదలిక ఏంలేదు. అచ ముద్రలో ఉన్నట్లు ఉంది. సముద్ర లు ఎక్కువ తక్కువ తప్పించి మరేం లేదు. ఆ హంస ఒకటే మాత్ర లో మునిగి తేలుతూ ఎగురుతోంది. ఘోషలో దాని వప్పుడు ఏం విని లేదు. ఊపిరి గట్టిగా పీల్చింది. కళ్ళు ది. చందమామ బదులు తూ ఎర్రటి కాంతి కనబడింది. ఆ కాంతిలో నక్షత్రాలు వెలవెలపోతు మెడని గుండ్రంగా తిప్పింది. రెక్క ముడుచుకొనిపోయాయి. మళ్ళీ ఎ రెక్కల్ని నీళ్ళలో ముంచుతూ కొడుతోంది. హంస మాటిమాటి ఎత్తుగా పెరిగిపోతోంది. నీళ్ళలో తూ దక్షిణంవైపు చూస్తోంది. చుట్టూ ఖాళీ ప్రదేశాన్ని చూస్తోంది. ఆ మొత్త ద్రంలో అది ఒక్కటే ఉంది. ఏక ఉంది. చూడ్డానికి చాలా చిత్రంగా మిగిలిన హంసలు కనుమరుగైన దిశ గా ఎదురుచూస్తూ ఉంది.



Edited & Published by V.Leelavathy Raghavaiah at 1-8-519/11 Chikkada palli Hyd-20; Printed by P.Rama Krishna at Raghava Printers 1-8-4/1/1; Chikkadapalli. Hyd-20